UNIVERSAL
LIBRARY

OU_206177

UNIVERSAL
LIBRARY

శ్రీమతే రామానుజాయనమః.

పరమకారుణికులగు

శ్రీ ఎరుంబి అప్పా గారు

రచియించిన,

విలక్షణ మోక్షాధికారి నిర్ణయము

ఇత్యాది

కావ్యరత్న, వేదాంతరత్న, వేదాంతతీర్థ, వేదాంతవాచస్పతీత్యాది
బిరుదాలంకృతులును, శ్రీభాష్య, శ్రీవచనభూషణ,
ఆచార్యహృదయాది గ్రంథములను ఆంధ్రీకరించిన వారగు

శ్రీమాన్

కందాడై శేషాచార్యులు

వారిచే ఆంధ్రీకరింపఁబడి

స్వకీయ

వేదాంత ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడినది.

MADRAS

1926.

All Rights Reserved



గ్రంథకర్త

కావ్యరత్న, శాస్త్రరత్న, శాస్త్రదీక్ష, శాస్త్రవాచస్పతి

శ్రీమాన్

కందాడై శేషాచార్యులు.

శ్రీమతే రామానుజాయ నమః.

ప్రవేశము.

శ్రీమణవాళమహామునులు శ్రీరంగమున వేంచేసియుండి సకలచేతనుల నుజ్జీవింపఁ జేయుటకై యుభయవేదాంతార్థములను సవిస్తరముగ నుపన్యసించుచు వెలయుచుండగా ఎఱుంబియను అగ్రహారమున నివసించువారై వేదవేదాంతాది సకలవిద్యల యందును ససమానులని ప్రసిద్ధిఁగాంచిన ఎఱుంబి అప్పాయను విద్వాంసులు దేవరాజులు అను తిరునామముగలవారొకనాడు శ్రీరంగనాథుని సేవించుటకై శ్రీరంగమునకు విచ్చేసి, అక్కడ సకల నక్షత్రమండల మధ్యంబున పూర్ణచంద్రునివలెఁ విలసిల్లు చున్న శ్రీ మణవాళ మహామునులను సేవించి, ఆమహనీయుని దివ్యతేజంబునకును సకలశాస్త్ర తత్త్వార్థ సమేతములైన యుపన్యాసములయందలి యుక్తి విశేషములకును నత్యద్భుతా నంద భయ వినయవిశేషంబులు పొరిగొన, నమ్మునీంద్రుని సన్నిధిని తదేకచిత్తులై యుండి గ్రంథకాలక్షేపానంతరము ము

ప్ర వే శ ము.

నీంద్రునిచే భోజనమునకు పిలువంబడినవారయ్యు, యత్యన్న మనర్హమను సామాన్యశాస్త్రము ననుసరించి యచట భుజింప నొల్లక తమకుశరీరసంబంధులగు కందాడై అణ్ణగారి గృహము నందు భుజించి స్వగ్రామమున కరిగిరి.

ఇట్లు స్వగ్రామముచేరి మఱునాడుదయమున ననుష్ఠానములం దీర్చుకొని, భగవదారాధనమునకు సన్నిధితలుపులు తెరువంబోవగా, సర్వవిధములు బ్రయత్నముచేసినను, ఆతలుపులు రాలేదు గనుక ఖేదపడినవారై యుపవసించియేయుండి సాయంకాలమనుష్ఠానము తీర్చుకొని శయనింపంగా స్వప్నమందు వారి తిరువారాధన మూర్తులైన శ్రీ సీతారాములు సాక్షాత్కరించి ,, అప్పా! నీవు మహనీయులైన శ్రీమణవాళ మహామునుల యందు యతిసామాన్యబుద్ధియుంచి వారిప్రసాదమును స్వీకరింపవైతివి గాన, నీవుచేసెడియారాధనము మాకు సరిపడదని యానతీయగా అప్పగారాశ్చర్యభయసంభ్రమంబుల నద్దేవుని క్షమింప వేడుకొని, వెంటనే శ్రీరంగమునకు విచ్చేసి మణవాళ యతీంద్రుని సేవించి, అపరాధమును క్షమింపవేడుకొని. తన్ను రక్షింపుమని ప్రార్థింప, ఆ పరమదయాళుండు సంతుష్టాంతరంగుండై, పంచసంస్కారములు కృపచేసి, సంప్రదాయసిద్ధంబులగు పరమరహస్యార్థముల నుపదేశించి, అప్పగారిని గొప్పవారిగ జేసిరి. అప్పగారును మునివర్యుని తానుదర్శించినది మొదలు తన ననుగ్రహించినచరిత్రముతోసహా వారిదినచర్యను గ్రంథరూప

ముగ వ్రాయించి మఱియు సుదారమధురగంభీరముగ వరవర ముని శతకమును వ్రాయించి విలక్షణమోక్షాధికార నిర్ణయమును సర్వశాస్త్రసమ్మతముగ రచించి శ్రీసీతారాములయను గ్రహమునకు పాత్రులై వెలసిరి.

శ్రీవైష్ణవ సంప్రదాయమున ఆహ్నికనియతి ఆచార్యశిష్య ప్రవర్తనాదులలోఁ గొన్ని యక్రమములు జరుగుచుండుటం జూచి, వాటినన్నింటిని సరిచేయుటకై లోకోపకారార్థము వీరీ గ్రంథమును రచియించినటుల చదువరులకే తెలియగలదు. శ్రీవైష్ణవసిద్ధాంతమందలి రహస్యములనన్నింటిని సుస్పష్టముగాను తెలుపునట్టి గ్రంథములలో నిది యొక్కటియని చెప్పుటకు సందియము లేదు.

ఒకానొక దినమున వీరి శిష్యులగు సేనాపతి యాళ్వార్ మొదలగువారు వీరిసన్నిధికేతెంచి దండము సమర్పించి ముముక్షువులను దాసులను మోక్షాధికారులగు విలక్షణులయొక్క స్వరూపమును నిర్ణయించిచెప్పవలయునని విన్నవింపగా, అప్పగారును ఈ విషయమును మేమిప్పుడు నిర్ణయింపవలసియున్నదా! ఋషులును, ఆళ్వారులును, ఆచార్యులును అందఱును దీనిని స్పష్టముగా నిదివరకే నిర్ణయించియుండిరి కదా! అయినను మీరడిగినారుగనుక పూర్వాచార్యులు వ్రాయించిన యర్థములను విన్నవించెదనని యీ గ్రంథమును వ్రాయించిరి.

మద్రాస్,
1-9-1925.

ఇట్లు,
బుధజనవిధేయుఁడు,
కందాడై, శేషాచార్యులు

తెనిగించిన శ్రీవైష్ణవ సంప్రదాయ గ్రంథములు.

శ్రీమదాంధ్ర శ్రీభాష్యము. (శ్రీరామానుజబ్రహ్మసూత్రభాష్యమునకు సరియయిన తెనుగు) మొదటి సంపుటం 8 0 0

శ్రీమదాంధ్ర శ్రీభాష్యము. రెండవ సంపుటం 8 0 0

శ్రీవచనభూషణము. శ్రీపిళ్ళైలోకాచార్యులవారు వ్రాయించిన దివ్యమగు శ్రీవైష్ణవ సిద్ధాంతగ్రంథము. ఇది శ్రీ మణవాళమహామునులు వ్రాయించిన వ్యాఖ్యానముతో గూడ తెనిగింపబడి ద్రావిడ భాషలోనుండు మూల వ్యాఖ్యానములతో గూడ ముద్రింపబడినది. 8 0 0

ఆచార్యహృదయము. పిళ్ళైలోకాచార్యులవారి తమ్ములగు అళగియమణవాళ పెరుమాళ్ నాయనార్ వ్రాయించిన దివ్యమయిన శ్రీవైష్ణవ సిద్ధాంత గ్రంథము. డిటో డిటో 8 0 0

ఈశావాస్యోపనిషత్తు. శ్రీరామానుజ సిద్ధాంతపరములగు టీకాతాత్పర్యములతోను విపులమయిన పీఠికతోను గూడియున్నది. 0 8 0

కేనోపనిషత్తు. డిటో డిటో 0 8 0

అధ్యాత్మచింత. భగవద్విషయమునకు పన్నీరాయిరప్పడి వ్యాఖ్యానము వ్రాయించిన అళగియమణవాళజియ్యరు వారు వ్రాయించినది. ఇందు మూలలితములగు శ్లోకములతో తిరుమంత్ర, ద్వయ, చరమశ్లోకార్థములును అర్చిరాది మార్గమును వివరింపబడినవి. ఇది చక్కగ తెనిగింపబడినది. 0 4 0

స్తోత్రరత్నము. శ్రీయాళవందారులు రచియించిన స్తోత్రము. టీకాతాత్పర్య పీఠిక ఆంధ్రపద్యసహితము. 0 12 0

ముకుందమాల. డిటో డిటో 0 8 0

యతిరాజవింశతి. శ్రీమణవాళమహామునులు రచియించినది. శ్రీరామానుజుల వారి విషయమగు స్తోత్రము, టీకాతాత్పర్యసహితము. ఇందు ప్రతిశ్లోకమునకును మధురంబులగు పద్యంబులును కలవు. 0 4 9

గోదాచతుశ్శ్లోకి. ఆండాళు విషయమగు స్తోత్రము, టీకాతాత్పర్యసహితము ఇందు ఆండాళు వైభవంబును కలదు, 0 1 0

చతుశ్శ్లోకి. శ్రీ ఆళవందారులు రచియించినది. శ్రీదేవి విషయమగు స్తోత్రము టీకాతాత్పర్యసహితము, 0 2 0

కందాడై శేషాచార్యులు,

ప్రొప్రైటరు, వేదాంతముద్రాక్షరశాల, 88 మేడభావులవీధి, మద్రాసు.

విషయసూచిక.

విషయము	పుట సంఖ్య.
ప్రవేశము	1
గ్రంథారంభకారణము	,,
నిర్హేతుక జాయమానకటాక్షము	,,
ఆచార్యుని యాశ్రయించుట	2
ఆచార్యునికృత్యము	3
విలక్షణులు కానివారిని శిష్యులనుగాఁ జేర్చుకొనుట యనర్థకము	4
విలక్షణ శిష్య సంబంధము ఉత్తారకము	5
కూరత్తాళ్వారుల సంబంధమువలన శ్రీరామానుజులవారు తమకును ముక్తి కలదని తలంచుట	6
విలక్షణుండు కానట్టి శిష్యునితో సంబంధమనర్థహేతువు	,,
సదాచార్య లక్షణము	7
ఆహారనియతి లక్షణము	9
జాతిదుష్ట పదార్థములను గురించిన విచారము	10
చరమశ్లోకమందలి "సర్వధర్మ" శబ్దమును గురించిన యాక్షేప సమాధానములు	13
ఆశ్రయదుష్టనిమిత్తదుష్ట పదార్థములను గురించిన విచారము	19
సహవాసనియతి విచారము	,,
అనువర్తననియతి విచారము	,,
ఘటక లోపాధ్యాయభేదమువలన ఆచార్యస్య ద్వైవిధ్యము	23
శ్రీరామానుజులవారు మూగవానినొక్కని యుజ్జీవింపఁజేయుట	24
త్యాజ్యములను గురించిన విచారము	25
వీరసుందరుని చరిత్రము	26
క్షత్రబంధువు చరిత్రము	27
పుండరీకుని చరిత్రము	28

విషయసూచిక.

విషయము.	పుటసంఖ్య.
ఆశ్రయించిన పిమ్మటను దురాచారపరుండైనట్లయిన, ఆశ్రయణము రద్దగుననుట	29
శిష్యాచార్యులు పరస్పరము ఉపకరించుకొను విధము	32
నంబిళ్లగారు మఱ్ఱిచెట్టుకు మోక్షమిచ్చుట	33
కాముకునికి వలెనే ఆర్తప్రపన్నునికిఁగల దశవిధావస్థలు	35
ఆకారాధ్యయుంగండు చరాచరంబులు మోక్షార్హములయినట్టి విధము	36
భగవంతుని కృపయొక్క నిరంకుశత్వము	37
అధికారి దౌర్లభ్యమును గురించిన విచారము	38
కేవల పంచసంస్కారంబులు నిరుపయోగములు	39
ప్రపన్నాధికారిద్వైవిధ్యము	41
ప్రథమ చరమప్రపన్నుల లక్షణములు	,,
ఆచార్యుని యాశ్రయించుట సులభమనుట	42
సర్వేశ్వరుని యాశ్రయించుట దుర్లభమనుట	43
సదాచార్య సంబంధము శీఘ్రముగా ఫలమునిచ్చుననుట	,,
శ్రీరామానుజులవారు అరంగమాళిగారును వానిని దిద్దుపాటుచేసిన విధము	44
చేరనుని దిద్దుపాటుచేయుటలో నాచార్యునికిఁగల జాగరూకత	46
సర్వేశ్వరుఁడు కటాక్షించినవానికిన్ని ఆచార్యుండు కటాక్షించినవానికిన్ని సిద్ధికిఁగల తారతమ్యము	,,
ఆళ్వారుల ప్రబంధంబుల ననుసంధించుకొనుటకుఁ గావలసిన లక్షణములు	47
ప్రపన్నుండు మంత్రములను ప్రబంధములనున్ను అర్థసహితముగా ననుసంధించుకొనునది	49
ప్రణవమందలి మకారార్థానుసంధానము	50
ఉకార, నమశ్శబ్ద, అయన శబ్దముల అర్థానుసంధానము	51

విషయము	పుట సంఖ్య.
ఆళ్వారుల ప్రబంధముల యర్థజ్ఞానమును గుఱించిన విచారము	52
జ్ఞానము మాత్రమే కాకుండ, జ్ఞానానుష్ఠానములు రెండును ఆవశ్యకము లనుట	53
ప్రబంధములఁ దెలిసికొని, అనుష్ఠించుకొను విధము	56
ప్రబంధజ్ఞానము లేనివారికిన్ని, అదియున్నప్పటికిన్ని అనుష్ఠానము లేని వారికిన్నిగల తారతమ్యము	59
ఈ పైవిషయమును భగవద్వాక్యముచే సమర్థించుట	60
ఈ పైవిషయమును శ్రీమణవాళమహామునులు సాయించినారనుట	61
మోక్షాధికారుల కుండవలసిన లక్షణములు	62
కొందఱు యాళ్వారాచార్యుల నడవడికలను గుఱించిన యాక్షేపసమాధానములు	64
పూర్వులను దృష్టాంతముగాఁగొని సంసారము ననుసరించినట్లయిన కలుగు నష్టము	66
భగవదాత్మకములనుకొని యన్నింటిని యనుభవించుట కధికారముగల వారు శ్రీనమ్మాళ్వారులే యనుట	67
శ్రీనమ్మాళ్వారులాత్మత్రయంబులను పరిత్యజించిన విధము	,,
„ఏదుమిల్ ముత్తమిల్” అనుపాశురార్థ విచారము	69
అహంకార ద్వైవిధ్యము	72
జ్ఞానాధికులయినను, అనుష్ఠానహీనుల ననుసరింపకూడదనుట	73
భాగవతులయినట్టి వారినిన్ని మాయ మోహితంజేయుననుట	76
పరమార్థులుతప్ప, అహంకార మమకారవంతులు సర్వేశ్వరుని లీలకు విషయమగుట	77
భగవదాశ్రయణమున్ను సంసారసంబంధమును రెండున్ను ఒక్కని యందుండ జాలవనుట	80
అహంకార మమకారములఁ ద్యజించువిధముఁదెలుపుట	85

విషయము — పుట సంఖ్య.

అవిద్యా, కర్మ, వాసనాదులు పోవుటకై సర్వేశ్వరుని ప్రార్థించుట స్వరూపానురూపమని యుపపాదించుట 87

ఈ వైభవము శ్రీవచనభూషణముతో విరోధించునని యాక్షేపించి సమాధానముఁ జెప్పుట 88

అధికలవాడే యధికారియనుట 89

అన్నింటికంటెను ప్రపత్తి సులభమనుట 93

సర్వేశ్వరుండు ఆళ్వారాచార్యులద్వారా మోక్షశాస్త్రప్రచారముఁ జేసిన విధము 94

ఆర్తప్రపన్నులు వెంటనే ముక్తిని బొందుదురనుట 95

సాధనాంతర నిష్ఠులు క్రమముగ ముక్తిని పొందు విధము 96

సిద్ధోపాయము ప్రయోజనాంతర పరులకున్ను నుపయోగపడుట 98

అమ్మంగియమ్మాళ్ అనువారు సాయించిన పదార్థచతుష్టయమను గ్రంథమునుండి ఉపాయాధికారమునుగురించి విస్తృతముగాఁ దెలుపుట 100

తానొనర్చిన కైంకర్యము విషయమున అహంకారపడకూడదనుట 101

అహంకారపడి నష్టపడినట్టి నహుష, బలి, చిత్రకేతువుల చరిత్రల నుదహరించుట 103

ప్రపన్నుండు తనకుఁగల జ్ఞాన, వ్యవసాయ, ప్రేమ, సమాచారములు భగవంతునివలనఁ గలిగిన వనుకొనునది 104

నారాయణైక నిష్ఠులగుటను శ్రీనమ్మాళ్వారులే యధికారులనుట ,,

భగవంతుండు అజామిళుండు మొదలగువారిని జ్ఞానవంతులనుగాఁ జేసియే రక్షించినాడనుట 105

‘‘నలిభేతి మతశ్చన’’ ఇత్యాది శ్రుత్యర్థము 106

జితేంద్రియత్వము ఈ యుపాయాధికారమున కావశ్యకమనుట 107

విషయము — పుట సంఖ్య.

పూర్వాచార్యులు స్వార్థమగు మోక్షమునపేక్షింపక సర్వేశ్వరుని సంతోషింపఁజేయుటకై పాటుపడుట 109

జ్ఞానవంతుండు బాలునివలె తిరుగుచుండుటలో నభిప్రాయము 111

ఆచార్యుని శరణుజొచ్చినవానికి భయప్రసక్తి లేదని శ్రీవచనభూషణమునఁ జెప్పియున్నదాని యభిప్రాయము 112

ఇందులకు ఆచార్యాభిమాననిష్ఠులగు శ్రీమధురకవుల యనుష్ఠానమును నిదర్శనముగాఁ జూపించుట 113

"చీదరగానున్నప్పుడు స్నానముచేసి, ఆకలిగొన్నప్పుడన్నముతిని భట్టరు తిరువడిగళే శరణం" అనియుండుమనదియని పిళ్లైయురంగావిళ్లిదాసుల శ్రీసూక్తియొక్కయభిప్రాయము 114

శ్రీరామానుజులవారు అభయప్రదానమును గురించి యుపన్యసించునప్పుడు పిళ్లైయురంగావిళ్లి దాసులు దుఃఖపడుటంజూచి వారికి చెప్పిన సమాధానము 115

కారాంజి సోమయాజులు, యెంబారులు, మొదలియాండాను మొదలగు వారిని శ్రీరామానుజులవారు దిద్దుపాటుచేసినవిధము 116

పిరాట్టి పురుషకారము చేయువిధము 117

దేవతాంతరపరులను వైష్ణవులగుటకుకాలావధి 121

వైష్ణవుండయిన పిమ్మట మోక్షార్హుండగుటకు కాలావధి ,,

వైష్ణవుండయినవాఁడు ఆజన్మముననే మోక్షార్హుండగుటకై నడుచుకొనవలసిన విధము ,,

ఆచార్య, పురుషకార, ఉపాయకృత్యములు 123

ఈ చేతనుని యుజ్జీవింపఁజేయుటకై భగవంతుండు చేయునట్టికృషి 124

భగవంతుండు నిర్హేతుకముగా కటాక్షించునని నమ్మాళ్వారుల శ్రీసూక్తియొక్కయభిప్రాయము 126

విషయము	పుట సంఖ్య.
నిషిద్ధానుష్ఠానమే సర్వేశ్వరుని కైంకర్యమయిష్టంబని వంచకులయిన వారు చేయునట్టి వాదములు	127
క్షమావాత్సల్య గుణములను వివరించి తెలుపుట	131-132
“సిద్ధోపాయమని” అనుటకువాయ్ మొదలియందు ప్రపన్నునికి సాధనాంతరానుష్ఠానాది ప్రతికూలంబులుకూడదనివిధానిని స్వాపదేశాస్వాపదేశంబులచే నమ్మాళ్వారులు తెలిపి నారనుట	133-135
అవయవావయవినిరూపమను ఐక్యమునుగురించిన ఆక్షేపసమాధానములు	136
చరమశ్లోకార్థముయొక్క పూర్వాపర సందర్భములు	139
ఉపాయాధికారమునకుఁ గావలసిన వాటిఁ దెలుపుట	142
భగవత్కటాక్షమున్నను ప్రకృతి వశ్యుండయి నట్లయిన లీలతో నుపయోగపడమి కొనుట	143
దృప్తప్రపన్నులును ఆర్తప్రపన్నులును మోక్షమును బొందువిధము	145
గురువు దృప్తప్రపన్నులను ఆర్తప్రపన్నులనుగాఁ జేయుట	146
ఆర్తప్రపన్నుల దౌర్భాగ్యమునుగురించిన విచారము	,,
సర్వేశ్వరుండు భక్తులను రక్షించువిధము	148
ప్రపన్నుండు ప్రవర్తింపవలసిన విధము	152
భాగవతులు మూఁడువిధము లనుట	154
సత్కార యోగ్యుల లక్షణము. వారినను వర్తించు క్రమము	155
సహవాస యోగ్యుల లక్షణము. వారి ననువర్తించువిధము	156
సదానుభవ యోగ్యులలక్షణము వారినను వర్తించు విధము	,,
ఈ మువ్వురికిని మోక్షప్రాప్తి విషయమునఁగల తారతమ్యము	158
అనధికారుల తీర్థప్రసాదాంగీకారమువలనఁ గలుగునట్టి దోషములు	159
సత్కారయోగ్యుల తీర్థప్రసాదముల నంగీకరింపనందున అపచారము రాదనుట	160
సహవాస యోగ్యులతీర్థప్రసాదమువలన గుణదోషములు లేవనుట	161
సదానుభవ యోగ్యుల తీర్థప్రసాద స్వీకారము ఉత్తారకమనుట	,,

విషయము	పుటసంఖ్య.
భాగవతుల మానావమానముల విషయమునందు ఆక్షేప సమాధానములఁ జెప్పుట	162
దృష్టాధికారి లౌకికస్వర్గార్థము కర్మంబుల నాచరింపవలయును	164
లౌకిక స్వర్గార్థ మాచరింపఁబడినట్టి కర్మములు చిత్తశుద్ధికొఱకుఁ జేయుటలో నుపయోగపడుట	166
ఫలాపేక్ష లేక యనుష్ఠింపఁబడినట్టి కర్మంబులు భగవంతుని కైంకర్యరూపములగుట	167
అదృష్టాధికారులు సర్వధర్మపరిత్యాగముఁ జేయవచ్చుననుట	169
శ్రీపాదతీర్థమును ప్రసాదించునట్టి క్రమము	170
శ్రీపాదతీర్థమును సాయించుట కర్హులు	171
తిర్యగ్జాతివారయినను జ్ఞానాధికులయినట్లయిన ఆదరణయోగ్యులనుట	171
కపటవేషధారులగు వైష్ణవులు ఉపేక్ష్యులు కారనుట	177
శ్రీరామానుజులవారి భక్తులయందు నిషిద్ధానుష్ఠానము నుండవలదనుట	
"సర్వధర్మాన్ పరిత్యజ్య" అను వాక్యార్థమును విశదపఱచుట	180
తన నిషిద్ధానుష్ఠానమునుగూర్చి యితరు లడిగినప్పుడు తాను ప్రవర్తింపవలసిన విధము	191
దోషంబులన్నియును ఉపేక్షణీయంబులయినట్లయిన దాపోవు అనర్థములు	194
భగవద్భాగవత దోషంబులన్నియును ఉపేక్షణీయంబులనుటకు హేతువు	195
కృష్ణావతారమున నారోపించు దోషమును నివర్తింపఁజేయుట	196
భాగవతుల విషయమునఁ దోచునట్టి దోషంబులను నివర్తింపఁజేయుట	196

విషయము.	పుటసంఖ్య.
అన్నింటిలో సారతమమైనది తిరుమంత్రమనుట	205
చేతనుండు బిడ్డపాటగుటలో నుపకరించునవియున్నియును సర్వేశ్వరుని యసాధారణకృత్యములనుట	207
ఆచార్యుండే యుపకారకుండని యీచేతనుండు పెట్టుపెనుకట తలంచుకొనుననుట	208
మంచిజ్ఞానానుష్ఠానములు కలవారయినను నిషిద్ధానుష్ఠానముగలవారుగానుండుట సర్వేశ్వరుని లీలార్థమనుట	211
శ్రీరామానుజ మతస్థులలో కొందఱికి నిషిద్ధానుష్ఠానము పట్టుపడుటకు హేతువు	215
శ్రీవచనభూషణాది గ్రంథములను రచియించుటకు హేతువు	216
"మత్కృత జనవాత్సల్యం" ఇత్యాదిశ్లోకార్థమును వివరించుట	217
శ్రీనమ్మాళ్వారులను ఆప్తులనుగాను వారి శ్రీసూక్తులను ప్రమాణములనుగాను గొనుటకు హేతువు	222
పరవ్యూహాదులకంటెనున్న ఆచార్యుండు విలక్షణమైన భగవదవతారమనుట	224

ప్రకటన.

పార్వనూరు—చిన్నప్పకేశవ పెరుమాళ్ అయ్యంగారువారు సాయించినది.

శ్రీమద్రాహ్మధర్మములు మొదలగు పూర్వాచార్యులు అప్పుడప్పుడు గోష్ఠిగాఁ జేరినప్పుడు "బోధయంతః పరస్పరం" అన్నట్లు ఆధ్యాత్మవిషయములను గుఱించి చర్చించిన అనేక విషయములును, అనేకరహస్యార్థములను గుఱించి వారియభిప్రాయములును, అనుష్ఠానములును, సిద్ధాంతములును అనేకములు ఈ గ్రంథము వలనఁ దెలియఁగలవు, ఈ యొక గ్రంథమును చదివినందున నన్ని గ్రంథములను చదివినంత యుపయోగము కలదని చేసు చెప్పవక్క్రలేదు, ' 5 0 0

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః.

విలక్షణ మోక్షాధికారి నిర్ణయము

శ్లో॥ సౌమ్యజామాతృయోగీంద్ర చరణాంబుజషట్పదం।
దేవరాజగురుం వందే దివ్యజ్ఞానప్రదం శుభం॥

శ్లో॥ శ్రీమదమాదిశమైకనికేతనం చరమపర్వణి నిశ్చలచేతసం।
యతివరాంఘ్రిసరోరుహషట్పదం సమరపుంగవసద్గురుమాశ్రయే॥

శ్రియఃపతియును, నిఖిలహేయప్రత్యనీకకల్యాణగుణాశ్రయుండును నగు సర్వేశ్వరుండు నిరంకుశస్వాతంత్ర్యుండును, పరమకారుణికుండును నగుటం జేసి, "మఱ్ఱ పల్లుయిర్కళుమాకి ప్పలపలమాయ మయక్కుక్కళాలిఱ్ పురుమివ్విళైయాట్టుడైయాఱ్" అని సాయించియున్నట్లు, అనేకవిధములును, మోహజనకంబులును నగు కార్యంబుల మూలముగ లీలావిభూతి లోనుండు చేతనులతో నాటలాడుచుండును.

1—* నిర్హేతుక జాయమానకటాక్షము. *—

అట్టి సమయమున, ఎవ్వరినయిన కొందఱిని ఈ సంసారమునుండి యుజ్జీవింపఁజేయుట కిచ్ఛగలిగినప్పుడు "ఏవం సంసృతిచక్రస్థే భ్రామ్యమాణే స్వకర్మభిః। జీవే దుఃఖాకులే విష్ణోః కృపా కాప్యుపజాయతే" అన్నట్లు ఈ చేతనుండు సంసారచక్ర

మునందుండి తాను సంపాదించుకొనినట్టి పుణ్యపాపంబుల మూలముగ జన్మ, మరణ, నరకాది దుఃఖంబుల ననుభవించుచు నీతండు పడునట్టి పాట్లను వీక్షించి, యీతనివిషయమున కృపగలవాఁడగును. అది యెట్లనిన "నాసౌ పురుషకారేణనచాప్యన్యేనహేతునా । కేవలంస్వేచ్ఛయైవాహం ప్రేక్షేకంచిత్కదాచన" (పురుషకారమువలన కాదు. వేఱొకహేతువు వలన కాదు. అయితే నాయిచ్ఛవలన నెవఁడనో యొక్కనిని యొకప్పుడు కటాక్షింతును) అన్నట్లు ఎట్టి పుణ్యమునుగ మొదలో హారము వైచి దానున్న రాజును దేర్చునట్లు, తనయొక్క నిర్హేతుక కృపవలననీతనిని విశేషముగ కటాక్షించును. "జాయమానంహి పురుషంయం పశ్యేన్మధుసూదనః సాత్త్వికస్స తువిజ్ఞేయః స వై మోక్షార్థచింతకః" అన్నట్లు అట్టి జాయమాన కటాక్షము మూలముగ సత్వగుణ నిష్ఠుండై మోక్షాపేక్షగల వాఁడగును.

—* ఆచార్యుని యాశ్రయించుట *—

జ్ఞానమువలన మోక్షమును బొందును, అజ్ఞానము వలన సంసారమును బొందును అని చెప్పియున్నట్టి మోక్ష మనునది యనుష్ఠానపర్యంతమగు అర్థపంచకజ్ఞానమువలన లభింపవలసినది కావున, నట్టి జ్ఞానము లేకుండినట్లయిన, సంసార దుఃఖమే సంప్రాప్తించును తప్ప, ఉజ్జీవించుట కుపాయములేదు. ఇవ్విధమున తలంచినట్టి మోక్షార్థియగు యీ చేతనుండు, "తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్ । సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్ । తస్మై స విద్వానుపసన్నాయ సమ్యక్ ప్రశాంతచిత్తాయ శమాన్వితాయ యేనాక్షరం పురుషం వేద సత్యం

బ్రోవాచ తాం తత్త్వతో బ్రహ్మవిద్యాం" అని శ్రుతియందుఁ జెప్పియున్నట్లు, అట్టి జ్ఞానము లభించుటకుగాను, శుశ్రూషాపరుండై శేషవేదాంత సారార్థవేత్తయు, పరమాత్మేతరములగు వాటివిషయమున వైరాగ్యముగలవాఁడై పరమాత్మానుభవైకనిష్ఠుండగు సదాచార్యుని యాశ్రయింప వలయును.

—* ఆచార్యునికృత్యము (అజ్ఞాతజ్ఞాపనము) *—

అట్టి యాచార్యుండు శమదమాద్యాత్మగుణసంపన్నుండగు ఈచేతను మనస్సును బాగుగ పరిశోధించి, బ్రహ్మప్రాప్తికి సాధనభూతమగు విజ్ఞానమును ఉపదేశించి, యట్టి విజ్ఞానమున కనుకూలములగు అనుష్ఠానంబులును ఈతనికి బాగుగ తెలియునట్లు ఈతనిని దిద్దుపాటుచేయును. ఇవ్విధమున ఆచార్యుండు చేయఁగా, శిష్యుండును వాటిని లభించి కృతకృత్యుండై, మోక్షాధికారియునయి యుజ్జీవించును.

ఈపైని యుదహరించిన శ్రుతివాక్యమునందు "సమ్యక్ ప్రశాంతచిత్తాయ" అనుతావునఁ జెప్పఁబడిన శమదమ గుణములు రెంటను ఆత్మగుణంబులలోఁ బ్రధానంబు లగుటం జేసి, యారెంటినిఁ జెప్పినందున సచ్ఛిష్యునికుండవలసిన లక్షణంబులన్నియును ఈ తావున సూచితములగుచున్నవి. "శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్" అనుతావునఁ జెప్పఁబడిన శ్రోత్రియత్వమున్ను బ్రహ్మనిష్ఠత్వమున్ను సదాచార్యుని కుండవలసిన లక్షణంబులన్నింటిని సూచింపుచున్నవి.

—* సచ్ఛిష్యలక్షణము. *—

సచ్ఛిష్యుని కుండవలసిన లక్షణంబు లెవ్వియనఁగా "శరీరం వసు విజ్ఞానం వాసః కర్మ గుణానసూన్ । గుర్వర్థం ధార

యేదద్యస్తు న శిష్యో నేతరః స్మృతః" అని చెప్పియున్నట్లు శరీరము, ద్రవ్యము, ప్రాణము, గృహము, పొలము, భ్రాతలు భార్య మొదలగువాటిలో నొక్కటియు తనవియని భావింపక, యివియన్నియును ఆచార్యునికిగా నేయని తలంచి, వేఱొక్క ప్రయత్నము నెద్దియును చేయక, ఆచార్యుని యిష్టప్రకారము నడచుకొనుచు, క్రయవిక్రయార్హుఁడుగా నుండి "సద్బుద్ధిస్సాధుసేవీ సముచితచరితః స్తత్త్వబోధాభిలాషీ శుశ్రూషుస్త్యక్తమానః ప్రణిపతనపరః ప్రశ్నకాలప్రతీక్షః శాన్తో దాన్తోనసూయుః శరణముపగత శ్శాస్త్రవిశ్వాసశాలీ శిష్యః ప్రాప్తః పరీక్షాంకృతవిదభిమతః తత్త్వతః శిక్షణీయః" అని చెప్పియున్నట్లు సద్విషయముల విషయమున నాసక్తిగల బుద్ధిగలవాఁడై, సాధుసేవాతత్పరుండై, సదనుష్ఠానసంపన్నుఁడై, తత్త్వజ్ఞానాపేక్ష గలవాఁడై, గురుశుశ్రూషాపరుండై, అహంకార రహితుండై, దండప్రణామపరుండై, ప్రశ్నకాలమును నిరీక్షించుచుండువాఁడై, బాహ్యాభ్యంతరేంద్రియ నిగ్రహములవాఁడై, యితరులయతిశయమునుజూచి సహింపజాలకుండుటయనెడి యసూయలేనివాఁడయి, శరణాగతుండయి, శాస్త్రమునందు విశ్వాసముగలవాఁడగు శిష్యుండు లభించినట్లయిన, అతనిని యథావిధిగ విద్ధపాటుచేయునదియని యిట్లు శ్రుతియందుఁ జెప్పియున్నట్టిసచ్ఛిష్యలక్షణములుగలవానికి హితము నుపదేశింపఁగలఁడు.

—* విలక్షణులుకాని శిష్యులఁ జేర్చుకొనుట యనర్థకము. *—

ఇవ్విధమున నుండనివానిని శిష్యునిగాఁ జేర్చుకొనఁ గూడదు. తనకు ఖ్యాతియు, లాభమును, గౌరవమును, అను

వర్తనమును గలుగునని తలంచి అందులకుగాను దేవతాంతర సాధనాంతర విషయాంతరపరులై తిరుగుచుండువారిని పరిమం చిని యొకతావునఁ జేర్చి "గర్జన్తి తోష్టినతే శాస్త్రా" అని సాయించినట్లు పూర్వాచార్యుల శ్రీసూక్తులను, వారి యనుష్ఠానములనున్ను విడనాడి, తనకుఁగల దుర్వాసనములయొక్క తనకు తోచిన విపరీతార్థముల నుపదేశించుచు, వారివలనఁ గ ద్రవ్యాదులను సంపాదించుకొనుచు, దేహపోషణ పరవశుడై, కాలము గడపునట్టి యాచార్యుండు "యజమాన కృతంపాపం ద్రవ్యమాశ్రిత్యతిష్ఠతి" అన్నట్లు చేతనునికిఁగల పాపము వాని సొత్తును ఆశ్రయించి యుండుటంజేసి, "శిష్యపాపంగురోరపి" అన్నట్లు అనధికారియగు శిష్యునియొక్క యభిమానముచే అపవిత్రమైన ద్రవ్యముద్వారా అతనిపాపము ఉతనికి సంప్రా ప్తించి తనదిన్ని వానిదిన్ని ఈరెండు పాపములున్ను చేరి మిగుల వృద్ధిపొంది యుండును.

—* విలక్షణ శిష్యసంబంధము ఉత్తారకము. *—

కావున శిష్యుండయినప్పటికిన్ని విలక్షణసంబంధమే ముఖ్య ముగా కావలసినదిగాన, సదాచార్యసంబంధముతోపాటు సచ్ఛి ష్యసంబంధమున్ను ఉపాదేయమనితలచి విలక్షణులైనవారినే శిష్యులనుగాఁ జేసుకొనుసది. కావుననే "సోయం రామా నుజమునిరపి స్వీయముక్తింకరస్థాం । యత్సంబంధాదమనుత కథంవర్ణ్యతేకూరనాథః" అన్నట్లు ఇంతకుముందుండినయాచా ర్యులకును ఇఁకమీదు రాబోవు ఆచార్యులకున్ను అందఱికిన్ని మోక్షము నిచ్చువారుగా ప్రసిద్ధిజెందినవారలగు శ్రీరామాను జులవారును గురువుయొక్క యాజ్ఞనతిక్రమించి తెక్కాఫ్రాన్ను

కోవిలలో అపేక్షించిన శ్రీవైష్ణవుల కండఱికిని తిరుమంత్రార్థమును బహిరంగముగా నుపదేశించినందువలనవచ్చిన యపచారమువలన తమకు అధోగతికలుగునని నిశ్చయించుకొని సచ్ఛిష్యులగు కూరత్తాళ్వారుల సంబంధమువలన మోక్షము తమకు అరచేతిలోనున్నట్లు భావించుకొని, కాషాయవస్త్రముపైకెగురునట్లు నృత్యముచేసిన విషయముసుప్రసిద్ధముకదా! ॥గురోరర్థచోత్క్రమణే నిశ్చిత్యస్వస్యదుర్గతిం । పరానర్థాసహిష్ణుర్వ్యా స్మంత్రంప్రోవాచభాష్యకృత్'' (ఆచార్యానుజ్ఞాతిక్రమణమువలన తమకు దుర్గతి కలుగునని నిశ్చయించుకొనినను, ఇతరులకష్టములఁజూచి సహింపఁజాలమిచే శ్రీ భాష్యకారులవారు తిరుమంత్రార్థమును అందఱికి బయలుపరచిరి) అని చెప్పియున్నది కదా!

—* విలక్షణుండుకాని శిష్యునితో సంబంధము అనర్థహేతువు *—

ఇట్లు విలక్షణుండగు శిష్యునితోఁగల సంబంధము ఉజ్జీవన హేతువగునట్లు, విలక్షణుండు కానట్టి శిష్యునితోఁగల సంబంధము అనర్థమునకు హేతువుకాఁగలదు. సత్పుత్రునితోఁగల సంబంధము తండ్రికి నరకోత్తారకమ్మై, దుర్నడనడికగల పుత్రునితోఁగల సంబంధము అట్టి పుత్రుండొనర్చుచువచ్చిన నిషిద్ధ కార్యములమూలముగ ॥పిత్రాక్రోశయతేయతః'' అన్నట్లు పితృవర్గము కంతకును వినాశహేతువగునని శాస్త్రమునఁ దెలిపియున్నది కదా! ॥సహివిద్యాతస్తంజనయతి తచ్ఛ్రేష్ఠం జన్మగరీయాన్ బ్రహ్మదఃపితాగురుఃపితాముముక్షోస్తు'' (ఆచార్యుఁడు విద్యద్వారా శిష్యుని కనుచున్నాడు. అట్టి జన్మమే శ్రేష్ఠమయినది. జ్ఞానమునిచ్చిన తండ్రి గొప్పవాఁడు. ముముక్షు

పుకు ఆచార్యుడేతండ్రి) అనుతావున శాస్త్రమునందును గురు
శిష్యులకు పితాపుత్ర సంబంధమున్నట్లు చెప్పియున్నది కదా! కావున దుర్జ్ఞుడవడిక గల శిష్యునితోఁగల సంబంధము, వానిద్రవ్యమును స్వీకరించుట మూలముగ, నదియన్నియనర్థమునకును హేతువై నశింపఁజేయును. అట్లు శిష్యునితోఁగల సంబంధమే యపాయముఁ గలుగఁజేయునది యయిన విమ్మట, జ్ఞానానుష్ఠానములులేని యాచార్యునితోఁగల సంబంధము వినాశహేతువని చెప్పవలసినది యేమున్నది! "జ్ఞానహీనం గురుం ప్రాప్య కుతో మోక్షమవాప్నుయాత్ । భిన్ననావాశ్రయస్సర్వో యథా పారం నగచ్ఛతి" (పగిలిపోయిన పడవనెక్కి ప్రయాణముచేయువాఁడు దరిచేరనట్లు, జ్ఞానహీనుండగు ఆచార్యుని యాశ్రయించినవాఁడెట్లు మోక్షమును పొందగలఁడు) అనుతావున నిది యనర్థహేతువుగాను శాస్త్రమునఁ జెప్పఁబడినది కదా!

— * సదాచార్య లక్షణము. * —

కావున "సిద్ధం సత్సంప్రదాయే" ఇత్యాదితావునఁ జెప్పియున్నట్టి సదాచార్యలక్షణసంపన్నులగు పరమ విలక్షణులతోఁగల సంబంధమే మోక్షహేతువై మనలను దరిచేర్చును. "సిద్ధం సత్సంప్రదాయే స్థిరధియమనఘం శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం సత్త్వస్థం సత్యవాచం సమయనియతయా సాధువృత్త్యా సమేతం డంబాసూయాదిముక్తం జితవిషయగణం దీర్ఘబంధుం దయాళుం స్ఖాలిత్యే శాసితారం స్వపరహితపరం దేశికం భూష్ణురీప్సేత్" అని చెప్పియున్నట్లు, సత్సంప్రదాయసిద్ధుండును, స్థిరబుద్ధి గలవాఁడును, ఉపదేశఫలాదుల విషయమున విరుద్ధాభిప్రాయ రూపమగు దోషములేనివాఁడును, వేదాంత

శాస్త్రముయొక్క ముఖ్యాభిప్రాయమును బాగుగా నెఱింగిన వాఁడును, భగవదేక నిష్ఠాగరిష్ఠుండును, సత్త్వరజస్తమో గుణ పరవశులగు సంసారులవలెనే సుఖము గలిగినప్పుడు సంతోషమును కష్టము గలిగినప్పుడు దుఃఖమునున్ను బొందక, "సమదుఃఖసుఖస్స్వస్థ స్సమలోష్టాశ్మకాంచనః। తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిందాత్మసంస్తుతిః। మానావమానయోస్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః। సర్వారంభపరిత్యాగీ గుణాతీతస్సఉచ్యతే" అని చెప్పియున్నట్లు, సత్త్వరజస్తమోగుణాతీతుండై శుద్ధసత్త్వసంపన్నుండై, ఉన్నదున్నట్లు గ్రహించువాఁడును, ఉన్నదున్నట్లు తెలుపువాఁడును, పూర్వాచార్యానుష్ఠానమున ననుగుణమగు మంచినడవడికతో ఆహారనియమ, సహవాసనియమ అనువర్తన నియమములుగలవాఁడై, డంబము, అసూయ, మొదలుగునవి లేనివాఁడై, గానశ్రవణము, అంగనాలింగనము మొదలగు క్షుద్రములగు శబ్దాది విషయములయం దాశలేనివాఁడును, శిష్యుండు తననువిడనాడినను తాను వానిని విడనాడకయుండు వాఁడును, ఇతరుల కష్టములఁజూచి సహించియుండఁజాలని పరమదయాళువును, శిష్యుఁడు చెడుదారిపోవునప్పుడు అట్లు వానిం బోనీయక కష్టపడి వానిని శిక్షింప సమర్థుండును, చెడ్డనడవడికలొక్కటియును ప్రాపంచికముగనైనను తనచెంతఁజేరకుండునట్లు,జాగరూకతతో నడచుకొనుచు తనకును ఇతరులకును హితపరుండగు ఆచార్యుని యాశ్రయించి వానియిష్టానుసారముగఁ బ్రవర్తించునట్టివాఁడు కదా భగవంతునికి మిక్కిలిప్రియుండై మోక్షమును బొందఁగలఁడు. కావున శ్రీమణవాళమహామునులు "ఞానమనుట్టానమివై నన్నాకవే యుడయనాన కురువై

వైందిక్కాల్ శ్రీమానిల్ర్క తేనాక్ కమల త్తిరుమామకళ్ కో ప్రనర్ తానే వైకుంఠం తరుం" (విశాలమగు భూమండలమునకుండు శ్రీనగరా! మంచి జ్ఞానానుష్ఠానములుగల యాచార్యుని యాశ్రయించినమొదల తేనెలొలుకుమందు పద్మాసనవసించు మహాలక్ష్మికి భర్తయగు సర్వేశ్వరుండు తానే వైకుంఠము నిచ్చును) అని సాయించియున్నారు.

సదాచార్యసంబంధ సత్సంప్రదాయ సిద్ధుఁడుగా నుండుట యనఁగా—"సత్ సంప్రదాయసిద్ధర్" అని సాయించినట్లు ప్రపన్నజనకూటస్థులగు శ్రీశఠకోపసూరులు మొదలుకొని స్వాచార్యపర్యంతము పరంపరగా వచ్చుచున్న సదాచార్యవంశ పరంపరామధ్యమున తక్కువ వంశముతోడి సంబంధము కలుగకుండ నిర్దుష్టమయిన వంశమున జన్మించినవాఁడుగా నుండుట.

ఉపదేశఫలాభిప్రతిపత్తిదోషము లేనివాఁడుగా నుండుట యనఁగా—ఉపదేశమువలని ఫలము దృష్టఫలములగు శిష్యోజ్జీవనసహవాసములు సిద్ధించుటయని తలంపక, భగవద్విషయమగు మంగళాశాసనమున కుపయోగపడుటయని తలంచి యుండుటయు, తాను ఆచార్యుఁడనియు, శిష్యుని తనకు శిష్యుండనియును తలంపక, సహాధ్యాయుండని తలంచి యుండుటయును.

—* ఆహారనియతి విచారము. *—

ఆహారనియమమనఁగా—జాతిదుష్టములును, ఆశ్రయదుష్టములునునగు పదార్థములను బరిత్యజించి, పవిత్రములును, విలక్షణులు స్వీకరించునవియును, పరిశుద్ధములును, భగవద్భాగవతశేషములునగు వాటిని భుజించుట.

జాతి దుష్టములనఁగా.—"లశునం మద్య మాంసాని
మూలకం గ్రంజనం తథా అలాబుంశ్వేత వార్తాకం విడ్వ
నీకంతక్రైవచ ఏతమాదీన్యభక్ష్యాణి శాస్త్రదుష్టానియే నరాః
ఖాదంతి తే నరా యాంతి విణ్మూత్రక్రిమిభోజనం" (ఉల్లిగడ్డ
తెల్లగడ్డ, కల్లు, సారాయి, మాంసములు, ముల్లంగి, గంజాయి
గానుగపిండి, మునుగ, బిల్వము, బీరకాయ, తెల్లవంకాయ, పు
ట్టగొడుగులు ఇవి యన్నియును తినతగినవి కావు. శాస్త్రనిషి
ద్ధములు. వాటిని భుజించువారు మలమూత్రక్రిమిభోజనము వలెనే
త్యాజ్యులు) అని యిట్లు త్యాజ్యములుగాఁ జెప్పఁబడినట్టి నిషి
ద్ధపదార్థములు. అయితే ఆచారమునే ప్రధానమైన దానిని
గాఁ దలంచియుండు వాఁడగు శ్రీరామచంద్రుఁడు "నమాంసం
రాఘవో భుంక్తే నచాపి మధుసేవతే" అన్నట్లు సీతాదేవిని
విడిచి ఒంటరిగా వేంచేసియున్నప్పుడు మద్యమాంసములను
విడిచిపెట్టియున్నాఁడని చెప్పియుండుటవలన సీతాదేవితోఁ గలి
సియున్నప్పుడు వాటిని యనుభవించుచుండెనని తెలియుచున్నది
గదా! "మర్యాదానాంచ లోకస్య కర్తా కారయితా చ సః" (లోక
మునందలి నియమములను చేయువాఁడును చేయించువాఁడును వాఁ
డే) అనియు, "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే"
(న్యాయమును స్థాపించుటకై ప్రతియుగమునను అవతరించుచు
న్నాఁడను) అనియును చెప్పియున్నట్లు ధర్మసంస్థాపనమునకై
యవతరించినట్టి యవతారములయం దాచరించిన ధర్మము
స్వీకరింపఁదగినది కదా! యంటివేని, చెప్పెదను. శ్రీరామ
చంద్రుండు సామాన్యధర్మము నాచరించువాఁడగుటం జేసి, క్ష
త్రియకులమునకుఁ దగినట్టి మాంసములను రాజులు ఉపయో

గించుకొనునట్టి నానావిధపుష్ప రస సముదాయమగు మద్య మునున్ను స్వీకరించియుండెను ఇఁతియేకాని, స్వవర్ణవిరుద్ధము లగు మద్యమాంసములను స్వీకరించి యుండలేదే?

వర్ణధర్మముల ననుష్ఠించువారికి తారతమ్యానుగుణము గ కొన్ని త్యాజ్యములును, మరికొన్ని యుపాదేయములును కాఁగలవు. అవి యన్నియును సత్వసమృద్ధిగల పరమైకాంతికులకు “ఉభే విద్వాన్ పుణ్యపాపే విధూయ” (బ్రహ్మవేత్త పుణ్య పాపములను రెంటిని వదలుకొని) అని చెప్పియున్నట్లు, భగవ దనుభవముకు విరుద్ధములయినవి త్యాజ్యంబులగునే తప్ప వీ రిచే స్వీకరింపవలసినవి యేవియునుండవు.

“బ్రాహ్మణస్య మధూకమైక్షవం తాళం ఖార్జూరం పానసం తథా ద్రాక్షం మధుజమారిష్టమ్ మైరేయం నారికేళజం ఇత్యేకాదశమద్యాని నిషిద్ధాని ద్విజన్మనాం। సురాంబు ఘృత గోమూత్రపయసామన్యతమహాగ్నిస్పర్శాన్నాహాకశ క్షింకృత్వా పీత్వా మరణాత్ శుద్ధిం ప్రాప్నుయాత్” (మధూకము, ఐక్షవము, తాళము, ఖార్జూరము, పానసము ద్రాక్షము, మధుజము, అరిష్టము, మైరేయము, నారికేళము అను పదునకొండు విధములుగల సారాయములను బ్రాహ్మణుండు త్రాగకూడదు. అట్లు త్రాగినచో, సారాయమును గాని, ఉదకమునుగాని, నెయ్యినిగాని, గోమూత్రమును గాని, పాలనుగాని నోరుకాలు నట్లు కాచి త్రాగి మృతినొందినచో పరిశుద్ధుండగును.) అని చెప్పియున్నట్లు సత్వగుణ ప్రచురమగు బ్రాహ్మణ్యముకే మరణాంతములగు నిషిద్ధపదార్థములు శుద్ధసత్వనిష్ఠులై ఈ గ్రామమువాఁడు ఈ కులమువాఁడు అనియిట్లు గ్రామకులా

లను బట్టి పేర్కొనందగినవారు కాకుండ అన్ని వర్ణములవారి కంటెను, అన్ని యాశ్రమముల వారికంటెను విలక్షణులై భగవత్సంబంధమునుబట్టియే పేర్కొనందగిన వారలగు పరమైకాంతులకు అవి మనస్సుచేఁ దలంపఁదగినవియును కావు కదా!

నింద్యమగు నిషిద్ధద్రవ్యస్వీకారము వర్ణమును బట్టియే నిషిద్ధమైనది కాకుండ, "ద్రవ్యం నింద్యసురాది దైవతమతి క్షుద్రంచ బాహ్యాగమోద్భూత దేవతాశ్చ దేశికజనార్థిక్ ధిక్ ధిగేషాం క్రమః" (సురమొదలగునవి నిషిద్ధపదార్థములు. అవి నీచములు. వాటిని వేదబాహ్యమతములను బోధించునట్టి నీచులు ఉపయోగపరచుదురు. వారి యనుష్ఠానము అతిక్షుద్రము) అన్నట్లు క్షుద్రదేవతావిషయములగు, వేదబాహ్యాగమప్రవర్తకుల నిషిద్ధకృత్యములగుటచేసి యవి శిష్టులయిన వారిచే బహిష్కృతములయినవి కదా! "యజంతే సాత్త్వికా దేవాన్" (సాత్త్వికులు దేవతలను పూజింతురు) అన్నట్లు దేవతలందఱును సాత్త్వికులచే పూజింపవలసిన వారగుటచే శ్రీరామచంద్రుఁడు బ్రహ్మరుద్రాదిదేవతలను అవతారముఁ గొనినప్పుడు పూజించినను, అనన్యార్హ శేషత్వము మొదలుగాఁగల యాకారములనుబట్టి పిరాట్టితో సమానులగు పరిశుద్ధాత్మలకు దేవతాంతరము పూజింపఁగూడనిది కదా! ఇంకను అవతారములయందొనర్చినట్టి యతిమానుషచేష్టితములను దృష్టాంతములనుగాఁగొనినట్లయిన, బ్రాహ్మణుండగు రావణుని సంహరించినందున బ్రహ్మహత్యాదులును, కృష్ణుని నడవడినిబట్టి పరహింస పరదారపరద్రవ్యాపహారాదులును ఉపాదేయంబులయినచో

తప్పేమున్నది? కావున అట్లు చెప్పినచో, మహాపాతకములు స యితము ప్రపన్న ధర్మములగు, వాటిని సయితము ననుష్ఠింపవలసి వచ్చును గాన అట్లు చెప్పఁదగదు.

ఒకవేళ యవియును ఉండియున్నను, చరమశ్లోకమునందలి సర్వశబ్దముయొక్క యర్థమునకు లోపము రాకుండుటకై నివృత్తిరూపమగు ధర్మమును త్యజించుటను తెలుపునట్టిదిగాను *సర్వశబ్దమును గ్రహింపఁగూడదా! యంటివేని యట్లు చెప్పఁదగదు. ఏలననఁగా, తనను సర్వేశ్వరునినిన్ని ఫలమునున్ను పరిశీలించినట్లయిన, యట్టి యకృత్యము లిచట ప్రాప్తించుట కవకాశము లేదని ముముక్షుప్పడియందు శ్రీపిళ్లైలోకాచార్యుల వారట్టి యాక్షేపమును పరిహరించి యున్నారు కదా!

* "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ" ఇత్యాది చరమ శ్లోకము. ఈ తావున "అన్ని ధర్మములను వదలి నన్ను శరణుజొచ్చుము" అని భగవంతుండు ఉపదేశించి యున్నాఁడు. అన్ని ధర్మములనఁగా నేవి యనెడి విచారణరాఁగా అవి యింతకుపూర్వము మోక్షోపాయములుగా నుపదేశింపఁబడినట్టి కర్మజ్ఞాన భక్తులని ముముక్షుప్పడియందు చెప్పఁబడినది. ఈ తావున నొకశంక గలుగుచున్నది. అది యేమనఁగా అధర్మములను అథవా నిషిద్ధములను ఆచరింపఁ బోవుటయును ఒక ధర్మమే కదా! అన్ని ధర్మములను త్యజింపుమని చెప్పినప్పుడు "అన్ని" యని చెప్పియున్నందున అన్నింటిని గ్రహింపవలయును గాన పైనిచెప్పిన నిషిద్ధధర్మ పరిత్యాగ రూపమగు ధర్మమునున్ను త్యజింపవలయునని యర్థము ఏర్పడుచున్నది. అందువలన నిషిద్ధధర్మ పరిత్యాగమును వదలుకొనుట యనఁగా నిషిద్ధధర్మముల నాచరింపుమని యుపదేశించినట్లు కాదా యని యాక్షేపముయొక్క యభిప్రాయము.

దలచు బట్టి పేర్కొనఁదగినవారు కాకుండ అన్ని వర్ణములవారి కంటెను, అన్ని యాశ్రమముల వారికంటెను విలక్షణులై భగవత్సంబంధమునుబట్టియే పేర్కొనఁదగిన వారలగు పరమై కాంతులకు అవి మనస్సుచేఁ దలంపఁదగినవియును కావు కదా!

నింద్యమగు నిషిద్ధద్రవ్యస్వీకారము వర్ణమును బట్టియే నిషిద్ధమైనది కాకుండ, "ద్రవ్యం నింద్యసురాది దైవతమతిక్షుద్రంచ బాహ్యాగమోద్భక్తిర్దేవలకాశ్చ దేశికజనాధిక్ ధిక్ ధిగేషాం క్రమః" (సుర మొదలగునవి నిషిద్ధపదార్థములు. అవి నీచములు. వాటిని వేదబాహ్యమతములను బోధించునట్టి నీచులు ఉపయోగపరచుదురు. వారి యనుష్ఠానము అతిక్షుద్రము) అన్నట్లు క్షుద్రదేవతావిషయములగు, వేదబాహ్యాగమప్రవర్తకుల నిషిద్ధకృత్యములగుటచేఁ జేసి యవి శిష్టులయిన వారిచే బహిష్కృతములయినవి కదా! "యజంతే సాత్త్వికా దేవాన్" (సాత్త్వికులు దేవతలను పూజింతురు) అన్నట్లు దేవతలందరును సాత్త్వికులచే పూజింపవలసిన వారగుటచే శ్రీరామచంద్రుండు బ్రహ్మేంద్రాదిదేవతలను అవతారముఁ గొనినప్పుడు పూజించినను, అనన్యార్హశేషత్వము మొదలుగాఁగల యారు ఆకారములనుబట్టి పిరాట్టితో సమానులగు పరిశుద్ధాత్ములకు దేవతాంతరము పూజింపఁగూడనిది కదా! ఇంకను అవతారములయందొనర్చినట్టి యతిమానుషచేష్టితములను దృష్టాంతములనుగాఁ గొనినట్లయిన, బ్రాహ్మణుండగు రావణుని సంహరించినందున బ్రహ్మహత్యాదులును, కృష్ణుని నడవడికను బట్టి పరహింస పరదార పరద్రవ్యాపహారాదులును ఉపాదేయంబులయినచో

తప్పేమున్నది? కావున అట్లు చెప్పినచో, మహాపాతకములు సయితము ప్రపన్నధర్మములయి, వాటిని సయితము ననుష్ఠింపవలసి వచ్చును గాన అట్లు చెప్పఁదగదు.

ఒకవేళ యవియును ఉండియున్నను, చరమశ్లోకమునందలి సర్వశబ్దముయొక్క యర్థమునకు లోపము రాకుండుటకై నివృత్తిరూపమగు ధర్మమును త్యజించుటను తెలుపునట్టిదిగాను *సర్వశబ్దమును గ్రహింపఁగూడదా! యంటివేని యట్లు చెప్పఁదగదు. ఏలననఁగా, తనను సర్వేశ్వరునినిన్ని ఫలమునున్ను పరిశీలించినట్లయిన, యట్టి యకృత్యము లిచట ప్రాప్తించుట కవకాశము లేదని ముముక్షుప్పడియందు శ్రీపిళ్లైలోకాచార్యుల వారట్టి యాక్షేపమును పరిహరించి యున్నారు కదా!

* "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ" ఇత్యాది చరమ శ్లోకము. ఈ తావున "అన్నిధర్మములను వదలి నన్ను శరణుజొచ్చుము" అని భగవంతుండు ఉపదేశించి యున్నాఁడు. అన్నిధర్మములనఁగా నేవి యనెడి విచారణరాఁగా అవి యింతకుపూర్వము మోక్షోపాయములుగా నుపదేశింపఁబడినట్టి కర్మజ్ఞానభక్తులని ముముక్షుప్పడియందు చెప్పఁబడినది. ఈ తావున నొకశంక గలుగుచున్నది. అది యేమనఁగా అధర్మములను అథవా నిషిద్ధములను ఆచరింపకపోవుటయును ఒకధర్మమే కదా! అన్ని ధర్మములను త్యజింపుమని చెప్పినపుడు "అన్ని" యని చెప్పియున్నందున అన్నింటిని గ్రహింపవలయును గాన పైనిచెప్పిన నిషిద్ధధర్మపరిత్యాగ రూపమగు ధర్మమునున్ను త్యజింపవలయునని యర్థము ఏర్పడుచున్నది. అందువలన నిషిద్ధధర్మపరిత్యాగమును వదలుకొనుట యనఁగా నిషిద్ధధర్మముల నాచరింపుమని యుపదేశించినట్లు కదా యని యాక్షేపముయొక్క యభిప్రాయము.

అయితే యీ గ్రంథమున *"కాట్టినాలుమ్" ఇత్యాది వాక్యమున, నివృత్తిరూపధర్మత్యాగమును సర్వశబ్దము తెలుపునని యంగీకరించిన పిమ్మట యొక సంకోచ మెందుల కనియంటివేని, "పిణక్కుఱవరు క్షైచ్ఛయము నెరియుణ్ణాయుక్తై గ్రకణాక్కురు నలక్కుఱ్" అన్నట్లు స్వయముగ సర్వజ్ఞుండగు సర్వేశ్వరుండు షణ్మతముల వారి వాదము నశించునటుల, సన్మార్గమును విచారించి ప్రసాదించినట్టి చరమశ్లోకముకు నిషిద్ధానుష్ఠానము అంతరంగార్థ మంటమేని, గురు, మంత్ర, దేవతలను పరిభవించుటయు, విపరీతమైనట్టి యర్థమును గ్రహించుటయు, సమస్తములగు ఉపనిషత్తులయొక్కయును సారమగు సమస్తగీతాశాస్త్రియొక్కయును సారముయినట్టి, "ఉపాయాపాయనిర్ముక్తాం మధ్యమాం స్థితిమాస్థితః" అని చెప్పియున్నట్లు ఉపాయమున్ను అపాయమున్ను కానిదియగు ప్రపత్తికిన్ని పరిభవము కలుగుటం జేసి, వినాశముకు హేతువగును కదా! కావున "ఉచ్ఛిష్టమపిచామేధ్యం భోజనం తామసప్రియం" అని చెప్పియున్నట్లు అపరిశుద్ధములగు వస్తువులు తమోగుణప్రధానులకు తప్ప సత్త్వగుణ ప్రధానులకు త్యాజ్యములగును. సత్త్వరజస్తమో గుణములకు అధీనముగ ప్రవర్తించునట్టి చేతనులకన్ననో, అవి వారి వారి యా యా గుణంబుల కనుగుణముగ త్యాజ్యంబులును ఉపాదేయంబులును గాఁగలవు.

---

* "కాట్టినాలుమ్ తెళియ్ వన తెచ్చోల్ తిరాయిత్తు" = ఒకచోట "అన్ని" అను దాన నిషిద్ధానుష్ఠాన త్యాగమున్ను తెలుపఁబడెను..... అనునది ముముక్షుప్పడి వాక్యము. ఈ కావున "అన్ని" అను దానిని నిషిద్ధానుష్ఠాన పరిత్యాగరూప ధర్మమున్ను తెలుపునట్టిదానినిగా చెప్పారని

"సర్వం ఖల్విదం బ్రహ్మ" అన్నట్లు సమస్త పదార్థములు బ్రహ్మాత్మకములని తలంచియుండునట్టి యధికారులకు త్యాజ్యంబులయునవియును కలవా? యంటివేని యీ చేతనుండు సత్వరజస్తమోగుణాత్మకమగు ప్రకృతిని వదలి ముక్తుండయిన పిమ్మట కదా! సర్వము భగవత్సంబంధమయిన దనెడి తలంపువలన లీలా విభూతియంతయును అనుభవయోగ్యమగునది కాఁగలదు. ప్రకృతితోఁ గూడి యుండునట్టి వారయినను, సర్వేశ్వరుని కృప వలన మంచి జ్ఞానానందమును లభించిన వారగు శ్రీనమ్మాళ్వారులవంటివారును, ప్రహ్లాదుని బోఁటివారును అపరోక్షజ్ఞానముగః వారి సమస్త పదార్థములలోనును సర్వేశ్వరుని సాక్షాత్కరించి, విషశస్త్రాగ్నులయందు ప్రతికూలములనెడి భావన పోయి అరియుం శస్త్రమో తీయో విడమో యచ్చుదనెన్నుమయ్ వేవాళ్' (కోసినను కాల్చినను సర్వేశ్వరుండేయని భావించునది) అనియు, "నాగ్నిస్తాపాయ నైవాయం శస్త్రైశ్ఛిన్నో న చోరగైః క్షయం నీతో నవాతేన నవిషేణ న కృత్యయా సత్యాసక్తమతిః కృష్ణే దశ్యమానో మహోరగైః నవివేదాత్మనో గాత్రంతత్స్మృత్యాహ్లాదసంస్థితః" ప్రహ్లాదుని అగ్ని దహింపఁజాలక పోయెను. శస్త్రములు ఖండింపఁజాలక పోయినవి వాతము శోషింపఁజాలక పోయినది విషయమున్ను శోషింపఁజాలని దాయెను. ప్రహ్లాదుండు శ్రీకృష్ణునియందు మనస్సునుంచి వానిని స్మరించుట వలనఁ గలిగిన యానందము మూలముగ పాములు తనను పట్టి పీకుచున్నను తన శరీరమును తానెఱుంగక యుండె

యున్నాఁడే? యింక సంకోచ మేమున్నది? అని శంకాకారుని మది గలి
గెను. ఈ విషయమును ముముక్షుప్పడియందు మాముని చూపెను.

ను) అని చెప్పియున్నట్లు, అన్నియును అనుకూలంబులగు, ,,స ర్వభూతాత్మకే తాత జగన్నాథే జగన్మయే పరమాత్మని గోవిం దే మిత్రామిత్రకథా కుతః'' (సర్వవస్తువులలో నంతరాత్మగా నుండువాడును, జగన్నాథుండును, జగన్మయుండును, పర మాత్మయునగు గోవిందుని విషయమున నిది మంచిది, యిది చెడుదనెడి సమాచారమెక్కడిది?) అన్నట్లు సర్వమును సమా నభావముతో, చూచువారలయి, ,,పుక్కమునర్గువనెన్న పొరు విల్ శీర్ పూమియమె'' (తి. వా. ౬-౪-౧) (సర్వేశ్వరుని ఆనం దముగల యవ్వతీయుండందునా? నిరుపమానమగు క్షమ గలభూమి యందునా?) అవియారంభించి ,,యావయుమ్ యవరుం తానాయ్'' (తి. వా. ౩-౪.౧౦) (సకల అచేతనము లకును సకలచేతనములకును తాను అంతర్యామిగానుండి) అను నదియును, ,,నల్ కురవుమ్ శెల్వం నరకుం శువర్కముమాయ్'' (మంచి కులమును,సంపత్తు,నరకము, స్వర్గము వీటిలో తానే యంతరాత్మగానుండి) అనియు ,,నీరాయ్ నిలనాయ్ కాలా య్) (ఉదకమయి, భూమియయి, కాలమయి) అనియును చెప్పి యున్నట్లు పృథివ్యాది భూతములును, భూతములవలన నేర్ప డిన పదార్థములును తన్మూలన చేతనా చేతన పదార్థములును అ న్నింటిలోను వ్యాపించియుండి అవి యన్నియును తానే యని చెప్పదగినట్లు వానికి శేషభూతములై యున్నట్లు వాటిని తలం చియున్నారే తప్ప,అన్నియును బ్రహ్మాత్మకములని తలంచి ఉ న్నట్లు మొదలగు వాటిని భుజించి యుండ లేదే!

శ్రీ నమ్మాళ్వారులు ,,కాణవారాయ్'' (భగవంతుం డా! నాకు సేవ సాయింపుము!) అని ప్రార్థింపగా, ,,మేము

జగదాకారమును జూపించినామే? దానిఁ జూచి ధరించియుండ కూడదా? అని యడుగఁగా, రాజుయొక్క చరసాల మొదలగు ఐశ్వర్యమంతయును రాజపుత్రునికి తనతండ్రియొక్క యైశ్వర్యమని తలంచి యాదరింపఁదగినది యగునట్లు, అండములును, అండములలోనుండు దేవతలు మొదలుగాఁగల పదార్థములును, స్వర్గనరకములు మొదలుగాఁగల భోగభూములును, వాటిఁబొందుటకు హేతుభూతములగు పుణ్యపాపములును ఇవియన్నియును నిన్నువిడిచి వేఱుగా నుండుట కవకాశము లేదు, విశేషణముగాను నీకే శేషభూతములుగా నుండునవియని భావించుకొనెదము. ఇంతియే కాని, "అఝుక్కుప్పదిత్తైవుడంబా" అన్నట్లు హేయ వస్తుసముదాయమైనదియు, స్వరూపమును గప్పివేయునదియు, విపరీతజ్ఞానమును గలుగఁజేయునదియునునగు జగత్తుయొక్క యాకారము, దేదీప్యమానమగు శరీరమువలెనే నాకనుభవయోగ్యమైనదా? "కూరారాఝి వెణ్శంగేందిక్కొడియేన్ పాల్వారాయ్" (పదునుగలచక్రమును శంఖమునున్ను ధరించుకొనినవాఁడవై క్రూరుండనగు నాకు సేవసాయింపుమా?) అన్నట్లు అసాధారణమగు దివ్యమంగళవిగ్రహముతో సేవసాయింపమని "నీరాయ్ నిలనాయ్" (తి.వా.) అను తిరువాయ్మొళియందు శ్రీనమ్మాళ్వారులు ప్రార్థించియున్నారు కదా! పిరాట్టులయొక్కయును, నిత్యసూరులయొక్కయును, ముముక్షువులయొక్కయును నడవడికలన్నియును కలవారగుటంజేసి, మోక్షావస్థ ననుభవించు నప్పుడు, సమస్తపదార్థములును భగవదాత్మకములని యనుసంధించుకొనునట్టి శ్రీనమ్మాళ్వారులే స్తన్యపానము మొదలగునవి యన్నియును ప్రకృతి సంబంధము

గలవి యని వాటినన్నింటిని విడిచిపెట్టి, "ఉణ్ణుమ్ శోఱు పరుగునీర్ తిన్నుమ్ వెత్తిలైయుమెల్లామ్ కణ్ణన్" (తినేయన్నమును, త్రాగే నీళ్ళు, వేసుకునే తాంబూలమును అన్నియును శ్రీకృష్ణుండే) అన్నట్లు ధారక, పోషక, భోగ్యంబులు మూడున్ను సర్వేశ్వరుండేయని యనుసంధించుకొని, ప్రకృతి సంబంధము గల వస్తువులంగాని స్పృశించునట్టి సంసారులగు చేతనులం గంటితోంజూడక, "కోడు వులకంకాట్టేలే" అనియు, "ఐమ్పైరుమన్న వులకియర్కెల్లా" అనియు, "నాట్టారోడియల్ వొழிన్దోమ్" అనియు, "పణ్డేకొణ్డోమ్ శామారే" అనియు సీతావుల శరీరమును విసర్జించుటకై ప్రార్థించినారు కదా! కావున బ్రహ్మాత్మకము లయినంతమాత్రమున, ప్రాకృతవస్తువులు ముముక్షువులచే స్వీకరింపదగినవి యని చెప్పందగదు.

పరిశుద్ధమైన యాహారమును భుజించుటచే మనస్సుపరిశుద్ధమగుననియు, మనస్సు పరిశుద్ధమైనందున జ్ఞానము కలుగుననియు, జ్ఞానమువలన మోక్షముకలుగుననియును శాస్త్రమునం జెప్పియున్నందున, నట్టి జ్ఞానము కలుగుటకు విరుద్ధములయినవి యన్నియును త్యజింపవలసినవియే కదా. అధ్యాత్ములకు సర్వేశ్వరుండు ఇంచుకైనను అజ్ఞానములేనిజ్ఞానానందము నొసంగియుండుటంజేసి, వారికి ధారకాదులన్నియును సర్వేశ్వరుండే యగుట తగియున్నది. అది లేనట్టి వారలగు ముముక్షువులకు సత్వగుణమును వృద్ధిపొందించునట్టి పదార్థములే స్వీకరింపవలసినవి. కావున జాతిదుష్టములగు పదార్థములు త్యాజ్యములు.

—* ఆశ్రయదుష్ట నిమిత్తదుష్ట పదార్థముల విచారము *—

ఆశ్రయదుష్టములనఁగా—నిందితులు పాతకులు, చండాలులు, వీరియభిమానముచే దోషవిశిష్టములయినట్టి పదార్థములు. నిమిత్తదుష్టములనఁగా—శ్రాద్ధము, శాంతి, మొదలగు కారణములవలన సేయఁబడినవియు, వెండ్రుకలు పడినవియు, ఉచ్ఛిష్టములును, నీచులచే స్పృశింపఁబడినవియును మొదలగునవి. ఇట్టి మూఁడువిధములగు దుష్టవస్తువులను పరిత్యజించుట యాహారనియతి యని చెప్పఁబడుచున్నది.

—* సహవాసనియతి విచారము. *—

సహవాసనియతి యనఁగా—దేహాత్మాభిమానాదులుగలవారును, దేవతాంతర, ప్రయోజనాంతర, సాధనాంతరపరులును, స్వతంత్రులు మొదలగు ప్రతికూలులఁ జూచినట్లయిన సర్పమును అగ్నిని జూచినట్లు, దగ్గిరకుపోవుటకు భయపడువారై, జ్ఞానానుష్ఠానములు ఆకారముననే తెలియవచ్చునట్లు యున్నట్టి పరమాప్తులతోఁ జేరియుండుట.

— అనువర్తన నియతి విచారము. —

అనువర్తననియతి యనఁగా—ద్రవ్యార్జనాదులకుఁ గాను రాజద్వారములయందు సంసారుల ననువర్తించి తిరుగకుండ, జరుగునది యంతయును కర్మాధీనముగాఁ జరుగుననుకొని, యందులకై మనస్సును కష్టపెట్టక, సదాచార్యుని యాశ్రయించుకొని యుండుట.

కావున నీపైని చెప్పిన జ్ఞానానుష్ఠానములు కలవాఁడే సదాచార్యుండని చెప్పఁబడుచున్నాఁడు. జ్ఞానహీనుండు గ్రుడ్డివానివంటివాఁడు. అనుష్ఠానహీనుండు కుంటివాని వంటివాఁడు.

కర్మ జ్ఞానములు వుండేటి కదా? అవియున్న తనను ఆశ్రయించినవా
రును దరిచేరగలరు? కావుననే "ఉభాభ్యామేవ పక్షాభ్యామా
కాశేపక్షిణాం గతిః। తథైవ జ్ఞానకర్మభ్యాం ప్రాప్యతే భగవాన్
హరిః" (రెండు రెక్కలనాధారముగాఁగొని పక్షులు ఆకాశము
న నెగుడగలిగినట్లు, జ్ఞానానుష్ఠానముల రెంటిమూలముగ ఈచే
తనుండు సర్వేశ్వరుని బొందగలడు) అని శాస్త్రమునఁ జెప్పఁ
బడియున్నది కదా! "త్యజధర్మమధర్మంచ — ఉపాయాపాయని
గ్రహౌ మధ్యమానాం స్థితి మాస్థితః। ఉపాయాపాయ సంయోగే
నిష్ఠయా హీయతే సయాం" అన్నట్లు శరణాగతుండైన ముము
క్షువుకు విధినిషేధములు రెండును త్యాజ్యంబులుగా నుండ,
రజస్తమోగుణంబులమూలముగ మనస్సుచెడి "యయాధర్మమ
ధర్మంచ కార్యంచాకార్యమేవచ అయథావత్ప్రజానాతి బుద్ధి
స్సాపార్థ రాజసీ" (దేనిమూలముగ ధర్మమున్ను అధర్మము
న్ను కృత్యమున్ను అకృత్యమున్ను ఉన్నవియున్నట్లు తెలియ
రావో, అది రాజస బుద్ధియని చెప్పబడుచున్నది) అనియు,
"అధర్మం ధర్మమితి యా మన్యతే తమసావృతా సర్వార్థాన్
విపరీతాంశ్చబుద్ధిస్సా పార్థ తామసీ" (ఏబుద్ధి తమోగుణావృత
మై ఉన్నవస్తువులను విపరీతముగాఁదెలిసికొనుచున్నదో, అది
తామస బుద్ధియనఁబడుచున్నది) అనియును చెప్పియున్నట్లు,
ఉన్నదున్నట్లు తెలిసికొనక విపరీతములగు అర్థముల ప్రకార
మనుష్ఠించుకొనువాఁడై, దానినే యితరుల కుపదేశించుచు,
"శ్రుతిస్స్మృతిర్మమైవాజ్ఞా యస్తాముల్లంఘ్య వర్తతే। ఆజ్ఞాచ్ఛేదీ
మమద్రోహీ మద్భక్తోపి న వైష్ణవః" (శ్రుతియును స్మృతియు
ను నాయొక్క యాజ్ఞ. ఎవఁడు వాటి నతిక్రమించి ప్రవర్తించు

చున్నాఁడో, వాఁడు నాభక్తుండైనను వైష్ణవుండుకాఁడు) అని
యు, "ప్రియాయమమవిష్ణోశ్చదేవదేవస్యశార్ఙ్గిణః మనీషీవై
దికాచారం మనసాపి నలంఘయేత్ యథాహివల్లభోరాజ్ఞోన
దీంరాజ్ఞా ప్రవర్తితాం లోకోపయోగినీంరమ్యాం బహుసస్యవి
వర్ధినీంలంఘయన్ శూలమారోహేదనపేక్షో పితాంప్రతి। ఏవం
విలంఘయన్ మర్త్యమర్యాదాం వేదనిర్మితాం ప్రియోపినప్రి
యోమేసౌమదాజ్ఞావ్యతివర్తనాత్"(రాజుచే యేర్పాటుచేయ
బడినదియు, లోకోపకారకమయినదియు, సుందరమయినది
యు, ఎక్కువ సస్యమును వృద్ధిపొందించునదియునగు నదిని త
నకెట్టియు ప్రయోజనములేకున్నను దానిఁ జెడఁగొట్టినచో ఉరి
తీయబడునట్లు, నాయొక్క యాజ్ఞయగు వేదమునందు చెప్పి
యున్నట్టిమర్యాద నతిక్రమించునట్టి మనుజుండు నాయాజ్ఞనతి
క్రమించుటంజేసి నాకు ప్రియుండుకాఁడు) అనియును సాయిం
చియున్నట్లు భగవదాజ్ఞరూపములగు వైదికమర్యాదల నతి
క్రమించి, యందులకు విరుద్ధములయిన దుష్ప్రవర్తనములమూ
లముగ భగవంతుని కయిష్టుండై తానును నశించి తన నా
శ్రయించిన శిష్యునిన్ని నశింపఁజేసి, తనతోఁగలిసిన వారిలో
కొందఱు తనను ఆశ్రయించియు, మరికొందఱు తనను అనా
దరణచేసియును నశించునట్లు, చెడుమార్గమునఁబోవుచు తనను
ఆచార్యునిగా భావించుకొని ఖ్యాతిని, స్వలాభమును, గౌరవము
నున్ను అనువర్తనమునున్ను అపేక్షించి, విపరీతమైన నడవడిక
గల శిష్యులఁ జేర్చుకొని, వారియొక్క దురభిమానదూషిత
మగు ద్రవ్యమును స్వీకరించి, యందు మూలముగ జీవనము
చేయువాఁడుకాకుండ, శ్రీమన్నాథమునులు, శ్రీయామునాచా

ర్యులు. శ్రీభాష్యకారులు, శ్రీగోవిందభట్టరు, శ్రీలోకాచార్యు
లవారు. శ్రీమణవాళమహామునులు మొదలగు వారి శ్రీసూక్తు
లను, వారి యనుష్ఠానంబులనున్ను పరిశీలించి, దివ్యజ్ఞానసంప
న్నులగు ఆళ్వారుల దివ్యప్రబంధములయందును, వారి యర్థ
ములను విశదపరచునవి యగు శ్రీవచనభూషణాది సకల సం
ప్రదాయగ్రంథములయందును సంసారములోనుండునట్టి చేతను
లను విడిపించుటకై రచింపబడినట్టియే సూక్తులను అతిక్ర
మింపక, వేదశాస్త్రవిరుద్ధంబులగు దురాచారములను బొత్తు
గనదలివేసి, లోకవిరోధమునకుగాను, శిష్యుల ప్రోత్సాహమునకు
గాను, తమకుతామే వారాచరించుటకు గానున్న విషయనిష్కర్షించి
పోయిన శాస్త్రవిరుద్ధ కర్మంబులు మొదల మోక్షోపా
యంబులవేసి బుద్ధిని మహాపాతకములనుపరచి బోధించి వదలి,
మరి విడయుగి ప్రవర్తించుచు, తనను స్వాచార్యస్వతంత్రు
నిగా జేసికొన్నది సహాధ్యాయినిగాను, ఉపదేశఫలమును మంగ
ళాశాసనార్థము తనగానును తలంచి, తనచే నిరుపాటుచేయబడి
నట్టి శిష్యులందు తనకున్నదంతయును ఆచార్యశేషమని తలం
చి, తనకు సమర్పించి తాను నిశ్చింతుడై యుండగా, వాటిన
న్నంటిని తాను సిక్షించి, వానికి తిరిగి యిచ్చివేసి. మీరును
మూలో సంబంధించినవియును అన్నియును ఆచార్యాధీనము
లయినవిగాన, వాటినిమీరు యథోచితముగ భగవద్భాగవత
కైంకర్యములయందు వినియోగపరచుకొనునది యని నియ
మించగా, తన యనుజ్ఞవలన, తగిన విధమున భగవద్భా
గవతవిషయములందును, తన జీవనము విషయమునను సంబం
ధము గలవాడై యుండి మరల తనను ప్రార్థించి యిమెనతావి

యూర్ యూనార్ సందనీకొం...క్కి నదే" (నా ప్రాణమును నా తంత్రీయును నీవే) అన్నట్లు, మనకాం...హితుం... ...ంకర్యము గా సమర్పించినట్టి ద్రవ్యము ...ంగీకరింపనిచో, తనను విడిచి పెట్టునేమో యనుకొని, తాను అద్రవ్యముగాని భగవద్భాగవతాచార్యుల విషయమున ...ంకిర్య మునన్నా, "ఋతా మృతాభ్యాం జీవేత ప్రవన్నోయాపదా...షం" (ఋతము ...లమునను, అమృతము ...లమునను ప్రపన్నుడు ...వించునని) అన్నట్లు "ఋతముం...సిం... ...యు ...మృతం ...ద ...సూచితం) ఋతామృతము లనబడు అక్షయపాత్రి ...నను సత్వగుణ ప్రధానులను పరిశుద్ధ...నవారు ...యాచితముగా సమర్పించిన ద్రవ్యము ...లముగను ...వనముగ జరుపుకొనుచు, శిష్యుని యెడల కృపయును, స్వాచార్యుని విషయమున పా...తంత్ర్యమును, స్వ...వనము విషయమున ...రాగ్యమును గ...వాడై అహంకారాదికాములుల మూలముగ బాధపడనివాడై లోకహితముగోరున ...డై ప్రకృతిసంబంధమువలన శిష్యుం డొకవేళ తప్పుదారిన పోయినను క్షమించి, వాని స్వరూపము నుచక్కచేసి, వానిని వదలకుండ స్వరూపమును కాపాడుకొ నుచు పోవువాడు ఆచార్యుండు.

—* ఆచార్యత్వ ద్వైవిధ్యము. *—

ఆచార్యత్వమనునది ఘటకత్వమనియు, ఉపాయత్వమని యును ద్వివిధము. ఘటకత్వమనగా—దిగ్గుపాటయి ...ంకర్య పరులగుట ...లయిన వారిని "సంవత్సరం తదర్ధంవా మాసత్రయమథాపివా" అన్నట్లు సంవత్సరము గాని, ఆరు మాసము లు గాని, మూడు మాసములు గాని, వారి హృదయమును పరీ

క్షించి, వారు ప్రాకృతవిషయవాసనారుచుల విషయమున ప్రాణము విసికి పరమార్తులయిన దానిఁగని, అనన్యప్రయోజనులై మంగళాశాసనపరులు కాఁదగుదురని తోఁచిన పిమ్మట, వారిని భగవంతునిలోఁ జేర్చి, శరణాగతులనుగాఁ జేసి, స్వరూపానురూపముగ నడుచుకొనునట్లు శిక్షించుట.

ఉపాయత్వమనఁగా—స్వరూపానురూపములగు ననుష్ఠానాదులను బోధించినచో, వాటిఁ దెలిసికొనుటకుఁ దగిన జ్ఞానము గాని, అనుష్ఠించుకొనుటకుఁ దగిన శక్తిగాని, లేనట్టి బాలురు, మూఁగవాండ్రు, జడులు, అంధులు, కుంటివాండ్రు, చెవిటివాండ్రు మొదలయిన వారు భగవంతుని నిర్హేతుకకటాక్షము గలవారును, సంసారసంబంధములగు పనుల యెడల వైరాగ్యమును జన్మజరామరణాదుల విషయమున భయమును కలిగి, ఆర్తులగు వారిం జూచి దయాపరవశులై జ్ఞానానుష్ఠానోపదేశములను గ్రహించుటకు యోగ్యతలేనందున వారికిగాను తానే శరణాగతి చేసి, యౌషధమును సేవించుటకు యోగ్యతలేని చంటి బిడ్డకు జబ్బు వచ్చినట్లయిన, తాను ఔషధమును తిని తన పాలవలన నాబిడ్డయొక్క రోగమును బోగొట్టునట్టి తల్లివలెనే, వారిని యభిమానించి తమ తీర్థప్రసాదములమాహాత్మ్యమువలన వారు సంసారమునుండి యుజ్జీవించునట్లుచేయుట.

మూఁగవాఁడొకృఁడు ఆర్తుండుగా నుండుటఁగని, శ్రీ భాష్యకారుల వారు వాని విషయమున దయగలిగి, తమయొక్క శ్రీపాదంబులఁ జూపించి, వాటిని హృదయమునఁ బెట్టుకొనుమని చేతితో సంజ్ఞ చేసి వాని శిరస్సున నుంచిరి. ఈ సందర్భమును శ్రీ కూరత్తాళ్వారులు చూచి "అయ్యో మన

ము కూరవంశమునఁ బుట్టి శాస్త్రాభ్యాసముఁ జేసి చెడిపోయి నాము. మనమున్న ఒకా ...గవాఁడుగాఁ బుట్టి నట్టయితే పరగతస్వీకారము లభించి యుండునే యని పశ్చాత్తాపపడిరి.

—* త్యాజ్యములను గురించిన విచారము. *—

వీరు జ్ఞానానుష్ఠానములను లభింపుట కై కష్టులయినను ప్రవృత్తి నివృత్తుల కార్యభూతులగు చేతనులగుటంజేసి, ప్రతికూలంబులగు వాటిని వదలుకొనవలయును. ప్రతి కూలంబులనఁగా అహంకారమును, మమకారమును, పరహింసయును, పరనిందయును, పరస్తోత్రమును, పరదారపరిగ్రహమును, పరద్రవ్యాపహారము మొదలయినవియును, సత్వగుణమును చెడగొట్టునవియును, రజస్తమోగుణ పోషకములునగు అభక్ష్య భక్షణమును, అపేయపానమును, గ్రాగ కూడనివాటిఁ (దాగుట) దేవతాంతర, సాధనాంతర, విషయాంతరముల యెడలఁ ప్రీతియును, భగవద్భాగవతాపచారములు మొదలగునవి. వీటిని వదలని యెడల, సదాచార్యాభిమానము సంయుతము రక్షింపఁజాలదు దృష్టాంతము—ఒక మడిలో నిండుగ సస్యమున్నట్టయినను, ప్రక్కనుండు మడిలోని సస్యము ఆమడిని విడువలనఁ గట్టిన తేమవలన వృద్ధిపొంది ఫలించును. ఇంతియెకాని తుంగ మొదలుగాఁగల కలుపు పెరిగి వేఱుపారకుండ చేయునట్టి భూమియందుండు పయిరును ప్రక్కభూమిలోనుండు నీరు రక్షింపఁజాలదు కదా! అయితే, “అచ్ఛేవ్యసచ్ఛేపి శరీరవర్తి శ్రేయస్కరీ సద్గురు పాదసేవా సమిత్సు శుచ్చేదక కస్తురియుక్తాన రసేన హైమీకరణం సమానం” పరిశుద్ధులయినను అపరిశుద్ధులయినను, సద్గురువును సేవించినచో ఉజ్జీవింపగలరు

దృష్టాంతము — సమిత్తుయొక్క రసము వలన కత్తి బంగారమగు నుగదా) అన్నట్లు రసగుళిక కొడవలినిన్ని కత్తినిన్ని తారతమ్యము లేకుండ లోహ శస్త్రములను బంగారముగాఁ జేయునట్లు, పుణ్యాత్ములనియు పాపాత్ములనియును భేదము లేకుండ, సదాచార్య సంబంధ మందఱిని యుద్ధరింపఁజేయునదియని చెప్పియున్నదంటివేని, దృష్టాంతమున, కొడవలియును కత్తియున్ను అచేతనంబులయినందున ఛేదకత్వము తత్కర్తయగు చేతనుని నధీనంబై రసమునఁ గలశక్తివలన బంగారమయినవి. అట్లు యీచేతనుండును స్వాచార్యాధీనంబులయిన సత్తమొదలగునవి కలవాఁడై, తానొక్కటిదానిఁ జేయక అచేతనమువలెనే పరాధీనుండయినట్లయిన, అతఁడు జ్ఞానానుష్ఠానంబులు లేవనెడి కొఱతలేకుండ, సదాచార్యుని సంబంధమువలన ముక్తుండగును. అయితే ప్రతికూలంబులగు వ్యాపారములున్నట్లయిన, నశించిపోవును. దృష్టాంతము — శిష్యాచార్య సంబంధముకు ఎల్లభూమియగు శ్రీకూరత్తాళ్వారుల సంబంధముగలవాఁడయినను, * వీరసుందరుఁడను రాజు భాగవతాపచార

* పూర్వమొకప్పుడు వీరసుందరుఁడను రాజొక్కండుండెను. అతండు శ్రీకూరత్తాళ్వానుల శిష్యుండు. కూరత్తాళ్వారుల కుమారులగు భట్టరుకాలమున నతండు శ్రీరంగమున ప్రాకారముఁ గట్టింపఁ బూని ప్రాకారమువచ్చుదారిలో పిళ్లైపిళ్లై యాళ్వాన్ సన్నిధియున్నందున దానిని తప్పించి కట్టితే ప్రాకారము వంకరగా నుండునుగాన, నది నేరుగా నుండవలయునని తలంపుతో పిళ్లైపిళ్లైయాళ్వాన్ సన్నిధిని పడగొట్టివేసి ప్రాకారమును నేరుగా కట్టించుకొనిపోయెను. ఆసందర్భమున భట్టరువారు పిళ్లైపిళ్లైయాళ్వాన్ సన్నిధిపురాతనముగా నున్నదనియు దానిని పడద్రోయ

ముపలన నశించిపోయినాడు గదా! కావున నిషిద్ధానుష్ఠానము గల వానికి సదాచార్య సంబంధ మున్నను అతండు ఉజ్జీవింప నేరడు.

‘‘అచ్ఛేష్యనచ్ఛేషి’’ అను ప్రమాణమున పరిశుద్ధుండైనను, అపరిశుద్ధుండైనను, ఉజ్జీవింపఁగలడని చెప్పియున్నదంటివేని, అది యంతికమునందు జరిగినదానిని గుఱించి చెప్పుచున్నది. అదెట్లనిన, ‘‘పాపిష్ఠః క్షత్రబధుశ్చ పుండరీకశ్చ పుణ్యకృత్। ఆచార్యవత్తయా ముక్తౌ తస్మాదాచార్యవాన్ భవేత్’’ అన్నట్లు ఆచార్యుని యాశ్రయించుటకుఁ బూర్వము పుణ్యాత్ముండయినను పాపాత్ముండయినను, సదాచార్యుని యాశ్రయించి, వానికి పరతంత్రుండైనట్లయిన, పూర్వమొనర్చిన పుణ్యపాపములు నశించి * క్షత్రబంధు వనియు,

కుండ దానిని తప్పించి దానిచుట్టును ప్రాకారము గుండ్రముగా వచ్చునట్లు కట్టించవలసినది యనియు, అంతసపూర్వము తిరుమంగైయాళ్వారులు కట్టించినప్పుడును శ్రీతొండరడిప్పొడియాళ్వారుల సన్నిధి అడ్డమురాగా దానిని చెడఁగొట్టకుండ దానిని తప్పించి ప్రాకారమును కట్టించినారనియు నిట్లు బహువిధముల చెప్పుచుండిరి. అంతట వీరసుందరునికి కోపమువచ్చి తనరాజ్యమున నుండకూడదని భట్టరువారిని నిర్బంధించిరి. అంతట భట్టరువారు తమశిష్యులగు నంజీయరు వారితోఁగూడ తిరుకోట్టియూరిలో నివసించుచు అచటనే తిరువరుత్తమును వ్యాఖ్యానము సాయించినారని పెద్దలు చెప్పుదురు.

పూర్వ మొకప్పుడు క్షత్రబంధువను రాజొక్కఁ డుండెను అతఁడు మాంసాహారి. అతని నౌకరులు ప్రతిదిన మతనికి మాంసముఁ గొని వచ్చియిచ్చుచు నొకనాఁడు మాంస మిచ్చుటకు దొరకనందున నొకపశి

*పుండరీకుండను పాపాత్ములును పుణ్యాత్ములును సదాచార్య సంబంధమువలన ఉజ్జీవించినట్లు, ఉజ్జీవించుదురని చెప్పఁబడినది. ఇంతేకాని, "దురాచారోపిసర్వాశీ కృతఘ్నో నాస్తికః పురా సమాశ్రయేదాదిదేవం శ్రద్ధయాశరణం యది। నిర్దోషం విద్ధి తం జంతుం ప్రభావాత్పరమాత్మనః" (ఇంద్రకుముందు దు

ష్టమాంసముఁ గొనిపోయి యిచ్చిరి. దానిని భుజించినది మొదలు ఆరాజు నరమాంస భక్షణమున నాశగలవాఁడై నరమాంసమును భక్షించుచు క్రమేణ మనష్యులను పీకితినుట కారంభించెను. అంతట మంత్రులతని చేతి కొక కత్తినిచ్చి యరణ్యమున వదలిరి. అతఁడును ప్రతిదినమును కనపడు జంతువులనెల్ల నరికి తినుచుండెను. అంతట ఒకనాఁడు నారదమహర్షి యతనిఁజూచి నరుకునప్పుడెల్ల "గోవింద" యను నామము నుచ్చరించి నరుకుమని యుపదేశించెను. ఆదినము మొదలుకొని యతండు గోవింద నామ సంకీర్తనముచే ముక్తుండాగెను. కృతఘ్నుండు పాపిష్ఠుండయినను నారదుండను సదాచార్యుని సంబంధమువలన ముక్తుండాయెనని యభిప్రాయము.

* పుండరీకుండను మహర్షి చిరకాలము తపస్సుచేసి దానివలన నుపయోగము లేనందున శ్వేతగిరియను దివ్యదేశమున నందనవనము నొక దానిని నిర్మించి యందు పూజలమూలముగ ముక్తినిబొందుటకై యత్నించుచుండెను. ఒకదినమున భగవంతుండు ప్రత్యక్షమై నీకేమికావలయునని యడుగఁగా, మోక్షము నీయుమని కోరెను. నీ నందనవన మెక్కడ? మోక్ష మెక్కడ? అని యడుగఁగా, నాకు తెలియదనెను. అంతట భగవంతుఁడె యాచార్యుండై మోక్షమనునది భగవత్కృపవలన గలుగునది కాని, సాధనాంతరములమూలముగ కలుగునది కాదని యుపదేశించి మోక్షము నొసంగెను. ఈతఁడు తపోబలముగల పుణ్యాత్ముండయినను, సదాచార్యుని సంబంధమువలన మోక్షమును లభించినాఁడని యభిప్రాయము.

రాచారుండైనను, అభక్ష్యభక్షణ చేయువాఁడైనను, కృతఘ్నుండైనను, నాస్తికుండైనను, భగవంతుని యాశ్రయించి శరణాగతుండైనచో, పరమాత్మ్మయొక్క యనుగ్రహమువలన ఆతండు నిర్దోషుండగును) అను ప్రమాణవాక్యమున « ఇంతకు ముందు'' అని యిట్లు సంశయము లేకుండ స్పష్టముగానే చెప్పియున్నది కదా! «పయిలుం తిరువుడయార్ యెవరేలుమ్'' (భాగవత వైభవముగలవారు యెవరైనను) అను శ్రీతొండరడిప్పొడియాళ్వారుల శ్రీసూక్తికిన్ని ఇదియే యర్థము కాఁగలదు. ఇంతియే. ఆశ్రయించినపిమ్మటనున్ను బుద్ధిపూర్వకముగా దురాచారపరుండైనట్లయిన అట్టి యాశ్రయణమే రద్దయిపోవును. కావున సంసారబద్ధుండు గాను, దేహాత్మాభిమానిగాను, దారాపుత్రధనాదులయం దాసక్తి కలవాఁడుగాను, విషయప్రవణుండు గాను, రాగద్వేషాదులు కలవాఁడుగాను, నడచుకొనుచు మనకు సదాచార్యసంబంధ మున్నది కదా! భగవత్సంబంధమున్నది కదా!యని తలంచుకొని దురభిమానియగుట కవకాశము లేదు కావుననే కదా! ప్రపన్నునికి సంసారబీజము నశింపవలయునని శ్రీ తిరుక్కోట్టియూరు నంబిగారు సాధించి యున్నారు, «అనాత్మన్యాత్మబుద్ధిర్యా అస్వేస్వమితియామతి:'' అన్నట్లు ఆత్మకానిదానియం దాత్మయనెడి తలంపును, తనదికాని దాని యందు తనది యనెడితలంపును కదా!సంసారబీజమనునది. ఈ పైరెండును కదా! అన్నియనర్థంబులకును మూలకారణములు. «అవిద్యాతరుసంభూతి బీజమేతద్ద్విధాస్థితం'' (అవిద్యయనెడి వృక్షమువలనఁగలిగిన బీజములు రెండు) అన్నట్లు ఈరెండును ఉన్నంతవరకును ఎంతజ్ఞానవంతులయినను, సంసారబంధ

ము నశించి భగవత్ప్రాప్తి గలుగునని తలంచుట కవకాశము లేదు. ఈవిషయమును మనస్సునందుంచుకొనియే శ్రీనమ్మాళ్వారులు “యాననదెన్నుమై వేర్ ముతల్ మాయ్త్తు ఇవైశేర్న్ది” (మీరు మీదియనెడి అహంకార మమకారములను వేరుతో (మూలముతో) తెంచివేసి కడతేరునది) అను తావున భగవంతుని యాశ్రయించినప్పటికిన్ని, సంసారబీజములగు ఈ రెంటను ఉన్నట్లయిన ఉపయోగములేదు, కావున ఈ రెంటిని బొత్తుగ నశింపజేసి అటుపిమ్మట భగవంతుని యాశ్రయించునది యని స్పష్టముగాఁ దెలిపియున్నారు.

ఈద్వివిధములగు అహంకారమమకారములును, వాటి మూలకముగ సంభవించునవియగు అర్థకామపరవశతయును, భాగవతాపచారమును ఈ మొదలగువాటిలో నొక్కటియును లేకున్నను, ఇవి సంప్రాప్తించుట కవకాశమిచ్చునది యగు శరీరముతో నుండుటనే హేతువుగాఁగొని యెక్కువ భయముకలవారై “యానేయెన్ఱనతేయెన్ఱిరుందేన్” (నేనే అనియు నాదేయనియును ఉండినాను) అనియు, “పలనీ కాట్టిప్పడుప్పాయో విన్నంగెడుప్పాయో” (అనేకములను జూపించి నీవు నన్ను ఇంకను చెడిపెదవా) అనియు, “విణ్ణుళార్పెరుమాఱ్కడిమై శెయ్వారైయుమ్ శెఱుమైంబులనివై మణ్ణుళెన్నైప్పెఱ్ఱాలెన్ శెయ్యా” (పరమపద నివాసుల కధిపతియగు సర్వేశ్వరునికి కైంకర్యమొనర్చునట్టి నిత్యసూరులనున్ను చెరుపునట్టి పంచేంద్రియములు భూలోకమునందుండునట్టి నన్ను ఆక్రమించినట్లయిన నేమి చేయగలను) అనియు, “కులముదలడుమ్ తీవినైక్కొడువన్ కుళియినిల్ వీళ్క్కుమైవరై వల

ముతల్ కేషుక్కున్ వన్ మేతగ దరుళ్ కండాయ్" (అనాదిగా చెడుపనుచేయునవియు, క్రూరమయినగుంటలోఁ పడఁద్రోయునట్టివియగు పంచేంద్రియములను త్రేళ్లతోఁగూడ పోఁగొట్టునట్టివరమును కృపజేయుమా) అనియు "అరుళాయుయ్యుమారెన క్కే" (దాసునికి యుజ్జీవించుమార్గమును కృపచేయుమా) అని యిట్లు శ్రీ నమ్మాళ్వారులును, "అమర్యాదః క్షుద్రః నృపశుర శుభస్యాస్పదమపి | అనిచ్ఛన్నప్యేవం" "కృపయాత్వమేహైవం భూతం ధరణిధర మే శిక్షయ మనః" (నేను మర్యాదలేనివాఁడను, నీచుండను, పశువువంటివాఁడను, అమంగళములకన్నింటికిని పుట్టినిల్లయినవాఁడను. ఓ సర్వేశ్వరుఁడా! ఇట్టివాఁడనగు నాయొక్క మనస్సును కృపతో శిక్షింపుము) అని యిట్లు పరమాచార్యులగు శ్రీ యామునాచార్యులవారును, "శబ్దాదిభోగరుచిరన్వహమేధతే మే — వృత్త్యా పశుర్నరవపుః — దుఃఖావహోహమసి శంతవ — శబ్దాదిభోగవిషయా రుచిరస్మదీయా నష్టాభవత్విహ భవద్దయయా యతీంద్ర" (శబ్దాదిభోగముల విషయమగు ప్రీతి ప్రతిదినము నన్ను బాధించుచున్నది — నేను నడవడికను బట్టి చూచితే మనుష్యశరీరముగల పశువును — ఎల్లకాలము కష్టములోఁబడియుండువాఁడను. ఓ యతిరాజ! శబ్దాదిభోగములయెడల నాకుఁగల ప్రీతి నీయొక్కదయవలన నశించుగాక) అని యిట్లు మా ఆచార్యులగు శ్రీమణవాళమహామునులును ప్రతికూలంబులయినవాటిని తలంచుకొని దుఃఖపడి వాటినిరాకుండ చేయుటకై ప్రార్థించియున్నారు కదా! కావున భగవత్సంబంధము

గాని సదాచార్యసంబంధము గాని ప్రతికూలంబులున్నవారి విషయమున నుపయోగపడదని తెలియుచున్నది.

శిష్యాచార్యు లుభయులును చెడి పోదగియుండువారు కావున, వారిలో నొక్కరిని వేఱొక్కరు కాపాడుకొనుచు శిష్యుండు చెడుదారిని పోవుచున్నట్లయిన, ఆచార్యుండు వానిని మందలించి శిక్షించునది. ప్రకృతితోనుండుటచే ప్రామాదికముగ ఆచార్యుండు చెడుదారినిపోవుచున్న చో, «గురుం రహసి బోధయేత్'' అన్నట్లు ఏకాంతముగానుండునప్పుడు వాని రెండుపాదములను బట్టుకొని హితమును బోధించి, వీరికిదుర్బుద్ధిపోయి, పరిశుద్ధులగునట్లు, «అవర్ కణ్ణాళాత్తే అమలంగళాక విళిక్కుమ్'' (అతఁడు పరిశుద్ధుండగునట్లు కటాక్షించును) అని సాయించినట్లు విశేషముగ కటాక్షింపవలయుననియు, «హితత్తై మాఱ్ఱి డినడత్తక్కడవన్'' (హితమునుగుఱించి మార్చినడచుకొనఁగలఁడు ౩౨వా) అని (శ్రీ) వచనభూషణమున సాయించినట్లు, సర్వేశ్వరుని ప్రార్థించు జాగరూకుండై ప్రవర్తించునది. ఈ పైనిచెప్పినప్రకారము అధికారిగానుండువాఁడును, సదాచార్యసంబంధముగలవాఁడును, మంచిశిష్యునికుండవలసిన గుణములుగల ముముక్షువుకు «తానే వైకుందం తరున్'' అన్నట్లు సర్వేశ్వరుండే స్వయముగ ఈచేతనుండు తననుచేరునట్లు చేయును.

కావున చేతనులనెడి తారతమ్యమునుబట్టి ఆచార్యునికి సంతోషముఁగలుగఁజేయుటకై (1) జ్ఞాన, (2) వ్యవసాయ, (3) ప్రేమ (4) సమాచారములును, వారిలో జ్ఞానవంతులుకాని

---

(1) స్వరూపయాథాత్మ్యజ్ఞానము (2) ఉపాయాధ్యవసాయము (3) కైంకర్యప్రీతి (4) అనుష్ఠానము.

అశక్తులున్న ప్రతికూలంబులయినవాటి నాచరింపకుండుట యనునది అవశ్యముగ నుండవలయును. ఇవి యూచార్యాభిమాన నిష్ఠులకున్ను కావలసియున్నవి. అయితే తిర్యగ్జంతువులు గాని స్థావరపదార్థములు గాని యయినచో, అవి ప్రతికూలముల యినవాటి నొనర్చుట యెంతమాత్రము లేదు గాన, వాటికి సదాచార్యాభిమానము మాత్రమే యుద్ధారకము. దృష్టాంతము— పూర్వ మొకప్పుడు శ్రీనంబిళ్ళైగారు కంచినుండి శ్రీరంగమునకు వేంచేయుచుండగా నొకరోజున చాలదూరము నడిచి ఎండవేడిమి కాయాసపడుచు వచ్చుచుండ, దారిలో నొక పెద్ద మఱ్ఱిచెట్టు క్రింద తాము తమతోఁగూడ వేంచేసిన స్వాములును కొంతసేపు విశ్రమించి, శ్రమదీర్చుకొని అచటనే వంట చేసి పెరుమాళ్ళకు ఆరగింపుచేసి తాము నారగించిరి. ఆరాత్రి యచ్చటనే శయనించి మరుదినము ప్రయాణమై పోవునప్పుడు నంబిళ్ళైగారు స్వాములఁజూచి "ఈ వృక్షము మనయందఱియొక్కయును క్షుత్పిపాసలను పోగొట్టినది చూచితిరా? దీనికి మనమేమి చేయగలము" అని పలికి "గచ్ఛలోకాననుత్తమాన్" (మంచిలోకమునకు బొమ్ము) అని విశేషముగ కటాక్షించి రెండుచేతులతోను ఆవృక్షమును తడిపి పోవుచుండగా, సమీపగ్రామమునుండు ఒక బ్రాహ్మణుండు వీరినిచూచి పరిహాసించెను. నంబిళ్ళైగారును శ్రీరంగమునకు వేంచేసిరి.

ఆనాటిరాత్రి "శూఴువిశుంబణి" అను తిరువాయ్మొళియందు సాయించిన ప్రకారము గొప్ప మహోత్సవముయొక్క ధ్వని కలుగగా, ముందు పరిహాసముచేసిన బ్రాహ్మణుండును, ఆ వూరిలోనుండు వారందఱును చూడవచ్చిరి.

అప్పుడు ఆకాశమునందొక దివ్యతేజస్సు కాన్పించెను. దానిసం దర్శనముచూచి ఆశ్చర్యపడుచుండఁగా ఆవృక్షము బ్రద్దలుగాపగిలి రెండుభాగములయి దానిలోనుండి పెద్దధ్వనితో దివ్యతేజస్సు బయలువెడలి ఆకాశమువైపుకుఁ బోయి యాదిత్యుని తేజస్సుతోఁ గలిసి పోవుటఁజూచి యచటికి చూడవచ్చినవారు మిక్కిలి యాశ్చర్యపడి యిదేమోయని విచారింపఁగా నప్పుడు ఆబ్రాహ్మణుండు శ్రీనంబిగారు ఆవృక్షమును కటాక్షించిన విధముఁ దెలుపఁగా, విని యందఱును ఆనందించిరి. మఱుదినము ఆ సమాచారమును నంబిగారు విని ఆవృక్షముయొక్క చరమశరీరమునకు అభ్యంగనము, శ్రీచూర్ణ పరిపాలనము మొదలగువాటిని గావించి తిరువధ్యయనమును జరిపించిరని శ్రీ నంజీయరుగారు సాయించుదురు.

అయితే యిట్టి నిరతిశయపురుషార్థమనునది సదనుష్ఠానసంపన్నుఁడగు పురుషుండు ప్రార్థించి లభింపవలసినదై యుండ, స్థావరపదార్థ మిట్టి ఫలమును బొందుట శక్యమా? యని శంకింపదగదు. ఏలనఁగా, సర్వేశ్వరుండు దివ్యశక్తిసంపన్నుఁడు, నిరంకుశస్వతంత్రుండై పరమదయాళువగుటం జేసి వాఁడు అభిమానించి, యీయాత్మ యుజ్జీవింపవలయునని తలంచినట్లయిన, వాఁడు దేనినైనను చేయగలడు కదా! సర్వముక్తిప్రసంగము రాకుండచేయుటకై, కర్మజ్ఞానభక్తులనియు, ప్రపత్తియనియు, ఆచార్యాభిమానమనియు నిట్టి యొకహేతువును సంకల్పించి యంగీకరింపఁ దలంచినప్పుడు అంగీకరించువాఁడగుటంజేసి "ఉన్మనత్తాలెన్న నినైందిరుందాయ్" (సి

మనస్సులో నేమితలంచియున్నావు) అని సాయించినట్లు వాని యొక్క తలంపే యుత్తారకము.

"నాసౌపురుషకారేణ నచాప్యన్యేన హేతునా" అన్నట్లు మొట్టమొదట నిర్హేతుకముగ కటాక్షించి, అటుపిమ్మట అద్వేషము, ఆభిముఖ్యము, సత్సహవాసము, సదాచార్యోపదేశము, మంత్రార్థజ్ఞానము, దానికనుకూలంబులగు అనుష్ఠానములచేఁ బరిశుద్ధునిగాఁ జేసి, తనతోఁ జేరియుండనప్పుడు సంతోషించువాఁడుగాను, తనను విడనాడియుండునప్పుడు దుఃఖించువాఁడుగాను నగునట్లుచేసి, తాను తప్ప తక్కినవన్నియును "భోగాః పురందరాదీనాం తే సర్వే నిరయోపమాః" అన్నట్లు ఇంద్రభోగాదులను నరకప్రాయములైనట్లు తోఁపింపఁజేసి, క్షుద్రవిషయములయందాసక్తిగలవాఁడు తాను కోరినది లభింపనందున "దృఙ్మనస్సంగసంకల్పజాగ్రతః కృశతారతిః హ్రీత్యాగోన్మాదమూర్ఛాన్తా ఇత్యనంగదశాదశ" అన్నట్లు పదిమన్మథావస్థలను అనుభవించునట్లు, భగవంతుని యెడల మిక్కుటప్రీతిగల యీయధికారియును, "కాణవారాయ్ మెన్నెఞ్జు కణ్ణుమ్ వాయుమ్ తువర్న్దు" (కన్నులకుఁ గానఁబడుమా యని కంఠమున్ను నోరున్ను శుష్కించునట్లు) అనియు "ఎణ్కొండశిన్దైయ తామ్ నిన్నియన్ఱు" (అసంఖ్యేయములయిన మనోరథములు గలవై నిర్మలముగానుండి ఘోషించును) అనియు, "అడియేనడికూడునదెన్నుకోలో" (దాసుండెప్పుడు దేవరవారి శ్రీపాదములఁజేరునో) అనియు "కంగులుంపగలుం కణ్తుయిలఱియాళ్" (రేయుంబగళ్లు నిద్ర నెఱుంగదు) అనియు "నైయుమ్ కణ్ణీర్ మల్కనిన్ఱు" (శిథిలమయిన మనస్సుకలవై కన్నీరుకార్చుచు) అనియు

“తిమిమనికొండాతోక్తాసినః” (స్త్రీరాలయియుండను అని యు “పత్రికాలజ్జితైయుః”, (కొంచమైనను లజ్జలేసిరి) అనియు, “వేటియాపిస్త్రీనోడు” (పిన్నపిల్లయున్నప్పటికిని) అనియు “ఇట్ట కాలిప్రక్రగళాయిరువు” (వేసినకాలు వేసినట్లుగాను వేసిన చెయ్యి వేసినట్లుగా నుండును) అనియు “నిన్నలాలితే కాణ్” (నిన్నవిడిచి యుండనుసుమీ) అనియును చెప్పియున్నట్లు, ఇవ్విధములగు అవస్థలు గలుగునట్లు చేసి అఖిలహేయ ప్రత్యనీక కల్యాణగుణాత్మకుండగు తాను అనుభవింపఁదగినట్లు పరమాత్మునిగాఁజేసి, తనతోఁ జేర్చుకొనును.

అయోధ్యాపట్టణమునందు చరాచరపదార్థంబుల నన్నింటిని గొనిపోదలంచి, వాటియందు మోక్షయోగ్యతయును లేకున్నను, “అపివృక్షాః పరిమ్లానాః” (వృక్షములున్న వాడిపోయినవి) అనియు, “ఉపతప్తోదకా నద్యః” (నదులలో నీళ్లు మసిలిపోవుచున్నవియును) అనియు, “అకాల ఫలినో వృక్షాః” (కాలముగాని కాలమున వృక్షములు ఫలించుట కానంభించెను) అనియు, “రామోరామ ఇతిప్రజానామభవన్ కథాః” (ప్రజలందఱు రామనామమునే స్మరించుచుండిరి) అనియు, “రామభూతంజగదభూత్ రామేరాజ్యం ప్రశాసతి,” (శ్రీరామచంద్రుఁడు రాజ్యముచేయుచున్నప్పుడంగటను రామనామము వినవచ్చుచుండెను) అనియును చెప్పియున్నట్లు చేతనాచేతన విభాగములేకుండ అన్నింటిని తనతోఁ గలిసియున్నప్పుడు సుఖము గలవిగానున్న తనను విడనాడియున్నప్పుడు దుఃఖము గలవిగానున్న అగునట్లు చేసి, వాటిఁ గొనిపోవుచుండిన “ఘుష్యమాణముగలా ఫుల్లసంబాధ యోన్నిన్నిమనర్వాల

తోత్తియిల్ వాళ్ప్రాంశరాశరం ముత్తవుం నర్పాలుక్కుయ్త్త నన్నాన్ ముఖనార్ పెత్త నాట్టులే" (విలక్షణమైన అయోధ్యా నగరమున వసించుచున్న గడ్డి మొదలయిన వస్తువులనున్ను అల్పములగు చీమలు మొదలగు ప్రాణములను, స్థావరజంగమ పదార్థములన్నింటిని చతుర్ముఖుండు సృజించిన లోకమునందు ఒక్క సాధనము లేకయే మోక్షమును బొందించెను.) అనియును శ్రీ నమ్మాళ్వారులు సాయించియున్నారు కదా!

ఈ విభూతిలో నట్లుండ తగునా యని శంకింపఁబనిలేదు. అఘటితఘటనా సామర్థ్యముగలవాఁడును, సర్వశక్తిసంపన్నుండగు సర్వేశ్వరుండు లీలయందుపయోగపరచుకొన వలయునని తలంచి కర్మానుగుణముగ నిర్వహించుకొనునప్పుడు, స్వయత్నమువలన నెట్టియును కాఁజాలదే తప్ప, "విధివాయ్ క్కిన్ఱు కాప్పారార్" (కృప ఫలించునట్లయిన నివారించువారెవరు) అని సాయించినట్లు వానికి కృప కలిగినట్లయిన, "ఎమ్మాప్పావియర్క్కుమ్ విధివాయ్క్కిన్ఱు వాయ్క్కుమ్ కణ్ణర్ మెయ్ మాలామొఴిన్దేన్" (ఎంతపాపులకయినను, భగవత్కృప ఫలించునప్పుడు తప్పక ఫలించునుసుమీ) అని సాయించినట్లు ఎటువంటి పాపిష్ఠులైనను, కృపఫలించునప్పుడు ఈ యాకాంక్షలన్నింటిని లభించి యుజ్జీవించుదురు. కావుననే "చితః పరమచిన్త్యో హి ప్రభావః కృపయోపధిః! విపర్యయేత తైవాస్య ప్రతిపేధాయ పాతకం" అన్నట్లు సర్వేశ్వరుండు ఈ చేతనుని యుజ్జీవింపఁజేయఁ గోరినట్లయిన, అనాదికాలముగ నార్జింపఁబడినదియు, భగవత్ప్రాప్తి విరోధియునగు పాపంబడ్డగింపఁజాలనంతన, భగవంతుండు. తనకుతానే పూనికొని ఈతనిచే

విలక్షణ మోక్షాధికారి నిర్ణయము.

మంచి కర్మంబుల నాచరింపఁజేసి,తనను బొందునట్లు చేయును. ఈ విషయమును "ఏష ఏవసాధుకర్మ కారయతి తంయమేభ్యో లోకేభ్య ఉన్నినీషతి" (సర్వేశ్వరుండు దేవనిని యీసంసారము నుండి యుద్ధరింపఁజేయవలయునని తలంచుచున్నాఁడో వానినే యీతనిచే మంచికర్మంబులను చేయించుచున్నాడు) అని శ్రుతియును దెలుపుచున్నది కదా? "యెఽకశ్లోల్లాన్ యోఽకశోన్న శిఽకవియోఽపిత్ర తఽక శ్లోల్లాన్ తాన్తత్ర [illegible] మాయన్ తప్పుతల [illegible] కిల్వితాంశ్లో యొప్పిలా తీర్పెత్తె యొప్పుమర ప్పన్,' అనఁగా తిరువాయ్మొళి విత్త్వమును నమ్మాళ్వారులు స్వయముగ చెప్పినారనునట్లు సర్వేశ్వరుండు తనను తానే స్తోత్రము చేసికొనిన యాశ్చర్యభూతుఁడు. తప్పులు లేకుండ తన విషయమగు కవిత్వమును తానే చెప్పి సాటిలేని వాసిష్ఠుండగు నన్ను ఉద్ధరింపఁజేసిన వాఁడని శ్రీ నమ్మాళ్వారులు సాయించినారు కదా; కావున సర్వేశ్వరుండు తాను ఉద్ధరింపఁ జేయవలయునని తలంచినవారిని హేయోపాదేయంబులను గమనించి సంచరించునట్లు తాను లోపలనుండి నియమించుచు ముక్తి పొందునటుల చేయును. అయితే సదాచార్యోపదేశము లేనట్లయిన, ఇవియన్నియును తెలియవు గాన, ఆచార్యాభిమానముగలవారినిగాఁ జేసి, యందుల కనుగుణములగు జ్ఞానానుష్ఠానంబులు గలవారిని గా నును చేసియే యుద్ధరింపఁ జేయును.

—* ఆచార్య వైలక్షణ్యము *—

ఇట్టియంటి యధికారి యీకాలమున లభించుట దుర్లభము కాదా యంటివేని, "వాసుదేవస్సర్వమితి సమహాత్మా సుదుర్లభః" (సర్వము భగవదాత్మకమని తలంచునట్టి మహాత్ముండు

దుర్లభుండు) అనియు, "కశ్చిన్మాం వేత్తి తత్త్వతః" (ఎవ్వండో ఒక్కండు నన్ను యథార్థముగాఁ దెలిసికొనఁగలఁడు) అనియిట్లు శాస్త్రమునందును, "ఓరొరువర్క్కాకిల్ అత్తనైయానుళ్ళమో" (ఎవ్వరైనా యొక్కడున్నంటె అంతమాత్రము చాలునా) అనియును శ్రీమన్నాథమహామునుల శ్రీసూక్తియందును దుర్లభమనే చెప్పియున్నారు కదా?

— * కేవల పంచసంస్కారములు నిరుపయోగములు * —

కావున ఆచార్యుని యొద్దకొని పంచసంస్కారములను, నామమును మాత్రము లభించినట్టివారైనను, మంత్రవిరుద్ధములగు దేహాత్మాభిమానము, అన్యశేషత్వము, స్వస్వాతంత్ర్యము, అహంకార, మమకార, ద్వేష, కామ, క్రోధ, మదమాత్సర్యములు కలవారై బద్ధసంసారులుగానుండి, పుత్రధన ధాన్యవ్యాసక్తులై ఒక్కటితోనొక్కటి అర్థకామాదుల మూలముగ గాని, అహంకారాదుల మూలముగఁగాని తగవులాడుకొనుచు, సేవింపఁగూడనివారి సేవచేయుచుండువారు ఇంకను నాలు రోజులు భగవంతుని లీలకు విషయభూతులగుదురు. దేహావసానకాలమునందైనను. "పితరం మాతరం దారాన్ పుత్రాన్" అని సాయించినటుల ప్రతికూలులగు బంధుమిత్రకళత్రాదుల విషయమున విరక్తి గలిగి యొక్కువయార్తిగలవారైనట్లయిన నేటికి నీరురాబోవునప్పుడు ముందుగనే తగిన చిహ్నములు గానవచ్చునటుల, ముక్తపురుషుని లక్షణంబులన్నియును, "సదా పరగుణావిష్టో ద్రష్టవ్యస్సర్వదేహిభిః" అని సాయించినట్లు అందరికిని యాతనియందు తెలియవచ్చుటయే కాకుండ, తనకున్ను యిది చరమశరీరమని తెలియవచ్చును. అవసానకాల

మునుపున్న పూర్వమువలెనే యున్నట్లయిన, జన్మాంతరమును బొందును. ఐతే "నఖలు భాగవతా యమవిషయం గచ్ఛంతి" (భగవద్భక్తులు యమునివశమున పడరు) అని చెప్పియున్నందున, అవివేకులైనను యమలోకముఁ బొందడని ప్రమేయరత్నమను గ్రంథమున సాధించియున్నారు.

ఒకానొక దినమున ఒక శ్రీవైష్ణవుడు శ్రీపెరియ వాచ్చాంబిళ్లైగారి సన్నిధికి వచ్చి "స్వామీ మనము లీలకువిషయమా? కృపకు విషయమా?" అని యడిగెను. అంతట పిళ్లైగారును "శరీరమును నమ్మియుంటిమా లీలకువిషయము కాఁగలము. ఆత్మను నమ్మియుంటిమా కృపకు విషయము కాఁగలము" అని బదులు చెప్పిరి.

కావున "త్వఙ్మాంసరుధిరస్నాయు మేదోమజ్జాస్థిసంహతౌ। దేహే చేత్ప్రీతిమాన్మూఢో భవితా నరకేపి సః" అని చెప్పియున్నట్లు దేహాభిమానులై, తైలమృత్తికాదులవలన దేహమును బలపఱచి, విషయములయందు ప్రీతిగలవారై, దేహమును బట్టియుండువారగు భార్యాపుత్రాదుల విషయమున ననురాగము గలిగి శాస్త్రమునకు లోబడినవారు కాకుండ, యిష్టము వచ్చినట్లు సంచరించువారైయునట్లయిన, సర్వేశ్వరుని లీలకు విషయభూతులగుదురు. ఆత్మస్వరూపమునకుఁ దగినట్లు ఆకారత్రయ సంపన్నులై, యర్థపంచకజ్ఞానముకలవారై, హేయోపాదేయంబుల నెఱింగి, స్వరూపవిరుద్ధములగు ప్రతికూలంబులయిన వాటినన్నింటిని త్యజించి, నువ్వులలో నూనెవలెనే వివేచింప శక్యముగానిదియు, త్యజించుటకశక్యమైనదియునగు తన దేహముఁ జూచినట్లయిన, శత్రువునుఁ జూచినట్లు భయపడి,

దానిని పోషింపక, నియతముగ నాహారమును దేహధారణ మాత్రము స్వీకరించి శాస్త్రమునకు లోబడినవారై అహంకార రహితముగ నడచుకొనువారయినట్లయిన, సర్వేశ్వరుని కృపకు పాత్రులగుదురు. కావున సదాచార్యుని వరించి, వారు ప్రసాదించిన యర్థములఁ దెలిసికొని ఆప్రకార మనుష్ఠించుకొను నట్లయిన మోక్షార్హులగుదురు.

—* ప్రపన్నాధికారి ద్వైవిధ్యము *—

ఇట్లు ఆచార్యుని వరించునట్టి యధికారులు ప్రథమ ప్రపన్నులనియు, చరమ ప్రపన్నులనియును రెండు తెగలవారు. వీరిలో ప్రథమ ప్రపన్నులనఁగా—ఆచార్యుం డుపదేశించిన విధమున భగవంతుని కెక్కువ పరతంత్రులై వానియందె ప్రీతిగలవారై “శేతే కయ్యశ్రియరుం పెరుచెల్వం మిగుందర మక్కళుం మేలాత్తాయ్ తందైయుమవరే” (మత్స్యముల వంటి నేత్రములుగల స్త్రీలును మహదైశ్వర్యమును సత్పుత్రులును మిక్కిలి ప్రీతిగల తల్లితండ్రులును ఇఁకమీఁద సర్వేశ్వరుండే) అన్నట్లును, “వాసుదేవ స్సర్వమితి” (సర్వేశ్వరుండే అంతయును) అనియును సాయించి యున్నట్లు, నమ్మాళ్వారులవలెనే యుండువారు. చరమ ప్రపన్నులనఁగా—ఆచార్యుఁడు కృపతో నుపకరించిన భగవద్విషయమునఁ గల వైలక్షణ్యము బాగుగ మనస్సున నాటి యిట్లు పరమవిలక్షణమగు వస్తువునుగుఱించి తెలుపుటచే నొనర్చిన మహోపకారముఁ దలంచి యిందులకు బదులుగ మన మేమిచేయఁగలమని యోచించి “మాతా పితా యువతయః సర్వం” అని సాయించినట్లు, వేఱొక్క విషయము నెఱుఁగనివారై దేవతాంతర

విషయములగు వాసనయున్ను లేనివారై శ్రీ మధురకవులవలెనే యుండువారు ఏరిద్దరికిని ప్రథమ పర్వ నిష్ఠ లనియు, చరమ పర్వనిష్ఠులనియు నిట్లు పర్వభేదమేతప్ప ప్రాతికూల్య నివృత్తి మొదలుగాఁగల అధికార లక్షణము లన్నియును అవశ్యకములే.

—* ఆచార్యుని యాశ్రయించుట సులభము *—

అయితే భగవంతుని యాశ్రయించుట దుర్లభమనియు, ఆచార్యుని యాశ్రయించుట సులభమనియును చెప్పుతారే అది యెట్లాంటిదని తెలిపెదను. ఏదైన నొకయర్థముఁ జెప్పితిమని దానిఁ దెలిసికొనుటకుఁ గాని లేక అనుష్ఠానమున్ను అనుష్ఠించుకొనుటకుఁ గావలసిన శక్తియున్ను లేనట్టివారగు చెవిటివారు మొదలగు అనధికారులకున్ను ఫలము నిచ్చునదియనియు, (భగవంతునివలెనె) శాస్త్రమువలనఁ దెలిసికొనవలసినవాఁడు కాకుండ ప్రత్యక్షముగాఁ దెలియవచ్చువాఁడనియును, ఈ చేతనుఁడు చెడు దారిని పోవుచున్నట్లాయెను, ఈతని యిష్టముఁ గన్పెట్టి అనుమతి నిచ్చునట్టి సర్వేశ్వరునివలెఁ గాకుండఁ బతి యున్నంతవరకును నిర్బంధించి, గ్రహపాటుచేసి సర్వేశ్వరుం డిష్టము వచ్చినట్లు ఉపయోగపడునకొనుటకుఁ దగినట్టి వానినిగాఁ జేయునని తలంచి సదాచార్యాశ్రయణ మమోఘమని "సిద్ధిర్భవతి వా నేతి సంశయోఽచ్యుతసేవినాం। నసంశయోఽస్తి తద్భక్త పరిచర్యారతాత్మనాం" (సర్వేశ్వరు నాశ్రయించువారికి మోక్షము కలుగునా? కలుగదా? యనెడి సంశయము కలదు. వానిభక్తుల నాశ్రయించు వారికట్టి సంశయ మేదియును లేదు) అన్నట్లు చెప్పఁబడినది. ఇంతయే. అయితే నియమింపఁదగిన

యోగ్యతయుండి. సదాచార్యుండు శాస్త్రముచేఁ జెప్పియున్న ప్రకారము నియమించినట్లయిన, వాని నియమనము ప్రకారము నడచుకొనక, పోమారిపోతులై యథేష్టముగ సంచరించువారై ప్రవర్తించినను, ఫలము సిద్ధించునని చెప్పకూడదు కదా? అట్లు చెప్పినచో, భాగవతాపచారము మొదలుగాఁగల ప్రాతికూల్యములున్నను, కొరత లేదని ప్రసక్తించును. ఇంతయేకాక, పూర్వాచార్యుల శ్రీసూక్తులలోను, అనుష్ఠానంబులతోనున్ను విరోధము సంప్రాప్తించును.

—* సర్వేశ్వరుని యాశ్రయించుట దుర్లభమనుట *—

భగవంతుని యాశ్రయించుట దుర్లభ మెట్లంటివేని, భగవంతుఁడు కంటికిఁ గానవచ్చువాఁడుకాఁడు. విగ్రహరూపముగఁ గానవచ్చినను, నోరుతెరచి యొక్కమాటయైనను చెప్పఁడు, యీతండు దుర్వాసనామూలముగ విషయప్రవణుండై చెడుదారిన పోయినను, వీనియిష్టమును గన్పెట్టి యనుమతినొసంగి, కర్మానుగుణముగ ఫలము నొసంగువాఁడగుటంజేసి వానికిఁ జేతనుండు భోగార్హుండయినను (మోక్షమును బొందినను) లీలార్హుండైనను (సంసారములోనున్నను) ఒక్కటియే. కావున శాస్త్రముకు లోఁబడినవాఁడై యధికారి యయినట్లయిన, తన భోగమున్నా యుపయోగపడుచుకొనును. ఆజ్ఞ నతిక్రమించి చెడు దారిని పోవువాఁడయినట్లయిన, లీలయందుపయోగపడుచుకొనును.

—* సదాచార్య సంబంధము శీఘ్రముగ ఫలము నిచ్చునదియనుట *—

సదాచార్యుండన్ననో, తనను ఆశ్రయించినవాఁడు లీలార్హుండగునట్లు వానిని విడిచిపెట్టక, భోగార్హునిగాఁ జేయుటయే వానిపని. అది యెటువలెననిన, రాజయినవాఁడు రోగ

పీడితురాలగు నొక వేశ్యపై కన్నువేసి, యీపెను భోగంబున కస్తూరాలగు నట్లు చికిత్స చేయుమని యొక యుత్తమ వైద్యునికి నియమింపఁగా, నతండు, దివ్యమగు ఔషధమునిచ్చి పథ్యమునుబెట్టి క్రమముగ నయముచేసి బాగుగ పరీక్షించి ఆరోగ్యము గలిగినపిమ్మట యాతనిభోగమున కర్హురాలని యతని కొప్పగించునే తప్ప, లోపలయున్నట్టి రోగము లట్లె యుండఁగా, పైకిమాత్రము పసుపు,కుంకుమ, చందనము,కాటిక మొదలగువాటితోను మంచి మాలలతోను వస్త్రాభరణాదులతోనును అలంకరించి భోగార్హురాలయినదని వానియొద్దకు పంపినట్లయినచో, ఉభయులకును శిరశ్ఛేదమునకును కష్టంబులు సంభవించును కదా! అట్లే పరతంత్రుండగు తన యాచార్యుండును ఈచేతనుని నిఖిల హేయప్రత్యనీకుండగు సర్వేశ్వరుని భోగంబున కర్హునిగాఁ జేయునప్పుడు,చిరకాలముగ విషయాంతరపరుండై పోయినట్టి యాతనియొక్క యవిద్యా, కర్మ, రుచి, వాసనారూపములగు దోషంబు లట్లే యున్నప్పటికిన్ని, నామరూపంబు లుండునట్లుచేసినదే చాలుననుకొని, సమర్పించినట్లయిన, ఉభయులకును వినాశమే సిద్ధించుననుకొని బాగుగ దిద్దుపాటు చేయును గాన, సదాచార్యసంబంధము శీఘ్రముగ ఫలమునిచ్చునదియని యపేక్షింపఁబడినది.

శ్రీ రామానుజులవారి నాశ్రయించినవాఁడయినను, అరంగమాళికయనువాఁడు విషయప్రవణుండై యుండుటఁజూచి, అనేకవిధములుగ శిక్షించి భగవద్గీతలయందలి పదునెనిమిది యధ్యాయంబులనున్ను చదివి, చెప్పి, దానియర్థము వాని మనస్సులో పడునట్లుచేసి, నిద్రాహారములను గమనింపక

వైరాగ్యము కలవానినిగాఁ జేసి, కృపాపరతంత్రునిగాఁ జేసినాడు. కావున ఈచేతనుండు దుష్టుండైనను, రక్షింపఁగలరను మాట సత్యము.

«ఇనుమేయునియ శువర్క్త్తిలే తిరండు» అను పాశురమున «శ్రీ రామానుజులవారే రక్షకులని శరణాగతి చేసిన పిమ్మట మన యిష్టప్రకారము మనలనువదలి, నేను విషయములయెడల ప్రీతివలన దుర్మార్గము నవలంబించి స్వర్గ నరకంబులను బొందుటకు సమ్మతింతుదురా? సన్మార్గమున ప్రవర్తించునట్లు దిద్దుపాటుచేసి, కైంకర్యముఁ గొనువారయిన పిమ్మట ఓమనస్సా! భగవత్ప్రాప్తికై యిఁక నీవు కృశింపకు» అని యిరంగత్తముధనారు సాయించియున్నారు కదా!

ఇంకను భగవంతునికి ప్రపత్తిచేసినవానికి ప్రమాదవశముగ ఐహికదోషంబులు సంభవించినను, «అవిజ్ఞాతాహి-భక్తానామాగస్సు కమలేక్షణః» (కమలములవంటి నేత్రములుగల సర్వేశ్వరుండు భక్తులదోషములను గమనింపఁడు) అనియుఁ, «దోషో యద్యపి తస్య స్యాత్» అనియు, «సాధురేవ సమంతవ్యః» (భగవంతుఁడు హితదృష్టిగలవాఁడని తెలిసికొనునది) అనియు, «శెయ్‌దారేల్ నన్రు శెయ్‌దార్» (నాభక్తులు దోషంబుల నాచరించినను వారు మంచిచేసినట్లే) అనియును, చెప్పియున్నట్లు, సర్వశక్తియుక్తుండగు సర్వేశ్వరుండు నిరంకుశ స్వాతంత్ర్యములోఁ గూడియుండునట్టి దయాళువగుటం జేసి! మిత్రభావమే చాలునని తలంచి, తన నెదిరించినట్టి వారితోనున్ను పోరాడి తన నాశ్రయించునట్లు చేసి, రక్షించినను రక్షింపవచ్చును.

ఆచార్యుండన్నను, భగవత్పరతంత్రుండగుటం జేసి, కంసాలి రాజునకు గా నొకపని చేయునప్పుడు ఘటము వేసి బంగారును పరిశుద్ధముగాఁ జేసి రాజునకు పనిచేసియున్నట్లు, ఈ చేతనుండు భగవంతుని భోగమున కర్హుండగునట్లు, ప్రాకృతభోగంబుల యెడల వైరాగ్యముగలవానినిగాఁ జేసి ఇంకను కావలసినట్టి ప్రపన్నాలంకారంబుల నన్నింటిని గలుగఁ జేసి, ఆజ్ఞాప్రకారము నడచుకొనువాఁడయినట్లయిన, భగవద్విషయమున నన్వయియించునట్లు విశేషముగ కటాక్షించును. అట్లు కటాక్షింపఁబడినట్టి యీ చేతనుండు ఏరసుందకునివలెనే, ప్రతికూలుండయినట్లయిన, ఎన్నటికిని వాని ముఖము చూడకుండ పోవువాఁడగుటం జేసి, యాచార్యునికి ప్రపత్తిచేసినవానికే యెక్కువ యధికారి సావత్రి యుండవలయును.

సర్వేశ్వరుండు తాను స్వయముగ అంగీకరించినట్టి యధికారికంటెను సదాచార్యునిచే బాగుగ శిక్షింపఁబడినట్టి యధికారి యెడల యెక్కువ సంతోషము కలవాఁడై యుండును. ఈ యధికారి తన విషయమున ప్రవర్తించునప్పుడు, త్యాజ్యోపాదేయంబులను బాగుగా నెఱింగి, తనకు సంతోషము గలుగునట్లు ప్రవర్తించునని "మమ మద్భక్త భక్తేషు ప్రీతిరభ్యధికా భవేత్" (నా దాసులకు దాసులయినవారి యెడల నాకెక్కువ ప్రీతికలదు) అని భగవంతుఁడే చెప్పియున్నాఁడు కదా! కావున చరమ ప్రపన్నుండైన యధికారియే విలక్షణమైనట్టి యనుష్ఠానము గలవాఁడై యుండవలయును.

—* రహస్యత్రయానుసంధానము చేయవలసిన లక్షణములు *—

ఈ యధికారికి రహస్యత్రయానుసంధానము చేయుటకు

ముందుగ "బాహ్య సంబంధములను బొత్తుగ వదలుకొన వలయును" అని యారంభించి చెప్పియున్నట్లు వైష్ణవాధికారి లక్షణంబు లుండియుండవలయును. అవి యేవియనఁగా— "పితరం మాతరం దారాన్ పుత్రాన్ బంధూన్" అనియు, "క్షేత్రాణి మిత్రాణి ధనానిచ" అనియును చెప్పియున్నట్లు పితా, మాతా, భార్యా, పుత్ర, రత్న, ధన, ధాన్య, గృహ, క్షేత్ర, మిత్ర, పశు, బంధు వర్గాదుల నన్నింటిని యగ్నితో సమానముగఁ దలంచి, వాటిని రుచి వాసనలతో సయితము పరిత్యజించుటయు, ఇవియన్నియును సర్వేశ్వరుండే యనుకొని కాని నాశ్రయించియుండుటయు, అట్లు త్యజింపవలసిన వాటిని త్యజించియు, గ్రహింపవలసినవాటిని గ్రహించియును ఉంటి మేని తప్పక ఫలముకలుగునని నిశ్చయించుకొని యుండుటయు, ప్రాప్యమగు ఫలము లభించుటకై త్వరపడుటయు, ఈ లోకమునను న్నాళ్లు దివ్యదేశముల విషయమున ప్రీతియు, సర్వేశ్వరుని గుణానుభవ కైంకర్యములవలన కాలక్షేపముఁ జేయుటయు, ఇట్టి విలక్షణులయొక్క యతిశయముఁగని సంతోషించుటయు, మంత్రత్రయమునందు నియతుండుగా నుండుటయు, ఆచార్యసన్నిధిని వసించుటయు, ఈ మొదలగునవియనేకము లున్నవియును గ్రంథమునఁ జెప్పఁబడినవి.

—* ప్రబంధముల ననుసంధించుకొనుటకు గావలసిన లక్షణములు *—

ఇఁక ఆళ్వారుల గ్రంథముల కధకారులు జీవన్ముక్తులు. వారెవరంటె, "నశబ్దశాస్త్రాభిరతస్య మోక్షోన్నచరమ్యావసథ ప్రియస్య నభోజనాచ్ఛాదన తత్పరస్య నలోక విత్తగ్రహణరతస్య। ఏకాంతశీలస్య దృఢవ్రతస్య పంచేంద్రియ ప్రీతిని వర్త

కస్య, అధ్యాత్మ విద్యారత మానసస్య మోక్షో ధ్రువో నిత్య మహింసకస్య,” శమదమనియతాత్మా సర్వభూతానుకంపీ। విషయ సుఖవిరక్తో జ్ఞానతృప్తః ప్రశాంతః అనియత నియతాన్నో నైవరుష్టో నహృష్టః ప్రవసిత ఇవగేహే వర్తతే యస్స ముక్తః” అన్నట్లు, ప్రాకృత శాస్త్రమునం దభిలాషకలవానికిని, గృహమునందు ప్రీతిగలవానికిని, అశనాచ్ఛాదన స్త్రీభోగాదులవిషయమున ప్రీతిగలవానికిని సంసార సంబంధములగు మహాకర్మములయందు ఆసక్తిగలవానికిన్ని మోక్ష యోగ్యత లేనందున వాటిని త్యజించి సంసారులతోఁ జేరి తిరుగకుండ, యేకాంతశీలుండై సర్వేశ్వరునిచేతనున్ను చలింపఁజేయుటకు శక్యము కానంత శిష్టాచారమున దృఢమైన మనస్సుకలవాఁడై, శబ్దాది విషయములయెడల వైరాగ్యముకలవాఁడై వేదాంత విచారపరుండై, భూతద్రోహి కాకుండ, పరమదయాళువయిన వానికే మోక్షము తప్పక కలుగునని నిశ్చయించుకొని, శమదమాద్యాత్మగుణ పరిపూర్ణుండై, సర్వభూతదయాళువై, విషయ సుఖవిరక్తుండై, విజ్ఞాన పరిపూర్ణుండై, జ్ఞానశూన్యులగు సంసారులు తనను తర్జన భర్త్సనములచే పరిభవించినను, తాను మనస్సున వికారమును పొందక శాంతచిత్తుండై భోగ్యవస్తువులనే భుజింపవలయునని నియతిలేకుండ, యేదైనను ఆకలి తీర్చుకొనుటకుగాను పరిశుద్ధవస్తువును భుజించి జీవనము చేయునట్టి నియతిగలవాఁడై, లోకమునఁగలుగునట్టి మంచిచెడ్డలను గురించినసుఖదుఃఖములు లేనివాఁడు గృహమునవసించుచున్నను, జీవన్ముక్తుండని చెప్పఁబడును. ఇట్టి యధికారియే యాచార్యుల ప్రబంధముల ననుభవించుటకు యోగ్యుండని గురు

పరంపరా ప్రభావమున పిన్బళకియపెరుమాళ్ జియ్యరువారు సాయించియున్నారు కదా!

ప్రపన్నుండు మంత్రములను ప్రబంధములను అర్థములోఁగూడ అనుసంధించుకొనునది.

ప్రపన్నుండయినవాఁడు మంత్రములనయినను, ప్రబంధములనయినను అర్థానుసంధానముతో శబ్దానుసంధానముఁ జేయవలయును. „ద్వయమర్థానుసంధానేనసహ" అనియు, „అప్పొరుళ్ నైకల్ పాడవల్లార్ వానోర్క్కు రావముతే" అనియును నిల్లశ్రీభాష్యకారులవారును శ్రీనమ్మాళ్వారులును సాయించినారు కదా! జపహోమాదులు శబ్దశక్తిమూలముగ రక్షకములగుట యుపాసకునికి కదా! ప్రపన్నునికన్ననో, అర్థముఁ దెలిసికొనుటచే ఇవి త్యాజ్యములు, ఇవి యుపాదేయంబులనెడి వివేకముఁ గలుగఁజేసి, త్యాజ్యంబులను విడిపించి ఉపాదేయంబులను స్వీకరింపఁజేయుటచే రక్షకములగును ఇంతియే. రక్షించుటయనఁగా రక్షకుండగు సర్వేశ్వరునియొక్క యనుగ్రహముకు పాత్రులనుగాఁ జేయుట. అది యెట్లనిన, „దేహాసక్తాత్మబుద్ధిర్యదిభవతిపదం సాధు విద్యాత్తృతీయం స్వాతంత్ర్యాన్ధోయదిస్యాత్ ప్రథమ మితర శేషత్వ ధీశ్చేద్ద్వితీయం ఆత్మత్రాణోన్ముఖశ్చేన్నమ ఇతిచ పదం బాంధవాభాసలోలః శబ్దం నారాయణాఖ్యం విషయ చపల ధీశ్చేచ్చతుర్థీం ప్రపన్నః" అన్నట్లు ప్రపన్నుండును శరీర సంబంధముతో నుండువాఁడగుటచే స్వరూపమునకు విరుద్ధములయినవి సంప్రాప్తింపగలవు. ఆయా సమయములయందు అట్టి విరోధులను బోగొట్టునట్టి మంత్రముయొక్క పదముల యర్థమును అను

సంధించుకొని వాటిని తొలగించుకొనునది. అట్లు వాటిని తొలగింపనియెడల పూర్వమువలెనే యజ్ఞానమే ఫలించును.

—* మకారార్థానుసంధానము *—

దేహమే యాత్మయనెడి తలంపు కలిగినప్పుడు, ప్రణవమందలి (అ-ఉ-మ) మకారముయొక్క యర్థమును అనుసంధించుకొని మనము జ్ఞానానంద స్వరూపముగలవారము కామా? దేహ, ఇంద్రియ, మనః, ప్రాణ, బుద్ధి విలక్షణులము కామా? అని యిట్లు దానిని తొలగించుకొనునది. తొలగించుకొనుట యనఁగా — దేహముతో సంబంధించి యుండు వర్ణాశ్రమాచారంబులను పైబెట్టుకొని "అహోస్విద్ జన వానస్మి కోన్యోస్తి సదృశోమయా" (నేను పూజ్యుండను గొప్పవంశమున జన్మించినవాఁడను నాతో సమానుం డెవ్వఁడు?) అన్నట్టి యహంకారమును, పరుష సంభాషణముచే ఈ దేహమును పరిభవించువారిని శత్రువులనుగాఁ దలంచి దేహాభిమానమువలన "అతఁడు మనలను పరిభవించుచున్నాఁడే" యని వానిపై కోపమును, అహంకారమునున్ను నివర్తింపఁ జేసికొని, "నాహం విప్రో నచనరపతిః నాపి వైశ్యో నశూద్రః" (నేను బ్రాహ్మణుండను కాను, క్షత్రియుండను కాను, వైశ్యుండను కాను, శూద్రుండను కాను) అని యారంభించి "లక్ష్మీభర్తుర్నరహరి తనోర్దాస దాసస్య దాసః" (అయితే నేను లక్ష్మీపతియొక్క దాసానుదాసుఁడను) అనువరకును చెప్పయున్నట్లు, బ్రాహ్మణాదివర్ణములును దేహవికారంబులయినందున, దేహముకంటెను వేఱయిన వాఁడగు నాకు ఇవి యేవియును లేవనియు, నేను వైష్ణవులకు దాసుండను అని తలంచియుండు

టయు, ఈదేహమును పరిభవించువారిం జూచి అత్యంత బంధువులనుగాఁ దలంచి, ఈదేహము మనకంటెను వేఱయినదై త్యాజ్యమై, హేయమైనదై, విపరీతజ్ఞానమును గలుగఁజేయునదియై, కామక్రోధాది రూప శత్రువర్గముగలదియై, స్వస్వరూపమునున్ను తెలియరాకుండఁజేయునదియై, చెరసాలవలెనే అనర్థముఁ గలుగఁజేయునట్టిది కాదా? దీనికి బాధపెట్టుటయును మన పనికాదా? అనుకొని వారియెడల సహనమును, కృపయును, నవ్వును, సంతోషమును, ఉపకారస్మృతియును ఉండవలయును. ఇవి యున్నట్లయిన, మకారముయొక్క యథార్థజ్ఞానము సిద్ధించును. ఇవ్విధముగ దేహాభిమానమును నివర్తింపఁ జేసికొనుటయే మొట్టమొదట యుండవలసినది. ఇది యున్నట్లయిన, సంసారబీజము నశించి, స్వరూపము సిద్ధించును.

— * అకారార్థానుసంధానము * —

స్వతంత్రుండనెడి తలంపు గలిగినట్లయిన, కారణత్వమును, రక్షకత్వమును, శేషిత్వమును తెలుపునట్టిదియగు అకారముయొక్క యర్థము ననుసంధించుకొని, "మనము భగవంతునికి శేషభూతులము కామా? మనకు స్వాతంత్ర్యము తగునా" అని యట్టి తలంపును పోగొట్టుకొనునది.

— * ఉకార, నమశ్శబ్ద, అయన ఇత్యాదుల యర్థానుసంధానము. * —

వేఱొక్కనికి శేషభూతులమనెడి తలంపు గలిగినట్లయిన, అనన్యార్హత్వముఁ దెలుపునట్టిదియగు ఉకారముయొక్క యర్థము ననుసంధించుకొనునది. తనను రక్షించుకొనుటలో సంబంధము తనకు కలదనెడి తలంపు కలిగినట్లయిన, "నమః" అను శబ్దముయొక్క యర్థము ననుసంధించుకొని నాకు భగవంతుం

డే రక్షకుండు. నన్ను నేను రక్షించుకొనువాఁడను కానని నిశ్చయించుకొని యట్టి తలంపును నివర్తించుకొనునది. ఆప్త్రసంబు రక్షకులు కానట్టి వారియెడల బంధువులనెడి తలంపు గలిగినట్లయిన, "అయన" అను శబ్దముయొక్క యర్థమునను సంధించుకొని, ప్రాప్యుండైనవాఁడే సర్వవిధములచేతను బంధువనుకొని యట్టి తలంపును నివర్తించుకొనునది. విషయ చాపల్యము గలిగినట్లయిన, "అయ" అను చతుర్థియొక్క యర్థమునను సంధించుకొని, "మనము వేఱొక్కనికి భోగ్యులము కాము కదా! సర్వేశ్వరుని కిష్టమువచ్చినట్లు వినియోగపఁచుకొనుటకుఁ దగినట్లు ఉండవలయునే తప్ప, మనకు వేఱొక్క విషయానుభవము తగునా? యనుకొని యట్టి తలంపును నివర్తింపఁ జేసికొనునది.

ఇవ్విధమున, మంత్రార్థజ్ఞానమువలన త్యాజ్యోపాయంబుల నెఱిఁగి, దేహాభిమానాదులను పరిత్యజించి, శేషత్వ, పారతంత్ర్య, కైంకర్యములు సంగీకరించినవారు ప్రవర్తించినట్లయిన, స్వరూపము సిద్ధింపఁగా, భగవదనుభవ ప్రీతులై ముక్తి కర్హులు కాఁగలరు. అట్టి యర్థానుసంధానమున కనుగుణమగు ననుష్ఠానము లేనట్లయిన, నిత్యము నూఱుపర్యాయములు మంత్రార్థ కాలక్షేపములఁ జేసినను, నిత్యసంసారులై పోవుదురని భట్టరువారు సాయించుదురు.

—* ఆళ్వారుల ప్రబంధముల యర్థజ్ఞాన ప్రభావము *—

ఈ ప్రబంధములను అభ్యసించినందువలన ఫలము వాటిలో సాయించిన విధమున, "అఱియక్కఱ్ఱు వల్లారానాల్ వైష్ణవత్వసిద్ధి" అని సాయించినట్లు తెలిసికొని యనుష్ఠించుటకై సమర్థ

లయినట్లయిన శేషవత్త్వము సిద్ధించి, 'తొళ్ళువప్పాడి యాడ వల్లార్ వైకుంద మేఱువరే' (పాడినృత్యము చేయునట్టి వారయినట్టియిన వైకుంఠముకుఁ బోవుదురు) అన్నట్లు ముక్తులగుదురు. అర్థము తెలియక, నోటిపాఠముమాత్రము వచ్చిన వారయినట్టియిన, (దర్వీపాకరసంయథా) (కూర రుచిపాత్రకు తెలియదు) అన్నట్లు పూఁకు నాలాంకారము వచ్చును మోక్షమువ్యారము వచ్చును అని యహంకారమునకు హేతువై ప్రయోజనము లేనిద యగును. "పాఠాదేవ ప్రశమితతమః" (నోటిపాఠము వలననే యజ్ఞానము నశించినవాడు) అని చెప్పియున్నదేయంటివేని, శాస్త్రార్థజ్ఞానము లేకున్నచో, హేయోపాదేయంబులివ్వియని గుర్తెంగి ప్రవర్తించుటకు యోగ్యత లేకపోవుటంజేసి, అజ్ఞానము నివర్తింపదు కదా! అయినను, అట్లు చెప్పినది దానియొక్క ప్రభావమును స్తుతించుటకు గావచ్చును. అది యెట్లనిన "కూరుతల్ వల్లారుళ్ కేల్ కూడువర్ వైకుందమే' అను తావున ఈ పది పాశురములను అనుసంధించువారు ముక్తులగుదురని సాధించినారని వాటిననుసంధించుకొని, దానికి విరుద్ధముగ భాగవతాపచారాదుల నొనర్చువారయినచో, ముక్తులు కారు కదా! ప్రతికూలంబులయిన వాటినాచరింపనియెడల నోటిపాఠమే చాలునని చెప్పినను చెప్పవచ్చును. కావుననే యీపది పాశురములను అభ్యసించువారనఁగా వాటియర్థముఁ దెలిసికొని, యందుల కనుగుణముగ అనుష్ఠించుకొనువారని చెప్పుటయందు తాత్పర్యము.

గ్రంథమునఁ జెప్పియున్నదానిని వదలి యనుష్ఠానపర్యంతము వివక్షితమని యేల చెప్పెదరంటివేని, ఫలమును జెప్పసం

దర్శనమున, „కామర్‌సూనెయ్ నోక్కినర్ క్కే,” (మన్మథుని వలె భోగ్యులుగానుందురు) అనియు, „మాదవర్ మిన్ని డైయవర్కే” (మన్మథునివలె భోగ్యులుగానుందురు) అనియును చెప్పినారని దానినే ఆ పాశురముల క్రమమునుగాఁ గొనకూడదుకదా! కాముకులు స్త్రీలకు భోగ్యులగునట్లు యీ పది పాశురములను అభ్యసించినవారు నిత్యసూరులకు భోగ్యులగుదురని యనుటను తాత్పర్యమునుగాఁ గొనవలయును గాన, వాటి యర్థముఁ దెలిసికొనుట యనునది అనుష్ఠాన పర్యంతమని యెఱుంగునది. ఇట్లే, వేదములును, ఋషులును, ఆళ్వారులును పూర్వాచార్యులును వాటివాటిని స్తోత్రముచేయు సందర్భమునఁ దెలుపుచుందురు. అది యెట్లనిన, „చక్రం బిభర్తి వపుషాభితప్తం బలం దేవానా మమృతస్య విష్ణోః సఏతి నాకం దురితా విధూయ విశంతి యద్యతయో వీతరాగాః” అని యిట్లు తప్త చక్రాంకణముచేసికొనిన మాత్రమున, వైరాగ్యసంపన్నులగు సన్యాసులు పొందునట్టి పరమపదమును బొందుదురని వేదమునఁ జెప్పియున్నదని దేవతాంతరభజకులకును పరహింసములగు నిషిద్ధానుష్ఠానపరులకును అట్టి ఫలము లభించునని చెప్పకూడదు గాన, వారివలెనే వీరును సద్గతిని బొందుదురనుట మాత్రమే తప్ప, వాటికదియే యర్థమని చెప్పకూడదు. కావున నట్టి వాక్యములు వాటి ప్రభావమును స్తోత్రము చేయునవి యని యెఱుంగునది. మఱియు „యే పాపినోఽపి శిశుపాల సుయోధనాద్యాః వైరానుబంధమతయః పరమపదం వ్రజంతే; ముక్తిం గతా యే” అన్నట్లు పాపిష్ఠులయినట్టి శిశుపాలుండు మొదలగువారు ప్రతికూలులై పరుషముగ మాట్లాడినవార

యినను, ముక్తులయినవారని చెప్పినది భగవత్స్మరణముయొక్క ప్రభావముం జెప్పుటకుమాత్రమే కాని, భగవద్ద్రోహులకును అట్టి పరమపదము లభించునని చెప్పఁదగదు కదా! ‘‘తింగళ్ శేరు మణిమాడనీడ్’’ (చంద్రమండలమును స్పృశించుచుండు మణుల మేడలు) అని యిట్లు శ్రీనమ్మాళ్వారులు శిరీవమంగలమునందు మేడలను స్తోత్రము చేసినప్పుడు, ఈ భూమియందుండు చిన్న మేడలు చంద్రమండలముతోఁ గలిసియున్నవనియు, ‘‘విణ్ణైయే యొందమదిళ్ శూళ్ తిరుక్కణ్ణపురం’’ (శుక్రమండలమును స్పృశించునట్టి ప్రాకారములు గలిగి తిరుక్కణ్ణపురము) అన్నట్లు శుక్రమండలముతోఁ జేరిన ప్రాకారంబు అనుటయు నివి ప్రత్యక్ష విరుద్ధంబులగుటం జేసి, యిట్లు చెప్పియుండుట స్తోత్రము చేయుటకై యని కదా గ్రహింపవలయును. అనఁగా నవి మిక్కువ యున్నతములయినవి యని చెప్పుటయే యుద్దేశము. ‘‘యథా తథా వాపి సకృత్ కృతోఽంజలిః’’ (ఎవ్విధముననైనను ఏవ్వఁడో యొకప్పుడు దండము సమర్పించినవాఁడు) అను తావున దండము సమర్పించుటను స్తోత్రము చేయునట్టి సందర్భమున, ‘‘ఎవ్వఁడయినను,’’ ‘‘ఎప్పుడయిన నొకప్పుడు’’ అని చెప్పియున్నారని యెప్పుడో యొకప్పుడు భగవంతునికి దండము పెట్టినంతమాత్రమున భగవద్దాసులను ఉల్లంఘించువాడై ప్రవర్తించునట్టి దుర్నడవడికగల వానికిన్ని భాగవతాపచార పరునికిన్ని, సర్వానిష్టనివృత్తిపూర్వకముగ ఇష్టప్రాప్తి కలుగఁగలదని చెప్పకూడదు కదా! అట్లు చెప్పినట్లయిన, దేవునికి దండము పెట్టని వాఁడొక్కండును లేడు గాన, దేవతాంతరపరులును, ప్రయోజనాంతరపరులును, నిషిద్ధాను

ష్ఠానపరులును, భాగవతాపచారపరులును వీరు వారనెడి భేదములేకుండ నందఱును ముక్తులై పోవలసివచ్చును. అందువలన వైష్ణవాధికారములన్నియును నిరర్థకములు కావలసివచ్చును. కావున "మహతామపి కేషాం చిదతివాదాః పృథగ్విధాః। తత్తదర్థ ప్రశంసాది తత్పరత్వాదబాధితాః" (గొప్పవారు కొన్నింటిని యెక్కువ యతిశయము గల వాటినిగాను చెప్పుదురు. వారు చెప్పునవి యన్నియును వారివారి విషయములను స్తోత్రము చేయుటకుగాన, బాధకములేవని యన్నట్లు, ఇవ్విధమునఁ జెప్పఁబడ్డ వాక్యములన్నియును ఆయావిషయములను స్తుతించుటకై యట్లు చెప్పఁబడ్డవి వాటినిగాఁ గొనినచో, బాధకమెద్దియును లేదు.

—* ప్రబంధములఁ దెలిసికొని యనుష్ఠించుకొనుట విధము *—

ప్రబంధములవలనఁ దెలిసికొనిన విధమున ననుష్ఠించుకొనుటయనఁగా—"పొయ్ నిన్ఱ జ్ఞానముమ్" అని యారంభించి చెప్పిన విధమున దేహాత్మాభిమానరూపమును అసత్యజ్ఞానమును, సాంసారిక దుష్కర్మములయందుఁ బ్రవర్తించుటయును, మలినమైనట్టి శరీరము మొదలయినవి త్యాజ్యంబులని యెఱింగి, వీటిని బోఁగొట్టవలయునని సర్వేశ్వరుని ప్రార్థించి "వీడుమిన్ ముత్తవుమ్ వీడుశెయ్‌తు ఉమ్ముయిర్ వీడుడైయానిడై వీడు శెయ్‌దినే" (భగవదితరములయిన సమస్త వస్తువులయందు సంగమును విడిచి మీకంతరాత్మయగు సర్వేశ్వరునియందు జీవాత్మను సమర్పించుఁడు) అన్నట్లు, పితృమాతృ కళత్ర, పుత్ర, గృహ, క్షేత్రాది భగవద్వ్యతిరిక్తములగు వాటినన్నింటిని పరిత్యజించి, ఆత్మసమర్పణముఁ జేసి, 'సిర్ నుమ

"తెన్నై వేర్ ముతల్ మాయ్త్తు" (మీరు మీదియనెడి యహంకార మమకారములను వేరుతోఁ(గూడ ఛేదించి)అన్నట్లు, సంసారబీజములగు అహంకారమమకారములను తల్లి వేరుతోఁ గూడ మూలచ్ఛేదముఁ జేసి, "మనన కమల మలమ్ అఱక్కళువి" (మనస్సునందుండు దోషమును కడిగివేసి) అన్నట్లు, తన గుణంబులను పరుల దోషంబులనున్ను గన్పట్టునట్టి మనస్సునందలి దోషముఁ బోగొట్టి, "అరువినైయేన్ నీచనేన్ పావియేన్" (జ్ఞానములేనివాఁడను, నీచుండను, పాపిని) అన్నట్లు, స్వదోషంబుల ననుసంధించుకొనుచు, "యెన్నాళ్ యానున్నై యినివందు కూడువనే" (ఎప్పటికి నీ శ్రీపాదములఁ జేరగలను?) అన్నట్లు ప్రతికూలంబులగు దేహేంద్రియాదులను నివర్తింపఁజేసికొని నేను నీతోఁ జేరునది యెన్నటికోయని శోకించి, "వళువిలా వడిమై శెయ్య వేణ్డునామ్" (ఎడతెగకుండ కైంకర్యము చేయవలయును) అన్నట్లు అన్నివిధములను కైంకర్యమునందు ప్రీతికలవారై "యెవైయుమ్ యెవరుమ్ తానే" (అన్నివస్తువులును అందరును సర్వేశ్వరుండే) అన్నట్లు సర్వమును భగవదాత్మకమని తలంచి రాగద్వేషాదులులేని వారై "నెంజినాల్ నినైప్పాన్ యెవన్ అవనాగుమ్" (మనస్సుతో నెట్లు ధ్యానించునో అట్టి వాఁడగును) అన్నట్లు, అర్చావతారమునఁగల గుణపూర్తిని తెలిసికొని, యెక్కువ ప్రీతిగలవారై "పయిలుమ్ తిరువుడైయార్ యెవరేలుమవర్ కణ్డీర్ యమ్మైయాళుమ్ పరమరే" (భగవద్భక్తిగలవారెవ్వరయినను వారు మమ్ములను పాలించునట్టి స్వాములు సుమీ) అన్నట్లు భగవద్గుణానుభవ పరులగు విలక్షణ జన్మగలవారే ప్రాప్యభూతులని

యను సంధించుకొనువారై "పారిలోర్పత్తైప్ పచ్చైప్పసుమ్ పొయ్ గళ్ పేశువాన్ క్కిణ్ణేన్" (భూమియందు అప్రయోజకుండైన వేఱొక్క యల్పమనుష్యుని మీచెయ్యి మేఘముతో సమానమనియు నిట్లు అసత్యవచనములను చెప్పజాలను) అన్నట్లు, సేవింపకూడని వారిని సేవించుటయందు మనస్సు లేనివారై "ఐజరువి కంచలిఱ్పం అళివిల్లాచ్చిఱ్పమ్" (ఐహిక పారలౌకిక ద్యుశ్వర్యములను) అన్నట్లు ఐశ్వర్య కైవల్యములను తృణీకరించినవారై, "ఇయుక్కై యెన్నవులగియల్ క్కై కొడువులకం కాట్టేల్" (ఇవి యన్నియును సంసారులకే క్రూరమైన లోకమును చూపింపకుమా) అన్నట్లు ఈ లోకవ్యవహారమును సహింపజాలక, ఇది యూపుమాసి పోవలయునని యెక్కువ వైరాగ్యము గలవారై "నోత్తనోమ్బిలేన్ నుఱివిలేన్" (నోములను నోచియుండలేను. జ్ఞానవంతుండను) అన్నట్లు ఆకించన్యాదుల ననుసంధించుకొనుచుండువారై, "పలనీ కాట్టిప్పడుప్పాయో ఇన్నం కెడుప్పాయో" (అనేకములు చూపించి విడనాడెదనా ఇంకను నన్ను చెడిపెదవా) అన్నట్లు విషయాంతరములు రానవచ్చినట్టియున దుఃఖించువారై, "కంగులుమ్ పకలుం కణ్డుయిలఱియాళ్" (రేయుం బగల్లు నిద్రనెఱుంగదు) అన్నట్లు భగవంతుని పొందజాలకపోవుట వలన గలిగిన దుఃఖమువలన నిద్రాహారములయందును ప్రీతిలేనివారై "అప్పనే కాణుమాఱరుళాయ్" (స్వామీ సేవసాయించి కృపచేయుమా) అని పిలుచుచు "మల్లికై కమழ் తెన్ఱల్ ఈరుమాలో" (మల్లెపుష్పము పరిమళముగల మలయమారుతము నన్ను బ్రద్దలు చేయుచున్నది) అన్నట్లు .భగవంతుని

విడనాడియుండునప్పుడు భోగ్యపదార్థములన్నియును అగ్నిసదృశములై, “వాళ్మిమ్మాయుంకై య్యేల్ తిరువాణైనిన్నాణైకండాయ్ నిన్నలాలరిక్కిత్తేన్ యాన్” (ఒక్క వంచననున్ను చేయవలదు శ్రీదేవితో వాట్టి నేను గతిలేనివాడను) అన్నట్లు ఒట్టుబెట్టి ప్రార్థించి ప్రకృతి బంధవిమోచనమును గలుగఁజేసికొనునట్టి పరిపూర్తిఁగలవారై యుండుట. ఇదియే కదా! ప్రబంధముల నభ్యసించుటవలని ఫలము.

ప్రబంధజ్ఞానము లేనివారికిని అధీయున్నను అనుష్ఠానము లేనివారికిఁగల తారతమ్యము.

ఈ దర్శనప్రబంధములయొక్క యథార్థజ్ఞానములేక సంసారబద్ధులయిన వారికిన్ని, ఈయర్థంబుల నెఱింగియున్నను, విషయాసక్తులై దారాపుత్రాదులతోఁ గూడియుండి బద్ధసంసారులై అహంకారార్థ కామపరవశులయి భాగవతాపచారాదులకును భయపడక, ఒకరితోనొకరు కలహించుచు, శాస్త్రవాదములచే నితరులను వోడించి. “గురుంత్వంకృత్య హుంకృత్య విప్రంనిర్జిత్యవాదతః । అరణ్యే నిర్జలేదేశే భవతి బ్రహ్మరాక్షసః” (గురువగు బ్రాహ్మణుని నీవా నేనా అని వాదించి జయించిన వాడు నిర్జలదేశమున బ్రహ్మరక్షస్సుగా జన్మించును) అని చెప్పియున్నదానిని గమనింపక, రాజద్వారములయందు కాచుకొనియుండి అసేవ్యసేవఁజేయుచు “కొళ్ళుంపయనిల్లై కుప్పైకిళర్త్తన్న శెల్వత్తై వళ్ళల్ పుకళ్న్దు నుంవాయ్మైయిళక్కుమ్ పులవీర్ కాళ్” (ఓ కవీశ్వరులారా! మీరు గుణహీనులయిన మనుజుల విషయమై లేనిగుణము-

నారోపించి స్తుతించినయెడల మీరు అసత్యవాదులగుదురే కాని వేఱొక్క ప్రయోజనము సిద్ధింపదు) అన్నట్లు పురుషాధముండై కొన్నిగ్రామంబులకు ప్రభువై క్రొద్దిద్రవ్యము నిచ్చువాఁడగు క్షుద్రమనుష్యుని వానిదుర్గుణంబు లన్నియును బయలుపఱునట్లు వానిని సర్వోత్కృష్టుండవని స్తోత్రముచేసి దేహయాత్రాపరులయి తిరుగుచుండునట్టి యీ స్తికనాస్తికులకున్న యెంతయో తారతమ్యము కలదు. జ్ఞానహీనుని దిద్దుపాటుచేయవచ్చును. అయితే యీతనిని దిద్దుపాటు చేయఁజాలము. ,,నిదుషోతిక్రమే దండభూయస్త్వం" (పండితుండు అతిక్రమించి ప్రవర్తించినచో ఎక్కువగ దండింపఁబడును) అన్నట్లు ఈతనికెక్కువ యపరాధము కలదు. కావున యెన్నటికిని ఆస్తికనాస్తికులతోఁ గలసిమెలసి యుండకూడదు. అట్లు కలిసిమెలిసి యున్నట్లయిన, ,,తీయకండముళ్ళతోన్ఱై చ్చేర్నిరుప్పతోన్ఱుక్కు తీయకండమేరుం తిరుమతుపోల్" (దుర్గంధముగలపదార్థముతోఁ చేరినవానికి దుర్గంధమేగలుగును) అన్నట్లు వానికిఁగల దుష్టస్వభావము ఈతనికిన్ని పట్టుపడి బద్ధసంసారి యగును.

—* ఈవిషయమును భగవదుక్తిచే సమర్థించుట. *—

ఈయర్థము భగవంతుని వాక్యమువలనను తెలియుచున్నది. అది యెట్లనిన, ,,మహత్సేవాం ద్వారమాహుర్విముక్తేః । తమోద్వారం యోషితాంసంగిసంగం మహాన్తస్తే సమచిత్తాః ప్రశాంతాః విమన్యవస్సుహృదః సాధవోయే యేవా మయీశేకృత సౌహృదార్థాః జనేషు దేహంభరవార్తికేషు గృహేషు జాయాత్మజరాతిమత్సు నాతిప్రీతా యావదర్థాశ్చలోకే" అనఁగా మహాత్ములసేవచేయుట ముక్తి ద్వార

మనియు దారాపుత్రాద్యాసక్తులగు సంసారులతోఁ జేయునట్టి సహవాసము అంధకారమిశ్రమగు త్రిగుణ సంసారముకుగా నివచ్చువట్టి) ద్వారమనియు మహాత్ములెవ్వరనఁగా "సమశ్శత్రౌచ మిత్రేచ తథా మానావమానయోః శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సంగవివర్జితః" అన్నట్లు శత్రు, మిత్ర, మాన, అవమాన, శీత, ఉష్ణ, సుఖ, దుఃఖ, లాభ, నష్ట, నిందా, స్తుతులవిషయమున చలనము నొందని మనస్సుకలవారై, శాంతులయి, క్రోధరహితులయి సర్వభూతసుహృత్తులయి పరమసాధువులై కలిగినదానితో తృప్తిపొందువారై యుండువారు. ఇట్టి మహాత్ముల సహవాసము ముక్తిద్వారమని సర్వేశ్వరుండే స్వయముగ చెప్పియున్నాడు కదా!

— * ఈయర్థము శ్రీమనవాళమామునులు సాయించిరనుట. * —

"నాత్తికరుం నఱ్కలైయిల్ నన్నెఱిశేరాత్తిగరుం ఆత్తిగనాత్తిగరుం మావివస్రైవోర్తుంనెంజే ఇమున్నవరుంపిన్నవరుమ్ మూర్క్కరెనవిట్టు నడుచ్చొన్నవత్తై నాళుమ్మతుదర్" అనఁగా శాస్త్రజ్ఞానము లేకుండి నిషిద్ధానుష్ఠానపరులగు నాస్తికులను, సారతరమగు శాస్త్రముచేఁ బ్రతిపాదింపఁబడినట్టి సన్మార్గముననుండువారగు ఆస్తికులను శాస్త్రవేత్తలై యుండియు, స్వేచ్ఛగ సంచరించునట్టి ఆస్తికనాస్తికులనున్ను బాగుగాఁ బరిశీలించి ఈముగ్గురిలో మొదట చేర్కొనినట్టి మూర్ఖులను తుదిని చేర్కొనిన మూర్ఖులనున్ను విడిచి మధ్యను చేర్కొనినట్టి యాస్తికులను అనుసరింపవలసినదియని మాయాచార్యులగు శ్రీమణవాళ మహామునులవారును (ఉపదేశరత్నమాలయందు) సాయించి యున్నారు కదా!

—* మోక్షాధికారుల లక్షణములు. *—

కావున మోక్షముఁగోరువాఁడు సారతమ మగు శాస్త్రార్థము ననుసరించియుండునట్టి పరమ విలక్షణులతో సహవాసముఁ జేసి, నేటిఁబిరకాయవలెనే యాచార్యులమని పేరు పెట్టుకొని, ఆచార్యలక్షణము లొక్కటియును లేనివారై ,,మున్నోర్ మొళిందదుక్కై తప్పామల్ కేట్టు పిన్నోరందు తామదనైప్పేశాతే తన్నెంజిల్ తోన్రినతే శొల్లి యిత్తు శత్తువుపదేశవార్త్తైయెన్బర్ మూర్క్కరావార్'' అనఁగా పూర్వాచార్యులు సాయించిన ప్రకారము తప్పకుండ వినినపిమ్మట వారుసాయించిన యర్థమును పూర్వోత్తరవిరోధములు సంభవింపకుండునట్లు బాగుగ విచారించి విరుద్ధములుకానియర్థములను చెప్పకుండ, తనకుఁ దోఁచినయర్థమునే చెప్పి, యీ విశుద్ధసంప్రదాయసంబంధమనువారు మూర్ఖులని శ్రీమణవాళమహామునులు సాయించినట్లు యథార్థకీర్తిని నిరూపింపక తెలిసిన యంశమును దుశ్శకమని పరిత్యజించి, ఒక తావున నొక పరమార్థముఁ దెలిపియున్నట్లయిన దానికి నూరులకొలది విపరీతార్థంబులను కల్పించి, ప్రతికూలంబులగు దేహాత్మాభిమానాదులను పరిత్యజింపక, బద్ధసంసారులయి సదాచార్యాభిమానముకలదు గాన,మన కేమిభయము? (మోహాంధులకు ఎక్కడపడితే అక్కడ ఏకాంతప్రదేశమున్ను చీకటిన్ని దొరుకునుగాన వారుపాపముచేయుటకు వెనుతీయరు) అన్నట్లు మోహాంధులై తమకున్న భయములేక,తమ నాశ్రయించిన శిష్యునియొక్క భయమునున్ను చెడకొట్టి యిద్దరును తోడుదొంగలై యుద్దేశ్యులగు ముగ్గురికిని (భగవద్భాగవతా

చార్యులకు)యయిష్టములగునిషిద్ధానుష్ఠానంబులచే శిష్యునిన్ని నశింపఁజేసి తనను న్ను నశింపఁజేసికొనునట్టి విపరీతార్థములను బోధించువారిని నమ్మక, ఇంతకుముందు చెప్పిన ప్రకారము సదాచార్యలక్షణ సంపన్నుండగు సదాచార్యుని యాశ్రయించి నిర్భరుండై, "తమక్కళిక్ తైవరాయ శాతియుం దర్కకేలుమ్" అని సాయించినట్లు గొప్ప జన్మమున జన్మించినవారై భాగవతాగ్రగణ్యులనిపించుకొనునట్లు నామరూపములను ధరించుకొని శమము దమము శాంతి మొదలు గాఁగల భాగవతలక్షణంబులలో నొక్కటియును లేనివారై బాగుగ కాళ్ళు చేతులు కడుక్కొని బట్టలను శుభ్రముగా ఉతుక్కొని నడుముచుట్టు బాగుగ ధరించి, ద్వాదశోర్ధ్వ పుండ్రములనున్ను ధరించుకొని, తామరపూసలను పవిత్రములనున్ను, ధరించుకొని చేతిలో పవిత్రము నుంచుకొని, అధ్యయనాధ్యాపన సంపన్నులై, వేశ్య చేసికొనినట్టి యలంకారమువలెనే సర్వజన మనోహరంబగు వేషమును వేసికొని, అహంకార మమకార గృహ క్షేత్ర దారా పుత్రాద్యాసక్తులై రాగద్వేషములు కలవారై, ద్రవ్యార్జనతత్పరులై యొకరివస్తువు నొక్కరు దొంగిలించి అహంకార మమకారముల మూలముగ భాగవతాపచారపరులై యుండు బద్ధసంసారులఁ జూచినతోడనే భయపడి, నామరూపములు కలవారగుటంజేసి యవమానింపకయు, అనుకూల ప్రతికూలంబులఁ జేయకయు, యథాశక్తి సమర్పించి వినయముతోఁ గూడియుండువారై నమస్కారాదులచే వారిని సంతోషపెట్టి మనస్సు కలిసి ప్రవర్తింపక, దూరముగానుండి శుష్మరపురుగు

వలెనే ప్రవర్తించి అర్థపంచకతత్త్వజ్ఞులై (అనన్యార్హత్వ అనన్య శరణత్వ అనన్యభోగత్వము లనంబడు) ఆకారత్రయ సంపన్నులైన మహాభాగవతులతోఁ జేరి "బోధయన్తః పరస్పరం" అన్నట్లు స్వరూపవిరుద్ధములగు కార్యముల యెడల మనస్సు పోకుండ చేయుటకై ఒక్కరికొక్కరు సద్విషయములను బోధించుచు, ఈ లోకమునందుండు నాలుగురోజులును భగవద్గుణానుభవ కైంకర్యములతో ప్రొద్దుపుచ్చుకొని, అహంకార రహితులై భాగవతాపచారమునుండి భయపడువారై నడచుకొనువారు మోక్షాధికారులని మాయాచార్యులవారు నాయించుదురు.

{ [illegible] మాయాళ్వారాచార్యుల నడవడికలను గురించిన యాక్షేప సమాధానములు }

అయినను, ఆళ్వారులలోను ఆచార్యులలోను ఎవ్వరు ముగ్గురుతప్ప తక్కిన వారందఱును సంసారమున దారాపుత్రాదులతో నుండి పోయినారే? అని యడిగితివేని చెప్పెదను.

శ్రీమన్నాథమునులు మొదలుకొని మా యాచార్యులగు శ్రీ మణవాళమహామునులవఱకును అందఱును సన్యసించినవారేయని తలంపవలయును. అది యెట్లనిన "నివృత్తరాగస్య గృహం తపోవనం । ప్రవసిత ఇవ గేహే వర్తతే యస్స ముక్తః" (వైరాగ్యముగలవానికి ఇల్లె తపోవనము సన్యాసివలెనే నడచుకొనుచు గృహమున నుండువాడు మోక్షార్హుండు) అనియును చెప్పియున్నట్లు వైరాగ్యసంపన్నులయి అహంకార మమకారశూన్యులై, శమదమాద్యాత్మగుణంబులు కలవారై అన్ని జీవజంతువుల యెడలను దయగలవారై

శత్రుమిత్ర సమానులయి, అరకామముల కాశపడనివారై, అక్షయపాత్రచేతను అయాచితముగ ఇతరు లొసంగిన ద్రవ్యముచేతనున్ను జీవించువారై, ఆచార్యుని యెడల గల ప్రీతి వలనఁగాని, లోకహితముకుఁగాని ఒక్కరిద్దరు సంతానము గలుగువరకు భోగ్యతాధర్మబుద్ధులను వదలి స్వభార్యతోనాలుగురోజు లనుభవించి,విహితవిషయమును శాస్త్రసిద్ధమునయినట్టి స్వభార్యనువిడిచిపెట్టి, సన్న్యసించువారయి భార్యయయినది తమకు ప్రసాదము గలుగునప్పుడు తమనున్ను దిద్దుపాటు చేయఁగల జ్ఞానాధికురా లయినట్లయిన, ఉభయులును పరస్పరము వైరాగ్యముకలవారయి శ్రీ కూరత్తాళ్వారులవలెను వారి భార్యయగు ఆండాళమ్మగారి వలెనున్ను భగవద్గుణానుభవ కైంకర్యపరులయి ప్రవర్తించినారే తప్ప, నిత్యసంసారులై "అహంమమేతిచండాలః" అనఁగా నేను నాదియని తలంచువాఁడు ఛండాలుండు అన్నట్లు కర్మచండాలునిగాఁ జేయునట్టివియు "నరహరితనోర్దాస దాసస్యదాసః" అన్నట్లు భాగవతశేషత్వమునుబట్టియే నిరూపింపఁదగినట్టిదియగు నాత్మవస్తువును తెలియకుండచేయునట్టివి యునగు "విద్యామదో ధనమదః తృతీయోభిజనోమదః" అన్నట్లు అహంకారమద్యపానాదుల మూలముగ మదోన్మత్తులై యాదవబలమువలెనే యొక్కరి నొక్కరు బాధించువారై, పదిపన్నెండు బిడ్డలను కన్నందున నెక్కువ హేయమైనదయి దేహపోషణ పరురాలును, స్వరూపవిరోధియు నగు భార్యనున్ను సంసారవర్ధకులయి స్వరూపంబున కెక్కువ ప్రతికూలులగు పుత్రులనున్ను అనువర్తించుకొనుచు ఎక్కువ పరతంత్రులును ఎక్కువ ప్రీతి

కలవారునునయి బ్రతికియున్నంతవరకును విడవకుండ స్వరూపవిరోధులనెడి యనుతాపమున్ను లేనివారై స్వరూప యాథాత్మ్యవేత్తలగు శిష్టులు నిందించుదురనెడి లజ్జనున్ను వదలి, తనను పొందవలయునని కోరునట్టి సర్వేశ్వరునికిన్ని అయిష్టులై, యీసాంసారిక దుష్కర్మములమొదల ప్రవర్తించుట యనునది తుదకేమిచేయునో యనెడి భయమున్ను లేనివారై, విపశాస్త్రజ్ఞులును భగవత్సంబంధముతోడై సకల చేతనాచేతనపదార్థములున్ను తదీయముతోడై విశేషముగ యీలోకమునందు భాగవతులును భగవత్సంబంధముతోడై యుండఁగా, ఒక్కప్రపన్నుని పోషించుటకు శక్తిలేక దారాపుత్రాదులు మాత్రము భగవత్సంబంధులు కారా? యని యిట్లు విపరీతముగాఁ దలంచి అహంకారార్థకామంబులకు పుట్టిల్లగు తనను జూచినట్లయిన శత్రువుఁ జూచినట్లును, వాటిని బట్టియుండువారిఁ జూచినట్లయిన, సర్పాగ్నులఁ జూచినచందంబునను, భయపడియుండ వలసియుండఁగా, అట్లు చేయక, వారిని పోషించుటకై రాజగృహంబుల కనేక పర్యాయములు రాకపోకలఁ జరుపుచు, అసేవ్యసేవఁ జేసి, యితరుల వస్తువుల నపహరించి, అయోగ్యులను యాచించుచు, అనధికారులగు శిష్యుల ద్రవ్యమును స్వీకరించుచు, ప్రవర్తించునట్టి వారు కారు కదా?

కావున పూర్వులను దృష్టాంతముగాఁ గొని, మనమున్ను సంసారము ననుసరించినవార మయితిమేని, కారణమేమని తలంచితిమేని, "నశ్యేదనన్యః చరణమాఘ్యాద్యథా రుద్రోబ్ధిజం విషం" అన్నట్లు రుద్రుండు కాలకూటవిషమును భక్షిం

చినాడని యొక నీచుండును దానిని భక్షించినచో, నశించిపో వునట్లు స్వరూపము తప్పక నశించును.

అట్లు యేల చెప్పఁదగును; దారాపుత్రాదులు తన వారనుకొనినచో కదా! స్వరూపము నశించును. ఇంతియెకాని, భగవత్సంబంధులని తలంచినచో, వారి ననువర్తించియుండకూడదా! యంటివేని, "తదుపకరణం వైష్ణవమిదం" అన్నట్లు అన్నింటివిషయమునను భగవత్సంబంధములని తలంపవలయుననఁగా ఒక్కవస్తువున్ను తనకుగాని, యితరులకుగాని శేషభూతము కాదనియు, సర్వేశ్వరునికే శేషభూతమనియు నిట్లు స్వశేషత్వాన్య శేషత్వములఁ బోగొట్టుటకై మాత్రమే చెప్పఁబడినది కాని, స్వరూపవిరోధులు పూతిఁగా నుండునట్టి తన శరీరమును దానిని బట్టియుండువారలగు భార్యాపుత్రాదులనున్ను అనువర్తించియుండవలసినదియని యొక్క రహస్యమునసున్ను చెప్పియుండలేదు కదా! అట్లు చెప్పితివేని, "నరకముమ్ శువర్క్కముమామ్" అన్నట్లు ఇరువదియెనిమిది మహానరకములును భగవత్సంబంధములే యైనందున, అవియును అనుభవింపవలసినవియేయై యుండవలసివచ్చును కాన, యిట్లు తలంచుట విపరీతజ్ఞానమనిపించుకొనును. అయితే యన్నియును సర్వేశ్వరునివే యని తలంచియుండుటమాత్రమే కావలసినది. అన్నియు వానివేయని యనుభవించుటకుఁ దగినట్టివారు శ్రీ నమ్మాళ్వారులు తప్ప వారికి పయివారెవ్వరును లేరు కదా.

శ్రీ నమ్మాళ్వారులు పిరాట్టి పురుషకారము పూర్వకముగ సర్వేశ్వరుని శరణుజొచ్చిన పిమ్మటనున్ను అతండుతమను తనసన్నిధికిఁగొనిపోకుండుటఁగని, మనకు ఆత్మాత్మీయములలో

నెద్దియయిన నొక్కడానివిషయమున నాశయున్నట్లు తలంచి మనలను తనలోఁ జేరకుండునట్లు చేయుచున్నాడని నిశ్చయించుకొని, "ఇడ్రైత్తల్లె యాణ్డవళ్ గ్గణ్ కిళికాళ్ పూవైకాళ్ కుయిల్‌కాళ్ మయిల్‌కాళ్" అని యారంభించి "నేను పెంచిన చిలుక మొదలగు పక్షులారా! మనస్సు మొదలుగాఁగల నాకుండుకున్న వన్నియును తాను చేకొనినట్టి సర్వేశ్వరుండు మీ మొదల నాకుఁగల యాశాపాశములను నిశ్శేషముగ వదలుకొనిన పిమ్మటనే తప్ప, ప్రాప్యస్థలమగు పరమపదమునఁ జేరనియకయున్నాడు, కావున ఈరోజు మొదలుకొని మీతో నాకు పనిలేదు" అని యిట్లు ఆత్మాత్మీయంబుల మొదలఁ గల యాశయును భగవత్ప్రాప్తికి ప్రతిబంధకమని తలంచి వైరాగ్యముండవలయునని తెలిపియున్నందున అవియును భగవత్సంబంధములయినవియేయని తలంచి మోహాక్రాంతుఁడైయుండుటకవకాశము లేదు.

"ఉడక్కిళియై కూప్పివణంగినాళ్" (సుందరమైన చిలుకను పిలిచి దండము సమర్పించినది) అని పాడియుంచినట్లు, జ్ఞానాధికులయినట్లయిన, ఆశ్రయింపవచ్చును కదా! యెంటివేని, విషయానుభవపరురాలగు భార్యయును, స్వకార్యధురంధరులగు పుత్రులును యాతఁడు వైరాగ్యవంతుండుగా నున్నాడు గాన, మనమున్న ప్రతికూలముగా ప్రవర్తించితిమేని వైరాగ్యము విడిచి పోవును, కావున నీతనిని వంచింపవలయునని యనుకొని, "మహాసాహసోక్తి ఘనకంచుకవంచితాన్యః" అన్నట్లు కులింగశకునివలెనే "దండము! దండము" అనుచు వంచకులై ప్రీతికి

గాను ఒకమాట చెప్పినట్లయిన దానిని విని భ్రమించి ''శ్రీ వైష్ణవులైనను, పుత్రులైనను, జ్ఞానాధికులు భగవద్భక్తులయినం దున అనువర్తింపవలసినవారని చెప్పియున్నది కదా. వీరి నిన్ని చేర్చుకొనినచో తప్పేమున్నది'' అనుకొని వారి ఇష్ట మువచ్చినట్లు ప్రవర్తించుచు విషయప్రవణుండై వారియెడల యెక్కువ యనురాగముతో నుండినట్లయిన పూర్వముండిన సంసారబంధము పైకివచ్చి, భ్రష్టుండై పోవును. కావున ''శిరి విళమడవాల్ తాట్కోచిక్కు మదియాదు'' (యౌవనవంతులగు స్త్రీల ప్రావణ్యమును నమ్మకూడదు) అన్నట్లు అట్టి వంచకులను తనచెంత చేర్చుకొనకూడదు.

వారైనను భగవద్భక్తిపరవశత వలన ఆనందబాష్పములు గలవారును పులకాంకురములుకలవారునునై జ్ఞానానుష్ఠానంబు లాకారమునందే తెలియవచ్చునట్లు, పరమవిరక్తులై భగవం తుని విషయమున నెక్కువ ప్రీతికలవారై, త్యాజ్యంబులను విడనాడి ఉపాదేయంబులను గ్రహించిన వారై, భట్టరువలెనే ప్రవర్తించునట్టి వారైనట్లయిన, లోకములోనుండు జ్ఞానాధికు లందఱిని తలంచువిధమున వారినిన్ని విశేషముగ గమనిం పవలయునే తప్ప, ప్రేమాంధుండను విషయప్రవణుండునై వారితోఁబాటు సంసారమునఁ బ్రవర్తింపఁగూడదు కదా!

అదియేమి? ''విడుమిన్ముత్తవుమ్'' అను పాశురమున త్యాగముఁజెప్పి, త్యజించువిధముఁ దెలుపునట్టి సందర్భమున ''నీర్నుమతెన్నివై వేర్ముతల్ మాయ్త్తు'' అనుతావున నే ను నాదియనెడి యహంకార మమకారములు పోయి, అంత యును సర్వేశ్వరునిదే యనెడి నిశ్చయమున్నచో, చాలును.

అన్నింటిని బొత్తుగ వదలిపెట్టినవారగు భరతుఁడు, సౌభరి మొదలగువారికి మరల సంసారము పైని పడుటం జేసి, త్యాజ్యంబు లనెడి తలంపే త్యాగమని నాయించినారు కదా! అంతమాత్రము చాలదా? యంటివేని, చెప్పెదను. దాని యర్థమును బాగుగాఁ దెలిసికొనినట్లయిన, అంతమాత్రమే చాలును.

(వీడుమిన్ ముత్తవుమ్) అను పాశురముయొక్క యభిప్రాయమేమనఁగా, ఛండాలుని గృహమును బ్రాహ్మణునికుపయోగపడునప్పుడుకొన్నింటినివదలి మఱికొన్నింటినుంచుటకూడనట్లు, అన్నింటిని విడనాడవలసినది యని చెప్పినప్పుడు కావలసియుండెడు మమకార దూషితములగు దారాపుత్ర గృహక్షేత్రాదులను విడనాడవచ్చును. తిలలలోనుండు తైలమువలెనే విడిగాఁ దెలియరానిదియగు దేహంబును విడనాడుట యెట్లనఁగా,

ఈ తాదృశ త్యాగమనఁగా, స్వరూపతః దేహమును విడనాడుట. (అనఁగా ప్రాణత్యాగముఁ జేయుట) యనునది కాదు. అయితే దేహముయెడల ఆత్మయనెడి తలంపును, దేహమును బట్టియుండువారియెడల నేను నాదియనెడి తలంపే యిచట త్యజింపవలసినది. 'కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసాస్మరన్ ఇంద్రియార్థాన్ విమూఢాత్మా మిథ్యాచారస్స ఉచ్యతే' అనఁగా బాహ్యవిషయములయెడల కర్మేంద్రియంబులు పోకుండునట్లు, వాటిని నియమించి మనస్సున వాటిఁదలఁచునట్టివాఁడు కుటిలమైన యనుష్ఠానము గలవాడని చెప్ప

బడునుగాన అంతమాత్రము చాలదు. అవశ్యముగా తలంపు నే వదలవలసినది. కాయికముగ అన్నింటిని విడనాడిన వారగు సౌభరి భరతాదులకు మానసికసంబంధ ముండుటంజేసి మరల సంసారబంధము తటస్థించినదాయెను? కావున బయట కన్నింటిని విడనాడుట యనునది యొక త్యాగము కాదని „మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః” అను ప్రమాణమున్ను కాయికముగ త్యజించుటకంటెనున్ను మానసికముగ త్యజించుటయే ప్రధానమని తెలుపుచున్నది, ఇంతియె కాని, త్యాజ్యంబులివి యని తెలిసికొన్నంత మాత్రమే చాలుననుకొని బద్ధసంసారియైయ్యును, విషయప్రవణుండయ్యును ప్రవర్తింపకూడదు కదా.

మోక్షాధికారి కుండవలసిన యధ్యవసాయ మెట్టిదియనఁగా, స్వరూపనాశకములగు అహంకారము, విషయప్రావణ్యము, భాగవతాపచారము వీటికిఁగారణభూతమైనవాఁడు దేహవిశిష్టుండగు తానేయగుటంజేసి,తనను చూచినట్లయిన,బట్టను బిగించికట్టుకొని మీసములు దువ్వుచు కండ్లు యెఱ్ఱచేయుచు జుట్టు ముడివేసికొని కత్తిని చేతిలో గట్టిగాపట్టుకొని చంప వచ్చిన శత్రువుఁజూచినట్లు భయపడి అట్టి భయమును నివర్తింపఁజేసి రక్షించుటకు సమర్థుండగుటవలనను, తమకు శక్తియు ప్రాప్తియు యీరెండునులేనందువలనను సర్వేశ్వరునే శరణుజొచ్చి„పణిక్కుండాయ్ శామారే” (మరణమునుబొందు విధమునుజెప్పుమా!)అనియు, „ఉన్నడిక్కేకూవిప్పణిక్కొళ్లై” (నీ శ్రీపాదములతోఁ జేర్చుకొని కైంకర్యముఁ గొనుమా)అనియు „కూవిక్కొళ్లుమ్ కాలమిన్నుంకురుకాతో” (నన్ను నీశ్రీపాద

ములను పొందించుకొనుటకు కాలమింకను రాలేదా" అని యు "అడియేనడికూడువ తెన్నుకొలో" (దాసుండను దేవర వారి శ్రీపాదంబులఁ జేరుటయెన్నఁడో) అనియును "కృతకృత్యాః ప్రతీక్షంతే మృత్యుం ప్రియమివాతిథిం" (జ్ఞానవంతులు మృత్యువును ప్రియమగు అతిథివలెనే నిరీక్షించుచుందురు) అనియును సాయించినట్లు శరీరనివృత్తికై ప్రార్థించుచు అది నశించుటకై నిరీక్షించుచుండునది. దారా పుత్రాదులఁ జూచినట్లయిన, "దేహబంధుసమాజోయం ముముక్షోస్సంసృతావిహ । వైదేహ్యా ఇవ లంకాయామేకకర్ణ్యాదిసంగమః" అనఁగా ముముక్షువగు వానికిసంసారమున దేహబంధువుల సమూహము సీతాదేవికి లంకాపట్టమున ఏకకర్ణ్యాదిరాక్షసస్త్రీ సమూహమువలెనే దుఃఖకరమైనది యని చెప్పియున్నందున దుస్సహమైనట్టి దానినిగాఁ దలంచి "రాక్షసానాంవధంకృత్వా సూదయిత్వాచ రావణం లంకా మున్మూలితాంకృత్వా కదాద్రక్ష్యామి వాంపతిః" (రాక్షసులను వధించి రావణునిచంపి లంకను ధ్వంసముచేసి ఎన్నఁడు నాభర్త నన్ను చూడగలఁడు) అన్నట్లు శ్రీ సీతాపిరాట్టివలెనే ప్రార్థించుచు కాలముకై నిరీక్షించుచుండునది. వీటి నన్నింటిని మనస్సునందుంచుకొనియే కదా శ్రీనమ్మాళ్వారులవారు "వేర్‌ముతల్ మాయ్‌త్తు" అను తావున అజ్ఞానమును వేరుతోఁగూడ పెళ్ళగించి వేయవలసినది యని సాయించియున్నారు.

—*అహంకార ద్వైవిధ్యము*—

అహంకారము దేహాత్మాభిమాన రూపముగాను, స్వస్వాతంత్ర్యరూపముగానును రెండువిధములుగా నుండును. దే

హామే స్వాతంత్ర్యమని తలంచినట్లయిన, ఆ ప్రచ్ఛన్నబౌద్ధుండై సంసారులకంటెనున్న తక్కువైనవాఁడగును. స్వతంత్రుండ నని తలంచినట్లయిన, భగవద్ద్రవ్యమగు తనను అపహరించి నవాఁడై «కింతేన నకృతం పాపం చోరేణాత్మాపహారిణా» (ఆత్మ నపహరించినట్టి చోరుండే పాపమును చేయలేదు) అని సాయించినట్లు శ్రీ సీతాపిరాట్టిని యపహరించినట్టి రావణుఁడు వలెనే నశించిపోవును. ఇవ్విధమున - అహంకార మమకార ముల క్రౌర్యమును తెలిసికొనక, త్యాజ్యంబులని తెలిసికొను టయే చాలుననుకొని, తైలఘృతాదుల మూలముగ క్రొవ్వు పట్టునట్లు శరీరమును పోషించి, లావయిన వాస్తుపాడుగుగల వారై యెత్తైన భుజములుకలవారై బలిష్ఠములగు శరీరములుగల వారై విషయప్రవణులై ప్రవర్తించువారు నిత్యసంసారు లగుదురు.

—* జ్ఞానాధికులయినను అనుష్ఠానహీనుల ననుసరింపకూడదు. *—

అయితే యీకాలమున జ్ఞానవంతులైనను, విషయాసక్త మగు మనస్సుకలవారై ద్రవ్యార్జనపరులై సంసారము కను కూలముగ ప్రవర్తించుచున్నారే! వారు జ్ఞానవంతులుకారా! ఇది విరుద్ధమైనట్లయిన, వారేల ఇట్లు ప్రవర్తించుచున్నారంటె వేని తెలిపెదను. అది భగవంతుని మాయ. అది యెట్లనిన, «తుయక్కఱుమతియిల్ నల్ఞానత్తుళమరరై త్తుయక్కుమ్ మయక్కుడై మాయైకళ్ వానిలుమ్ పెరియనవల్లన్» (మనస్సు నందెట్టి సంశయములులేక దివ్యజ్ఞానవంతులయిన బ్రహ్మాదు లను సయితము మోహింపఁజేయువాఁడును, నీలమేఘశ్యా ముండును ఆకాశముకంటెనుగొప్పవాఁడును) అనియు, «ఉన్మా

గళ్ మేలెవానవరుమరియార్" (నీయొక్క యాశ్చర్యచేష్టిత ములను ప్రసన్నులు నిత్యసూరులును ఎరుంగరు) అనియు "తన్నమ తెనన్సోన్ఱుమాఱైవర్ యావర్కుం యుమ్ మయక్కునీ వైత్తమున్న మాయం, (శబ్దాదివిషయములు భోగ్యములని తోచునట్లు చేసి యెట్టివారికైనను భ్రమింపఁజేయుటకై నీ వేర్పఱచిన మాయ యంతయును) అనియు "అక్ తనీవైత్తమాయ వల్లైంపులంగళ్" (భక్తులను దూరముగా విడుచుటకై నీవు యేర్పఱచిన పంచేం ద్రియంబులు) అనియు శ్రీ నమ్మాళ్వారుల వారు నాయించినట్లు, ఎటువంటి జ్ఞానవంతులైనను, "అనన్యాశ్చింత యంతోమాం యే జనాః పర్యుపాసతే" (వేఱొక తలంపు లేక యెవ్వరు నన్నుధ్యానించుచున్నారో) అనియు "భక్త్యా త్వనన్యయాశక్యః" (అసాధారణమగు భక్తివలన పొందవల సినవాడను) అనియు నిట్లు వేఱొక్క తలంపు యొంతమాత్రము కూడనిదియగు తనయొక్క స్వరూపమును యెఱింగియున్నను, పరమాత్మేతరములగు వాటివిషయమున వైరాగ్యములేనివా రై, విషయాసక్తమైన మనస్సు గలవారయినట్లయిన, సర్వే శ్వరుండు వారిని చరుపవలయునని తలంచి నిత్యసూరులనును మాయాబలమువలన మోహింపసమర్థమైనట్టి మాయాశక్తి వలన దుర్విషయముల నెక్కువ ప్రేమించువారిగాఁ జేయఁగా అందు మూలముగ దారాపుత్రాదులవిషయమున ప్రీతి గలవారయి, వారిని రక్షించుటకై ద్రవ్యార్జనపరులుగా నయి అందు మూలముగ సేవింపకూడని వారి సేవను చేయుటయందుఁ బ్రీ తిగలవారై, అందుమూలముగ రాగద్వేషాదులు కలవారై, అందుమూలముగ జంతుహింస చేయువారై, రోజురోజుకు

అజ్ఞానము వృద్ధిఁపొంది, బుద్ధిచెడిపోయి “సంగాత్ సంజాయతే కామః” అని యారంభించి “బుద్ధినాశాత్ప్రణశ్యతి” అని చెప్పియున్నట్లు నశించిపోవుదురు. కావున ఎన్నఁడును ప్రమాదముపొందని జ్ఞానవంతులగు నిత్యసూరులనున్ను మోహింపఁ జేయునట్టి భగవంతుని మాయయొక్క ప్రభావమేతప్ప యది వారిదోషము కాదు. ఇట్లు ప్రకృతి (శరీర) దోషమగు సాంసారికధర్మప్రవృత్తిని వారిపైనారోపించి వారిని నిందించినట్లయిన యాతని కదియును అనర్థహేతువు కాఁగలదు.

అనుష్ఠానములేనట్టిదియగు కేవలజ్ఞానాధిక్యమునుబట్టి. “ధర్మజ్ఞసమయః ప్రమాణం” అన్నట్లు శిష్టాచారము ప్రమాణమనియు “యద్యదాచరతి శ్రేష్ఠః తత్త దేవేతరే జనాః” (శ్రేష్ఠుండు, దేనిననుష్ఠించునో దానినే యితరులనుష్ఠించునది) అన్నట్లు శిష్టాచారమే ప్రమాణముగాఁ జెప్పఁబడినదనుకొని వినువారికి వినుకు పుట్టునట్లు, దుర్వాసనామూలముగ విపరీతార్థములను బోధించునట్టి అల్పజ్ఞానవంతులను ధర్మజ్ఞులనుగాఁ దలంచి, మాయలోఁబడి వారాచరించునట్టి సాంసారికహీనకృత్యంబులను శిష్టాచారములనుగాఁ దలంచి, “శతాంధాః కూపం ప్రవిశంతి” (నూరుటకొలది గ్రుడ్డివాండ్రు బావిలోపడుదురు) అన్నట్లు, తానున్ను వాటినాచరించినట్లయిన, వినాశమే ఫలించును. కావున వారి యనుష్ఠానము నవలంబించుట కాని, వారిని నిందించుట కాని యీ రెండును తగినవి కావు.

అందువలన “సువ్యాహృతాని మహతాం సుకృతాని తతస్తతః। సంచిన్వన్ధీర ఆసీత శిలహారీ శిలం యథా” శ్రేష్ఠులయిన వారి శ్రీసూక్తులను అనుష్ఠానంబులనున్ను పరిగెను భక్షించు

వాఁడు దానిని చేర్చునట్లు చేర్చుకొనునది. అనియు, “యాన్యస్మాకంసుచరితాని తానిత్వయోపాస్యాని” (ఏవి మాయొక్క మంచినడవడికలో, అవి నీచే నవలంబింపవలసినవి) అనియును చెప్పియున్నట్లు, సారంబులగు శాస్త్రార్థంబులను, వాటి యనుష్ఠానంబులనున్ను కలిగియుండునట్టి మహాత్ములను వంకపెట్టక, చేతనుల హితమునుగని బాగుగ సాయించినట్టి శ్రీసూక్తులను తమకున్ను ఇతరులకున్ను నష్టము గలుగకుండునట్లు, గురిగా ననుష్ఠించుకొని పోయినట్టి మంచి యనుష్ఠానంబులనున్ను బాగుగ పరిశీలించి పరిగధాన్యమును భక్షించువాఁడు, దానికై వెతకునట్లు, భ్రమప్రమాదాదుల మూలముగాఁ జెప్పునట్టి వాక్యములనున్ను ప్రకృతివశమునఁ జేయునట్టివ్యాపారములనున్ను వదలి, మంచిగా నడుచుకొనవలయునని చెప్పియున్నది కదా!

భాగవతులగు వారినిన్ని మాయ మోహింపఁజేయునా ? యంటివేని చెప్పెదను. శ్రీ తొండరడిప్పొడియాళ్వారులు అస్ఖలిత బ్రహ్మచారులై కైంకర్యపరులుగానుండియున్నను, దేవదేవియను నొక వేశ్యను జూచి మోహించి దానివెంట పోయి, ప్రాప్తవిషయమగు కైంకర్యమును పోగొట్టుకొని యావిషయమున నెక్కువ ప్రీతికలవారై సమస్తదుఃఖంబుల ననుభవించినారు కదా! మాయయొక్క ప్రభావ మిదియే. కావున సదాచార్యుని యభిమానము నెన్నఁడును వదలుకొనక, ప్రవర్తించుకొనినట్లయిన, సర్వేశ్వరుండు వాని లీలకుఁ గొనుట కవకాశము లేకుండ చేయునని వాని యభిమానము నపేక్షించునది.

సర్వేశ్వరుండు తన యభిమానమును సంపాదించుకొనినట్టి వారినిన్ని తనలీలలోఁ బడవేసి కొనునా? యంటివేని, చెప్పెదను.

ఇతర విషయము లన్నింటియెడల స్పృహలేని వారై, అహంకార రహితులై పరమాస్తికులయిననే తప్ప, ప్రాకృతవస్తువుల యందు రుచికలవారయినను, తాము ఉత్కృష్టులమనెడి యభిమానము కలవారైనను, దేహమును గాని, దేహమును బట్టి యుండువారలగు బంధువులను గాని యనుసరించిపోవువారయినట్టయిన, నాల్గు దినములు సర్వేశ్వరుండు తనలీలకు విషయభూతులనుగాఁ జేసికొనుటకు సంశయము లేదు. "తెళివుత్తు ప్పిన్ననిన్నవర్ కళిన్ పక్కదిశై యుయ్యుమ్ తిరంద వడియవర్ తమ్మై తిరుత్తిప్పణికొళ్ళవల్ల" అనఁగా అర్థపంచకమును బాగుగాఁ దెలిసికొని, వివేకముతో ప్రవర్తించునట్టి యనన్యప్రయోజనులకు శేషభూతులనే తనను పొందుటకుఁ దగినట్టివారినిగాఁ దిద్దుపాటుచేసి, వారివలన నిత్యకైంకర్యమును స్వీకరించునని శ్రీ నమ్మాళ్వారులవారును సాయించియున్నారు. మేము భగవంతుని మందిరమును పాలించువారమనెడి యహంకారము గల జయవిజయులను మునిశాపమనెడి మిషవలన రాక్షసులనుగాఁ జన్మింపఁజేసినాడు కదా! ఇంద్రద్యుమ్నుండనురాజు సర్వేశ్వరునే ధ్యానముచేయుచుండి తనతో సమానముగ భక్తినిష్ఠుండులేడని వాని మనస్సునఁదోచిన తోడనే అగస్త్యుని శాపమనెడి మిషవలన ఏనుగనుగా జన్మింపఁజేసి, కొంతకాలమచ్చటనే యుంచి "పోయ్ గైముద లైచిరెప్పట్టునిన్ద మావుక్కరుళ్ శెయ్ త" (సరస్సునందు చెరపడియున్నట్టి గజేంద్రునిరక్షించినవాఁడు) అన్నట్లు సరస్సునందు మొసలిచేఁ జిక్కికొని గర్వముడిగి "రక్షించు! రక్షించు!" అని ఘోషించుచుస్తోత్రముచేయఁగా, ఒట్టువిడిపోఁగా తలముడి విడిపోఁగా, "భగవతః

త్వరాయైనమః" (భగవంతుని త్వరకునమస్కారము) అని జ్ఞానాధికులున్న ప్రేమించునట్లువచ్చి రక్షించినాడు కదా! కావున అహంకార, విషయప్రావణ్య, భాగవతాపచారాదులతో సంబంధమున్నట్లయిన, జ్ఞానభక్తులున్నప్పటికిన్ని, వ్యర్థములై లీలకె విషయభూతు లగుదురు. వారికంటెను భక్త్యతిశయము కలవారైనట్లయిన, కొంతకాలము లీలలోనుంచి గర్వముడుగునట్లుచేసి, అటుపిమ్మట యనుగ్రహించును. శుష్కజ్ఞాన వైరాగ్యంబులు కలవారైనట్లయిన, ॥పద్మకోటిశతేనాపి నక్షమామి" అన్నట్లు యెప్పటికిని లీలలోఁబడియుండి నిత్యసంసారులగుదురు. కావున మనము భగవంతునిచే నభిమానింపఁబడినట్టి వారముకామా? మనకేమిభయమని తలంచి అహంకార, విషయప్రావణ్య, భాగవతాపచారములు కలవారు కాకూడదు. బద్ధసంసారులుగా నుండకూడదు. పూర్వకాలమున జంబాదిరాక్షసులు తనకు భక్తులైయుండియు, పరులను హింసపెట్టునట్టి వారైనతోడనే వారలు తనను విడిచిధ్వంసమైపోవునట్లు మోహశాస్త్రములను ప్రవర్తింపఁజేసి, విపరీతార్థము గలవారినిగాఁజేసి తనకు దూరమైనవారినిగాఁజేసినాడు కదా!

అట్లే సుకృతవిశేషమువలన శ్రీవైష్ణవులయింట బుట్టియు, రాక్షసస్వభావముకలవారై, భూతహింస చేయువారై, అర్థకామములమూలముగ భాగవతాపచార పరులయినట్లయిన, విపరీతజ్ఞానమును గలుగఁజేసి, సర్వశబ్దంబులకును విపరీతార్థములు తోచునట్లుచేసి, నిషిద్ధానుష్ఠానపరులనుగాఁజేసి, తననుండి వేరుచేయును. సర్వేశ్వరుండు వీరిని తననుండి వేరుచేయుటకుఁగారణంబులు మూఁడు ॥పుత్రోర్ద్వైవంపేణాప్వార

తెట్టు'' (దేవతాంతరములఁ బ్రేమింపఁజేసి) అనియు "నెరికాట్టి నిక్కుతిరో'' (నె రేచూపించి చెడిపెదవా) అనియు, "అకన్ఱనీన్ఱై త్తమూయవళైంపులాకళాముద్రై'' (వేరుచేయుటకై నీవేర్పరచిన క్రూరముతైన ఇంద్రియములు) అనియు "పలనీకాట్టిపడుప్పాయో'' (అనేకములను చూపించినన్ను చెడిపెదవా) అనియును సాయించి నట్లు, దేవతాంతర, సాధనాంతర, విషయాంతరముల యెడఁ బ్రీతి యనునది సర్వేశ్వరునుండి వేరయిపోవుటకుఁ గారణ మగునని శ్రీనమ్మాళ్వారులు సాయించియున్నారు. వీటిలోనా క్కొక్కొటియె సర్వేశ్వరునుండి వేరు చేయునదియైనను ఒక్కదాని కంటె నొక్కటి యెక్కువక్రూరమైనదిగానుండును. ఈ విషయము వారి పాశురములనుండియె తెలియగలదు. అదియెట్లనిన "ప్రోత్తిమత్తోర్ దైవమ్ పేణప్పుఱత్తిట్టు'' (వేఱొక్క దైవమును ప్రేమింపి వేఱగునట్లుచేసి) అని చెప్పియున్నందున దేవతాంతర విషయము వేరుచేయునట్టిదియై "నెరికాట్టి నీక్కుతియో'' (అనేకములనుచూపించి వేరుచేసెదవా) అనుటచే ఉపాయాంతరము వేరుచేయునదియె "పలనీకాట్టి ప్పడుప్పాయో ఇన్నంకెడుప్పాయో'' (అనేకములనుచూపించి యింకను చెడిపెదవా) అనుటచే విషయాంతర సంబంధము స్వరూపమును నశింపఁజేయునని నిస్సంశయముగాఁ దెలిపియున్నారుకదా! ఇట్లు స్వరూపనాశకమగు విషయాంతరముకదా భార్యాపుత్రాదిసంబంధము.

లోకమున నొకక్షుద్రమనుష్యుని పోషణలోనున్నట్టిస్త్రీ వేఱొక్కనిని మోహించినట్లయిన చిత్రవధనుచేయు నట్లు చూచియున్నాము కదా! ఇట్లుండ సర్వస్వామియై, సకలేతరవిలక్షణుండై పరమభోగ్యుండై సర్వశక్తియగు సర్వేశ్వరునియాశ్రయించి, వాని యభిమానములోనుండి, అరు ప్రకారములుగ

అయితే “భూయిష్ఠాంతే నమ ఉక్తిం విధేమ” (పలుమారులు నీకు నమస్కారమని చెప్పెదము” అనియు, “త్వదంఘ్రిముద్దిశ్య కదాపి కేనచిత్ యథాతథావాపి సకృత్కృతోఞ్జలిః” (ఎవ్విధముననైన నొకవిధమున నెవ్వడైన నొకప్పుడు దండము సమర్పించిన మాత్రమున) అనియు. “అంజలిః పరమా ముద్రా క్షిప్రం దేవ ప్రసాదినీ” (నమస్కారము శీఘ్రముగ భగవదనుగ్రహమును గలిగించునది) అనియు, “మొఱ్ఱాతు మెన్నుమిత్తుమిక్కై” (దాసుండనని వ్రాసియిచ్చినచాలును) అనియు నిట్లు ఆప్తులును, సర్వేశ్వరుండును, ఆళ్వారులును, నమస్కారమాత్రము చాలుననియు, అదే యెక్కువయనియు దేనినైన లెక్క పెట్టునప్పుడు ఒక్కటి రెండు అనియిట్లు వరుసగా చెప్పుకొనుచువచ్చి ఇరువదియారంటిమేని ఇరువదియారవ వాఁడను నేనని వచ్చుననియు నిట్లు యెక్కువ సులభముని మేలచెప్పియున్నారంఁటివేని తెలిపెదను. ఆశ్రయించుటకున్ముఖుండగు ఈ జీవుండు తనయొక్క దోషములనున్ను దారిద్ర్యమునున్ను తలంచుకొని భయపడి, మరలిపోకుండునట్లుశరణ్యుండగు సర్వేశ్వరుని ప్రభావముఁ జెప్పుటకుగాను మాత్రము అట్లు చెప్పఁబడినది. ఇంతియె కాని, అవి శరణాగతరక్షణమును గుఱించి చెప్పునట్టి సందర్భమున చెప్పవలసిన మాటలు కావు.

తనకు శేషభూతుండనని కాని, ఇతరులకు శేషభూతుండనని కాని తలంపక, భగవద్విషయము నవలంబించినట్లయిన, అటుపిమ్మట క్రమప్రకారము “పొయ్యేకైమెశొల్లిప్పురమే పురమే మూదిమెయ్యే పేత్తొళిన్దేన్” (ప్రత్యుప

అయితే “భూయిష్ఠాంతే నమ ఉక్తిం విధేమ” (పలుమార్లు నీకు నమస్కారమని చెప్పెదము” అనియు, “త్వదంఘ్రిముద్దిశ్య కదాపి కేనచిత్ యథా తథా వాపి సకృత్కృతోంజలిః” (ప్రవృత్తి యెవనైన నొకవిధముగ నెవ్వడైన నొకప్పుడు దండమును సమర్పించిన మాత్రమున) అనియు. “అంజలిః పరమా ముద్రా క్షిప్రం దేవ ప్రసాదినీ” (నమస్కారము శీఘ్రముగ భగవదనుగ్రహము కలిగించునది) అనియు, “దాసోఽహ [illegible] కే” (దాసుండనని వ్రాసియిచ్చిన చాలును) అనియు నిట్లు ఋషులును, సర్వేశ్వరుండును, ఆళ్వారులును, నమస్కారమాత్రము చాలుననియు, అదే యొక్క [illegible] దేనికైన లెక్క పెట్టనక్కర లేక రెండవ అనియున్నట్లు వ[illegible] నగా చెప్పికొనుచు వచ్చి ఇదియదంతయేమని ఇతర [illegible] వనాడవు నేనని వచ్చుననియు నిట్లు యొక్క సులభత్వమును మేలచెప్పియున్నారంతే నని తెలిపెదను. ఆశ్రయించుటకు [illegible] ఈ జన్తువు తనయొక్క దోషములనున్న దాని క్రియలనున్న తలంచుకొని భయపడి, మరలిపోకుండుటకు [illegible] సర్వేశ్వరుని ప్రభావము చెప్పుటకుగాను మాత్రము అట్లు చెప్పబడినది. ఇంతియే కాని, అవి శరణాగతరక్షణమును గురించి చెప్పినట్టి సందర్భమున చెప్పవలసిన మాటలు కావు.

తనకు శేషభూతుండనని కాని, ఇతరులకు శేషభూతుండనని కాని తలంపక, భగవద్విషయము నవలంబించినట్టియున, అటువివ్వట క్రమప్రకారము “పాద్యోర్వైకల్యాశ్రిత్య [illegible] వరమే పరమే [illegible]” (ప్రత్యప

కారణముచే నేకననియు బద్ధమునే చెప్పి తుదకు సత్యముగు ఫలమునే లభించినవాఁడవు) అని ఎంచించినట్లు పైకి మంచిమాటలు చెప్పినను, అవియే సత్యములగునట్లు పూర్తి చేయుటకు సమర్థుండును సర్వశక్తుండగు సర్వేశ్వరుని కృపవలన కావలసిన యోగ్యత లన్నియును తమంతటనే సిద్ధించునంత సులభమైన విషయమని చెప్పఁబడినట్లు గ్రహించునది. ఇట్లు గ్రహింపక అవి యెట్లున్నవో అట్లే యత్నముచేసికొనినట్లయిన, కర్మజ్ఞానాదులును అక్కఱలేదు. భక్తిప్రపత్తులును అక్కఱలేదు. ఆచార్యాభిమానమున్ను అక్కఱలేదు. వైష్ణవత్వమున్ను అక్కఱలేదు. దేవతాంతరాదులను వదలుకొనవలసినదియును లేదు. శాస్త్రార్థముల నెఱుఁగవలసినదియును లేదు అకృత్యకరణాది భాగవతాపచారపర్యంతములగు నిషిద్ధానుష్ఠానంబులకున్ను భయపడ నక్కఱలేదు. ఇష్టమువచ్చినట్లు నడచుకొనుచు ఏదోనొక రోజున ఒకదండము పెట్టినట్లయిన సర్వము సిద్ధించునని ప్రసక్తించును. అందువలన మోక్షశాస్త్రము ఉపయోగములేనిదై, ఆళ్వారులయొక్కయును, ఆచార్యులయొక్కయును వచనానుష్ఠానంబులును వ్యర్థంబులై భగవద్విషయమునకుఁ గల వైలక్షణ్యమున్ను తుచ్ఛమై పోవును.

వేదమునందుఁ జెప్పియున్నట్లయిన, స్తుతించుటకయి చెప్పబడిన దనవచ్చును. ఋషులు చెప్పినట్లయిన, భ్రాంతివశమున చెప్పినారనవచ్చును. సర్వేశ్వరుండు చెప్పినట్లయిన, తమోగుణపరవశులైన వారికి గాను చెప్పినాడనవచ్చును. ఇంచుకయును ప్రమాదములేని జ్ఞానానందమును లభించి, చేతనుల హితమునకై ప్రవర్తించువారలయి, యథార్థజ్ఞులఁ దెలిసి

కొనువారును, తాము తెలిసికొనినట్టివారలని యితరులకుఁ దెలుపు
నట్టివారునగు శ్రీవైష్ణవులు „పొయిల్ పాడిల్" (అసత్యములేని పా
శురములు) అన్నట్లు ఇంచుకయినను అసత్యములేకుండ సా
ధించియున్నట్టి ప్రబంధములయందు „తు'త్రు తేత్రా మననే"
అనఁగా దండముపెట్టిన మాత్రమున నుజ్జీవనహేతువగునని
యు, „పత్తుడై యడియవర్కెళియవన్" అనఁగా కొంచమైనను
భక్తికలవారైనట్లయిన వారికి సులభుండు అనియు, „పరి
వతుమ్ పుక్కైపూవే' అనఁగా యేదయిన నొక ధూపమును
గాని పుష్పమును గాని యాభిముఖ్యసూచకము గాను సమ
ర్పించినట్లయిన, అంతే చాలుననియు, „కణ్ణినిఱ్ఱు
కాతలన్మైయాల్ తొళువెళుందవరుం" అనఁగా పరమభక్తి
పరిగణన లున్నంత మాత్రమున సేవసాయించుననియు, „కం
డామెనెంజే కరుమంగళ్ వాయ్ క్కిన్ఱు వోరెండానుమిఱ్ఱమే
వందియులు మాగ్" అనఁగా ఓమనన్నా సర్వేశ్వరుండు మ
న మపేక్షింపకమే తనకు తానే యనుగ్రహించుటను జూచితి
వా! అనియు, „శిత్తమేండా శిందిప్పేయమైయుమ్" అనఁగా క
ష్టపడి దేనినిన్నిచేయ నక్కఱలేదు వానిని పొందవలయు నసె
డి కోరికయున్నట్లయిన, అంతమాత్రమే చాలును అనియు నీ
మొదలగు పాశురములయందు ఆశ్రయణము సులభమని చెప్పి
„శరణమాకుం తనతాళడైన్దార్కెల్లాం మరణమానాల్ వైకుం
దం కొడుక్కుమ్ పిరాన్" అనఁగా తన శ్రీపాదముల నాశ్ర
యించిన వారికందఱికిని అనిష్టనివృత్తి పూర్వకమగు ఇష్ట
ప్రాప్తికి తానే యుపాయమై శరీరవిమోచనానంతరము ప
రమ పదము నొసంగునని సాధించినది యసత్యమా? యం

టించేసి, యింకులకు సమాధానమును శ్రీమధురకవియాళ్వారులు కణ్ణినుణ్ శిరుత్తాంబునందు సాయించియున్నారు. అదియెట్లనిన, ॥ అన్నైయాయ్ అత్తనాయెన్నై యాండిడుమ్ తన్మైయాన్ ” అనఁగా మొదట శ్రీనమ్మాళ్వారులు ఈ చేతనులు భయపడకుండ తల్లివలెనే దయాళువులై శరణ్యుఁడగు సర్వేశ్వరుని ప్రభావముఁ దెలిపి, వశపఱచుకొని, లాలించి,అటుపిమ్మట బద్ధసంసారులై పోకుండ, తండ్రివలెనె హితపరులై శరణాగత రక్షణముఁ దెలిపి వశపఱచుకొని సన్మతిం జేసి నన్నాళాపాడినారని సాయించినారు కదా! అది యెటువలెననఁగా—బిడ్డకు లేచినగడ్డకు చికిత్సచేయునప్పుడు తల్లియైనది బిడ్డకు పట్టిచ్చును, తండ్రియయినవాఁడు దగ్గరయుండి ఇకలును పోయింది పోయింది యనుచు లాలనచేసి, క్రమముగా నాకుగడ్డను [illegible]రించివేసి, నయముచేసి రక్షించునట్లు, శ్రీనమ్మాళ్వారులును మొట్టమొదట ॥తొఴుతెఴుతు” అను తావున నమస్కరించుటయే చాలునని చెప్పి, యటుపిమ్మట ॥ వీడుమిన్ ముత్తముమ్” అను తావున భగవద్వ్యతిరిక్తము లగు పశు, పుత్ర, మిత్ర,కళత్ర, గృహ, క్షేత్రాదుల నన్నింటిని విడిచిపెట్టుడని చెప్పఁగా, అనాదికాలముగ పరిచితములయిన విషయములను వెంటనే యెట్లువిడువ గలము? వానిని యాశ్రయించిన పిమ్మట క్రమముగ విడిచిపెట్టెదమంటె, యదికూడదనియు. ఛండాలులు నివసించిపోయిన తావును బ్రాహ్మణుల యుపయోగమునకై గొనునప్పుడు, కొన్నింటి నుంచుకొనవచ్చునా ॥ అహం మమేతిఛండాలౌ” అన్నట్లు అహంకార మమకారదూషితములైన వన్నియును, ॥ భవంతిసర్వేప్రతికూలరూపాః’

(అన్నియును ప్రతికూలములగును) అని తలంచి "ఫీసు శెయ్దు మున్నయిన్ ఫీసుడైయాసిడై ఫీసు శెయ్మినే" అను తావున వాటి నన్నింటిని విడిచిపెట్టి ఆత్మసమర్పణముం జేయుమనియుం దేశించి తలలయందుండు తైలమువలె దుర్వెపనగు దేహమును న్ను దానినిబట్టియుండువారై విడువకయుండునట్టి భార్యాపుత్రాదులనున్ను, వారికి జీవనోపాయములగు గృహక్షేత్రధనధాన్యాదులనున్ను యెట్లు విడువగలమంటివేని, "సెర్నుమ దెన్నిన్నైసేర్మ్ముతల్ షూయ్త్తిరశేర్మినే" అను తావున దేహమువిషయమున నేను అనెడి తలంపును, ఆత్మవిషయమున స్వతంత్రుండనెడి తలంపును దానినిబట్టియుండువారివిషయమున తనవారనెడి తలంపునున్ను తల్లివేరుతోంగూడ మూలచ్ఛేదముంజేయుటచే వాటిని నివర్తింపంజేసికొని సర్వేశ్వరునిం బొందుటకై నిరీక్షించుమని సాయించి యున్నారు.

త్యజించువిధముం దెలుపుట.

వీటిని వేరుతోంగూడ ఛేదించుటయనంగా— ఇట్లు శత్రుగృహమగు శరీరమును తనను హింసించునట్టి శత్రువునుగాం దలంచి, పెరుగు, పాలు, నెయ్యి మొదలగువాటిని భుజించుటచే బలపరచక, పుట్టుకతోంగాని, వేఱొక్కదానిసంబంధమువలనంగాని వేఱొక్కనిమిత్తమునంగాని దూషితములు కానివై పరిశుద్ధములయినట్టి పదార్థములను భగవంతునికి నివేదనముచేసి, శరీరధారణమునకు కావలసినంతమాత్రము స్వీకరించుచు స్వల్పంబుగ భుజించువాండై ఇంద్రియంబుల కవకాశమునీయక, వీటిని నిగ్రహించియుండువారిం జూచినట్లయిన, పరమాప్తులనుగాం దలంచుచు, వీటిని వృద్ధిపొందించువారిని శత్రువులనుగానును త

గలుగుచుండుటయు, ఈ యాత్మవస్తువు భగవంతునికే శేషభూతమైనదనియు, పరతంత్రమైనదనియును తలంచుచు నుండుటయే యహంకారము త్యాజ్యమని నిశ్చయించుకొని యుండుట యనునది

ఇక దానికి బట్టియుండువారలగు భార్యాపుత్రాదులను లంకాపట్టణమున సీతాపిరాట్టిని హింసపెట్టువారగు నేకకర్ణాది రాక్షసస్త్రీలవలెనే మనలను బాధపెట్టునట్టి వారలని తలంచి "అసక్తిరనభిష్వంగః పుత్రదారగృహాదిషు" అన్నట్లు వారితోఁ గలిసియుండుటను అగ్నితోఁ గలిసియున్నట్లు తలంచి పరితపించుచుండుటయే మమకారము త్యాజ్యమని నిశ్చయించుకొనియుండుట యనునది.

కావున "శరైస్తు సంకులాంకృత్వా లంకాం పరబలార్దనః । మాంనయేద్యది కాకుత్స్థః తత్తస్య సదృశంభవేత్" (శత్రుహింసకుఁడగు రామచంద్రుఁడు లంకయందంతటను బాణంబులను వేసి నన్ను గొనిపోయినట్లయినఁ, నది వానికి తగియుండును) అని యపేక్షించియుండునట్టి శ్రీ సీతాదేవివలెనే చరసాలవంటిది యగు శరీరంబును, రావణునివలె నాత్మాపహారియగు దుర్మోహమును, రాక్షసులవలెనే బాధకులగు దారాపుత్రాదుల సంగమమునున్ను విడిపించి నన్ను కటాక్షించుట యెన్నటికో యని యపేక్షించియుండుటయే అహంకార మమకారములను వేళ్ళతోఁ గూడ ధ్వంసముచేయుట యనునదియని చెప్పఁబడినది. ఇట్టి యార్తి లేకుండినచో, వట్టి నోటిమాటలవలన ప్రయోజనము లేదు. పాము కరచిన తావును గుడ్డతో తుడిచివేసిన మాత్రమున విషము పోఁజాలదు గదా!

అట్లు మేలచెప్పఁదగును? తిరుమంత్రమందుండు "నమః" అనుపదము ఈ యాత్మ అచేతనమువంటి పరతంత్రుండని విధించియుండఁగా, సర్వేశ్వరుని నిర్బంధించి తామున్ను రక్షు లయి ప్రార్థింపఁదగునా? ఇందువలన తన రక్షణముకై తాము ప్రయత్నించినట్లు కాదా యంటివేని, చెప్పెదను. ఇది ఈ తనకాగంతుకము కాదు, కైంకర్యప్రార్థనవలెనే కైంకర్య ప్రతిబంధకములగు అవిద్యా, కర్మ, వాసనా, ప్రకృతిసంబంధంబులు నివర్తించుటకై ప్రార్థించుటయనునది స్వరూపము కనుకూలమైనది యగును. (నారాయణాయ) అను తావునను "ఆయ" అనుచతుర్థియందు కైంకర్యప్రార్థనవలెనే, "నమః" అను పదమునందే కదా యిట్టివిరోధినివృత్తికిగానగు ప్రార్థనయును ప్రకాశించును. "కైంకర్యప్రార్థనవలెనే యీపదమున (నమః అనుపదమున) ప్రార్థనయొక్కటి కలదు. అందు అవిద్యాదులు నివర్తింపఁబడును" అని కదా ముముక్షుప్పడియను గ్రంథమున శ్రీ పిళ్ళైలోకాచార్యులవారు సాయించియున్నారు. శ్రీ రామానుజులవారును గద్యత్రయమను గ్రంథమున, నమశ్శబ్దముయొక్క యర్థమును దెలుపు సందర్భమున, "మనోవాక్కాయైః" అను చూర్ణికయందు ఇట్టి విరోధినివృత్తికి గానగు ప్రార్థనను తెలిపి యున్నారు కదా!

తనను తానే రక్షించుకొనుటకై యజ్ఞము, దానము, తపస్సు ఇవ్విధమగు కర్మయోగాద్యుపాయానుష్ఠానమునఁ బ్రవర్తించినచో కదా! పరతంత్రుండయినవానికి స్వరక్షణమున స్వప్రయత్నము కూడదని చెప్పవచ్చును. అయితే కైంకర్యమునకై ప్రార్థించుటయు, అందులకుగాను విరోధులు తొలఁగిపో

సహింప శక్యముకానిదో" అన్నట్లు మిక్కిలి ప్రియమయినదిగానుండునని చెప్పఁబడినది. ఇంతయే. ఆర్తులు కాకూడదంటివేని విషయవైలక్షణ్యమున కనుగుణముగ ఆర్తియే లేకున్నట్లయిన, అధికారులుకానివారై మూఢులై పోవలసివచ్చును. అట్లునసర్వేశ్వరునికి భక్తుల శరీరమభిమతమని సాయించినట్టి నమ్మాళ్వారులే "మంగవొట్టుక మాహూయై" (ప్రకృతియొక్క యాశ్చర్యములయిన ప్రకృతిప్రాకృతములనునశింపఁజేయుమా) యని కాళ్ళు పట్టుకొని, "తిరువాసైనినాన్కై" (పిరాట్టితో బట్టుసుమీ) యన్నట్లు వొట్టుపెట్టి ప్రార్థించి శరీరవిమోచనమును గలుగఁజేసికొనినారు కదా! ఈతనికి ఆర్తియున్నట్లయిన, భగవంతునికి యిష్టుండగును. ఆర్తి లేకుండ, కామపరవశుండయినట్లయిన, సంసారులలోనితండును ఒక్కండగును. కావునఆర్తికలవాఁడే యధికారి.

ఈ యధికారికి దేహము విషయమునను, దేహమునుబట్టియుండు బంధువుల విషయమునను సర్పమును జూచినట్లు, భయము కలిగినటయిన, అహంకార మమకారములు నశింపగలవు. అట్లు కాకున్న, అవిద్యావృక్షముయొక్క విత్తనము మొలచి, అనేకవిధములుగ వృద్ధిపొంది, అర్థ కామాపేక్షలును, రాగద్వేషములును, శోకమోహంబులును, పుణ్యాపాపంబులును, సుఖదుఃఖంబులును వృద్ధిపొంది, ఎటువంటి జ్ఞానాధికుఁడయినను, బద్ధసంసారియై చెడిపోవును. వీటినన్నింటిని మనస్సున నుంచుకొనియే శ్రీనమ్మాళ్వారులవారు "మీరు మీది యనెడి యజ్ఞానమును వేరుతోఁగూడ త్రెంచివేయనది" అని శరణాగతుని లక్షణంబులఁ జెప్పనట్టిసందర్భమున సాయించియున్నారు.

"పత్తుడైయడియవర్క్కెళియన్" (భక్తిగలదాసులకు సులభుండు) అనుతావున సౌలభ్యముఁ జెప్పి, "వణక్కుడైత్తవనెరి వళినిన్ఱు" అనఁగా భగవద్గీతలయందుఁ జెప్పియున్నట్టి భక్తిప్రపత్తులను గలుగఁజేసినాఁడని చెప్పి "పురివతువుమ్ పుకైప్పూవే" అనుతావున భగవంతుని యారాధింపమని, "కడుమియా తొండీర్ కళిత్తొళిమిన్" అనఁగా బాహ్యవిషయములతో సంబంధమును వదలుకొని, దండము సమర్పించునట్టి వారయి నటయున, వాఁడు తనను లభించునట్లు చేయుననియు, ఇరువదియాఱు వరకు లెక్కపెట్టినను లభించుననియును చెప్పియు, "నీయుమ్ నానుమ్ ఇన్నేర్నిర్కిల్ మేల్ మత్తోర్ నోయుమ్ శారకొడా నెంజమే" (ఓ మనస్సా! నీవు నేను ఇట్లు నిలిచియుంటిమేని సర్వేశ్వరుండు మనకే యుపద్రవములను రానియ్యఁ) అనుటచే భయపడ వలదని చెప్పి "పున్మైయిలాదవర్క్కు వాన్తుత్తియామ్" (అనన్యప్రయోజనులకు జీవనహేతువు) అనియు, "మరణమానాల్ వైకుందమ్ కొడుక్కుమ్" (మరణించినప్పుడు వైకుంఠము నిచ్చువాఁడు) అని చెప్పి "మెయ్యనాగుమ్ విరుమ్బిత్తొళువార్క్కెల్లామ్ పొయ్యనాకుమ్ పురమే తొళువార్క్కెల్లామ్" (ప్రేమించి దండము సమర్పించువారికి సత్యవంతుండగును. అట్లుకాకుండ పైకిమాత్రము నమస్కరించువారికి అసత్యముగలవాఁడగును) అనుటచే మొదట శరణ్యుండగు సర్వేశ్వరుని వైభవముఁ దెలిపి, యటు పిమ్మట, శరణాగతుండగు జీవుని లక్షణములఁ దెలిపియున్నందున, మొదట చెప్పినది యీచేతనునికి భగవద్విషయమున రుచిఁ గలుగఁజేయుటకనియు, తరువాత చెప్పినది యీచేతనుని కుండవలసిన స్వరూపమును తెలుపుటకనియును గ్రహించునది.

అయితే ముందుచెప్పినవిధమున శరణ్యుండగు భగవంతుని స్వభావముంచుట యసత్యమా! యంటివేని, యది యసత్యము కాదు. "అపిచేత్సుదురాచారో భజతే మామనన్యభాక్" అని యారంభించి సాయించినట్లు, పూర్వము మిక్కిలి దురాచారుండై యున్నను, సర్వేశ్వరునే భజించునట్టి వాఁడయినట్లయిన, శీఘ్రముగ విలక్షణుండై యుజ్జీవింపఁగలడు. అటు పిమ్మటనున్ను, పూర్వపువాసన ప్రకారము నడుచుకొని నట్లయిన, అట్టివాసన నశించి భగవదనుభవ యోగ్యుండగుటకు కొన్నిదినములు ఆలస్యమగును. ఇంతియెకాని, ఫలము సిద్ధించుటలో సందియము లేదు. అది యెటువలెననిన, రాజకుమారుఁడు కొందఱు ఆడపిల్లలను తనపోషణలో నుంచుకొని, వారికి యౌవ్వనమువచ్చినప్పుడు వారిని తనభోగమునం దుపయోగపఱచుకొను నట్లును, వ్యవసాయదారుఁడు వ్యవసాయముచేయునప్పుడు విత్తనము చల్లి మొక్క మొలచినవెంటనే కోసి తినకుండ, పెరిగి కాడముదురి ఫలించిన పిమ్మట వాటిని తాను భుజించుటకుఁ దగినట్లు రసాన్నమునుగాఁజేసి భుజించు నట్లును, సర్వేశ్వరుండును వైలక్షణ్యాను గుణముగ దిద్దుపాటు చేసి, వినియోగపఱచుకొనును. కావున ఈ జన్మమున అంత్యకాలమునందైనను, అప్పుడు కాకున్న, పైలోక జన్మమునందైనను, యోగ్యుండగునట్లు దిద్దుపాటుచేసి, తనతోఁ జేర్చుకోనఁ గలడు. కావున వానితో సంబంధమున్నట్లయిన, యెల్లకాలము బద్ధసంసారియై, విషయప్రవణుండునై పోవునట్లు విడనాడడు. "నమేభక్తః ప్రణశ్యతి" (నాభక్తుండు నశింపడు) అని తానే చెప్పియున్నాఁడు కదా! "అడియరైవల్విన్నైత్తుప్పాంపు

లమైందుమ తుంజక్కొల్లాడా” (దాసులను క్రూరములగు పంచేంద్రియములమూలముగ కష్టపడనీయనివాఁడు) అని యాళ్వారులును సాయించియున్నారు కదా! ఒకానొక దినమున నంబిళ్ళగారు పిన్బళకియనాయనార్ పెరుమాళ్ జీయ్యరువారి మఠమునందు వేంచేసియుండఁగా, వారినాశ్రయించి యుండునట్టి స్వాములు “ప్రాప్యము సిద్ధింపవలయునన్న నమ్మాళ్వారులదశను పొంద వలసియున్నదే! అన్నపానాదుల నాశించియుండునట్టి మేము యేమిచేయఁగలము? అని విన్నవింపఁగా. నంబిళ్ళగారు “ఈలోకమునందట్టి దశ కలుగక పోయినను, స్థూలశరీరము విడిపోయ్యేలోగా తనను పొందుటకు ముందుగ అట్టి దశను సర్వేశ్వరుండే కలుగఁజేసి తనతోఁ జేర్చుకొనును” అని సాయించిరి.

అధికారి లభింపనందున సర్వేశ్వరుండవతారంబులనెత్తుట యెట్లుంటిదెని, “వెంట్రుకలు నాలుకకు చుట్టుకొనునట్లు” అని నంబిళ్ళగారు సాయించుదురు. అది యెట్లనఁగా—అధికారిని లభింపనందున రూపాంతరమును ధరించి లభించిననను, ప్రయోజనాంతరపరులగుటంజేసి, వెంట్రుకలుపడిన యన్నముతినుటచే నాలుకకు చుట్టుకొని కష్టపడినట్లుండనని నంబిళ్ళగారు సాయించుదురు. కావున అనన్యప్రయోజకుండగు అధికారిని సర్వేశ్వరుండు వెదకి పట్టుకొను దామంటే, దుర్లభ మాయెను. అనన్య ప్రయోజనులగు అధికారులను విరజానదియొక్క యీవలివడ్డున చూడవచ్చునే కాని, యీ విభూతియందట్టివారలు కాన్పించుట యపరూపమని ప్రమేయరత్నమను గ్రంథమున సాయించి యున్నారు కదా!

ప్రపన్నుండయినను,ఇట్టి కార్పణ్య మున్నట్లయిన,(ప్రపత్తి) సులభోపాయంబని యేల చెప్పఁదగునంటివేని, చెప్పెదను. ఉపాయాంతరముల వలెనే కఠిన ప్రయత్నములచే సాధింప వలసినది కానిదై, అన్నింటిని వదలుకొనుటచేతను మాత్రమే సాధింపఁ బడునది యగుటంజేసి సులభమైనట్టిదిగా నుండును కదా! ఈ చేతనుని దుర్వాసనాబలమువలన నిది దుష్కరముగాఁ దోఁచునే తప్ప,యజ్ఞము, దానము, తపస్సు,ధ్యానము కృచ్ఛ్రము, చాంద్రాయణము, ఫలమూలాదులను భక్షించుటచే శరీరమును శుష్కింపఁజేయుట యీ మొదలగువాటిలో నొక్కటియును నిందు లేవు కదా! వాటినన్నింటిని బొత్తుగ వదలుకొనుటయే కదా దీనికి కావలసినది. ఇంతమాత్రమైనను చేయనియెడల, నిత్యసంసారిగా పోవలసినదియే.

అయితే యిది యంతసులభమైనట్టయిన, "సమహాత్మా సుదుర్లభః" (అట్టిమహాత్ముండు దుర్లభుండు) అనియు, "ఓరొరువరున్డాకిల్ అత్తనైకాణ్" (యెవ్వరైనా ఒక్కరువుంటే అంమాత్రము చాలునా) అనియును ఏల చెప్పియుండ వలయునంటివేని, చెప్పెదను. "త్రిభిర్గుణమయైః భావైరేభిస్సర్వమిదంజగత్ మోహితంనాభిజానాతి" (సత్త్వరజస్తమోగుణమూలకములగు మూడుభావనలచే ఈ జగత్తు మోహింపఁ బడియున్నదను మాటనెఱుంగదు) అన్నట్లు సత్త్వరజస్తమోగుణ మూలకముగను, అతిక్రమించుట కలవికానిదియునునగు భగవన్మాయయొక్క ప్రభావమువలన వాటినన్నింటిని వదలుకొనుటయును సంభవింపదు కదా! అందువలన దుర్లభమని చెప్పియున్నారు.

అయితే ప్రకృతి వశ్యుండగు ఈ చేతనునికి ఇట్టి యధికారము లభించుట యెట్లంటివేని, చెప్పెదను. ఇది స్వప్రయత్నమువలనఁగాని, వేఱొకరి మూలమునఁగాని లభింపశక్యము కాదు. భగవత్కటాక్షము మూలముగ లభించిన సదాచార్యుని యనుగ్రహమువలన లభించు ననుటకు సందియము లేదు. "మరంగళు మిరంగుంవణ్ణ" వృక్షములును కృపగలవియగునట్లు చేయువాడు" అనుటవలన సదాచార్యుని సన్నిధియందు స్థావర పదార్థములు సయితము ఆత్మగుణములు కలవి యగునట్లు చెప్పియున్నది కదా! కేవలము భగవదనుగ్రహమువలననే అయోధ్యయందును, గోకులబృందావనమునందునుండు చరాచర పదార్థములు భగవద్గుణములవలననే ప్రాణములనుధరించియుండునట్టివిగాను, ముక్తియోగ్యములయినట్టివిగాను నైనవి కదా!

అయితే భగవత్కటాక్షము మూలముగఁ గలుగునట్టివాటికిగాను ఈచేతనునిపై నొకస్వాతంత్ర్యమునుంచి "ఈ పనిచేయుము-ఈ పనిచేయవద్దు" అని యిట్లు శాస్త్రములును, ఋషులును, ఆళ్వారులును, ఆచార్యులును, విధించుట యెట్లంటివేని, చెప్పెదను. సర్వేశ్వరుండు యెవ్వరి నయిన కొందఱిని యుజ్జీవింపఁజేయవలయునన్న, వారు తమను ఆత్మగుణములు కలవారినిగాఁజేసికొని యుండవలయును. అయితే సర్వేశ్వరుండు కంటికిఁ గానఁబడునట్లు యెదురుగ వచ్చినిలిచి నోరుతెరచి చెప్పడు. కావున, తాను ఉజ్జీవింపఁజేయఁదలంచిన వారు త్యాజ్యోపాదేయంబులనెఱుంగుటకుగాను, చెట్టపాదు తీగను చెట్టపాదు పందిలి కెక్కించుటకుగాను ప్రక్కన నొకమండను పాతునట్లు, సామాన్యశాస్త్రమును, తనను శీఘ్రముగ పొందు

టకుగాను విశేషశాస్త్రమునున్ను ప్రవర్తింపఁజేసి, జగత్తుయొక్క యుత్పత్తియును, స్థితియును, సంహారమును సంసారవిమోచనమున్ను వానికి క్రీడ యగుటంజేసి, ఒక మట్టి బొమ్మను చేసి దానిని కాకిబంగారముతో సలంకరించి పిల్లలు ఆడుకొనునట్లు, చతుర్ముఖ బ్రహ్మను సృజించి వానిలోనున్ను రుద్రునిలోనున్ను అంతర్యామియై హరిమూలముగ జగత్తుయొక్క సృష్టిసంహారంబులనున్ను, తానుస్వయముగ దానియొక్క రక్షణమునున్ను చేయుచుండునట్లు, సంసారవిమోచనమునకుఁగాను శ్రీనమ్మాళ్వారులను, శ్రీ తిరుమంగై యాళ్వారులను, శ్రీమన్నాథమునులను, శ్రీ యామునాచార్యులవారిని, శ్రీరామానుజులవారు మొదలగు వారిని యవతరింపఁజేసి, వారిమూలముగ విశేషశాస్త్రమును ప్రవర్తింపఁజేసి, ఈ చేతనులను తనతోఁ జేరునట్లు చేయఁదలంచి, యీ చేతనులను ఉజ్జీవింపఁజేయుటకుగాను ఏర్పాటుచేసినట్టి నియములు గాన, కృపాపరతంత్రులై మోక్షార్హులయిన వారు ప్రమాణ పరతంత్రులై శాస్త్రములును శిష్టులున్ను సాధించిన యర్థములయందు నమ్మకము గలవారగుటకుగాను అంతరాత్మగానుండి ప్రేరింపఁగా నందుల కనుగుణముగ నడుచుకొనుటకు గాను యేర్పాటుచేసిన వారయిరి. ఇంతియే. పూర్వపు వాసన వలన మనస్సుచెడిన వారికి ‘‘ఉపదేశో నిరర్థకః = ఉపదేశము నిష్ప్రయోజనము’’ అన్నట్లు వీరి యుపదేశము నిరుపయోగము కాఁగలదు.

ఈ చేతనుండు ఉజ్జీవింపవలయునని సర్వేశ్వరునికృప యెల్లప్పుడున్నను, ఈ చేతనులు పూర్వమొనర్చినట్టి పుణ్యా

పాపకర్మంబులను సంపూర్ణముగా ననుభవించి తద్వాసనా మూలముగ నడచుకొను వారయినప్పుడు, వాని కటాక్షము వారివైపుకు ప్రసరింపనందున, తనకవకాశము గలుగువరకును అందులకై నిరీక్షించియుండి, యట్టి యవకాశము కలిగినతోడనే, కొంతకాలముగడచిన పిమ్మట మోక్షార్హులగువారు సామాన్యశాస్త్రమునఁజెప్పియున్నట్లు అనుష్ఠించుకొనుచు, సాధనాంతరపరులై పోవునట్లు కటాక్షించి, తత్క్షణమే భగవంతుని చేరవలయుననెడి యిచ్ఛగలవారు విశేషశాస్త్రము ప్రకారమనుష్ఠించుకొనునట్లు విశేషముగ కటాక్షింపఁగా, వీరు పరమార్థులై ఆళ్వారులును, ఆచార్యులును, తామాచరించియు, సాయించియునున్నట్టి యర్థంబులను బాగుగాఁదెలిసికొని, ప్రతికూలములయిన వాటిని పూర్తిగాఁద్యజించి గుణానుభవ కైంకర్యనిష్ఠులును, అనన్యప్రయోజనులునై యుజ్జీవించుదురు.

పైనిచెప్పిన సాధనాంతర పరులన్ననో, "జన్మాంతరసహస్రేషు తపోజ్ఞాన సమాధిభిః నరాణాంక్షీణపాపానాంకృష్ణే భక్తిః ప్రజాయతే" (వెలకొలది జన్మములు గడువగా తపస్సు, జ్ఞానము, సమాధి వీటిమూలముగ పాపములు నశించిన వారికి శ్రీకృష్ణుని విషయమున భక్తికలుగును) అన్నట్లు అనేకజన్మములుగ తపోజ్ఞానాదులమూలముగ పాపము నశించిననేతప్ప, ఆత్మసాక్షాత్కారమును, సర్వదాభగవంతుని ధ్యానించుటయును, వానిని ప్రేమించుటయును, అనన్య ప్రయోజనమును, వస్తుసాక్షాత్కారమున్ను లభింపనందున, చిరకాలముగ ధ్యానించుచున్నట్టి యుపాసకునికి ఉపాసనాంగముగ ప్రపత్తిసయితముండుటంజేసి, యనాదికాలముగ సంపాదింపఁబడినట్టి పాపాధిక్య

మువలన విషయాంతరములయెడలఁగల దుర్వాసనవలనఁ జెడి పోయిన మనస్సుగలవానికి మనోనైర్మల్యముకలుగకపోయిన నో, దుఃఖపడి "నాయొక్క మనస్సునందుండు దోషమును నీవుపో గొట్టుకొనజాలవు అందులకై నీవే యుపాయమని" సర్వేశ్వరుని యపేక్షించి, క్రమముగ సిద్ధోపాయ నిష్ఠుడై, అప్పటికున్న దుర్వాసన పైకివచ్చి ప్రయోజనాంతరపరుడై ఐహికభోగముల విషయమున మనస్సుచలించి, భార్యాపుత్రాదుల యందాసక్తికలవాఁడై దుర్విషయముల ననుభవించు చుండిన నో, సిద్ధోపాయము వేఱొక్కయుపాయముతో చేరియుండుటను సహింపనిదైనందున, సంభవించునట్టి యుపాయాపాయ సంయోగమువలన నట్టి నిష్ఠను పోగొట్టుకొనినాడని తెలిసికొని "ఉపాయాపాయసంయోగే నిష్ఠయా హీయతేనయా అపాయసంప్లవే సద్యః ప్రాయశ్చిత్తం సమాచరేత్" (ఉపాయాపాయంబులు రెండును చేరినట్లయిన, ఈ నిష్ఠ చెడిపోవును అపాయము పోవుటకై వెంటనే ప్రాయశ్చిత్తముఁ జేసికొనునది) అన్నట్లు మరలప్రపత్తిచేయుటచే ప్రాయశ్చిత్తముఁ జేసికొనుచు, భాగవతాపచారాదులు సంభవించి నట్లయిన, చాలాకాలముగ రూపుమాసి పోయినవాఁడై తిరుగుచు, పశ్చాత్తాపపడి యిట్లు చాలాకాలము సంచరించి, సిద్ధోపాయము ఫలించు సమయము వచ్చినప్పుడు తిరుక్కణ్ణమంగై యాండాను వలెనే స్వవ్యాపారమును బొత్తుగ విడనాడి, యెక్కువయాతురతగలవాఁడై, పిళ్లైతిరునఱైయూ రరయరువలెనే తనశరీరమునున్ను ఉపేక్షించి, క్రమక్రమముగ ముక్తుఁడగును.

పైని పేర్కొనిన విశేష కటాక్షపాత్రునికి యెక్కువ యాతురతగలిగి మొదటినుండియు «సాయ్యనిష్ఠ జ్ఞానం ప్రాల్గా వ్యాప్తుక్కుమప్రుక్కుడంబు» (అన్యథాజ్ఞాన విపరీతజ్ఞానములును మలినమైన శరీరమును) అని సాయించినట్లు ఏటి యన్నింటియెడలను వైరాగ్యము కలవాఁడై «కూపిక్కొళ్ళుమ్ కాలమిన్నమురుకాతో» (నన్ను గొనిపోయి కైంకర్యముఁ గొనునట్టి కాలమింకను రాలేదా) అన్నట్లు కాలమునకై నిరీక్షించుచుండుటం జేసి, యీ విషయము తెల్పియును ఈతని మనస్సునఁ బ్రవేశించుటకు వీలులేనందున, శరీరవిమోచనానంతరమున ఈతండు ముక్తుండుకాఁగలఁడు.

సిద్ధోపాయమును స్వీకరించియున్నను, ఇంకను ఆలస్యముండుటకు ప్రసక్తి కలదాః యంటివేని, తెలిపెదను స్వీకారమునకు ఈతండు అధికారియైనట్లయిన, సర్వేశ్వరుండు ఫలము నొసంగవలసినప్పుడు వేఱొక్కరాని సహాయము నపేక్షింపక వెంటనే ఫలము నొసంగును. ఇంతియేకాని, ఉపాయాధికారమునం దీచేతనునికి కొఱతయున్నట్లయిన, సంపూర్తిముగా అధికారి యగువరకు ఫలమునొసంగఁడు.

ఇట్టి యుపాయస్వీకారమనునది అన్ని ఫలములనున్ను ఇచ్చునట్టిది కాన, ప్రయోజనాంతరపరులకు ఐశ్వర్యాద్యలకున్ను ఇది యున్నను, వారివారి మర్యాసనామూలముగ స్వాత్మానుభవరూపములగు స్వల్పభోగముల నొసంగునది యగుచున్నది. కావున ఈ చేతనుండు తనకు లౌకికలను సాంసారికముప్కర్మములనుండి మరలించి, అనన్యప్రయోజనుండయినట్లయిన, వెంటనే ఫలము నొసంగ గలదు. అనన్యప్రయోజనుండినఁగా భార్యా

పుత్రాది సంబంధము మొదలుకొని, బ్రహ్మాద్యైశ్వర్యము, స్వాత్మానుభవరూపమగు కైవల్యము మొదలగు వాటినన్నింటిని వదలుకొని సర్వేశ్వరు నొక్కనినే ప్రయోజనముగా నపేక్షించియుండు వాఁడు కదా ? కావున భార్యాపుత్రాది సంబంధమున్ను, క్షుద్రవిషయానుభవమున్ను ప్రయోజనాంతరముగఁ టంజేసి, సిద్ధోపాయమును స్వీకరించినాననుకొనినంత మాత్రమున ప్రయోజనాంతరపరునికి భగవంతుని పొందుటకు యోగ్యతలేదు కదా! ఈ విషయము "భోగా ఇమే విధిశివాదిపదం చ కించ స్వాత్మానుభూతిరితి యా కిల ముక్తిరుక్తా సర్వం తదూషజలజోషమహం జుషేయం హస్తిగిరినాథ తవదాస్యమహారసజ్ఞః" (బ్రహ్మలోకము కైలాసము ఆత్మానుభవము ఇవ్విధమునఁ జెప్పఁబడినట్టి ముక్తియనునది నీకు దాస్యము నొనర్చుటయందు రసమునెఱింగినట్టి నాకు తుచ్ఛము) అనియు, "తృణీకృతవిరించ్యాది నిరంకుశవిభూతయః రామానుజపదాంభోజ సమాశ్రయణశాలినః" (శ్రీరామానుజులవారి శ్రీపాదముల నాశ్రయించినవారు బ్రహ్మలోకాదులను తృణీకరించినవారు) అనియు పితాన్రులఁ జెప్పఁబడినది కదా!

ఇవ్విధమున నుండవలసియుండఁగా, హేయంబులగు క్షుద్రవిషయములయందు ప్రీతిగలవారై భార్యాపుత్రాదులను విడవకుండువారు, తమకు లభింపనందున మనకక్కఱలేదనుకొనియుందురే తప్ప, లభించినట్లయిన, ఈలోకమునందున్నట్టివాటికంటెనున్న విలక్షణంబులగు భోగంబులను విడిచిపెట్టుదురా? కావున విషయాంతరములయందాశగలవారికి ఉపాయోపాయాధికారంబులతో రెంటితోను సంబంధము లేదు.

ఉపాయాధికారస్వరూపమును సారార్థచతుష్టయ మను గ్రంథమున అమ్మంగియమ్మాళనువారు విపరీతార్థము లెంతమాత్రము తోచకుండునట్లు విశదముగాఁ దెలిపియున్నారు కదా?

అదియెట్లనిన, ఉపాయజ్ఞానమనియు, ఉపాయ యాథాత్మ్య జ్ఞానమనియును రెండువిధములు. వాటిలో ఉపాయజ్ఞానమనునది సంబంధజ్ఞానమనియు, సంబంధయాథాత్మ్య జ్ఞానమనియు, సంబంధస్వరూపజ్ఞానమనియు, సంబంధస్వరూప యాథాత్మ్య జ్ఞానమనియును నాల్గువిధములు. వీటిలో సంబంధజ్ఞానమనఁగా — సర్వేశ్వరుని శేషిత్వమునున్ను తనయొక్క శేషత్వమునున్ను తెలిసికొని ఇష్టమువచ్చినట్లు భగవంతుండు ఉపయోగపఱచుకొనుటకుఁ దగినట్టివాఁడై యుండుట. సంబంధయాథాత్మ్యజ్ఞానమనఁగా — శేషభూతులగు దారాపుత్రాదులవలెనే వేఱుగా నుండువాడనుకొనక, తనకున్ను వానికిన్ని గల శరీరాత్మసంబంధమును బాగుగా నెఱిఁగియుండుట. సంబంధస్వరూపజ్ఞానమనఁగా — శరీరి శరీరములవలెనే భిన్నవస్తువులుగా నుండునప్పుడు, భేదమున్నట్లు తోచునట్లుండక, వాఁడు ధర్మియనియు తాను ధర్మమనియును తెలిసికొని యుండుట. సంబంధస్వరూపయాథాత్మ్యజ్ఞానమనఁగా — ధర్మిధర్మముల ఐక్యమును బాగుగాఁ దెలిసికొనియుండుట. అనఁగా విశిష్టస్వరూపమున వాఁడే యున్నట్లుతోఁచి, తాను లేనివాఁడుగాఁ దోఁచుట. ఈ నాలుగును ఉపాయజ్ఞానములు. ఉపాయయాథాత్మ్యజ్ఞానమనఁగా — వాటియందీతనికిఁగల నిష్ఠ. అది యెద్దియనఁగా — శేషత్వమున కర్తృత్వము లేకపోవుటయు, జ్ఞాతృత్వమున కర్తృత్వము లేకపోవుటయు, కర్తృత్వమున

కర్తృత్వము లేకపోవుటయు, భోక్తృత్వమున కర్తృత్వము లేకపోవుటయును. వీటిలో శేషత్వమున కర్తృత్వమనఁగా రాజసన్నిధినివదలి ప్రజలను పీడించునట్టి మంత్రులవలెనే, భగవత్సన్నిధినివదలి సదాచారమును త్యజించుట. అదియెట్లనఁగా, మేము భగవంతునికి శేషభూతులము కామా? మాకు భయమేమని శబ్దాదివిషయములయెడల ప్రీతిగలవారై, బొత్తుగ భయములేనివారై ప్రవర్తించుటయు, భగవద్భాగవత కైంకర్యవిషయమున ఆశలేనివారైయుండుటయును. అదిలేనివారుగానుండుటయనఁగా— ప్రామాదికగానైనను, సంభవించినట్టి విషయాంతరాసక్తినుండి భయపడుటయు, ప్రామాదికముగ కైంకర్యమును పోగొట్టుకొనినట్లయిన, ఎక్కువ యాతురత గలవారగుటయును. జ్ఞాతృత్వవిషయమున కర్తృత్వ మనఁగా—నేను జ్ఞానవంతుండను కాఁబట్టి కదా! నన్ను అంగీకరించినాడనుకొని తనయొక్క జ్ఞాతృత్వవిషయమున సహంకారపడుట. అది లేకపోవుటయనఁగా — దేహాత్మాభిమానులకంటెనున్న తక్కువవాడనైనను, అచిత్తువలెనుండువాఁడనై, బొత్తుగ యేమిన్ని తెలియనట్టి నన్ను, ఇనుమును బంగారుగాఁజేయునట్టి వారివలెనే, అజ్ఞానమును పోగొట్టి జ్ఞానమునిచ్చినవాఁడని తలంచియుండుట. కర్తృత్వమున కర్తృత్వమనఁగా—నేను శాస్త్రనిషిద్ధంబులయినవాటిని వదలి, శాస్త్రసిద్ధము లయిన వాటి ననుష్ఠించుటం జేసి కదా! నన్ను అంగీకరించినాఁ డనుకొని, తన ప్రవృత్తి నివృత్తులవిషమున సహంకారపడుట. అది లేకుండుటయనఁగా—మనము చేసినది యేమిన్ని లేదు. తోలుబొమ్మలవాడు బొమ్మలనాడించునట్లు, తానే నాచే నిషిద్ధంబు

లను త్యజింపఁజేసి, శాస్త్రసిద్ధములైనవాటిని చేయించి నాడని తలంచి యుండుట. అది లేకపోవుటయనఁగా, తన చేతితో తన తలవెండ్రుకలను చిక్కుతీసికొనినట్టియున తన చెయ్యి తన కుపకారమొనర్చినదని తలంపనట్లు, అవయవభూతుఁడగు ఆత్మ అవయవియగు సర్వేశ్వరునికి చేయుచున్నది యని తలంచియుండుట” అని సాయించినారు

కావున శేషభూతుండైనవాఁడు విషయప్రవణుండు కానివాఁడైయుండవలయును. తాను జ్ఞానవంతుడని గర్వపడి నశించి పోకూడదు అయితే “నేను జ్ఞానహీనుండను ఇది సర్వేశ్వరుం డిచ్చిన జ్ఞానమే” అని తలంచియుండవలయును. తాను నిషిద్ధములను పరిత్యజించి శాస్త్రసిద్ధములైన వాటి ననుష్ఠించుటయును, శౌర్యబాహ్మవశనే తాను పరతంత్రుండుగానుండగా, సర్వేశ్వరుం డిట్టి త్యాగస్వీకారములను గలుగఁజేసినాడని తలంచియుండునది తాను సర్వవిధ కైంకర్యంబులఁ జేసియుండినదియును వానివలననే యని తలంచియుండునది. ఇట్లు అనన్మాంగి యమ్మాళ్ సాయించినారు. ఇవియే యుపాయాధికారి కుండ వలసిన లక్షణములు.

వాస్తవస్థితి ఇట్లుండఁగా, ఈచేతనునికిన్ని సర్వేశ్వరుని కిన్ని గల శరీరాత్మభావమునున్ను అవయవావయవి రూపమగు ఐక్యమునున్ను తెలిసియున్నవారు ఈచేతనుండు నిషిద్ధంబుల నాచరించినను, అది సర్వేశ్వరుని దేహమై యుండవలయునని యజ్ఞానమూలముగాఁ జెప్పుదురు కాని, అట్లు చెప్పకూడదు. శరీరాత్మభావమును చెప్పినది యెందులకనఁగా—దాని లక్షణములగు ఆధేయత్వ, విధేయత్వ, శేషత్వములు తనయొ

క్క స్వరూపమని తెలుపుటకుగాను, అవయవావయవిభావ
మును నైక్యముఁ జెప్పినదియెందులకనఁగా— తా చేయునట్టి
కైంకర్యములవిషయమున, “నేను కర్తను ఈభోగమునాది’’ యనెడి
యహంకార మమకారములు పైబడకుండునట్లు, కర్తృత్వ భో
క్తృత్వరహితమగు పారతంత్ర్యము ననుసంధించుకొనువాఁడై
యుండవలయునను తలంపుతోఁ జెప్పినది మాత్రమే. కావున
దుర్వాసనామూలముగ విషయాసక్తికలవాఁడై తానుచేయునవి
యన్నియునుసర్వేశ్వరునివే యనుకొనుట వినాశహేతువగును.
అది యెట్లువలెననిన, నహుషచక్రవర్తియును, బలిచక్రవర్తి
యును, యయాతిమహారాజున్ను క్రమముగ యజ్ఞ, దాన, తప
స్సుల నొనర్చి ‘మేము కదా! యొనర్చినామని యహంకారపడి
నందున క్షణకాలములోనే అవియన్నియును వ్యర్థములై
పోయి, అధోగతు లయినట్లు వినియున్నాము కదా! చిత్ర
కేతువనురాజు చిరకాలము రాజ్యముచేసి, పిమ్మట విర
క్తుండై భగవంతుని యుపాసించి, యట్టి యుపాసనబలము
వలన, దివ్యవిమానము నెక్కి ఊర్ధ్వలోకంబులయందంతట
ను సంచరించుచు, ఒకానొకదినమున కైలాసమార్గమునఁ బో
వునప్పుడు, అచ్చట పార్వతీదేవితోఁగూడియుండి ప్రమథగణ
ములనఁబడు పరిచారికులతోఁ గూడియున్నట్టి రుద్రునిఁగని
తాను విరక్తుండ ననెడి యహంకారమువలన “సిగ్గులేక భా
ర్యతోఁగూడియున్నావే!’’ అని పరిహసింపఁగా, పార్వతీదేవి
యొక్క శాపమువలన ఆ యుపాసనయంతయును నిష్ఫలమై
పోయి, రాక్షసుడుగా జన్మించెనని వినియున్నాము కదా!
కావున తామొనర్చునట్టి సత్కర్మముల విషయమున, మేము

కదా చేసినామని తలంచి యున్నట్లయిన, అవి నశించిపోవుట మాత్రమే కాకుండ, మీదిమిక్కిలి యనర్థంబులున్ను సమకూడునుగాన, ప్రపన్నుండైనవాఁడు తనకుఁ గలజ్ఞాన, వ్యవసాయ, ప్రేమ, సమాచారంబులు భగవంతునివలనఁ గలిగినవియని తలంచుకొని, కర్మమూలముగ సంభవించునట్టి నిషిద్ధానుష్ఠానంబులన్నింటిని గుఱించి "యానేయెన్నై న్నఱియకిలాదేయానే యెన్నన దే మ్మెన్రుందే" (నాస్వరూపము తెలియక నేను నాది యనెడి తలంపుతోనుంటిని) అని యనుసంధించుకొనునది ఇట్లు అనుసంధించుకొనువాఁడయినట్లయిన, స్వరూపము ఉజ్జీవించును.

"యో యోజల్పః స తు జపః యద్ధ్యానం తన్నిరీక్షణం" (దేనిని చెప్పునో అదియే జపము దేనిని తలంచునో, అదియే భగవన్నిరీక్షణము) అనుతావున నితండు చేయునట్టివి యన్నియును సర్వేశ్వరునికి గానే యని చెప్పియున్న దంటివేని, చెప్పెదను. మొట్టమొదట "నారాయణైకనిష్ఠస్య" (నారాయణునే ధ్యానించువాఁడు) అనుటచే మొదటిపాదమున నధికారిని జూపించినారు కదా! భగవద్వ్యతిరిక్తమగు సమస్తమునున్ను పరిత్యజించి అంతయును సర్వేశ్వరుండే యనుకొని యనుభవించునట్టి శ్రీనమ్మాళ్వారులవంటివారు కదా నారాయణైకనిష్ఠులయినట్టివారు. అటువంటి యధికారులు నిషిద్ధంబుల నాచరించునట్టివారు కారు కదా?

ఇఁక, "అఴువన్ తొఴువ నాడికాణ్పన్ పాడియలత్తువన్ తిఴువల్ విన్నైయాల్ పక్కనోక్కి నాణిక్కవిణ్డళువ్వన్" (ఏడిచెదను, నమస్కరించెదను, నర్తనముచేసి చూచెదను, గానముచేసి అరచెదను, కౌగలించుకొనియున్న క్రూరమైన

భక్తియనెడి పాపమువలన శ్రియఃపతి వచ్చుచున్నాఁడా యని నాలుగుప్రక్కలనుచూచి రాకుండుటచే సిగ్గుపడి తలవంచుకొనుచును) అన్నట్లు శ్రీనమ్మాళ్వారును వారు పడినపాటున్ను యున్ను సర్వేశ్వరునికిగా నయినందున,నవి యన్నియును వానికొక యతిశయమును గలుగఁ జేయునట్టివియై ఇష్టాంగకర్యము వలెనే వానికి సంతోషమును గలుగఁ జేయునవియగునని చెప్పియున్నారే కాని, "శబ్దాదిభోగనిరతశ్శరణాగతాఖ్యః." శబ్దాభోగముల విషయమునప్రీతిగలవాఁడు అయితే శరణాగతుండని పిలువబడువాఁడు" అన్నట్లు దుర్విషయములయెడల ప్రీతిగలవారైన,శరణాగతులమై, ఇతరులకు కష్టములఁ గలుగఁజేయునట్టి మనబోటివారు చేయునట్టి-పరహింసాపరదారాసంగమాదులును భగవత్కైంకర్య మనిననినట్లయిన, చిత్రవధకార్హు లగుదురు కదా?

అయితే అజామిళుడు మొదలగువాఁడు, దుర్మార్గప్రవర్తనగలవారేమైనను, పుత్రభ్రాంతివలన స్వనామోచ్చారణముఁ జేసినదానిఁగొని భగవంతుం డనుగ్రహించినాఁడే! అది యెట్టంటివేని, తెలిపెదను వానిని యమభటులు కొనిపోకుండ, అడ్డగించి విడిపించఁగా, నంతట యతండు విస్మయపడి భగవంతుని ప్రభావముఁ దెలిసికొని, ఇతరవిషయ వైరాగ్యముగలిగి, పరమాత్మవిషయమునఁ బ్రీతికలవాఁడై, ముక్తుండైనాఁడని చెప్పియున్నది కదా!

ఏల మీరిట్లు చెప్పెదరు? శ్రీనమ్మాళ్వారులు మొదలుగొని యందఱును భగవంతుని సౌలభ్యమునుకొనియాడుచుండ, భగవద్విషయము దుర్లభమని చెప్పవచ్చునా? యంటివేని,వాని

కి సౌలభ్యాదిగుణములు లేవని మేము చెప్పియుండలేము. వాఁడు తన స్వరూపమునుబట్టి "రిపూణామపి వత్సలః" (శత్రువులయెడ లనున్న దయగలవాఁడు)అన్నట్లు సులభుండై యే యున్నాఁడు, ఈ చేతనుండు తన స్వరూపమునకు అనుగుణముగ ప్రవర్తింప వలయును కదా! సర్వేశ్వరుండు పిరాట్టివిషయమున అపచార పడిన కాకాసురుని రక్షించినాఁడని తలంచి, ఈతండును అట్టి మహాత్మద్రోహమును చేయవలయునా? "ప్రపన్నశ్చాతకోయ ద్వ్యత్ప్రపన్నస్తు కపోతవత్" * ప్రపన్నుని చాతకపక్షి వలెను కపోతపక్షివలెనున్న గ్రహింపవలెను' అన్నట్లు యీతండుతన స్వరూపమును చెడగొట్టుకొనకుండయున్నట్లయిన సర్వేశ్వరుని ప్రీతికిపాత్రుండగును. ఇంతియె ఏనాఁటి కాలమున, సర్వేశ్వరుం డెవ్వరినో యొక్కరిని తనయొక్క నిరంకుశస్వాతంత్ర్యమువలన రక్షించినాఁడని యెల్లరును అట్లే ప్రవర్తించినయెడల అనర్థము కలుగును కదా!

"నబిభేతికుతశ్చన ఏతంహవావ నతపతి కిమహంసాధునాకరవం కిమహం పాపమకరవం" అనుతావున బుద్ధిపూర్వకముగ నొనర్చినట్టి పాపమునకు భయపడవలసినదిలేదని చెప్పియున్న దేల యంటివేని, "ఆనందం బ్రహ్మణో విద్వాన్" అనుతావునఁ జెప్పియున్నట్టి యానందగుణములుగల పరబ్రహ్మమును ధ్యానిం

* చాతకపక్షి వేఱొక్క జలమును త్రాగక, మేఘోదకమునకై యే నిరీక్షించుచున్నట్లు, ప్రపన్నుండును వేఱొక్కదానిని నాశ్రయింపక భగవంతునకై యే నిరీక్షించుచుండువాఁడు. కపోతము తన తోటికపోతమును విడిచి యుండవలెనట్లు, ప్రపన్నుండును భగవద్విశ్లేషమును సహించి యుండవలెనని వాఁడు.

చినందున నేకష్టమునుండియును భయపడవలసినదిలేదని యీ పై వాక్యమున కర్థము. ఇట్లు ఆనందవల్లియందుఁ జెప్పఁబడిన నిరతిశయానంద విశిష్టుండగు పరబ్రహ్మము నుపాసించినందు వలన నట్టి యుపాసకుని సర్వకష్టములును తొలఁగిపోవునని చెప్పియున్నదే కాని, ప్రపన్నుండయినవాఁడు బుద్ధిపూర్వకముగ నిషిద్ధంబుల నాచరించుచు భయపడవలదని చెప్పియుండలేదు కదా? అయితే ఉపాసకుండు "శాంతోదాంత ఉపరత స్తితిక్షు స్సమాహితో భూత్వాఽఽత్మన్యేవాత్మానం పశ్యేత్" అను తావునఁ జెప్పియున్నట్లు మొదటినుండియును జితేంద్రియుండై భగవంతుని ధ్యానించునట్టి యధికారి కావున, నతండు ఇఁక మీఁద నున్న పాపముఁ జేయఁడు కదా!

అయితే జితేంద్రియత్వము ఉపాసకుని కేతప్ప, ప్రపన్నునికుండవలసిన నిర్బంధము లేదే? యంటివేని, ఈతఁడు భగవంతునే యుపాయముగాఁ గొనినందున, నట్టి యుపాయము కదా కావలసినది కాకున్నను, ఉపేయాధికారము కది యవశ్యముగ కావలసియున్నది. కావుననే "వలముదల్ కెడుక్కుమ్ వరమేతంద రుళ్కండాయ్" (పంచేంద్రియములు పాడైపోవునట్లు కటాక్షించినావు) అని నమ్మాళ్వారులు సాయించియున్నారు.

అయితే "అపిపాపేష్వభిరతాః మద్భక్తాః పాండునందన! ముచ్యంతే పాతకైస్సర్వైః పద్మపత్రమివాంభసా" (ఓ పాండు నందనా! నాభక్తులు పాపాత్ములైనను, తామరాకును నీరంటని చందంబున; పాపంబులు వారినంటవు) అన్నట్లును, "యే నృశంసా దురాత్మానః పాపాచారరతాస్తథా। తేపియాన్తి పరం ధామ నరా నారాయణాశ్రయాః" (పాపిష్ఠులయినను, దురాత్మ

స్థులయినను, దురాచారపరులయినను, నారాయణుని యాశ్ర
యించినవారలు పరమపదమును బొందుదురు) అన్నట్లు
తనను ఆశ్రయించినవారు మహాపాపులయినను, ముక్తులగుదు
రని సర్వేశ్వరుండే స్వయముగ చెప్పియుండఁగా, మీరేల యిట్లు
భయపెట్టెదరంటిరేని, మహాపాపిష్ఠుండయినను, తనను ఆశ్ర
యించినట్లయిన, “క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాంతిం
నిగచ్ఛతి” అన్నట్లు తనయొక్క యనుగ్రహమువలన, శీఘ్ర
ముగానే ధర్మాత్ముండును శాంతిచిత్తుండునై ముక్తుండగునని
చెప్పియున్నదే తప్ప, బ్రతికియున్నంతవఱకును అన్నే యాచ
రించినను, ముక్తుండగుననుట యర్థము కాదు. అయితే ఇదే
యర్థమని మీకు తోఁచి, మీకు చెడ్డదారిని పోవుటకిచ్ఛ
యున్నట్లయిన, నన్నడగ నక్కఱ లేదు మీకు వైష్ణవత్వ
మున్ను అక్కఱ లేదు. ఆచార్యాభిమానమున్ను అక్కఱ
లేదు ఆళ్వారాచార్యుల వచనానుష్ఠానంబులున్ను అక్కఱ
లేదు. ఈ సిద్ధాంతము నవలంబించి దీనివైలక్షణ్యము చెడిపోవు
నట్లు, విపరీతార్థములను శంకింపక, దూరముగానుండి అజా
మిళ ఘంటాకర్ణులను రక్షించినట్టివాఁడు మనను
రక్షింపడా? యనుకొని, బ్రహ్మహత్యాదులను వేశ్యాగమ
నాదులనున్ను చేయుచు, పాపిష్ఠులును, దురాత్ములును, దురా
చారపరులును యథేచ్ఛగ సంచరించుచు, సుఖముగానుంటి
రేని, సమయము వచ్చినప్పుడు సర్వేశ్వరుండు వానియిష్టము
వచ్చినట్లు వినియోగ పఱచుకొనును. తన నిరంకుశ స్వాతం
త్ర్యమువలన ముక్తులనుగాఁ జేయవలయునని తలంచిన యెడల

అట్లు చేయగలడు "క్షిపామి న క్షమామి" అన్నట్లు నిగ్రహించను, నిగ్రహింప గలడు.

సర్వేశ్వరుఁడు తనయొక్క నిరంకుశ స్వాతంత్ర్యము వలన ముక్తులనుగాఁ జేయునప్పుడు దేవతాంతర పరులనియు, విషయాంతర పరులనియు, బ్రహ్మహత్యాది పాపశీలురనియు, భాగవతాపచార పరులనియును తలంపకయే, తనను బొందు నట్లు చేయునట్టి స్వభావముగలవాడయిన పిమ్మట, మనకు దేవతాంతరస్పర్శము కూడదనియు, సాధనాంతర సంబంధము కూడదనియు, భాగవతాపచారము కూడదనియు, సంసారులతో సహవాసము చేయకూడదనియు నిట్టి కొన్ని నియమంబులను చెప్పుకొనుచు, దేహమెంతో ఆత్మ యంత యని వాదించునట్టి వేదబాహ్యులు హింసావిధురత్వ, దిగంబరత్వ, పాణిపాత్రభోజన, కేశోల్లుంఛనాది నియమంబులను చెప్పుకొనుచు తిరుగునట్లు, మీఁరున్న కొన్ని నియమములను చెప్పుకొనుచు తిరుగకుండ, అన్నింటిని వదలి మీయిష్టమువచ్చి నట్లు సంచరించుచు సుఖముగా నుండుఁడీ.

కోసలదేశమునను, గోకుల బృందావనమునను స్థావరజంగమ పదార్థములకున్ను, విదురుండు, మాలాకారుండు, దధిభాండుండు మొదలగువారికిన్ని పంచసంస్కారంబులున్ను ఆచార్యాభిమానమున్ను గలుగఁ జేసి, వారిని కటాక్షింప లేదా! అట్లే సర్వేశ్వరుండు సులభుండుగానున్నను, పూర్వాచార్యులు వాఁడిచ్చునట్టి మోక్షము నపేక్షింపక, వానిని సంతోషపెట్టుటయందే యపేక్షగలవారై, స్వరూపము ప్రకాశించునట్లు, "ఎమ్మా వీట్టుత్తిరముమ్ శెప్పమ్" (సర్వవిధముల

నేను విలక్షణమైనట్టి మోక్షముయొక్క విధమునైనను చెప్పము) అనియు ః శిరప్పిల్ వీడు శువర్క్క నరకం ఇరప్పిలుమ్ తుకవెయ్ దర్క్క"(మిక్కిలి మహిమగల మోక్షము, నరకము వీటినిమరణదశయందు పొందినను సరే, పొందకపోయినను సరే), ,తనక్కియాక వెనక్కొళ్ళ వేణుమ్" (తనకే శేషభూతునిగా నన్ను అంగీకరించుటనే నేను అపేక్షించునది) అనియును చెప్పియున్నట్లు నిత్యవిభూతి లీలావిభూతులరెంటియెడలను విరక్తులని చెప్పఁదగినట్లు, అన్నింటివిషయమునను విరక్తులయి, భగవదనుభవమునందు మాత్రమే లగ్నమైన మనస్సుకలవారై, మంచి జ్ఞానానుష్ఠానములుకలవారై, ః ప్రియోహి జ్ఞానినోత్యర్థమ్ అహంసచ మమప్రియః" అనియు, ॥క్షణేపియద్విరహో సుదుస్సహః" అనియును చెప్పియున్నట్లు, సర్వేశ్వరునికి మిక్కిలి యిష్టులైరి. మీరుపోయినదారి మిక్కిష్టమయినట్లయిన, మీరు చూపించిన దారినిపోయి కృతార్థులు కాండి.

మేము ఆచార్యాభిమాననిష్ఠులు పోయినదారిని పోవువారమని చెప్పుకొనుచు, పూర్వాచార్యుల శ్రీసూక్తులయందును అనుష్ఠానములయందును నిషిద్ధానుష్ఠానంబు లెవ్వియును చేయుయుండెనందున వాటిని వదలి, సర్వేశ్వరుని యతిమానుష వ్యాపారములనున్ను వాటిని స్తుతిచేయునట్టి వాక్యములనున్ను చెప్పుకొనుచు, వాటికన్ని కొన్ని విపరీతార్థములను కల్పించుకొనుచు, దాని యభిప్రాయమేమి? దీని తాత్పర్యమేమి? దానికాధారమేమి? అని వాదించుచు, ప్రతికూలంబులయిన వాటినివిడనాడక, అభిప్రాయభేదమునుబట్టి యవియున్ను సరిపోవుననుచు నిషిద్ధానుష్ఠానంబుల విషయమున ప్రీతిగలవారై ప్రవర్తింపక,

మేదైన నొకపద్ధతిప్రకారము నడచుకొనవలయునని ప్రార్థిం పఁగా, తిరిగి దండము సమర్పించి ‹‹నాయందు అజ్ఞుఁడయి నందునను దేవరవారు తల్లివలెనే వాత్సల్యము కలవారయినం దునను, మనస్సు నొప్పించుకొనక, దాసుఁడు మనస్సునఁదోఁచి నట్లు విన్నవించుకొనిన వాటికన్నిటికిని కృపతోఁజూచి సమాధానములఁ జెప్పవలయునని శ్రీపాదములపైఁబడి ప్రార్థిం పఁగా,నంతట అప్పాగారు సంతోషించి అన్నిచెప్పెదను అడుగు మనిరి.

‹‹దోషబుద్ధ్యోభయాతీతో నిషేధాన్న నివర్తతే,
గుణబుద్ధ్యాతువిహితం నకరోతి యథార్భకః'' [జ్ఞానాధి కుండు బాలునివలెనే దోషమనెడి భయమువలన నిషిద్ధము లను విడనాడఁడు,మంచివనితలంచి విహితంబుల నాచరింపఁడు) అనుతావున జ్ఞానాధికుండు విధినిషేధంబులకు వశ్యుండుగా కుండఁడ, బాలునివలెనే తిరుగుచుండునని చెప్పియున్నదికదా! యని యడుగఁగా, జ్ఞానముకలిగి పుణ్య, పాప, శత్రు, మిత్ర, మాన, అవమాన, సుఖ, దుఃఖ, స్తుతి, నిందలను గమనింపక, రెండువిధములగు వ్యాపారములైయున్న (విధినిషేధములను) అతి క్రమించి అద్వితీయ బ్రహ్మానుభవానంద మకరందానుభవ నుమత్తచిత్తులై వాళ్లు తెలియక, మనోబుద్ధులు రెండునుభగ వదధీనంబులై, బుద్ధిపూర్వకముగా నొక్కదానినిన్ని చేయక బాలులవలెను, పిచ్చివాండ్రవలెను, పిశాచము పట్టినవారివలె నున్న తిరుగుచుండురని చెప్పియున్నది. ఇంతియేకాని, దారా పుత్రాదులయెడల ప్రీతికలవాడై వారిని రక్షించుటకుగాను గొప్పవారి వాకిట కాచుకొని పడియుండి, ద్రవ్యార్జన తత్ప

గుడై అహంకారార్థ కామపరవశుడగుటం జేసి, విధినిషేధ వశ్యుండు కానివాఁడై తిరుగుచుండునని చెప్పియుండలేదే? ఇంతియేకాక, బాలుని దృష్టాంతముగాఁ గొని యున్నందున, బుద్ధిపూర్వకముగా నొక్క దానియందును ప్రవర్తించుటలేదని స్పష్టమగుచున్నది కదా! మనోబుద్ధులను రెంటిని "మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ" అన్నట్లు భగవంతుని విషయమునందుంచి భక్తిపరవశుండయినవాఁడు ఉన్మత్తమువలె యేదుష్కార్యంబుల నొనర్చినను, కొరతలేదని సర్వేశ్వరుండే స్వయముగా "యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే । హత్వాపి స ఇమాఁల్లోకాన్ న హంతి న నిబధ్యతే" అను తావున జెప్పియున్నాఁడు కదా!

అయితే యిట్లు సర్వేశ్వరుండే చెప్పియుండఁగా, "నస్వతంత్రుండగువానిని (సర్వేశ్వరుని) ఉపాయంబుగాఁ గొనినచో కదా భయప్రసక్తి గలుగును ఆచార్యాభిమాన నిష్ఠుఁడయినట్టి యున, తన వ్యాపారంబులఁ గని భయపడనక్కఱలేదు" అని శ్రీవచనభూషణమునం దేల చెప్పియున్నారంటివేని, యిందులకు సమాధానము ముందే చెప్పియున్నాము ఆచార్యాభిమాననిష్ఠునకు భయపడ నక్కఱలేదనఁగా, ఈతండు చెడ్డదారిని పోవఁడు నట్లు ఆచార్యుండు త్యాజ్యోపాదేయంబులను రెంటిని బాగుగాఁ దెలిపి, అంశములకనుగుణముగ నడచుకొనునట్లు చేసి, కాపాడి, సర్వేశ్వరుండీతనిని తనలీలలో వినియోగపరచుకొనుటకవకాశములేకుండునట్లు పరిశుద్ధునిగాఁ జేసి, సర్వేశ్వరునితోఁ జేర్చివేయునని చెప్పియున్నందున, నిర్భయే దానికర్థమని యెఱుంగునది. ఇట్లు అర్థముచేసికొనక, దుర్నడవడిక కలవాఁడయినను కొరతలేద

నుకొనినట్లయిన, శ్రీవచనభూషణమునందే ఆచార్యాభిమాన నిష్ఠను ఉపపాదించు సందర్భమున, ఆచార్యుని సంతోషింపఁ జేయుటకై జ్ఞానానుష్ఠానంబు లుండవలయుననియు, ఈతనికి నిషిద్ధానుష్ఠానము కూడదనియును చెప్పుటకు కారణము లేదు కదా!

ఈ యాచార్యాభిమాన మనునది ప్రాతిమాల్యము లెవ్వియులేనట్టివియగు తిర్యగ్జంతువుల విషయమునను, స్థావరపదార్థముల విషయమునను నుపయోగపడగలదు. ఇంతియెకాని, చేతనునికి జ్ఞానానుష్ఠానంబులు లేకపోయినప్పటికిన్ని, అహంకార, మమకార, విషయప్రావణ్య, పరహింసా, పరస్తోత్ర, పరదార పరిగ్రహ, అభక్ష్యభక్షణ, అపేయపాన, దేవతాంతర, సాధనాంతర, ప్రయోజనాంతర, భగవదపచార, భాగవతాపచారాది విరోధులు లేకుండిననేతప్ప, ఈతనివిషయమున నుపయోగపడదు.

స్వాతంత్ర్యుండగు సర్వేశ్వరుని ఉపాయముగాఁగొనుటవలన భయప్రసక్తిగలుగకుండ, శ్రీ నమ్మాళ్వారుల నాశ్రయించి, వారి శ్రీపాదములనే మోక్షోపాయముగాఁగొనినట్టి శ్రీమధురకవియాళ్వారులు తమకు నమ్మాళ్వారులతో సంబంధముకలదు గదా! యనుకొని, నిషిద్ధంబుల నాచరించుచు, మనకింక భయమేమనుకొని ప్రవర్తించినవారు కారు కదా! మరియు „ శెయల్ నన్రాక తిరుత్తి పణికొళ్వాన్" (నాచేష్టితంబులను బాగుగా దిద్దుపాటుచేసి, నావలన కైంకర్యమును అంగీకరించినారు) అను తావువనె మను జ్ఞానానుష్ఠానపరులనుగా వారు దిద్దుపాటుచేసిన విధమును, „ అన్బనాయ్ అడియేన్ శదిత్తేనిన్రే" (శేషభూ

తుండై ఇట్లు శేషభూతుండైయున్న యీ దినముననే సమస్థుండనయినాను) అనుటావున తామున్ను తమయాచార్యుని విషయమున నెక్కువప్రతీతికలవారై వారినితప్ప తక్కినవాటి నన్నింటిని పరిత్యజించినందున సమర్థులైయున్న విధమునున్ను తెలిపియున్నారు కదా!

"సంసారావర్తవేగప్రశమనశుభదృక్ దేశికప్రేక్షితో హంసంత్యక్తాన్యోపాయైరనుచితచరితే ష్వద్య శాంతాభిసంధిః నిశ్శంకస్తత్వదృష్ట్యా నిరవధికదయం ప్రాప్యసంరక్షకం త్వాం న్యస్యత్వత్పాదపద్మే వరదనిజభరం నిర్భరో నిర్భయోస్మి" అనుటావున, తామున్ను సంసారులై తమనుఆశ్రయించినట్టి యీతనిన్ని సంసారినిగాఁ జేసి, భయముచెడగొట్టి, పోటిపడవమీద నెక్కి ప్రయాణముచేయువారు ప్రవాహమున మునిగిపోవునట్లు కాకుండ, వైరాగ్యవంతుండై తానుగట్టెక్కి, యీతనినిన్ని వైరాగ్యవంతునిగాఁ జేసి, గట్టెక్కింప సమర్థుండగు సదాచార్యునివలన విశేషముగ కటాక్షింపఁబడి "ఉపాయాపాయనిర్ముక్తో మధ్యమాం స్థితిమాస్థితః" అన్నట్లు స్వాధర్మ్యములను రెంటినిన్ని పరిత్యజించి, సర్వేశ్వరునే యుపాయముగా నాశ్రయించి, భారమునంతయును వానిపైవదలిన పిమ్మట కదా! యీతండు భయరహితుండు కాగలడు. కావున, తాను బద్ధసంసారియై ప్రయోజనాంతరపరుండై, నిషిద్ధానుష్ఠానప్రియుండైయుండి, ఆచార్యకటాక్షము కలదనితలంచి నిర్భయుండుట కవకాశము లేదు.

అయితే ఒంటికి చీదరగానున్నప్పుడు స్నానముచేసి ఆకలిగొనినప్పుడు అన్నముతిని భట్టరువారి శ్రీపాదంబులే శరణమను

కొనియుండితే చాలునని చెప్పినదాని యభిప్రాయ మేమంటి వేని, తనను రక్షించుకొనుటకై తాను ప్రయత్నింపకూడదని చెప్పినారే కాని, భగవద్భాగవత కైంకర్యము లక్కఱలేదు, ప్రతికూలములయినవారిని విడనాడవలెను, శిశ్నోదరపరాయణులై తిరుగుడని యిట్లువిహితమును బోధించినారని చెప్పకూడదు కదా! అట్లు అర్థముచేసికొనినట్లయిన, ఉభయుల స్వరూపమును రూపుమాసి పోవునే?

అయితే శ్రీరామానుజులవా రొకదినమున అభయప్రదానమునుగూర్చి ఉపన్యసింపుచుండగా, పిళ్ళైవిరంగావిల్లిదాసులు సంసారమును తలంచుకొని భయపడిరి. అప్పుడు శ్రీరామానుజులవారు "మీరుభయపడ నక్కఱలేదు. నాకు మోక్షము కలిగినట్లయిన, మీకు కలుగుటకు సందియములేదని సాయించియున్నారేలయని యడిగితివేని, పిళ్ళై విరంగావిల్లిదాసులు భయపడినది యెందుకనగా — పరిశుద్ధాత్ములగు శ్రీయామునాచార్యులవారు శ్రీకూరత్తాళ్వారులు మొదలయిన వారు "అమర్యాదః క్షుద్రః నృపశుః శుభస్యాస్పదమపి" (మర్యాద లేనివాఁడను, నీచుండను, మనుష్యరూపియగు పశువును అమంగళుండను) అనియు, "తతోనికృష్టేమయి సన్నికృష్టే కాంనిష్కృతిం రంగపతే కరోషి" (ఓరంగనాథ అంతకంటెను నీచుండనగు నేను ఆశ్రయించినందుల కేమిచేసెదవు) అనియు "పాపానాం ప్రథమోస్మ్యహం" (పాపాత్ములలో మొదటివాడను) అనియు, "వృత్త్యా పశుర్నరవపుస్త్వహమీదృశోపి" (నడవడికనుబట్టి పశువువంటివాఁడను అయితే మనుష్యాకారముగలవాడను) అనియు, "నిత్యంత్వహం పరిభవామి గురుంచ

మంత్రం" (నేను ఎల్లకాలము ఆచార్యునిన్ని వారు ఉపదేశించిన మంత్రమునున్ను పరిభవించువాఁడను) అనియు నిట్లు అనుసంధించుకొనునట్టి తమకు కనబడునట్టి సంసారులదోషంబులనన్నింటిని తమపైబెట్టుకొని యిట్లు చెప్పినారే కాని, వారు ఆచార్యునిన్ని వారు ఉపదేశించిన మంత్రమునున్ను పరిభవించినట్టివారు కారు కదా! అట్టి నీచులనుగా తమను భావించుకొని యనుసంధించుకొనినారు కంతియే. పొన్నాచ్చియారువలెను, తమవలెను, కూరత్తాళ్వారులవలెను, వారిభార్యయగు ఆండాళమ్మగారివలెనున్ను విరక్తులై సంసారగంధ మించుకైనను లేనివారై, శ్రీవైష్ణవుల కంటకెన్ని హితమును బోధింపఁదగినట్టి వారుగా నుండినట్టి యధికారులగుటం జేసి, యహంకార రాహిత్యమును దెలుపుటకై యిట్లు సాయించి యున్నారు.

కారాంచి సోమయాజి యను వారు వృద్ధసంసారియయ్యును, తమను అర్చావిగ్రహమునువలెనే పూజించునదియని కోరగా శ్రీరామానుజులవారు వారిని దిద్దుపాటుచేసి వారిని తమ శిష్యులనుగాఁ జేసికొనినారు కదా!

శ్రీ యెంబారులు సంసారమున నించుకైనను రుచిలేని వారైయుండఁగా, శ్రీరామానుజులవారు నిర్బంధించి నియమించినను, విరక్తులయి యుండుటంజూచి "నిరాశ్రమీ న సంతిష్ఠేత్" అన్నట్లు వైదికమైన నొక యాశ్రమము నవలంబించియుండవలయునని తలంచి, గృహస్థాశ్రమమును విడిపించి, సన్న్యాసాశ్రమము నవలంబింపఁ జేసినపిమ్మట సంతోషించినారు కదా!

మరియు శ్రీముదలియాండాను సన్న్యాసాశ్రమము నంగీ

కరించినతోడనే శ్రీరామానుజులవారు “ఇప్పుడు కదా నాకు త్రిదండ చేతికొచ్చినది” అనుకొనినారు కదా!

కావున కొందఱు సంసారులైనను గృహస్థాశ్రమము నందున్నను, పరమవిరక్తులై యుజ్జ్వలించి పోయినారు. ఇప్పటికైనను, అహంకార మమకారశూన్యులై, అర్థకామములయందల స్పృహలేనివారై, శత్రు, మిత్ర, ప్రియ, అప్రియ, నిందా, స్తుతుల విషయమున సమానబుద్ధి గలవారునై ప్రవర్తించి నట్లయిన, ఒక్క కొఱతయును లేదని అప్పాయాగు సాయించిరి.

ఇవి యన్నియున్నను, “పాపానాంవా శుభానాంవా” అన్నట్లు పిరాట్టియొక్క పురుషకార మేల కావలయునంటివేని, చెప్పెదను. ఆమెయొక్క పురుషకార కెంమలకంటె సర్వేశ్వరుని యాశ్రయింపవలయునని వచ్చినట్టి యీచేతనుని యపరాధములంజూచి “క్షిపామి” అన్నట్లు తనయొక్క స్వాతంత్ర్యమువలన సర్వేశ్వరుండు కోపించుకొనునప్పుడు “శాస్త్రము వ్యర్థము కాకూడదని యాశ్రయించిన చేతనుని దండింపవచ్చునా? ఈతనిని శిక్షించినట్లయిన, నీయొక్క కృపాదిగుణంబులు జీవించుట యెట్లు?” అనుచు నిట్లు అనువర్తించుటవలనను, ఉపదేశించుటవలనను, తనసౌందర్యమువలనను కృపాదిగుణంబులు ప్రకాశించునట్లు చేసి, రక్షింపఁజేయును. ఇంతియే కాని, పురుషకారమూలముగ ఈతని యనాదికాలార్జితంబులగు పాపంబులనన్నింటిని సహించి యీతని విషయమున నెక్కువ ప్రీతిగలవాఁడై “కింకార్యం సీతయా మమ” (ఇఁక సీతతో నాకేమిపని) అన్నట్లు ఈతనిని పిరాట్టికంటెనున్న యెక్కువ యిష్టునిగాఁ దలంచియుండఁగా, ఈతండు పూర్వము

వలెనే సంస్కారవశమున, రాజభార్య నీచునివరించునట్లు, విష యాంతరములను ప్రేమించునట్టివాఁడై భగవంతుని కయిష్టములగు అహంకార, మమకార, భాగవతాపచారములు గల వాఁడయినట్లయిన, సర్వేశ్వరునికిన్ని ఈతని విషయమున అసహ్యముగలిగి, యీతండు తుదకు వాని నిగ్రహమునకు పాత్రుండగును. కావున భగవదధీనములగు సత్త్వమొదలగునవికలవాఁడును, భగవంతునికి శేషభూతుండును, భగవదాజ్ఞా పరతంత్రుండును, భగవత్పరతంత్రుండునునగు ఆచార్యునిచేఁ గాని; భగవంతునికి శేషభూతురాలును, భగవంతునికే పరతంత్రురాలును, భగవంతుని యిష్టప్రకారము ప్రవర్తించునట్టిదియగు పిరాట్టిచే గాని, భగవదంగీకారానంతరము భ్రష్టుండై, అహంకార మమకారవశ్యుండై, జడసంసారియై పోవువానిని రక్షించుట యశక్యము కదా!

అయితే॥ భుంక్తేభోగా నవిదితనృపస్సేవకస్యార్భకాదిః” అనఁగా రాజానువర్తనము నెఱుంగనివాఁడగు రాజసేవకుని పుత్రుండును సకలభోగంబులననుభవించుట సిద్ధించునట్లు, శిష్యుని కధికారము లేకున్నను, ఫలముసిద్ధించుటలో కొరత లేదనిచెప్పియున్నదే యంటివేని, వాస్తవమే ప్రతికూలంబులయినట్టి వెవ్వియును లేకున్నట్లయిన, ఫలము సిద్ధించుటలో కొరతలేదు. అయితే యీతనియందు మంత్రార్థ విరుద్ధంబులును, స్వరూపనాశకములునగు అహంకార, మమకార, విషయాంతర ప్రావణ్య, భాగవతాపచారాదు లున్నట్లయిన, ఫలము సిద్ధించునని చెప్పకూడదు కదా! రాజసేవకుని బాలుండు రాజానువర్తనము నెఱింగియుండకపోయినను, రాజు కయిష్టంబులగునట్టి వాటిఁ

చేయకుండయుండవలయును కదా! అట్లుండక, రాజు కయిష్టములయినవాటిఁ జేయుచుండినట్లయిన, వాఁడున్ను వాని తండ్రియును నష్టపడుదురు కదా?

అది యేల? పిరాట్టి కాకాసురునిన్ని, కూరత్తాళ్వారులు నాలూరాను వానినిన్ని (క్రిమికంఠుని మంత్రిని) రక్షించియుండలేదా! యంటివేని, ఒక్క తడవ యపరాధముఁ జేసి, గతిలేక శ్రీపాదంబులపై బడుటంజేసి, "త్రాహి త్రాహీతి భర్తారముపాచ దయయావిభుమ్" (రక్షింపుమా! రక్షింపుమా! అని భర్తను ప్రతిమాలుకొనదాయెను) అన్నట్లు, పిరాట్టి రక్షింపఁ జేసినదే కాని, తడవతడవకు అపరాధంబుల నొనర్చిన యెడల రక్షింపఁ జేయుదు కదా? నాలూరువాఁడు ఉపద్రవము వచ్చునని యెఱుంగక, దర్శనమును నిర్వహించుటకుగాను పొరపాటున ఒక్క మాట చెప్పి, తరువాత పశ్చాత్తాపపడినందున దానిని శ్రీకూరత్తాళ్వారు లోక యపరాధమునుగా నెంచక సహించియున్నప్పటికిన్ని, కూరత్తాళ్వారులవిషయమునఁగల ప్రీత్యతిశయమువలన పెరుమాళ్లు (నాలూరివాని విషయమున) కోపించుకొనఁగా, నేనుపొందునట్టి లోకమును నాలూరువానును పొందవలయునని ప్రార్థించినారు. ఇంతియె కాని, బుద్ధిపూర్వకముగా నపరాధపడినట్టి వీరసుందరుని విషయమున భట్టరువారు అనుగ్రహించి యుండలేదు కదా?

అయినను, ఈతఁడు మనవాఁడు కాడా? యనెడి క్షమావాత్సల్యాదులు సర్వేశ్వరునికిఁ గలవే? అవి యుపయోగపడవా యంటివేని, వాస్తవమే. అయితే సర్వేశ్వరునికిన్ని తనకున్ను గల సంబంధమునెఱింగి, సర్వేశ్వరుని విడనాడియుండుటను సహింప

జాలక, పరితపించునట్టి వానికిఁగదా యట్టి సంబంధ ముండ గలదు. తాముండునట్టి స్థితిని యనుసంధించుకొని, "ఇన్నిన్ఱ నీర్మై యినియామురామై" (రుచివాసనలను భగవత్కటాక్షము గలిగినపిమ్మట మేము పొందకుండునట్లు) అనియు, "ఇన్నున్ నాళై యెత్తనైయుత్తనై కాలముం పోయిక్కిఱిపట్టేన్" (ఇవ్వాళే రేపుఅని యెంతకాలము శ్రమపడుదును) అనియు, "ఏహిపశ్య శరీరాణి" (వచ్చి శరీరభూతులగు మమ్ములను కటాక్షింపుమా) అనియు, "ఇన్నం కెడుప్పాయో" (ఇంకనున్న చెడిపెదవా) అనియు, "నాట్టుమానిడత్తోడె సక్కత్తితెన్నమ్ నాట్టారోడ యల్వొళిన్దు" (లోకులతో మాకు సంబంధ ముండజాలదని వారి మధ్యనుండక) అనియు, "ఓయులకినతియల్వే" (ఓ లోకస్వభావమా!) అనియును సాయించినట్లు భయపడి యీ లోకమునందుండుటను సహింపజాలనివానికి కదా భగవత్సంబంధము కలదని చెప్పవచ్చునని మాణిక్యమాలయను గ్రంథమున తెలిపియున్నారు కదా!

అట్లుకాకున్న, "నారాయణ" అనుశబ్దముచేఁ దెలుపఁబడు నట్టి సంబంధమందఱికిని సర్వసాధారణము గాఁగలదు గాన, విశేషసిద్ధియును లేకపోవుటం జేసి మోక్షమనునది సర్వసాధారణము కావలసివచ్చును. కావున ఈచేతనుండు లోకవిలక్షణుండైనట్టయున, భగవంతుని విశేషకటాక్షమునకు పాత్రుండై భగవంతుని భోగమునకుఁ దగినట్టివాఁడై ముక్తుండగును. ప్రయోజనాంతరపరుండునై సదాచార్యసంబంధ మున్నట్లయున, ప్రతికూలములైనవి నివర్తింపవరకును స్ఖాలిత్యములు కల యోగులనువలెనే రెండుమూఁడుజన్మములు జన్మింపఁజేసి, యట్టి

తుది శరీరములో నుండఁగా ప్రకృతిప్రాకృతంబుల విషయమున విరక్తిని గలుగఁజేసి, పరమార్తునిగావించి ముక్తునిగాఁ జేయును. అయితే కేవలసంసారులవలెనే చిరకాలము యీసంసారమునఁ బడవేసియుండఁడని మహాచార్యులవారు నయింపుదురు.

“వింశత్యగ్నీంద్రసూర్యాణాం సప్తభిశ్శంకరస్యతు త్రిభిః ప్రజాపతేర్భక్తాః జన్మభిర్వైష్ణవో భవేత్। విష్ణుభక్తిపరస్తద్వత్ సప్తజన్మసుమానవః ఏకాంతీభగవద్వ్యాజీ భుంక్త్వాముక్తో భవిష్యతి” (అగ్ని, ఇంద్ర, సూర్యుల నుపాసించునట్టివారు ఇరువది జన్మములకుపైనిన్ని, శంకరుని యుపాసించునట్టివారు యేడు జన్మములకుపైనిన్ని, ప్రజాపతి నుపాసించువారు మూఁడుజన్మములకుపైనిన్ని, వైష్ణవులగుదురు. విష్ణుభక్తికలవాడు అట్లేయేడు జన్మములలో నేకాగ్రచిత్తుండై భగవంతుని యారాధించిముక్తుండగును) అన్నట్లు ఆచార్యుని యాశ్రయించి వైష్ణవుండైన పిమ్మట భగవంతునియం దేకాగ్రచిత్తముకలవాఁడైనది మొదలుకొని ఇంతకుముం దుండియున్నట్టి భక్తియొక్క సంస్కారమును విడువకయుండి, క్రమముగ ముక్తుఁడగునని చెప్పియున్నది కదా! ఈ జన్మమునను అధికారికావలయుసంగ ఆచార్యాభిమానముకుగాను కావలసినదేమనఁగా సదాచార్యుని యాశ్రయించి తన కుండుకున్నదంతయును వానికి శేషముగాఁ జేసి, ప్రతికూలంబులైనట్టివాటిని త్యజించి, అరుళాళప్పెరుమా ళెంబెరుమానారు, ఎంబారు, కూరత్తాళ్వారు, ముదలియాండాను, వడుగనంబి, నంజీయర్ మొదలైన వారివలెనే యాచార్యుని ఒక క్షణమైనను విడనాడియుండక, నీడవలెనే యనుసరించి యుండవలయును.

* అధికారములేకున్నను, అహంకారాది రాహిత్యముచే ముక్తుండగుట. *

ఒకవేళ అట్టి యధికారము లేకపోయినను, "మాళుమోరిడత్తిలుం" అనుపాశురమున సాయించినట్లు, మరణకాలమునందైనను, అనాదికాలముగ తానొనర్చుకొనుచు వచ్చినట్టి ప్రతికూలంబులను తలంచుకొని, "నీచనేఁ నిఱైయొన్నుమిలేఁ నానే నానావిధనరకం పుకుం పాపంశెయ్ తేన్" (నీచుండను నిరాధారుండను నానావిధములగు నరకములలోఁ బ్రవేశపెట్టునట్టి పాపంబుల నొనర్చినవాఁడను) అనియు, "అమర్యాదః క్షుద్రః నృపశురశుభస్యాస్పదం" "పాపానాం ప్రథమోస్మ్యహం" అనియును చెప్పియున్నట్లు, తనయొక్క దోషంబుల ననుసంధించుకొనుచు, ఇతరుల దోషంబులఁ గనుపెట్టక, తనకు ఆచార్యకటాక్షమువలన లభించినట్టి జ్ఞానభక్తివైరాగ్యంబులను, తన ప్రయత్నమువలన లభించినట్టి వాటినిగాఁ దలంచుకొనుటచే నశించిపోక, తనను బద్ధసంసారులకంటెనున్న తక్కువవానినిగాఁ దలంచుకొని, భగవద్భాగవతులయందైనను, సంసారులయందైనను దోషంబులున్నట్లు తనకుఁ దోఁచినట్లయిన, వాటిని తన దోషంబులనుగాఁ దలంచుకొని, ఒక్కరితోను నోరు తెఱచి చెప్పక, భాగవతాపచారంబున కెక్కువ భయపడుచు, అహంకారమమకారంబులు బొత్తుగ నశించిపోవునట్లు నిర్హేతుకమగు భగవత్కటాక్షము ఫలింపఁగా, దేహావసానమున ముక్తుండగును. దేహావసానసమయమునందును, దారాపుత్రాదులయందాసక్తిగలవాఁడై, శబ్దాదివిషయములయెడల ప్రీతిని వదలక, అహంకారమమకారములతో ప్రవర్తించినట్లయిన, జడభరతుని వలెనే జన్మాంతరమును బొందును.

—* ఆచార్య, పురుషకార, ఉపాయకృత్యములు. *—

ఆచార్యసంబంధ మున్నంతమాత్రమున ముక్తుండగుట కవకాశములేదు. జ్ఞానానుష్ఠానంబులు లేకుండుటవలనఁ గలిగిన కొరతను తీర్చుటయే ఆచార్యుని కృత్యము. భగవంతుని యాశ్రయించుటకు పూర్వము అనాదికాలముగా నొనర్చినట్టి పాపములను క్షమింపఁజేయుటయే పురుషకారముయొక్క కృత్యము. భగవంతుని యాశ్రయించుటకు పూర్వ మొనర్చినట్టి పాపంబులను క్షమించి రక్షించుటయే యుపాయకృత్యము. ఇదియె సత్యమైనట్టి యర్థము. దీనికిపైగా చెప్పునది యంతయును స్తుతించుటకుగాను చెప్పినదిగాన, అతివాదము కాఁగలదు.

ఆచార్యసంబంధమైనను, సిద్ధోపాయమైనను, ఈచేతనుని మనస్సును బాహ్యవిషయములనుండి మరలునట్లుచేసి, "ఎన్నెంజినారు మంగెయ్యొళిందార్" (నామనస్సున్ను అచ్చటికే పోయినది) అన్నట్లు భగవద్విషయమున నెక్కువ ప్రీతిగల మనస్సుకలవాఁడై పరమార్థుండగునట్లు చేసియే కాని. ఫలము నొసంగదు. కావుననే కదా శ్రీనమ్మాళ్వారులును "తొళుతెళన్ మననే" (నామనస్సా దండము సమర్పింపుము) అని యారంభించి, "ఊనిల్ వాళ్లుయిరే నల్లై పో" (ఓ ప్రాణమా మంచి దానవు) అనియు, "నెంజమేన ల్లైన ల్లై" (మనస్సా మంచిది మంచిది) అనియు నిట్లు శ్లాఘించి, "నీయుంనానుమినే్నర్ నిల్కిల్ మేల్ మత్తోర్ నోయుమ్ శారక్కొడాన్" (మనస్సా! నీవున్ను నేనున్ను స్థిరముగానిలిచితిమేని, ఒక్కకష్టమున్ను రాజాలదు) అనియు "కనమేశొల్లినేన్ యితుశోరేల్ కండాయ్" (దృఢముగాఁజెప్పితిని దీనినివిడవకుమా) అనియును ప్రార్థించి,

„అరుళ్ పెరువారడియార్'' అను పాశురమున '„సర్వేశ్వరుండు కృపతోఁ జూచుటకు సిద్ధముగానున్నాఁడు. నేనున్ను యీ సంసారము విషయమున స్పృహలేనివాఁడనై యున్నాడను. వాఁడు మోక్షము నిచ్చుటకు తలఁచియున్నను, నేనున్ను పొందవలయునని యున్నను. ఓమనస్సా! నీవు ప్రతికూలమై యున్నట్టయిన, ఉపయోగములేదు కదా! మా వుభయులకును పరస్పరము ప్రీతి యొప్పటికిన్ని యుండియున్నను, నీవు ప్రతికూలముగానున్నందున కదా! అనాదికాలముగ దుఃఖపడవలసి వచ్చినది. ఇఁకనైనను, నీవు అజ్ఞానమునువిడిచి వాని శ్రీపాదములను నాశ్రయింపుమా'' అన్నందున మనో నైర్మల్యము లేనట్టయిన, భగవంతుని లభించుటకు యోగ్యత లేకపోవునని తెలిపియున్నారు.

—*చేతనుని యోగ్యునిఁగఁ జేయుటకై భగవంతుండు కృషిచేయు విధము.*—

సర్వేశ్వరుండే స్వయముగ ఈచేతనుని తనతోఁ జేర్చుకొనవలయునని తలఁచినప్పుడు ఈయాత్మయొక్క మనస్సును దిద్ది, పాటుచేసి, యుపయోగపరచుకొనువిధమును '„పెరుమ్మాత్తిల్' ఇత్యాది వాక్యమున శ్రీ అళఁగియమణవాళప్పెరుమాళ్ నాయనారులు ఆచార్యహృదయమునందు తెలిపియున్నారు. అది యెట్లనిన.

„ప్రకృతియందుండు ఈజీవుని మనస్సునదికలియుగ మనెడి వంచకుండు ఈతనిని హింసింపుఁడని యాజ్ఞాపింపఁగా. మనస్సును వశపఱచుకొనునట్టి ఇంద్రియములనెడి దుష్టులు ఈచేతనుని దేహములోఁ బ్రవేశించి, తమలోఁ బ్రధానమైనట్టి మనస్సును తమవశమున నుండునట్లు చేసి. విషయముల వైపుకుఁ బోయి. యనుభవించునట్టి భోగములతో తృప్తినొందక సహింతరాని భోగమునకై చెరపెట్టి, నలిపి గానుగలో త్రిప్పి

శబ్దాదివిషయరూపమగు పాముగుండలో పడద్రోసి, బాధించి, కష్టపెట్టి నవిలి తినునట్లును, కోసి తినునట్లును, అప్పులవానివలెనే బాధింపగా, (మనస్సు) పాముపడినతోడనే అట్లు పాముపడినట్టి మనస్సును, బాగుచేయుటకుగాను, ఇంద్రియములు నశించిపోవునట్లు స్థిరముగానుండి, పదునుగల కత్తితీసి పాపరూపమగు పొదను వ్రేళ్ళతోఁగూడ కోసివేసి, రూపుమాసిపోవునట్లు దహింపఁజేసి, లోకాపవాదమనెడి పెంటపోసి, జ్ఞానామృతమును ప్రవహింపఁజేసి, తడిసి పదును కలిగినదికాఁగానే, సంగరూపములగు తడివడ్లనుచల్లి, కర్తృత్వ భోక్తృత్వాది రూపమగు కలుపును వేళ్ళతోఁగూడ పెళ్ళగించివేసి, పశువులు రాకుండచేసి, ఇతరులు గొనిపోకుండ కాఁపాడగా, సముద్రమువలెనే యనంతముగా ఫలించి తలపంచినతోడనే ప్రతిదిన మనుభవించుచున్నను, కొంచము మిగిలియుండునట్లు ప్రక్కనుండు వారికిఁ దెలియకుండ, అభినివేశరూపమగు సాధనముఁగొని, పైపైని ప్రేమించి, కాలవిళంబమువలన నేలపడిపోకుండునట్లు కోసి, కొయ్యతోఁగొట్టి, తాలును విడతీసి, పైనుండు పొట్టునుతీసివేసి సూక్ష్మశరీరమనెడి తవుడును విరజాజలముతో కడిగివేసి, వేఱొక్క శరీరములోనుంచి, దివ్యస్త్రీలగు అప్సరసలంగొని షడ్గుణాము లనెడు షడ్రసములతోఁ గూడియున్నట్టి అన్నముఁ జేయించి నిత్యులకును ముక్తులకును పరమభోగ్యమైనది కాఁగానే, యీయాత్మను సంపూర్ణముగా ననుభవించుటకుగాను ముందుగానే యపేక్షించి, కాపువానివలెనే యొకకృషి సాధనముఁగొని, యీలోకోజ్జీవనమునకై కృషిచేయునట్టి స్వభావముగల

వాఁడును, భక్తివర్ధకుండు నగు సర్వేశ్వరుని కృపయొక్క ఫలము కదా?

కావున సంబంధముమాత్రమే చాలదు. సర్వేశ్వరుండు తాను కొని పోదలంచినవారు పరిశుద్ధాంతఃకరణు లగునట్లు, "ఐయిరుందాల్ కండుకొండెన దేళనెంజాళున్ ఇరుందాళవోకైవ రైతెయొందరమన్నా" అనఁగా శబ్దాదివిషయములయెడల చపలమైనట్టి నాదీనమైనమనస్సును వశపఱచుకొనునట్టి ఇంద్రియంబుల నెడిపురుషు లయిదుగురు నశించునట్లునాహృదయమున స్థిరముగానుండి దరిద్రునికి ధనరాశి దొరికినట్లయిన విడిచిపెట్టి పోకుండ కాపాడుకొనుచుండునట్లు దుర్విషయములయెడలప్రీతిని పోఁగొట్టి కృపతోఁజూచినాఁడని నమ్మాళ్వారులు సాయించుటం జేసి, సర్వేశ్వరుండు తాను విశేషముగ కటాక్షించుటచే ఈచేతనుండు నిర్మలుండయిన పిమ్మట యాతనిని తన భోగములో నుపయోగపఱచుకొనునని విశదమగుచున్నది.

వాదుచేయునట్టివిధ మిట్లుండగా, "వెళితేయరుళ్ శెయ్‌వార్" (నిర్హేతుకముగ కటాక్షించును). అని శ్రీనమ్మాళ్వారులు సాయించిన దానియభిప్రాయ మేమంటవేని, నిర్హేతుకముగకటాక్షించుటయనఁగా—భగవంతుండు ఈ చేతనుని మొట్టమొదట కటాక్షించునప్పుడు, "నాసౌ పురుషకారేణ నచాప్యన్యేనహేతునా। కేవలంస్వేచ్ఛయైవాహం ప్రేక్ష్యేకంచిత్కదాచన" (పురుషకారమువలనఁగాదు వేఱొక్కహేతువువలనఁగాను నేను స్వయముగానే యొకానొకప్పు డెవ్వనినో యొక్కనిని కటాక్షించుచున్నాఁడను) అన్నట్లు సర్వేశ్వరుండు నిర్హేతుకముగకటాక్షించునని చెప్పియున్నది. ఇంతియె. ప్రాప్తి

దశయందునుబద్ధసంసారియై, దుర్విషయప్రవణుండై, అహంకార మమకారవశ్యుండై భాగవతాపచారపరుండై, తిరుగుచున్నను, నిర్హేతుకముగ భగవంతుండు కటాక్షించునని యంటివేని, అందులకై, వైష్ణవుండు కావలసినపనిలేదు కదా! ఈ చేతనుండు భగవంతుని భోగమున కర్హుండగుటకుగాను వైష్ణవత్వముమాత్రమే చాలదు ప్రపన్నుండు కావలయును. అదియునుచాలదుపరమైకాంతి కావలయును. అహంకార మమకారములు బొత్తుగ పోవలయును. శాస్త్రనిహిత విషయములయందుగాని, శాస్త్రనిషిద్ధ విషయములయందుగాని ప్రీతి బొత్తుగ పోవలయును. దీని నాచరించునప్పుడు విరుద్ధంబులని తలంచి వాటిని త్యజించుటమాత్రమే చాలదు. స్వరూపము చెడిపోకుండ యుండి యుండవలయునంటు, "క్షేత్రాణి మిత్రాణి" అనుశ్లోకమునందుఁ జెప్పియున్నట్టి యవస్థ గలుగవలయును. స్వరూపముసిద్ధించుటకై యివియన్నియును తప్పక యుండవలయునని ఒకమాటికి పదిమార్లుచెప్పి ఆళ్వారులును ఆచార్యులును ఈ చేతనులుజ్జీవించుటకై పడరాని పాట్లుపడి ఒక్కటి రెండు గ్రంథములయందుమాత్రమే కాకుండ అనేకగ్రంథములయందు ఒక్కరుచెప్పినట్టే వేరొక్కరున్నుచెప్పియుండటను ఏకకంఠముగ భగవద్వ్యతిరిక్తములగు సమస్త విషయములను పరిత్యజింపవలసినదని విధించుటకు నిమిత్తము లేదు కదా!

స్వయముగ సర్వేశ్వరుండును, ఆళ్వారులును, ఆచార్యులును చేతనుల నుజ్జీవింపఁజేయుటకై చేయునట్టి కృషి యిట్టిదిగానుండఁగాఁ, కొందఱు సర్వేశ్వరునికి తనయాశ్రితులు నిషిద్ధం

బుల నాచరించినట్లయిన, యెక్కువ యిష్టముగా నుండుననియు, అది తనయొక్క గుణంబులను ప్రకాశింపఁజేయునట్టిదియనియు, "దోషోయద్యపి తస్యస్యాత్" అనుతావున తానే యిట్లు చెప్పియున్నాఁడనుచు తమ విద్యాబలమువలన కుతర్కంబులఁ జేయుచు, వేదశాస్త్ర పురాణేతిహాసంబులు తమ కలవి కానివియగుటం జేసి, వేదబాహ్యాలగు కుదృష్టులు విపరీతార్థంబులఁ జెప్పనట్లు, వాటిలోఁ జెప్పినదొక్కటియైయుండ, తాము వేఱుగ కొన్ని యర్థములఁ గల్పించిచెప్పుచు, తమకిష్టమువచ్చినట్లు ప్రవర్తించుచురు. వారు చెప్పునది యేమంటే—తిరుమంత్రమునందు ఈచేతనుండు తనను రక్షించుకొనుటకై తాను ప్రయత్నింప కూడదని చెప్పియున్నది కదా ! నిషిద్ధంబులు కూడనివి యని వాటిని త్యజించినట్లయిన, తనను రక్షించుకొనుటకై తాను ప్రయత్నించిన వాఁడగును కాన, తనను రక్షించుకొను విషయమున తనకు సంబంధము లేదని తెలుపునట్టి మంత్రమున కిదియె (నిషిద్ధానుష్ఠానమే) యర్థమనియు, దానిని వివరించునట్టివియగు ద్వయ చరమశ్లోకంబులకున్ను ఇదియే తాత్పర్యమనియును, అట్లుగాకున్న, చరమోపాయము నుపదేశించి "ఇదం తేనాతపస్కాయ నాభక్తాయకదాచన" (దీనిని జితేంద్రియుండు కానివానికిగాని భక్తుండుకాని వానికిగాని యుపదేశింపకూడదు) అన్నట్లు చేఁజిక్కినవస్తువును చేయిజారి నీటిలో పోగొట్టుకొనిన వారివలెనే కష్టపడునా? దాని యభిప్రాయమేమి? అనియు, "చోదనాలక్షణోర్థో ధర్మః" అనఁగా ధర్మము శాస్త్రవిధిచే నిర్బంధించునట్టిదిగా నుండుననియు, "సూక్ష్మః పరమదుర్జ్ఞేయః సతాంధర్మః ప్లవంగమ" అన్నట్లు సత్పురుషులాచరించునట్టిది యితరుల

కెంతమాత్రము తెలియరానట్టి ధర్మసూక్ష్మమై యుండును.
అహంకారమమకారరాహిత్యమునకు హేతుసంఘటంజేసి నిషి
ద్ధానుష్ఠానమె ధర్మసూక్ష్మమని తలంచి, వేదశాస్త్రమునందు
"బ్రాహ్మణాస్సర్వేవేదాః" అని చెప్పియున్నను, మహాత్ములు
ధర్మసూక్ష్మమునెఱింగి అహంకారరహితులగువారు జన్మంబు
లని తలంచి, "స్త్రియఃసాధుః శూద్రఃసాధుః" (స్త్రీలు సాధు
వులు శూద్రుండు సాధువు) అనియు "శ్వపచోపి మహీపాలవిష్ణు
భక్తోద్విజాధికః" (విష్ణుభక్తుండయినట్టి వాడు చండాలుండైనను,
బ్రాహ్మణునికంటెను ఎక్కువవాడు) అనియును చెప్పినట్లు, శ్రద్ధ
యును అహంకారరాహిత్యమునకు హేతుసంఘటంజేసి యిదియే
యావశ్యముగ కావలసినదియనుచు నిట్లు పలువిధములుగ విను
వారికి కర్తృత్వాకారముగ నుండునట్లు విపరీతార్థములఁ జెప్పుచు,
దారాపుత్రాదులనున్ను, విషయప్రావణ్యమునున్ను, అహంకార
మమకారంబులనున్ను విడనాడక, వాటిని విడిచినట్లయిన, మన
లను రక్షించుకొనుటకై మనమే ప్రయత్నించిన వారల
మగుదుమనియు నిట్లు చెప్పుచు "ఏషామిణ్ ముక్తైప్రమ్"
అనియు, "నీన్ నుమ తెన్నిన్ వేర్ ముతల్ మాయ్ త్తు" అనియు
"పత్తిలై యాయవన్ ము నిలడంగే" అనియు, "కణ్ణమిణ్ తొం
డర్ కళ్ కణ్ణిన్ తొణ్డమిణ్" అనియు, "క్షేత్రాణిమిత్రాణి" అ
నియు, "ఇతరం మాతరం దారాన్" అనియు, "సర్వధర్మాన్
పరిత్యజ్య సర్వకామాంశ్చ సాక్షరాన్ లోకవిక్రాంతచరణౌ శర
ణంతే వ్రజంప్రభో" అనియు సీతావుల భగవద్విషయవ్యతిరిక్తము
లగు వాటినన్నింటిని వదలుకొని భగవంతుని యుపాయమును
గా స్వీకరించుటను విధ్యనుష్ఠానముల మూలముగఁ జూపింప

వారలగు ఆళ్వారులయొక్కయును పూర్వాచార్యులయొక్కయును ప్రాచీనములగు శిష్టాచారములను మంటిలోఁగలిపి తిరుగుచుందురు

అట్లు వాసము చేయునట్టిది యాత్రయును భగవంతుని మాయయేయని గ్రహింపవలదా? అట్లుకాకున్న సర్వేశ్వరుండును, ప్రపాదములేనట్టి వానందమును లభించినవారలగు ఆళ్వారులును, పూర్వాచార్యులును చేతనోజ్జీవనార్థము బోధించుచు ప్రయత్నించుటకు హేతువెద్దియును లేదు కదా? ఇందులకు ప్రమాణము కావలయునా? ఒక్కని భార్య వేఱొక్కనిని ప్రేమించినట్లయిన, వానికి ఆమెయందు ప్రీతియుండకలదా? ప్రపత్తి చేయువానికి విషయాంతరసంబంధము కూడదు ముముక్షువుకు కూడదని సర్వేశ్వరుండే చెప్పియుండగా, విషయాంతరసంబంధ మూతని కిష్టమనినచో, నది విపరీతజ్ఞాన మని తోచదా? కావున "విషయేష్వతిసంరాగో మానసోమల ఉచ్యతే । తేష్వేవ వీతరాగోయ స్సనిర్మల ఉదాహృతః" అన్నట్లు విషయాంతరప్రావణ్యమునకొంచినదేకాని, నిర్మలమైనమనస్సుకలవాఁడు కాఁడు. నిర్మలమైన మనస్సు కలవాఁడయిననేకాని, సర్వేశ్వరుని పొందుటకు అధికారి కాఁడు. ఇట్టి మనోనైర్మల్యము కలుగుటకుగాను తిరుమంత్ర ద్వయ చరమశ్లోకార్థానుసంధానముతోను, ఆళ్వారులు పాడిన పాశురముల యర్థానుసంధానముతోను కాలక్షేపముచేయుచు, తానుండుతావు సంసారులకు తెలియరాకుండునట్లు, ఏకాంతముగా నుండువాఁడై, అట్టి యర్థానుసంధానమునకు యోగ్యతలేనట్లయిన, తమకుఁ దోచినదే పరమార్థమని బోధించునట్టి యప్రామాణికులతోఁ

చేరక, అహంకారార్థకామపీడితులు కానివారును, పరమ సాత్త్వికులును, జ్ఞానానుష్ఠానసంపన్నులునయిన వారితోఁ జేరియుండవలయును.

ఈతని సంచితపాపంబులను సర్వేశ్వరుండు తన క్షమాగుణమువలన క్షమింపవలయునని యొకప్పుడు వానిని శరణుఁ జొచ్చినపిమ్మట, బుద్ధిపూర్వకముగ నిషిద్ధంబులయినవాటి నాచరింపకయుండవలయును. అట్లుకాకున్న, "ధిక్ క్షమామీదృశే జనే" (ఛీ ఛీ ఇట్టివానిని క్షమింపకూడదు) అనుకొని సర్వేశ్వరుండు ఈతనిని విడనాడును.

చిరకాలముగ వేఱొకనిచేఁ దగులుకొనిపోయిన భార్య లజ్జాభయంబులులేనిదై భర్తయొద్దకువచ్చి తనను అంగీకరింపవలయునని మొఱపెట్టుకొనునట్లు ఈచేతనుండొనర్చునట్టి శరణాగతి యపరాధకోటిలోఁ జేరునట్టిదియే యైనను, సర్వేశ్వరుండు దయాళువగుటంజేసి యనాదికాలముగ బుద్ధిపూర్వకముగా నొనర్చినట్టి ప్రతికూలంబులగు కర్మంబులనన్నింటిని క్షమించినట్టయిన, ఇఁకమీఁదనైనను, అట్టి కర్మంబుల నాచరింపకూడదనుకొని భయపడియుండక, నిర్భయుండై వాటినే మరలమరల ఆచరించుచు "పాపిష్ఠతరమ్" అన్నట్లు పదేపదే యపరాధపడుచు "క్షేత్రాణిమిత్రాణి" అని యారంభించి "భవంతి సర్వే ప్రతికూలరూపాః" అనువరకును చెప్పియున్నట్లు దారాపుత్రాదులు ప్రతికూలులని యెఱింగియుండియు, "పితరంమాతరందారాన్" అను శ్లోకమునను సంధించుకొనుచును, అనఁగా ప్రతికూలంబులైన వాటినన్నింటిని విడనాడి నీశ్రీపాదంబులను శరణుఁ జొచ్చినాడనని అసత్యము పలికి, తరువాతనైనను, దుర్వాసనామూలముగ

వాటిని విడనాడక, ప్రతిదినము భగవంతునికి దండము సమర్పించుటకు వచ్చినప్పుడెల్ల శుష్కప్రియంబులగు మాటలను చెప్పి, "దుఃఖావహోహమనిశంతవ" అనుతావున చెప్పియున్నట్లు అకృత్యముల నాచరించుచున్నవాడై, దుర్విషయములయందాసక్తికలవాడై, శరణాగతుండనుచు ఆశ్రయించుటకుగాని, విడనాడుటకుగాని యోగ్యతలేకుండునట్లు సర్వేశ్వరునికి కష్టములఁ గలుగఁజేయునట్టి వాడయినట్లయిన, సర్వేశ్వరుం డీతనిని క్షమింపజాలఁడు కదా!

ఇఁక వాత్సల్యమనఁగా—తన దూడయెడల తల్లియగు ఆవుకుఁ గల ప్రేమ, ఆవు ఈనినవెంటనే దూడవంటిమీఁదనున్న మాలిన్యమునంతయు నాకివేసి, దానియం దెక్కువ ప్రీతిగలిగి యుండునప్పుడు మాత్రము దూడ విషయమున నెక్కువయాదరణకలదై యుండునే కాని, ఆ దూడ పాలువిడిచి మేతమేయుచు పెద్దదైతిరుగునప్పుడు వంటినిండ పేడబురద పూసుకొని వచ్చినట్లయిన, దానినిన్ని భోగ్యముగాఁదలంచి నాకివేయదు కదా!

అట్లు సర్వేశ్వరుండును, ఈచేతనుండు తనను ఆశ్రయించినప్పుడు వానియందుండు దోషంబులను భోగ్యముగా నంగీకరించి, యీతండు భగవదనుభవైక పరాయణుండై యుండునప్పుడు "యోగక్షేమంవహామ్యహం" అన్నట్లు ఈతని భారమంతయును తనపై బెట్టుకొనునేతప్ప, తనను ఆశ్రయించిన పిమ్మటనున్ను ఈతఁడు బుద్ధిపూర్వకముగా నొనర్చినట్టి పాపంబులను భోగ్యముగా గ్రహించునని కాని, ఈతండు విషయాం

తరప్రపన్నుండయి యున్నప్పుడును యీతనిభారమును తనపై పెట్టుకొనునని కాని తెలియరాదు కదా!

కావున అన్నింటిని విడనాడి పరమార్తుండయిననే తప్ప, యీతనివిషయమున వానికి ప్రీతిగలుగదు వాని రక్షించుటకుగాను ఈతనికి ఆర్తి యుండవలయును. ఈ కొరత లేనిచో, ఉభయులస్వరూపమున్ను కొరతలేనిదియగునని ఆచార్యహృదయ మున సాయించినారు కదా?

కావున ప్రతికూలంబులు నివర్తించుటయును, ఆర్తియును లేనివానికి సదాచార్యాభిమానమును, పురుషకారమును, సంబంధమును ఉపయోగపడవు. అట్టివాని విషయమున భగవంతునికిఁగల క్షమావాత్సల్యములును ఉపయోగపడవనియేర్పడుచున్నది కావున అకృత్యకరము మొదలుగాఁగల నాలువిధములగు నిషిద్ధంబులనాచరించుటయు, ఉపాయాంతరప్రతిపత్తియును, ప్రయోజనాంతరములగు దారాపుత్రాద్యైహికభోగంబులును, స్వర్గాదిపరలోకసుఖములును, స్వాత్మానుభవసుఖమును (కైవల్యమును) వీటినన్నింటిని ప్రపన్నుండు పరిత్యజించి, "శేలేయ్ కణ్ణియరుమ్ పెరుంశెల్వముమ్ నన్మక్కళుమ్ మేలాత్తాయ్ తందైయుమవరే యిని యార్" (స్త్రీలును, సంపత్తున్ను, సుకృతంబులును, తల్లితండ్రులును సర్వేశ్వరుండే) అను తావునఁ జెప్పియున్నట్లుండ వలయును. ప్రపన్నునికి ఉపాయప్రవృత్తియును, అపాయనివృత్తియును ఈరెండును త్యాజ్యంబులని "తీర్వారై యామిని" (తి. వా. ౪-౫. ౬ తి) అను తిరువాయ్ మొళియందు స్వాపదేశాన్యాపదేశముల మూలముగ

శ్రీసన్మ్యాఖ్యాయులే తెలిపి యున్నారు కదా! అదియెట్లన, సిద్ధోపాయము (సర్వేశ్వరుండు) శీఘ్రముగ ఫలము నొసంగనందున, సాధనాంతరానుష్ఠానము మూలముగ దేవతాంతరభజనలను పూనించి, "సోమపాః పూతపాపాః" (సోమపానము జేయునట్టివారు పాపరహితు లగుదురు) అన్నట్లు సోమపానాదుల మూలముగ పాపరహితులము కావలయునను కొన్న, అట్టి యనుష్ఠానప్రవర్తకులగు సాధనాంతరనిష్ఠుల నొకతావున జేర్చి, ఉపాయానుష్ఠానము నుపక్రమింపబోవునప్పుడు, సంబంధజ్ఞానము మనస్సునకువచ్చి అధ్యవసాయము దృఢపడునట్లు చేయుటకై "నీవు ఇట్లు స్వరక్షణము విషయమున ప్రయత్నింపవచ్చునా? అనన్యార్హ శేషత్వాద్యాకార పట్టముచే పిరాట్టులతో సమానముగు పరిశుద్ధాత్మస్వరూపముకు దేవతాంతరసాధనాంతరములును, వాటి నవలంభించియుండువారితో సహవాసమున్ను స్వరూపమును నశింపజేయునట్టివి యగునే కాని, భగవత్ప్రాప్తికి తోడ్పడునవి యగునా?" అనియిట్లు స్వరక్షణ విషయమగు ప్రయత్నము నివర్తింపుటం జేసి, ప్రపన్నునికి సాధనాంతరానుష్ఠానము కూడదని స్వోపదేశముచే దెలిపినవారయిరి.

నాయకుండు రానందున నాయకి మూర్ఛిల్లి పడియుండగా, తల్లియయినది భయపడి, తనకూతురి మూర్ఛను క్షుద్రదేవతల నారాధించుటవలననే, క్షుద్రదేవతలకు ప్రియంబులగు మద్యమాంసాదుల మూలముననున్న పోగొట్టవలయునని సోదిచెప్పు నొకతె చెప్పినట్లు నిషిద్ధానుష్ఠానముకై ప్రయత్నింపబోగా, చెలికత్తె శీఘ్రముగా వచ్చి అయ్యో! అయ్యో! ఈమె మొక్క స్వభావము నెఱింగియుండినమీరు స్వరూప నాశకము

లకు నిషిద్ధానుష్ఠానములతో నన్వయింపకూడునా? ఈ బిడ్డకు క్షుద్రదేవతాసంబంధ మెన్నఁడైన కలదా? "ద్రవ్యంనింద్యసురాదిరైవతమతిక్షుద్రంచ బాహ్యాగమో ధృష్టి; దేవలకాశ్చ దేశికజనార్థిక్ ధిక్ ధిగేషాంక్రమ" అన్నట్లు వాటిని స్పృశించినంతమాత్రమున, వాటితో సమానముగాఁ జేయునట్టి యత్యంత నిషిద్ధద్రవ్యములగు మద్యమాంసాదుల స్పర్శమున్ను, ఎరుకలవాండ్లు మొదలగు విపరీతార్థములను బోధించునట్టివారిని స్పృశించుటనైనను సహించునా? భగవన్నామ సంకీర్తనమున్ను పరమవైదికులై ప్రమాణపరతంత్రులగు భాగవతోత్తముల శ్రీపాదరేణుస్పర్శమే తప్ప, వేఱొకటి తగునా? మనయొక్క వైష్ణవకులమర్యాదకు నిషిద్ధానుష్ఠానము తగునా?" అని యిట్లు "తీర్వారెయాఁకుని" అని యారంభించి, "ఈమెయొక్క బాధను పరిశీలించి చూచితిమేని, ఈమె పార్థసారథియయిన వానియొక్క యాశ్రితపారతంత్ర్యమువలన మూర్ఛపోయినది, ఇది క్షుద్రదేవతలవలనఁ గలిగినట్టిది కాదు. వానియొక్క చిహ్నముల (శంఖచక్రాదుల) పేర్లను చెప్పితిమేని ఈమె తెలివికి వచ్చును. మీరిట్లు చేయకుండ, అసంగతప్రలాపినియగు ఎరుకలదాని మాటలనువిని, చేయరానివియును, వైష్ణవత్వమును చెడుపునట్టివియునగు నిషిద్ధకార్యములతో సంబంధించి, మద్యమాంసములను ప్రోక్షించి, ఈమె జీవించుట కిదియే దివ్యౌషధమగునని, రాజసతామసదేవతలకు ప్రియంబులగు నిషిద్ధాహారములను, దృష్టితీసి, ఆవేశముచే ఈయెరుకలదియాడునట్టి యాటలవలన ఈమెను జీవింపఁజేయుటశక్యమా? ఈమెయొక్క శరీరకాంతియున్ను నశించుచున్నది. ఈ నీచపదార్థములతో సం

బంధము గలిగినందులకు ప్రాయశ్చిత్తముగాను, భాగవత శ్రీపాదరేణువులను ఈమె పుచ్చుకొనుండెడి. పిరాట్టితో సమానురాలగు ఈ విద్దయొక్క కష్టంబులు తొలగిపోవుటకై, అపరూపస్వాపత్తియా పథమని తలంచి, తలవిరగపోసుకొని భుజములెగురునట్లు మీకు వచ్చునట్టి పాట్లు ఇవి? అయ్యో! తల్లులారా! నోటిముండ ఈయన్న ముపలెనే యీమె నశించిపోవునట్లు, ఈ గాడిదయొక్క చేష్టలను చూచుటచే ప్రయోజనమేమి? అప్రామాణికురాలగు ఈమెయొక్క యసంగతప్రలాపములను లక్ష్యపెట్టక, వేదవిదగ్రేసరులును, ప్రమాణపరతంత్రులునగు జ్ఞానాధికులను పురుషకారముగాఁగొని, నిత్యసూరి నిర్వాహకుండగు సర్వేశ్వరుని యాశ్రయించి, ఈమె కష్టంబులను తొలగింపక, కల్లుత్రాగి, వళ్లుమరచి, పాటలుపాడునట్టి యీమెతోఁగూడ మీరున్ను చేరి నీచుఁడు తాళము వేసినట్లు ఆమెయొక్క ఈ కపటనాట్యమును నేను చూడజాలను శ్రీకృష్ణుని శ్రీపాదంబులకు మంగళాశాసనము చేసినదో, ఈమె బాధ తొలగిపోవును స్వరూపానుకూలముగ నేను చెప్పినట్లు చేసితినని ఈమెసేవించి భగవంతునికి దండము సమర్పించి నాట్యమాడును" అనియిట్లు నిషిద్ధానుష్ఠానమును, అట్టియనుష్ఠానము గలవారితో సహవాసమున్ను నివర్తింపఁజేయుటచే ఆపన్నునికి అకృత్యకరణాది నిషిద్ధానుష్ఠానమున్ను అట్టియనుష్ఠానము గలవారితో సహవాసమున్ను త్యాజ్యంబులని అన్యాపదేశముచేఁ దెలిపిన వారయిరి.

—*అవయవావయవిరూపమైక్యమునుగురించిన ఆక్షేపసమాధానములు.*—

అయితే ఈ చేతనునికిన్ని సర్వేశ్వరునికిన్ని గల శరీరాత్మభావమున్ను అవయవావయవిరూపమగు నైక్యమున్ను యెఱింగి

యున్నట్టివారు చేయునట్టివను లన్నియును, సర్వేశ్వరునివియే యై వాటిమూలకములగు పుణ్యపాపంబులతో నీచేతనునికి సంబంధము లేదని ప్రమాణములు తెలుపుచున్న వేయని యడిగెదవా? ఇందులకు సమాధానము నింతకుముందు చెప్పియున్నాము. సర్వదా భగవద్గుణానుభవపరుండై, మనోబుద్ధులను రెంటిని భగవద్ధ్యానముననుంచి, వొళ్ళుమరచి, బుద్ధిపూర్వకముగా నొక్కదానిన్ని చేయక, "యస్యనాహంకృతో భావః" (ఎవనికి నేను నాది అనెడి తలంపు లేదో) అని చెప్పియున్నట్లు నడచుకొనువాఁడయినట్లయిన, అవి వానితో సంబంధింపవు. ఇట్టిజ్ఞానముమాత్రము వేదాంతజ్ఞానవాసన కలవారి కందఱికిన్ని కలదు. అయితే ఇందులకనుగుణమగు అనుష్ఠానమున్నట్లయిన, అది ఫలించును. అదియెట్లనిన, ఇట్టిజ్ఞానము రావణుని కున్నప్పటికిన్ని, పరహింస, పరదారాపరిగ్రహము, పరద్రవ్యాపహారము, అపేయపానము, అభక్ష్యభక్షణము మొదలగునవి యెట్లప్పు డుండియున్నట్లు ఇతిహాసపురాణాదులవలనఁ దెలిసికొనుచున్నాము కదా? "ఆధేయత్వ, విధేయత్వ, శేషత్వ రసతాత్రియాః శ్రియఃపతేర్ముఖ్యతనవః పరమైకాంతినస్స్మృతాః" అనఁగా భగవదేక శేషభూతమును, భగవదేకపరతంత్రమును, భగవదేకధారకముగా నుండుటయనెడి శరీరలక్షణములుగలపరమైకాంతులను గదా! సర్వేశ్వరునికి శరీరభూతులని చెప్పుదురు. "రాగాదిదూషితే చిత్తే నాస్పదీ మధుసూదనః నబధ్నాతి రతిం హంసః కదాచిత్కర్దమాంభసి" (రాగాది దోషయుక్తమగు మనస్సుకలవారియందు భగవంతుండు వసింపడు. అదెటువలెననిన, బురదగుంటలయందు హంస విహరింపదు కదా!) అన్న

ట్లు, రాగాదులచే దుష్టమైనట్టి మనస్సుకలవాఁడు శరీరభూతుండు కాఁజాలఁడు కదా! శరీరభూతుండగు పరమైకాంతి "భోగాః పురందరాదీనాం తే సర్వే నిరయోపమాః" అనఁగా ఈలోకమునందుండునట్టి వాటికంటెనున్ను విలక్షణములుగు స్వర్గాది భోగములనున్ను స్వాత్మానుభవ సుఖమునున్ను (కైవల్యమునున్ను) నరకముతో సమానమైన వాటిని గాను తలంచునే తప్ప, "అమేధ్యపూర్ణం క్రిమిజాలసంకులం స్వభావదుర్గంధమశౌచమధ్రువం కళేబరం మూత్రపురీషభాజనం రమంతి మూఢాః న రమంతి పండితాః" (అపరిశుద్ధములయినవాటితోఁ గూడియున్నదియు, క్రిమిజంతువులతో నిండియుండునదియు, స్వతస్సిద్ధముగ దుర్గంధముగలదియు, అపరిశుభ్రమయినదియు, అనిత్యమైనదియు, మూత్రపురీషాదుల కాధారమైనట్టి శరీరమును మూఢులు ప్రేమింతురే కాని జ్ఞానులు ప్రేమింపరు) అన్నట్లు మూఢుల వలెనే హేయంబులగు దుర్విషయములయెడల ప్రీతిగలవాఁడై సంసారులును త్యాజ్యమైనట్టిదానినిగాఁ దలంచియుండునట్టి నిషిద్ధకృత్యము నాచరింపఁడుగదా! "అకృత్యం నైవ పాపబుద్ధ్యా శాస్త్ర విరోధతః ఏకాంతీ పరమైకాంతీ రుచ్యభావాచ్చ సంత్యజేత్" అనఁగా వైష్ణవుండు నిషిద్ధానుష్ఠానమును ప్రాప్యప్రతిబంధకమనెడి భయమువలనను, ఏకాంతి శాస్త్రవిరుద్ధమగుటం జేసి భగవంతునియాజ్ఞ నతిక్రమించిన వారలము కాగలమను భయమువలనను, పరమైకాంతి హేయమైనట్టిదిగాఁదోఁచి దానియందు రుచిలేనందునను త్యజించుదురని చెప్పియున్నది కదా! మొదటవారొక్కనినయిష్టమును దానియందు రుచియున్నప్పటికిన్ని విరుద్ధమయినదను భయమువలన త్యజించుదురు. తుదివారొక్క

నిన్నట్టి యధికారియన్ననో, ప్రాప్యరుచియందు లోపము గలుగునని భయమువలన త్యజించుటమాత్రమే కాకుండ, దానియందు రుచిలేనందుననున్ను త్యజించును? ఇట్టి యధికారియైనప్పుడట్టి వాటిని గదా సర్వేశ్వరుండు తనవాటినిగా నభిమానించున్న. ఇవ్విధమున నష్టముచేసికొనకపోయినట్లయిన, సమస్తములగు చేతనాచేతన పదార్థములును వానికి శరీరభూతము లేమైనందున వాటి వాటి కృత్యంబులన్నియును వానివే కావలసివచ్చును.

అట్లుకాకుండ, వీరికి జ్ఞానము కలదు కదా'యనియెదవా? అట్లయినచో, వేదాంతజ్ఞానము గలవారలగు రావణాదుల రాక్షసకృత్యంబులున్ను పర్వేశ్వరునివే కావలసివచ్చును. కావున భగవత్సంబంధ మున్నంతమాత్రము చాలదు. తద్విషయమగు జ్ఞానమున్నంతమాత్రమున్ను చాలదు. అదుల కనుగుణమగు అనుష్ఠానమున్ను ఉండవలయును.

—* చరమశ్లోకార్థముయొక్క పూర్వాపరసందర్భములు. *—

సర్వధర్మంబులను పరిత్యజించి భగవంతుండే యుపాయం బని నిశ్చితబుద్ధితో నుండుటయే యీ యధికారియొక్క కృత్య మనియు, విరుద్ధంబులయినవాటిని తొలగించుటయన్ననో, సర్వేశ్వరుని కృత్యమనియును చరమశ్లోకమునఁ జెప్పియుండఁగా, అట్టి నిశ్చితబుద్ధియున్నను, ఆర్తిలేకపోయినట్లయిన, భగవంతుని బొందుటకు యోగ్యుండుకాడని యేల చెప్పఁదగునంటివేని, ఉపాయాధికారమునకు అట్టి నిశ్చితబుద్ధియే చాలును. ఉపేయాధికారంబునకన్ననో, ఐహికాముష్మికాది సమస్తభోగములయెడల వైరాగ్యమున్ను ఉండియుండవలయును. అదియెటువలె

ననిన, "ఉపాయాంతరములను విడనాడి చరమోపాయమును
(సర్వేశ్వరుని) యాశ్రయించినట్లు, ఉపేయాంతరములగు ఐశ్వ
ర్య కైవల్యంబులను విడనాడి చరమావధియగు ప్రాప్యమును
(కైంకర్యమును) ప్రార్థించుట" అనునది ఉపేయంబును ప్రతి
పాదించునట్టిదియగు (ద్వయముయొక్క) ఉత్తరవాక్యముయొక్క-
యర్థమని చెప్పియున్నది కదా! ద్వయముయొక్క పూర్వోత్త
రవాక్యములయందుఁ జెప్పఁబడినట్టి ఉపాయోపేయాధికా
రంబులను రెంటినికలవాఁడైనచోఁగదా ఈతండు సర్వేశ్వరునిచే
కటాక్షింపఁబడును. ఈ యుపాయము ప్రాప్యాంతరములకును
(ప్రయోజనాంతరములను లభించుటకును) సమానమైనందునన్నట్టి
యధ్యవసాయము ప్రయోజనాంతరపరులకున్ను కలదు. కావున
అధ్యవసాయమున్నంతమాత్రమున, భగవద్భోగంబున కర్హుండు
కాఁజాలఁడు. కావున శ్రీనమ్మాళ్వారులే "కడైయరప్పాశంగళ్
విట్టపిన్నైయన్ఱి యువనైక్కాణక్కొడావే" అనుతావున బాహ్యవిష
యములనన్నింటిని విడనాడినపిమ్మటనేతప్ప, ముక్తిభూమిని కం
ణ్ణారచూచుటకున్ను ప్రాప్తియుండదని తెలిపియున్నారు కదా!
కావున నచట యుపాయాధికారము మాత్రమే చెప్పఁబడినది.

చరమశ్లోకమున నిది (భగవత్ప్రాప్తి) ఏల చెప్పియుం
డలేదంటివేని, చెప్పెదను. ఈ శ్లోకమునందు ఉపాయస్వీకార
మునకుఁ గావలసినట్టి త్యాగస్వీకారంబులను పూర్వార్థమున
(సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ) అనుతావున
తెలిపి, ఉత్తరార్థమున (అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయి
ష్యామి మా శుచః) అనుతావున అందులకు ఫలముగాను, భగవ
త్ప్రాప్తి ప్రతిబంధకములగు సమస్తపాపంబులయొక్కయును

నివృత్తిని మాత్రముచెప్పి భగవత్ప్రాప్తిని చెప్పకపోయినను, దీనికిముందు శ్లోకమున "మామేవైష్యసి" అనుతావునఁ జెప్పఁబడినట్టి భగవత్ప్రాప్తిని దీనితోనేకార్థముగాఁ గొనుచందంబున, అచ్చట పూర్వార్థముచేఁ దెలుపఁబడినట్టి యుపాయాధికారము నున్న ఫలమును తెలుపునట్టి యీశ్లోకములో నేకార్థముగాఁ గొనునది. అదియెట్లనిన, "మన్మనాభవమద్భక్తో మద్యాజీ మాంనమస్కురు। మామేవైష్యసిసత్యంతే ప్రతిజానే ప్రియోసిమే" అనఁగా, "నాయందేమనస్సుకలవాఁడవై నాయందేకాని, వేఱొక్కదాని యందు ప్రీతిలేనివాఁడవై, నాకైంకర్యమున నాసక్తికలవాఁడవై, నన్నే శరణుఁజొచ్చినట్టివాఁడవై యుంటివేని, నీపాపంబులను పోగొట్టుకొనుటకై నీవు ప్రయత్నింప నక్కఱలేదు. సత్యముగా నన్నుపొందఁగలవు" అనియీయర్థముఁ దెలుపునట్టి యీశ్లోకమునఁ జెప్పియున్నట్టి తదేకశరణత్వ రూపమగు ఉపాయాధికారంబునకుఁ గావలసినదై, ఈతావునఁ జెప్పియుండని యుపాయాంతర త్యాగమును, "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకంశరణం వ్రజ" అనుతావున విధించి, దాని యుత్తరార్థమున "మామేవైష్యసి" అనుతావునఁ జెప్పఁబడినట్టి ఫలమునకుఁ గావలసినదై, యిచట చెప్పియుండని భగవత్ప్రాప్తి ప్రతిబంధక నివృత్తిని, "అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి" అనుతావునఁ జెప్పియున్నందున, ఈరెండు శ్లోకంబులును ఒక్కటిని వేఱొక్కటి యపేక్షించి యుండునవియై ఒక్కటే యర్థముఁ దెలుపునట్టివి కాఁగలవు. మఱియు "యథేచ్ఛసితథాకురు" (నీకు యెట్లు యిష్టమో, అట్లు చేయుము) అని శ్రీకృష్ణుండు చెప్పినపిమ్మట, కాయక్లేశములై, స్వరూపవిరుద్ధములగు కర్మ

యోగాద్యుపాయంబుల ననుష్ఠించుటకు నేను సమర్థుండను గానని యర్జునుండు దుఃఖపడగా, „ సర్వగుహ్యతమంభూయః శృణుమే పరమంవచః” (మిక్కిలి రహస్యమైనట్టి నాయొక్క హితమైనట్టి వాక్యమును వినుము) అని యుపదేశించినవాడగుంజేసి, యీరెండు శ్లోకంబులును ఒక్కదాని యర్థమును వేఱొక్కటి వివరించునవియై, ఒక్కయర్థమునే తెలుపునట్టివిగా నుండగలవు. కావున దీనికి ముందుశ్లోకమునఁ జెప్పియున్నట్టి ఫలమే యీశ్లోకమునఁ జెప్పియున్నట్టి ఫలమున్ను. కావున, ఆశ్లోకమునఁ జెప్పియున్నట్టి యుపేయాధికారమును ఈ శ్లోకమునందును చెప్పియున్నట్టి దానినిగానే యెఱుంగునది. పైశ్లోకమున „మద్భక్తః” అనుతావునఁ జేర్కొనఁబడినట్టి భక్తియనునది సాధనభక్తి కాదు. అది కైంకర్యమునకు సహకారియగు సాధ్యభక్తి.

—* ఉపాయాధికారమునకుఁ గావలసిన వాటిఁ దెలుపుట. *—

ఇంకను, ఉపాయాధికారమునకు శుష్కాధ్యవసాయము మాత్రమే చాలదు. ప్రాతికూల్య త్యాగమున్ను ముఖ్యముగానుండవలయును. ప్రపత్తియొక్క స్వరూపముఁ దెలుపునట్టితావుల „ఉపాయాపాయనిర్ముక్తా మధ్యమాంస్థితిమాస్థితా” (ఉపాయాపాయంబులు రెండును లేనట్టి మధ్యమస్థితి) అనియు „ఉపాయాపాయసంయోగే నిష్ఠయాహీయతేనయా” (ఉపాయాపాయంబులు రెండును చేరియున్నట్లైన, ప్రపత్తిరూపమగు నిష్ఠను పోగొట్టుకొనును) అనియు సీతావుల పుణ్యపాపరూపోభయకర్మంబులును త్యజింపవలసినవిగాను చెప్పఁబడినవి కదా! వీటిని త్యజించి సర్వేశ్వరుని ఉపాయమునుగా స్వీకరించినపిమ్మట, భగ

వప్రాప్తి కలుగువరకును, ఉపాయాధికారము చెడిపోకుండు నట్లు నడచుకొనినట్లయిన, అంత్యకాలమున అధికారానుగుణముగ ప్రతిబంధకములను తొలగించి, ముక్తునిగాఁ జేయును. "తెళివుత్తు ప్పివిట్ట నిన్దవర్క్కన్బక్కుడి శెయ్యుమ్" (జ్ఞానముకల్గి, విడవకుండ ధ్యానించు వారికి ఆనందమునుగలుగఁజేయును) అని శ్రీనమ్మాళ్వారులును సాయించియున్నారు కదా! అధికారానుగుణముగ ప్రతిబంధకములను తొలగించుట యనఁగా భగవంతుఁడు తనకృపవలన ఈచేతనునికి శరీరము విషయమునను, దానినిబట్టి యుండునట్టివాటి విషయమునను వైరాగ్యమును గలుగఁ జేయుటకు గాను, ఈచేతనునిచే అభ్యుపగత ప్రారబ్ధాంశమును అనుభవింపఁజేసి, తక్కిన సంచితపాపంబులన్నియును నశించునట్లుచేసి, ప్రామాదికముగ ఇఁకమీఁదు చేయఁబోవునట్టి పాపంబులను కృపతో సహించి, అవి యీతనిపై పడకుండునట్లు చేసి, బుద్ధిపూర్వకముగా నొనర్చినట్టి వాటి విషయమున ననుతాపమును, రాజు తనపుత్రుని యపరాధమునువలెనే, సులువుగా ననుభవింపఁజేసి, అట్లు వాఁడు అనుతాపపడకుండినచో, యథోచితముగా దండించును.

— * భగవత్కటాక్షమున్నను, ప్రకృతివశ్యుండైనట్లయిన, లీలలోనుపయోగ పరచుకొనుట. * —

ఈతండు ఉజ్జీవింపవలయునని సర్వేశ్వరుండు కటాక్షించి యుండగా, ఈతండు సర్వేశ్వరుని యుపాయముగాఁ గొనియును, ప్రకృతివాసనవలన నీతనియందు కొన్ని పొరపాట్లుయుండియున్నట్లయిన, సర్వేశ్వరుం డీతనిని తనలీలకు విషయముగాఁ జేసికొనునా? యంటివేని, పూర్తిగా అట్లుచేయకపోయినను,

ఈతనియందు దురాచారరూపమగు అపరాధముల కవకాశమున్నట్లయిన, కొంతకాలము లీలలోనుపయోగపరచుకొనుటకు సందియము లేదు. అపరాధంబుల కవకాశము గలుగకుండ ప్రవర్తించునట్టి యధికారులను సయితము లీలలో నుపయోగపఱచుకొనునట్టి స్వతంత్రుండగు ఈతండు అట్టియవకాశమున్నట్టివా రున్నట్లయిన, విడువడు కదా! దీనిని శ్రీ తొండరడిప్పొడి యాళ్వారుల విషయమునఁ జూచియున్నాము కదా! మఱియు శ్రీనమ్మాళ్వారులును ''పాశంగళ్ సీక్కి యెన్నైయునక్కే యరక్కొండిట్ట సీమాయంగళ్ శెయ్ తువైత్తియువై యెన్నమయక్కుక్కళే'' (సంసారబంధమునుపోగొట్టి నన్ను నీకే దాసునిగాఁ జేసికొనినట్టి నీయొక్క మాయలు చేసిన వని యేమి యాశ్చర్యము!) అని పాడియున్నారు కదా! అది యెట్లనిన, ఒకరాజు నృత్యగీతాది నిపుణురాలగు ఒకవేశ్యను ప్రేమించియున్నను, భోగకాలము వచ్చువరకును నృత్యగీతాదుల మూలముగ నుపయోగపఱచుకొనునప్పుడు. అది మిక్కిలి సుకుమారి యైనట్లయిన, శీఘ్రముగాఁ దనతోఁ జేర్చుకొనగలడు. అది దృఢమైన శరీరముగలది యైనట్లయిన, దాని యిష్టమువచ్చినంతకాలము లీలలోనుపయోగపఱచుకొని, యటుపిమ్మటయనుగ్రహించును. అటువలెనే సర్వేశ్వరుండును, లోకయాత్ర కశక్తులై యార్తులయినట్లయిన, శీఘ్రముగా ననుగ్రహించును. దీనిని సహించి యుండునంత దృఢులయినట్లయిన, కొంతకాలము లీలలో నుపయోగపఱచుకొని, యెప్పుడార్తులగుదురో, అప్పుడే యంగీకరించును.

—దృప్తప్రపన్నులును ఆర్తప్రపన్నులును మోక్షమును బొందువిధము.—

అయితే "దృప్తానామపిజన్తూనాం దేహాన్తరనివారిణీ" (దృప్తులకున్ను పునర్జన్మ లేకుండచేయునది) అని చెప్పియున్నదే యంటివేని, దృప్తులు ప్రస్తుతము చిరకాలపరిచయమువలన ప్రారబ్ధ శరీరమును సహించియున్నను, అంత్యకాలమున నార్తుల నుగాఁజేసి, సర్వేశ్వరుండు అంగీకరించునని యీపైశ్లోకము తెలుపుచున్నది. దృప్తుండయినట్టివాఁడును శుద్ధమూర్ఖుఁడుకాడు కదా! దేహావసానము వరకును ఈ దేహమును సహించియుండుట యనునది యొక్కటియే కదా! యీయధికారికిఁగల దోషము. తక్కిన త్యాగస్వీకారంబులన్నియును ఉభయులకును సమానముతే కదా!-"ఇరుందిరుందెత్తకాలం పులంబునవే కూవిక్కొళ్ళుంకాల మిన్నంకురుకాతో. మెయ్న్నే యోఁ శెయ్కిన్దాయ్ ఎఁ తామరైక్కణ్ణా? నెరికాట్టినీక్కుతియో పలనీకాట్టిప్పడుప్పాయో తీయోఁడుడఁ శేర్. మెఱ్ఱుకాయులకిల్ తిరువేనో" (ఈలోకమునందుండి యెంతకాలము సహించుదును. నన్నుగొనిపోయి కైంకర్యముఁ గొనునట్టి కాలమింకను రాలేదా' నన్ను యేమి చేయఁ దలఁచినావు. నా పుండరీకాక్షుఁడా? ఉపాయాంతరములను జూపించి నన్ను చెడిపెదవా? విషయాంతరములనుజూపించి చెడిపెదవా? నిప్పుతో మైనము చేరియుండునట్లుండు ఈలోకమునందునా?) అని యివ్విధమున ప్రార్థించుచు, "కంగులుం పగలుం కండుయిలరియాళ్ ఇట్టకాలిట్టకైయళా యిరుక్కుమ్ శిందిక్కుమ్ తిశైక్కుం తేరుమ్ కైకూప్పుమ్ అఱ్ఱువఁ తొఱ్ఱువ నాడిక్కాణ్‌పఁ పాడియలత్తువఁ" అనఁగా నిద్రాహారంబుల యెడల ఆశవదలి, కన్నీరుకార్చుచు, వేసినకాలు వేసినట్లు వేసిన

చెయ్యివేసినట్లు మూర్ఛిల్లి పడియుండి, తిరిగి జ్ఞానమువచ్చి ఏడ్చుచు దండము సమర్పించుచు, పాటలుపాడుచు, "రేయెంగుం నాడినాడి నరసింగా" (అన్నివైపులను వెతకివెతకి నరసింహా!) అని ప్రలాపించుట యొక్కటియే యార్తునికిఁగల విశేషము. అహంకార మమకార కామక్రోధలోభ మోహాదులనువదలు కొనుటయును, పుత్రదార గృహక్షేత్ర ధనధాన్యాదులవిషయమున విరక్తియును, ధారక, పోషక భోగ్యంబులగు పదార్థంబులన్నియును భగవంతుండేయనెడి నిశ్చయముతో నుండుటయును ఇవియిన్నియును ఉభయులకును సమానము.

—* ఈశుడు దృప్తప్రపన్నులను ఆర్తప్రపన్నులనుగాఁ జేయుట. *—

కావున, కొంతకాలము చిరకాల పరిచయమువలన సహించియున్నను, దేహావసానకాలమున నన్నింటి విషయమునను వైరాగ్యమును గలుగఁజేసి, ఆర్తుండగునట్లుచేసి సర్వేశ్వరుం డతనిని అంగీకరించును. అట్టి యార్తిని గని యిఁక యిది చరమ శరీరమని తనకును నమ్మకము గలుగునట్లును, ఇతరులును నమ్మతించునట్లు నుండి యుజ్జీవించును. దేహావసానకాలము నను, దారాపుత్రాదుల విషయముననే ఆసక్తికలవాఁడై యున్నట్లయిన, సర్వేశ్వరుండు ఈ యాత్మను శీఘ్రముగ అంగీకరింపడని తత్త్వజ్ఞుండగు తనకును, ఇతరులకును తోచునట్లుండిన వాఁడగును. అట్టివానికి వేఱొక్కజన్మము తప్పకవచ్చునని మాయాచార్యులు నాయించుదురు. ఇదియే పరమార్థము.

—* ఆర్తప్రపన్నుల వైశిష్ట్యమునుగుఱించిన విచారము. *—

ఇట్లు అనతీయఁగా, శ్రీసేనాపతియాళ్వార్ అనువారు మిక్కిలి దుఃఖపడినవారై "ఇట్టి యార్తికి అధికారులెవ్వరు ?

త్యజింపవలసిన వాటిని త్యజించినవా రెవ్వరు' ,, ఎంగినిత్త తెప్పెయ్ వర్'' అని సాయించినట్లు నశించిపోయే పోవలయును ఇంతియే. అని యిట్లు చెప్పుచు శ్రీ ఎఱుంబి అప్పాగారి శ్రీపాదములపైబడి మిక్కిలి దుఃఖపడిరి. అప్పాగారును వారిని లేవతీసి కౌగలించుకొని, కన్నీరు తుడిచివేసి, దుఃఖపడవద్దు స్వరూప విరుద్ధములగు విషయములయెడల ఇట్టి భయానుతాపంబులు న్నట్లయిన, సర్వశక్తియగు సర్వేశ్వరుండు తానే స్వయముగ కావలసిన వాటి నన్నింటిని కలుగఁజేసి, తానే యంగీకరించును. నీవు దేనినిన్ని చేయనక్కఱ లేదు. పరిత్యజింపవలసినవాటిని పరిత్యజింపక పోయినను, అవి హేయంబులని తలంచి, విడవాడవలసినవియును అహంకార మమకార కామ క్రోధ రూపములును, భగవద్భాగవతాపచార రూపములునునగు నిషిద్ధంబులను పరిత్యజించి, ఎంతలో లోకసంగ్రహమున్ను శిష్యపుత్రో జీవనమున్ను సిద్ధించునో, అంతమట్టుకు లోకహితము నకై వర్ణాశ్రమ ధర్మంబుల ననుష్ఠించుకొనుచు, అహంకారార్థ కామ పరవశులు కాకుండ, జ్ఞానభక్తి వైరాగ్యసంపన్నులయి నట్టి పరమవిలక్షణులతో సహవాసముచేసి, వారిని విడిచి యుండక, గుణానుభవకైంకర్యములతో ప్రొద్దుపుచ్చుకొనుచు, బద్ధ సంసారులయిన వారితోఁ జేరక, సదాచార్యాభిమానమే యుత్తారకమని నిశ్చయించుకొని, ఇట్టి యాత్మగుణము లన్నియును ,,ఎన్నై త్తీమనమ్ కెడుత్తాయ్ — మరువిత్తోర్గుం మనమే తన్దాయ్'' (నాయొక్క దుష్టమనస్సును పోగొట్టినావు. శ్రద్ధతో నమస్కరించునట్టి మనస్సునిచ్చినావు) అనిసాయించినట్లు సర్వేశ్వరునికృపవలన లభించినవి యనుకొని, అహంకార పడకుండ

యున్నట్లయిన, సర్వశక్తియగు సర్వేశరుండు అంత్యకాలమున పరమాప్తినిగలుగఁజేసి రక్షించును. ఇది దుర్లభమని తలంప వద్దు. ఒక్క గుణమున్నైనను, ప్రకృతి వశ్యుండగు ఈతండు కలుగఁజేసి కొనజాలఁడు కదా! సర్వేశ్వరుండే యీతనిని ఉజ్జీవింపఁజేయవలయునని తలంచిననే కదా! యీతండు ముక్తుండు కాఁగలఁడు. ముక్తుండగుటకుఁగావలసిన యాత్మగుణంబులను గలుగఁజేయుటయనునది వాని భారమే కదా! అయోధ్యయందుండు స్థావరజంగమంబులనన్నింటిని భగవత్సంబంధమున్నప్పుడు సుఖపడునట్టి వాటిని గాను, అది లేనప్పుడు దుఃఖపడునట్టి వాటిని గాను చేసి ఆత్మగుణంబులను గలుగఁజేసినట్టి సర్వశక్తుండగు సర్వేశ్వరుండు భారమునంతయును తనపై వదలినట్టి యీ చేతనునికి వాటిఁగలుగఁజేయుటయనునది యపసాపము కాదు కదా!

— * సర్వేశ్వరుండు భక్తులను రక్షించు విధము * —

ఈతండు ప్రకృతి వశ్యుండై దేహాత్మాభిమానియై, దధిక్షీర, ఘృతంబుల మూలముగ శరీరమును బలపఱచి "ఉన్మల్ కు మోడుపగుప్పారు సమర్ కశ్చర్ శెయ్ వార్" (మాంసమునువృద్ధిపఱచి స్థూలశరీరులయినవారు శిష్టులకేమిచేయుదురు?) అని పాడించినట్లు సాత్విక గోష్ఠిలో నుండ తగినట్టి వారు కాకుండ బద్ధసంసారులై, శబ్దాది విషయప్రవణులై, అహంకారాది వశ్యులై గర్వముతోఁ బ్రవర్తించినట్లయిన, వాళ్ల తిప్పలు వాళ్లే పడుదురుగాక యనుకొని కర్మానుగుణముగ నిర్వహించుకొని పోవునే తప్ప, శాస్త్రమునఁ జెప్పియున్న ప్రకారము నడుచుకొనువారై, త్యాజ్యోపాదేయంబుల నెఱింగియుండి,

త్యాజ్యంబులను విడనాడి, ఉపాదేయంబులను స్వీకరించుటయ
నునది తనకవశ్యము ఉండవలసినదనుకొని, „విణ్ణుళార్ పెరు
మార్కడిమై శెయ్వారైయుం శెఱుమైంబులనివై మణ్ణుళెన్నై
ప్పెత్తాలెన్ శెయ్యామత్తునీయుం విట్టాల్'' (నిత్యసూరి నిర్వా
హకుండవగు నీయొక్క కైంకర్యము నొనర్చువారినిన్ని చెడుపు
నట్టివియగు పంచేంద్రియములున్న ఈలోకమునందు నాపై
బడినప్పుడు నీవున్ను విడనాడితివేని నేను ఏమిచేయగలను? „ఇడ
కిలేనొన్ఱట్టకిల్లేన్ ఐంపులన్ వెల్లకిల్లేన్ కడవనాకి కాలందోఱుం
పూప్పఱిత్తేత్తకిల్లేన్'' (భిక్షము వేయనివాడను, దాహమి
యనివాండను, ఇంద్రియజయము లేనివాండను, శాస్త్రవశ్యుండనై
యెల్లకాలము పుష్పములనుసమర్పించి స్తుతింపనివాండను) అని
పరితాపపడి నీవే రక్షింపవలయునని శరణుజొచ్చినట్లయిన,
„యదివా రావణస్స్వయం'' అన్నట్లు శత్రువునున్న దయతోం
జూచునట్టి వాండు ఈచేతనుని విడనాడడుకదా! „అడియరైవల్
వినైత్తుప్పాంపులనైందుం తుంజక్కొడానవన్'' అనుతావునతన
నాశ్రయించినట్టి వారిని ప్రబలంబులగు కర్మంబులలో బడత్రో
యడనియు, పంచేంద్రియములమూలముగ శబ్దాది విషయంబులను
అనుభవించునట్లు విడనాడడనియును శ్రీనమ్మాళ్వారులు సా
యించియున్నందున, వాని యనుగ్రహమునకు పాత్రులయినట్టి
వానిదాసులు సత్కర్మంబులనాచరించి ముక్తులగుదురే తప్ప,
విషయప్రవణులై నశింపరు. సర్వేశ్వరుండే యీతనిని దిద్దు
పాటు చేయునప్పుడు, ఈతనికి దుర్లభమైన దద్దియును లేదు అయితే
క్రమక్రమముగ పూర్వుల శిష్టాచారము ననుసంధించుకొనుట
చేతను ఆళ్వారులప్రబంధముల యర్థంబులననుసంధించుకొనుట

చేతనున్న మంచి తెలివితేటలు గలుగునట్లు యాతనిహృదయమునందున్నవాఁడై “తేషామేవానుకంపార్థమహమజ్ఞానజంతమః నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేనభాస్వతా” అని సాయించియున్నట్లు జ్ఞానరూపమగు దీపముచే అజ్ఞానాంధకారమును బోగొట్టి సదనుష్ఠానమునఁబ్రవర్తింపఁజేసి రక్షించు విషయమున సంశయము లేదు.

ఈతండు చేతనుండగుటంజేసి, ప్రతికూలంబు లయిన వాటిఁద్యజించి అనుకూలంబు లయినవాటి విషయమున సంకల్పము మాత్రమున్నట్లయిన, సర్వేశ్వరుండు తానే స్వయముగ వీటినన్నింటిని గలుగఁజేసి, నిర్వహించుకొని పోవును. కావున “నబిభేతికుతశ్చన” అనియు “మిత్రభావేన సంప్రాప్తం నత్యజేయంకథంచన” అనియు “దోషోయద్యపి తస్యస్యాత్ సతామేతదగర్హితం” అనియు “యే పాపినోపిశిశుపాల సుయోధనాద్యాః ముక్తింగతాః” అనియునిట్లు శరణ్యుండగుసర్వేశ్వరుని ప్రభావముఁదెలుపునట్టి వాక్యంబులఁ జదువుచు, వాటియర్థము నెఱుంగక, తామున్న బద్ధసంసారులై శబ్దాది విషయంబుల యందుఁ బ్రీతికలవారై, అహంకారాది పరవశులై “ఆచార్యరుగళనవరుం మున్నాశరిత్త వాచారంతన్నై యఱియాతార్ పేశుకిన్ఱ వార్త్తకళై క్కేట్టు మరుళాతే పూరువర్గళ్ శీర్త్తనిలైతన్నై నెంజే శేర్” అనియు “పలనీకాట్టి ప్పడుప్పాయో! ఇన్నమ్ కెడుప్పాయో” అనియును సాయించియున్నట్లు విషయాంతరములకు మిక్కిలి భయపడి, అవితొలగిపోవలయునని ప్రార్థించుకొనుచు, ప్రామాదికముగానైనను అవిపైఁబడకుండ, పరాంకుశ పరకాలాదులు ముందాచరించి పోయిన శిష్టాచారం

బుల నెఱుఁగక, నాకు భగవత్సంబంధ మున్నదనియును, నాకు సదాచార్యసంబంధమున్నది కదా యనియును తలంచి, ప్రతికూలంబులయిన వాటిని విడనాడక. తామున్ను భయములేని వారై, ఇతరులకున్ను దానినే యుపదేశించి, వారినిన్ని భయములేనట్టి వారినిగాఁ జేసి, తిరుగుచున్నట్టి స్వపరవినాశకులతోఁ జేరి, వారి యుపదేశంబులఁ గొని నశించి పోకుండ, నాథయామున, యతివరాదుల శ్రీసూక్తులనున్ను వారి యనుష్ఠానంబులనున్ను అవలంబించి, అందుల కనుగుణముగ మంచి యనుష్ఠానముగలవారై ప్రాప్యప్రతిబంధక నిషిద్ధానుష్ఠాన పరిత్యాగపూర్వకమగు ననుష్ఠానమునే యితరులకున్ను ఉపదేశించి, కడతేర్చువారుగా నుండునది. శ్రీనమ్మాళ్వారులు త్రికాలజ్ఞానులగుటంజేసి, "శ్రుతిర్నష్టా స్మృతిర్లుప్తా ప్రాయేణ పతితా ద్విజాః" అన్నట్లు, కలికాలము ప్రబల మగుచుండునప్పుడు విపరీతార్థంబులను బోధించునట్టివారును, విపరీతానుష్ఠానంబులును ప్రబలంబులగునని ముందుగాఁ దెలిసికొని, శ్రీవైష్ణవ సిద్ధాంతమున నవి యెంతమాత్రము చేరకూడదనే తలంపు గలిగి, శ్రీరామానుజుల వారవతరింపఁ బోదురని దివ్యదృష్టితోఁ జూచి, "పొలిక పొలిక పొలిక" అని తామున్ను మంగళాశాసనముఁ జేసి, "శెన్ఱుతొళుదుయ్ మిన్ తొండీర్" అనుతావున వారె ముముక్షువు లందఱిచేతను ఆశ్రయింప వలసిన వారని తెలిపి, అట్టి అవతారము త్రిదండ కాషాయంబులతోఁ గూడ సేవసాయించునట్లు శ్రీమధురకవులనున్ను శ్రీమన్నాథమునులనున్ను విశేషముగ కటాక్షించి, మనకాధారమై మనకార్యమును నెరవేర్చునదియై యుండుననియు ఈ యవతా

రమే యందఱిని యుజ్జీవింపఁ జేయునట్టిదియనియు, వీరే మన సిద్ధాంతము కంతయును ఆచార్య శ్రేష్ఠులనియును తెలిపియున్నందున శ్రీమన్నాథమునులు మొదలుకొని మనయాచార్యుల వరకున్ను శ్రీరామానుజులవారే యుజ్జీవనాచార్యులనియు, వారియొక్క శ్రీసూక్తులును అనుష్ఠానంబులునే ప్రమాణంబులనియునంగీకరించి వారే యుత్తారకులని తెలువునట్టివాడై విశేషమగుసదనుష్ఠాన సంపన్నుండగు సదాచార్యుండే మహోపకారకుండగు ఆచార్యుండని తలంచి,యితరులకున్ను అట్లే బోధించునది. "రామానుజార్యోగురురితిచ పదంభాతి నాన్యత్ర" (గురువను మాట శ్రీరామానుజులవారి విషయముననే తగును గాని యితరత్ర తగదు) అనఁగా వేఱొక్కరి విషయమున నిట్టి యాచార్యత్వమున్నట్లు చెప్పినట్లయిన, రుచిభేదములవలన ననేకవిపరీతార్థముల కవకాశముగలుగునని రాబోవు అనర్థమును నిరీక్షించి ఇతరులాచార్యులు కారని యిట్లు నిషేధించియున్నందున వారు తమ గ్రంథమున (శ్రీభాష్యమున) తెలిపిన శ్రీసూక్తులును అనుష్ఠానంబులును ఉపాదేయంబు లగును.

— * ప్రపన్నుండు ప్రవర్తింపవలసిన విధము * —

కావున శ్రీరామానుజులవారి శ్రీపాదంబులే శరణంబని చూపించునట్టి సదాచార్యుండె "మాతా పితాయువతయః" అనియు "ఐహికాముష్మికంగురుః" అనియు "ఇరుప్పిడమ్ వైకుందంవేంగడం" అని చెప్పియున్నట్టివి యన్నియునని తలంచుకొని సర్వోత్తారకులగు శ్రీరామానుజులవారే యుత్తారకాచార్యులని నిశ్చయించుకొని, "క్షేమస్సవవహో యతీంద్రభవచ్ఛితానాం" అన్నట్లు వారొనర్చిన చరమకాలప్రవర్తియే రక్షక

మనితలంచి, ((జగదాచార్యరచితే శ్రీమద్వచనభూషణేతత్త్వజ్ఞా నంచతన్నిష్ఠాం దేహినాధయతీంద్ర మే'' (ఓ రామానుజ పిళ్లలోకాచార్యులవారు సాయించిన శ్రీవచనభూషణవిషయమగు జ్ఞానమును అందుచెప్పంబడినట్టి యనుష్ఠానమునున్ను నాకుఁగలుగఁజేయుమా!) అని ప్రార్థించి క్రమముగ దానియందుఁ జెప్పియున్నట్టి సదనుష్ఠానంబుల ననుసంధిచుకొనుచు, అవి లభించునట్లు సదాచారసంపన్నులగు పరమార్థులతోఁ గూడియుండి, ((అహంకారము అగ్నిస్పర్శమువలెనె దహింపఁజేయుననియు, శబ్దాది విషయసంబంధము విషసంబంధమువంటిదనియు, భాగవతాపచారము త్రిశంకునివలె కర్మఛండాలునిగాఁజేసి కాలాంతరమున కాలినవస్త్రమువలెనే రూపుమాపిపోవునట్లు చేయుననియును భయపడి, పరుల దోషంబులఁ గన్పెట్టుటకై యత్నింపక, సర్వభూతదయాళువై ఆనృశంస్యమువలన శాస్త్రమున విధింపఁబడినట్టి కర్మంబులను లోకసంగ్రహార్థము యథోచితముగా ననుష్ఠించుచు, ఆహారనియతి, అనువర్తననియతి, సహవాసనియతులు కలవాఁడై, దేహము విషయముననను, దారాపుత్రాదుల విషయముననున్ను అనురాగమును వదలి, ప్రకృతివికారము (విషయానుభవేచ్ఛ) కలిగినట్లయినధర్మభోగబుద్ధులను విడిచి శాస్త్రసిద్ధమగు స్వభార్యయందు కదాచిత్తుగ మూత్రోత్సర్జనమువలెనే దానిని నివర్తింపఁజేసికొని, కుమ్మరపురుగువలెనే యీలోకమునఁ బ్రవర్తించునట్టివాఁడు భగవంతునికి మిక్కిలి ప్రియుండై వాని యనుగ్రహమువలన శరీరావసానకాలమున మిక్కిలి యార్తి గలవాఁడై అంతులేని యానందముగల లోకంబున (పరమపదమున) ఆనందభరితుండై యుండును.

"కౌంతేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి" అన్నట్లు, నేను చెప్పినది సత్యము. నేను చెప్పినట్లు దృష్టాధికారము నందే యెల్లకాలమునుండి నిర్భరులై సుఖముగా నుండవలసినది యని అప్పాగారు సాయించితి. అంతట స్వాములును సంతోషించి దండము సమర్పించి నిలువబడగా, నేను మీకింకను చెప్పవలసినట్టి పరమార్థమొక్కటి కలదు. అది యేమనఁగా— ఈ యాత్మగుణంబు లన్నియును లభించినను, మన కివి కలవనెడి యహంకారము లేశమాత్రమైనను ఉన్నట్లయిన, నహుష, బలి, యయాతి మహారాజుల యజ్ఞ, దాన, తపస్సులు వ్యర్థంబులైనట్లు భగవన్నిగ్రహమునకు పాత్రులగుదురు. కావున తనను నిత్యసంసారులకంటెనున్న తక్కువ వానినిగాఁ దలంచి, అహంకార రహితుండై ప్రవర్తించునది. ఈ యభిప్రాయము నుంచుకొనియే "నీచనే నిరైయొన్ను మిలై" అనియు "అమర్యాదః క్షుద్రః" అనియు, "త్వత్తోనికృష్టేమయి సన్నికృష్టే" అనియు "పాపానాం ప్రథమోస్మ్యహం" అనియు "వ్యత్యాసతః" అనియు నివ్విధమున మన యాచార్యులందఱును అనుసంధించుకొని పోయిరి. ఇట్లు సంసారులకంటెనున్న తనను తక్కువ వానినిగాఁ దలంచుకొనవలసి యుండఁగా, భాగవతుల విషయమున నహంకారపడి, తాను వారితో సమానుండననియు, తాను వారికంటెనున్న అధికుండననియును తలంచుకొనినట్లయిన, ఆత్మ నశించిపోవునని వేఱు చెప్పవలసినది లేదు కదా!

—*భాగవతులు మూడు విధములనుట*—

అయితే స్వామీ! భాగవతానువర్తనక్రమమును గుఱించి మాకు తెలుపుఁడని యడిగిరి. అంతట వారిట్లు సాయించిరి.

విలక్షణ మోక్షాధికారి నిర్ణయము.

ఇది మూడువిధములుగానుండునని నంబిళ్లగారు సాయించుదురు. అదియెట్లనిన, సత్కార యోగ్యులనియు, సహవాస యోగ్యులనియు, సదానుభవ యోగ్యులనియును భాగవతులు మూడు విధములుగా నుందురు.

—* సత్కార యోగ్యుల లక్షణము. వారినను వర్తించు విధము *—

సత్కారయోగ్యులనగా నామరూప ప్రధానులు. "యే కంఠలగ్న తులసీనళినాక్షమాలాః । యే బాహుమూలపరిచిహ్నిత శంఖచక్రాః యేవా లలాటఫలకే లసదూర్ధ్వపుండ్రాః తేవైష్ణవా భువనమాశు పవిత్రయంతి" అన్నట్లు సర్వేశ్వరుని నామమును చిహ్నంబులనున్ను ధరించియుండువారు "చోరో వ్యావధ్యః శ్వపచోప్యదూష్యః ఋణ్యాప్యపీడ్యో పశురప్యబాధ్యః । యోహ్యంకితో వైష్ణవలాంఛనేన పూజ్యశ్చవిష్ణోః ప్రతిమాసమానః" (విష్ణుచిహ్నంబుల ధరించిన చోరుడైనను వధింపఁగూడదు, ఛండాలుండైనను దూషింపకూడదు. ఋణియైనను పీడింపకూడదు. పశువైనను బాధింపకూడదు. అతఁడు సర్వేశ్వరుని విగ్రహముతో సమానుండు) అని చెప్పియున్నందున వారి కులగోత్రములున్ను, నడవడికలును యెట్లున్నను, వారిని నిందింపక, యథాశక్తి సమర్పించి, భగవంతుని విగ్రహముయెడల యపచారపడుటను గురించి భయపడునట్లు, వారివిషయమునను భయపడి, అర్ఘ్యపాద్యాదుల వలన వారి మనస్సుకు సంతోషము గలుగునట్లు వారిని సత్కరించి ప్రవర్తించునది. అట్టి వారిని నిందించినట్లయిన, "మద్భక్తం శ్వపచంవాపి నిందాంకుర్వంతియేనరాః పద్మకోటి శతేనాపి నక్షమామి వసుంధరే" అన్నట్లు భగవద్విగ్రహముకు పా

విలక్షణ మోక్షాధికారి నిర్ణయము.

త్రురొక్తి, "అనాచారాన్ దురాచారాన్ అజ్ఞానాన్ హీనజన్మనః మద్భక్తాన్ శ్రోత్రియో నిందన్ సద్యశ్చండాలతాం వ్రజేత్" అన్నట్లు కర్మచండాలుండగును. కావున కులనడవడికలనుబట్టి యెంతహీనులైనను, బ్రహ్మహత్యవచ్చుటకు శిఖాయజ్ఞోపవీతములను ధరించినంతమాత్రమే చాలియుండునట్లు, అపచారము వచ్చుటకంతమాత్రమే చాలును. కావున నట్టివారిని యవమానింపక, కించిత్కారమువలనను, నైచ్యోక్తులవలనను సంతోషపెట్టుచు జాగరూకతో ప్రవర్తించునది, అయితే వారితో సహవాసము గాని, సదానుభవము గాని చేయకూడదు.

—* సహవాసయోగ్యుల లక్షణము. వారి ననువర్తించువిధము. *—

సహవాసయోగ్యులనఁగా—జ్ఞానప్రధానులు. "అపగతమదమానైరంతిమోపాయనిష్ఠైః అధిగతపరమార్థైరర్థకామానపేక్షైః నిఖిలజనసుహృద్భిః నిర్జితక్రోధలోభైః వరవరమునిభృత్యైరస్తు మే నిత్యయోగః" అనఁగా త్యాజ్యోపాదేయజ్ఞానపరిపూర్ణులై త్యాజ్యంబులను పరిత్యజించి, ఉపాదేయంబులను గ్రహించి, చరమోపాయ (సదాచార్యాభిమాన) నిష్ఠులగు దృష్టాధికారులు సహవాసముఁ జేయుటకును "బోధయంతః పరస్పరం" అన్నట్లు ప్రకృతిసంబంధము మూలముగ మనస్సునకు వికారము గలుగకుండునట్లు ఒక్కరికొక్కరు సద్విషయంబులను బోధించుటకున్ను యోగ్యులు.

—* సదానుభవయోగ్యుల లక్షణము. వారి ననువర్తించు విధము. *—

సదానుభవయోగ్యులనఁగా—అనుష్ఠానప్రధానులు. వారెవ్వరంటివేని, త్యాజ్యభూమియగు ఈ లీలావిభూతియెడల విర

క్తికలిగి, భగవదనుభవము లభింపనందున పరమార్తులై బాలులవలెను, పిచ్చివాండ్రవలెను, పిశాచముపట్టిన వారివలెనున్న తమ శరీరమును మరచి ఉన్నచోటనుండక, సంసారులవైపునఁ జూడక, "ఇవ్వైయమెన్నువులకియర్కై నోడువులకంకాట్టేలే" (ఇవియును లోకము లోనుండువారికే క్రూరమైనట్టి యీలోకమును జూపింపకుము) అన్నట్లు వీరిలోఁగూడ కలిసిమెలసి యీలోకమునం దుండుటయనునది, "వరంహుతవహజ్వాలా పంజరాంతర్వ్యవస్థితిః" (ఈలోకమునం దుండుటకంటెను అగ్నిజ్వాలల పంజరములో వసించుట మేలు) అన్నట్లు యెంతమాత్రము సహింపరానిదై "కంగులుంపగలుంకండు యిలరియాళ్ కణ్ణనీర్ కైగళాలిరైక్కుమ్— పట్కాలలిరైయుంమణివణ్ణా వెన్నుమ్ అల్లువన్ తొళువనాడిక్కాణ్బన్ అయర్క్కుం శుత్తుం పత్తినోక్కి వెవ్వుయిర్ క్కొళ్లుమ్ మెయ్ శోరుంపులోకర్ శిరిక్కనిన్ఱాడి" అనఁగా రేయుంబగళ్లు నిద్రాహారములులేక కన్నీరుకార్చుచు సిగ్గువిడిచి తిరునామంబుల ననుసంధించుకొనుచు, మ్రేద్పుచు, దండము సమర్పించుచు, శ్రమపడుచు, పాడుచు,మూర్ఛిల్లుచు, దీర్ఘముగ ఊపిరి విడుచుచు, పిచ్చివాడని లోకులు తలంచునట్లు సంచరించుచు, సుఖ,దుఃఖ, మానావమాన నిందాస్తుతి శత్రుమిత్ర లోష్టకాంచనముల నొక్కవిధమునఁ జూచువారై, జగత్తంతయును భగవదాత్మకమని భావించుకొని, ఒక్కవస్తువునైనను ప్రతికూలమైనట్టిదానినిగాఁ దలంపక, "సకృత్త్వదాలోకవిలోకనాశయా తృణీకృతానుత్తమభుక్తిముక్తిభిః మహాత్మభిర్మామవలోక్యతాం నయ క్షణేపితే యద్విరహోఽసుదుస్సహః" అనఁగా సర్వేశ్వరుని సాక్షాత్కరింపవల

యనునెడి దోషమువలన, ఉత్తమములుకాని భుక్తిముక్తులను తృణీకరించి, అందువలన సర్వేశ్వరుండు తమను క్షణకాలమైనను విడనాడి యుండజాలనంత వానికి ప్రియులయినట్టి మహాత్ములు.

ఇట్టి వారలగు అధికారులే ఆచార్యులుగా ఈచేతనునిచే వరింపఁదగినట్టివారనియు, తీర్థప్రసాదస్వీకారంబులకు యోగ్యులనియు, ఈ చేతనులను కడతేర్చుటకు సమర్థులనియును నమ్మవలసినది.

— * ఈ ముగ్గురికిని మోక్షప్రాప్తివిషయమునఁగల తారతమ్యము. * —

ఈపైని పేర్కొనిన ముగ్గురిలో మొదట పేర్కొనఁబడినవారు (సత్కారయోగ్యులు) జన్మాంతరముననే తప్ప ఈ జన్మమున కడతేరఁజాలరు. వారియెడల అపచారపడినవారిని సహింపఁజేయుటకు సమర్థులుగానుండుటయే వారికిఁగల యధికారము.

రెండవ యధికారి సహవాసయోగ్యుండై జ్ఞానప్రదానమువలన నితరులకు సహాయమొనర్చుచు తనయొక్క యాచార్యానుగ్రహమువలన తాను కడతేర సమర్థుండై యుజ్జీవింపఁగలఁడు. ఇదియే యితనికిఁగల విశేషము.

మూఁడవయధికారియన్ననో, సర్వేశ్వరునికి పిరాట్టివలెనే మిక్కిలి ప్రియుండై సర్వేశ్వరుని భ్రుకుటీభటునివలెనే వశపఱచుకొని „ నీ మేలేమచేసే ముపిరప్పుసున్మై తిరిదుపెత్తు నమ్ముగ్గై నాఙ్గువాయ్క్కిన్నవా" (క్రిందను పైనను ఏడేడుపురుషాంతరములవారకును మనాతోఁ జేరినవారు శ్రియఃపతికి భక్తులైరి. ఇట్టియతిశయమును పొందినమనయొక్క శ్రీవైష్ణవసంపత్తువృద్ధి,

పొందినది) అనియు, "యమన్ కోల్ మేలెత్తు పిఱప్పాసు వెడియా వెన్నరకత్తెన్నుమ్ శేర్ తల్ మారినరే" (నాదాయులు క్రింద పైని యేకు పురుషాంతరములవారును క్రూరమైనట్టి నరకమును పొందరు) అనియును చెప్పియున్నట్లు, తమయొక్క సంబంధముగలవారి నిన్ని ఉజ్జీవింపఁజేయుటకు సమర్థుండగును ఆచార్యుని యాశ్రయించుటయును, తీర్థ ప్రసాదంబులను స్వీకరించుటయును వాటి సంబంధమువలన తనయొక్క యవిద్యా కర్మ వాసనారుచులు నశించి తాను ఉజ్జీవింపఁబడియు నని తలంపువలనను కదా!. అహంకారమును, శబ్దాదివిషయంబులనున్ను ప్రేమించి తామే నశించిపోవునట్టివారును తాటిచెట్టునీడవలెనే తాము తాము పరాధీనులై యుజ్జీవించిపోవునట్టివారున్ను ఉతపని గట్టెక్కించి యుజ్జీవింపఁజేయజాలరుకదా। కావుననే "భిన్ననావాశ్రయస్త్వబ్ధో యథాపారం నగచ్ఛతి" అనఁగా అనధికారియగు ఆచార్యునితోఁ గల సంబంధము వోటిపడవమీద ప్రయాణము చేయుటవలెనే వినాశహేతువగునని చెప్పియున్నది

—* అనధికారుల తీర్థప్రసాదాంగీకారమువలనఁ గలుగునట్టి దోషములు *—

అభిమానదూషితులయినట్టివారి తీర్థప్రసాదాదుల నంగీకరించుట జ్ఞానమాంద్యహేతువు. ఉపాయాంతరపరుల తీర్థప్రసాదాదుల నంగీకరించుట జ్ఞానమాంద్యహేతువు. ప్రయోజనాంతరపరుల తీర్థప్రసాదాదుల నంగీకరించుట జ్ఞానమాంద్యహేతువు. ఇట్లు చెప్పియున్నందున, ప్రణవమునందుఁ జెప్పియున్నట్టి భాగవతశేషత్వ పర్యంతమగు భగవచ్ఛేషత్వము విషయమగు జ్ఞానములేక, అహంకారపరవశులయినట్టి వారియొ

క్కయు, మధ్యమపదమందుఁ జెప్పియున్నట్టి సిద్ధోపాయాధ్య
వసాయములేనట్టి యుపాయాంతరపరులయొక్కయును, చర
మపదమునఁ జెప్పఁబడినట్టి యనన్యభోగ్యత్వ స్వరూపమును
గుఱించిన జ్ఞానము లేనివారై, శబ్దాదివిషయప్రవణులై, పుత్రదా
రాద్యాసక్తులై సంసారబద్ధులగు ప్రయోజనాంతర పరులయొ
క్కయును, తీర్థప్రసాదములను స్వీకరించుటయు, ఆదిశబ్దము
వలన వారితో సహవాసముఁ జేయుటయును, జ్ఞానమాంద్యము
ను గలుగఁజేయునవి యగుటంజేసి, యవి త్యాజ్యములని ప్రమే
యరత్నమను గ్రంథమునఁ జెప్పియుండుటంజేసి, మంత్రార్థ
జ్ఞానానుష్ఠానహీనులై అహంకారార్థ కామపరవశులయినవా
రితో సహవాసమున్ను సహానుభవమున్ను దూరముగ పరిహ
రింప వలసినవి.

—* సత్కారయోగ్యుల తీర్థప్రసాదముల నంగీకరింపనందువ
అపచారము గాదనట *—

అయితే సత్కారయోగ్యుల తీర్థప్రసాదంబులఁ నంగీక
రింపక, పరిహరించినట్లయిన, తాను అధికారియను అహం
కారమున్ను, అట్లు పరిహరించుటవలన వారి మనస్సుకు కష్ట
ము కలిగెనందున దోషమున్ను సంభవింపవా యంటివేని, చె
ప్పెదను. వారివద్ద దోషములున్ను తనవద్ద గుణములున్ను ఉ
న్నవని తలంచుకొనినట్లయిన గదా! దోషము వచ్చును. అట్లు
తలంపక, "వారేమిచేయుదురు అవిద్యాప్రభావంబిది" అను
కొని తనకున్నంతవఱకు సత్కరించి, ఆదోషమును వారిపై
యారోపించి వారిని నిందింపక దండము సమర్పించుచు విన
యముతో నడుచుకొనినట్లయిన, ఒక్కదోషమున్ను రాఁబో

లను. మరియు తనను సంసారులకంటెను హీనునిగాఁ దలం చుకొని, తనకుఁగల గుణంబులకు హేతువు "అతువుమవనతిన్నరుళే" అన్నట్లు. సర్వేశ్వరుని నిర్హేతుక కటాక్షంబని యనుకొనినట్లయిన, అహంకారమున్ను రాఁజాలదు. వారి మనస్సునకు కష్టము గలుగుననుకొని వారియిష్టప్రకారమునడచుకొనెనేని, వారొక నిషిద్ధానుష్ఠానము నాచరింపుమని నియమించినట్లయిన దానినిన్ని చేయవలసి వచ్చును. కావున వారు మనస్సు చిన్నబుచ్చుకొందు రని దానినిన్ని చేయకూడదు కదా! కావున తనవలన వారికొక చెడుపు రాకుండ, నడచుకొనుటనే వారికి హితంపు చేయవలసినది.

— * సహవాసయోగ్యుల తీర్థప్రసాదమువలన గుణదోషములు లేవనుట * —

సహవాసయోగ్యుల తీర్థప్రసాదములను స్వీకరించినందున గుణమున్ను లేదు! దోషమున్ను లేదు.

— * సదానుభవయోగ్యుల, తీర్థప్రసాదస్వీకారము ఉద్ధారకమనుట. * —

తనని పేర్కొనిన సదానుభవయోగ్యుల తీర్థప్రసాదములను స్వీకరించుటయే యాతని కుద్ధారకము. ఇందులను గురించి వర్ణాశ్రమనియమము గాని, అందులకనుగుణములగు నడవడిక లుండవలయుననెడి నియమముకాని లేదు. అధికారి నియమమే కావలసినది. ఈయర్థమును "పయిలుమ్ తిరువుడయారెవరేలుమ్" అనియు, "వానుళారఱియలాగా వానవా వెఱ పరాగిల్ పోనకమ్ శెయ్త శేడమ్ తరువరేల్ ప్పునిదమన్రే" అనియు నీతావుల "యెటువంటి నీచవృత్తిగల వారయినను, భగవదనుభవ సంపత్తికలవారై, ఉపాయోపేయాధికారులయినట్లయిన, వారు మనకు స్వాములనియు, తీర్థప్రసాదంబుల

నంగీకరించుటకు యోగ్యులనియు, శ్రీనమ్మాళ్వారులు సాయించి యున్నారు కదా!

—* భాగవతులు మానావమానములవిషయములగు ఆక్షేపములకు సమాధానములు జెప్పుట *—

అయితే స్వామీ! కేవల నామరూపములను ధరించి యుండునట్టి వారి విషయమునను్న అవమానముఁ జేయక అనువర్తింపవలసినదియని దేవరవా రానతిచ్చియుంటిరి. అయితే "సమరకళిర్ తలనరాయు శాతి యందర్గళేలుమ్" అనఁగా భాగవతాగ్రగణ్యులై బ్రాహ్మణోత్తములైనను, భాగవతాపచారపరులైనచో, వారు ఛండాలులు" అనియును శ్రీతొండరడిప్పొడియాళ్వారును, నామరూపములుగల వారైనను భాగవతాపచారమునొనర్చినచో త్రిశంకువువలెనే కర్మఛండాలులగుదురు" అని యును శ్రీపిళ్ళైలోకాచార్యులవారును, "పూర్వాచార్యులు సాయించినట్టి యర్థములకు పూర్వాపరవిరోధములు రాకుండునట్లు విచారించి హితోపదేశముఁ జేయక, తమ మనస్సుకుఁ దోచినట్లు ఉపదేశించునట్టివారు మూర్ఖులు" అనుటచే విపరీతార్థములను బోధించునట్టి యాచార్యులనన్నా "నాస్తికేనం చే మున్నవరుం పిన్నవరుం మార్కడేననవిట్టు" అనుతావున నామరూపములఁ జూచి వారు చెప్పునదంతయును నిజమనుకొని పూర్వులాచరించినట్టి యాచారము నెఱుంగనివారు చెప్పునట్టి మాటలను విని విశ్వసింపక, వారి స్వరూపస్వభావంబులను బాగుగాఁ బరిశీలించి, అజ్ఞులగు కేవలనాస్తికులను, జ్ఞానవంతులయినను అనుష్ఠానములేనట్టి యాస్తికనాస్తికులను మూర్ఖులనుగాని పరిత్యజించి, ఆస్తికులనే యాశ్రయింపవలసినదియని

యిట్లు శ్రీమణవాళ మహామునులును భాగవతనామరూపంబులు కలవారినిన్ని అవమానింపవలసినదియని తెలిపియుండుట యెట్లంటివేని, చెప్పెదను విపరీతార్థములను బోధించునట్టి కూచార్యులనున్ను, నిషిద్ధానుష్ఠానపరులై తిరుగుచుండు భాగవతులనున్ను అవమానింప వలసినదనిచెప్పక, బహుమానింప వలసినదని చెప్పినట్లయిన, వారుబోధించునట్టి యర్థములును, వారి యనుష్ఠానములున్ను ఉపాదేయంబులని తలంచి,అజ్ఞులు వాటిని యాచరించిరేని, వినాశము సంభవించుననుకొని, చేతనుల హితమునకై, యట్టివారు సహవాసాదులకుఁ దగినట్టివారుకారని చెప్పినట్లు గ్రహించునది. ఇట్లు గ్రహింపక, నిషిద్ధానుష్ఠానపరులు అవమానార్హు లనుకొనినట్లయిన, "అనాచారాన్ దురాచారాన్" అనియు "మద్భక్తం శ్వపచంవాపి" అని యారంభించి "నక్షమామి కదాచన" అని యిట్లు సర్వేశ్వరుండు చెప్పినట్టి వచనంబులతో విరోధించును. రాజకుమారుని రాజు శిక్షింపవలయునే తప్ప, ఇతరు లవమానింపకూడదు కదా ! వాస్తవము ఇట్లున్నను, పూర్వాచార్యులు హితోపదేశముఁ జేయునట్టి తమ తమ గ్రంథములయందు లోకహితముకు గాను, అందఱును అట్లు ప్రవర్తింపకుండుటకై, దుష్ప్రవర్తన గలవారినిగుఱించి ఇట్లు చెప్పియున్నారు. కావున నిది చేతను లుజ్జీవించుటకు హేతువైనదై వాని మనస్సును కష్టపెట్టదు సరియేకదా మీదు మిక్కిలి సంతోషమును గలుగఁ జేయును. అయితే వారు సాయించినారని మనమున్ను అట్లే చెప్పినట్లయిన, అనేకులు మాయాబలమువలన బద్ధసంసారు

లై, అర్థకామపరవశులై, దుర్విషయప్రవణులై, విపరీతాచారము గలవారైయున్నందున, అపచారమువచ్చును. కేవలసంసారులకు వారియందుదోషము కానవచ్చినను, వారిని నిందింపకూడదు. అయితే యది తనదోషమేయని తలంపవలయునని చెప్పియుండఁగా, సదాచార్యసంబంధమును, నామరూపములును, ఆళ్వారులప్రబంధజ్ఞానమున్ను ఉన్నట్టివారియందు దోషంబులున్నను, మానుషులని తలంచి వారిని యవమానింపకూడదు. కావుననే "విణ్ణుళార్ పెరుమాఱ్కడిమై శ్చెయ్ వారైయుమ్ శెరుమైంపులనివై మన్నుళ్ళెన్న పెరియాలెన్ శెయ్యా" అనియు "ఇన్నము తెనత్తిల్ యోగైవర్ యావరైయుం మయక్కనీవైత్తియున్నమాయం" అనియు, "తూయక్కరుమణియిల్ నఞ్జానత్తై శమన్ శైత్తు యక్కుమయక్కుకైమాన్నైగళ్" అనియును సాధించినట్లు అఖిలజ్ఞానులను నిత్యసూరులనున్న మోహింపజేయునట్టి మాయయొక్క ప్రభావమని తలఁచి, వినగోరినట్లయిన, హితముఁ జెప్పనది. లేనట్లయిన "అయ్యో!" అనుకొని, దుఃఖపడి విడిచిపెట్టి స్వశక్త్యనుసారము సత్కరించి వినయముతో నొక దండము సమర్పించి, వారితో సహవాసము గాని వారి తిరస్కారమును గాని చేయరాదు. స్వైచ్ఛ్యమును తెపులునట్టి సంభాషణములవలన వారిని సంతోషింపఁజేసి దూరముగా నుండవలసినది.

* గృహస్థాధికారి లౌకికసంగ్రహార్థము కర్మంబుల నాచరింపవలయునని *

స్వామీ! ఉపాయాంతరముల నన్నింటిని వాసనతో గూడ, పాతకంబులను విడనాడినట్లు, వాటివాటి యాంగోపాంగములతోటి సంగతిము నిశ్శేషముగ విడనాడవలసినది యని

చెప్పియుండఁగా, లోకహితమునకై కొన్నింటి నాచరింప వలయునని చెప్పినారే! అంటివేని, చెప్పెదను. పరమాత్మునందే పరిపూర్ణముగ ప్రపత్త్యధికారియై తిరుక్కణ్ణమంగై యాండానువలెనే స్వవ్యాపారంబుల నన్నింటిని బొత్తుగ విడనాడిన నట్లయిన, అట్టివాని విషయమున లోకాపవాదమున్ను రాదు శాస్త్రవిరోధమున్ను రాదు భగవన్నిగ్రహమున్ను కలుగదు.

అయితే యాతండు దృష్టమైన దేహమును సహించి యుండి, స్త్రీలను, అన్నపానాదులను ప్రేమించియుండునట్లుగు టం జేసి, లోకాపవాదము మొదలుగాఁగలమూఁడు అనర్థము లున్ను సంభవింప గలవు.

అయితే వేదోక్తదానిని సహింపనిదియగు సిద్ధోపాయము ఫలము నిచ్చుటలో నివి ప్రతిబంధకములు కావా? అని యడిగితివేని, చెప్పెదను. సిద్ధోపాయము ఉపాయదశయందు వేదోక్తదానితో సంబంధమును సహింపనిదై, ఉపేయదశయందు వేదోక్తదానితో సంబంధమును సహించునట్టిదా! ప్రాపకదశయందు ప్రాపకాంతరమును పరిత్యజించునట్లు, ప్రాప్యదశయందును ప్రాప్యాంతరమును పరిత్యజింపవలసియుండ, శ్రీ మన్నాథమునులు, శ్రీ యామునాచార్యులవారు, శ్రీ రామానుజాచార్యులవారు, కూరత్తాళ్వారులు భట్టరు మొదలయినవారివలెనే ప్రాప్యాంతరైకదేశములగు దారాపుత్రాదిసంబంధములను, మీరు పరిత్యజించియుండలేదే! శక్కైన ప్రాతికూల్యంబులనన్నింటిని నిశ్శేషముగ విడనాడిన వారలగు పూర్వాచార్యులందఱును ఉచితకర్మంబు లన్నింటివిషయమునను మోక్షోపాయమనెడితలంపును బొత్తుగ వదలి, ఇవియును అవశ్యముగ ఆ

చరింపవలసినదియనుకొన్న, "కుర్యాద్విద్వాం స్తథాసక్తః చికీర్షుర్లోక సంగ్రహం" అన్నట్లు భగవంతుని కిష్టమైనందున, విరుద్ధంబులని నిశ్శేషముగ విడిచినట్లయిన, పిరికిజూచి అజ్ఞులును కొందఱు వాటిని పరిత్యజించియు, మఱికొందఱు పరిహసించియును నశించుదురని పరులహితమునకై లోకసంగ్రహార్థము తగినట్లు ఆచరించినారు కదా! తమ కవి హితంబులనియు, రక్షకములనియు నిట్టితలంపులేక, లోకహితముకై యాచరించినట్లయిన, "సర్వపాపేభ్యో మోక్షయిష్యామి" అన్నట్లు సర్వేశ్వరుడు విడిపింపఁబోవునట్టి పాపంబులలో చేరి పోవును గాన, అవి యాతనికి ప్రతికూలంబులు కాఁజాలవు. ఈ యర్థమును "నోఱ్ఱన్ నోఱ్ఱ్ప్పతే" అను తిరువాయ్మొళియందు "తేరువార్ తైర్ వేదవేద్య నియరాచ్చిరీవరమంగలనగర్" అను తావున శ్రీనమ్మాళ్వారు సాయించియున్నారు. ఈతావున "తేరువార్ తైర్" అనఁగా నిర్మలమైన జ్ఞానముకలవారు. అనఁగా అనుష్ఠాన అననుష్ఠానంబులగు విహితనిషిద్ధంబులను సమముగా వికల్పింపఁదగినట్టి తెలివితేటలు కలవారు. అనఁగా అనుష్ఠానముసాధనముకానిదై నిషిద్ధాచరణముమనకు రక్షకముకాదని తలంచియుండునట్లు, విహితాచరణమున్ను మనకు రక్షకముకాదని తెలిసికొనియుండువారనుట.

లోకసంగ్రహార్థ మనుష్ఠించినకర్మలు చిత్తశుద్ధియందుపయోగపడుట.

అయితే వాటినేల యనుష్ఠింపవలయునంటివేని, చెప్పెదను. అనుష్ఠింపవలయునన నెడి యపేక్షలేనట్టి యధికారులును లోకసంగ్రహార్థము అనుష్ఠింపవలసినదియనెడి భగవదాజ్ఞ నను

వర్తించుచున్నారు. అయితే విహితానుష్ఠానము రజస్తమోగుణంబులను వృద్ధిపఱుచునట్లు, ఈ విహితానుష్ఠానమున్ను సత్త్వగుణమును వృద్ధిపొందింపఁగలదు. "తాను చేసినదయినందున, ఒకదానినిన్ని చేయక యుండఁజాలదు కదా! "సత్త్వాత్సంజాయతే జ్ఞానం" అన్నట్లు సత్త్వగుణము జ్ఞానముఁ గలుగఁజేయుచుగాన, విహితకర్మము లనుష్ఠింపవలసినవని శ్రీ నంబిళ్ళగారు సాయించినారని వడక్కు త్తిరువీధిపిళ్ళైగారు ఈడుముప్పద్దారాయిరప్పడి వ్యాఖ్యానమున సాయించియున్నారు కదా!

— * ఫలాపేక్షలేక, యనుష్ఠింపఁబడినట్టి కర్మములు భగవంతునకత్యంత యిష్టంబులనుట. * —

"చికీర్షుర్లోకసంగ్రహం" అను తావున చెప్పఁబడినట్టి యీశ్వరాజ్ఞయనునది ఫలాపేక్ష యెంతమాత్రములేని యనన్యప్రయోజనుండయినట్టి యుపాయాంతరనిష్ఠునికిగాను చెప్పఁబడినదే కాని, వేఱొక్కసాధనము నెంతమాత్ర మవలంబింపనట్టి సిద్ధోపాయనిష్ఠుఁ డనుష్ఠించినచో, భగవంతుని కిష్టముగదా? యంటివేని, చెప్పెదను ఈయర్థమును ఈ తిరువాయ్మొళియందు "సెంతొళిలవర్ వేదవేళ్వి" అను తావున శ్రీనమ్మాళ్వారులు సాయించియున్నారు. "సెంతొళిలవర్" అనఁగా "నాకదియ్యు నికిని యున్నాను" అని చెప్పినవారు. అనఁగా—తాము చేయునట్టి కర్మమునకు వేఱొక్క ఫలము నపేక్షింపక, సర్వేశ్వరుని సంతోషింపఁజేయుటనే ఫలమునుగాఁ దలంచి, కైంకర్యబుద్ధితో నొనర్చునట్టి వారనుట. వానికి రక్షణమెట్టిదో, వీరికి కైంకర్యమున్ను అట్టిది. అనఁగా వారుచేయునట్టి జగద్రక్షణము స్వలాభమునకై కాకుండ, రక్షకత్వస్వరూ

పము కనుగుణమైనట్లు, ఈచేతనుండు భగవదాజ్ఞా ప్రకారము అనుష్ఠించునట్టి వైదికకర్మంబులు శేషత్వస్వరూపము కనుగుణాంగంబులై స్వలాభమునకు కానివిన్నైయుండకలవు. ఇట్లు అర్థము చేసికొనకపోయినచో, వ్యర్థమగును. కావున, "శెంతొళిలవర్=మంచివ్యాపారముగలవారు" అనఁగా అనన్యప్రయోజనులనికాని, అజ్ఞానముగల వృత్తివిశేషములు కలవారనికాని యర్థము. ఇట్టివారి వేదాధ్యయనరూపములగు వేదఘోషంబులును, వైదికక్రియా కోలాహలంబులును ఎడతెగకుండ జరుగుగాక! వీటియందు ప్రాప్యవిరోధిగాని, ప్రాపకవిరోధిగాని, నందున పిరాట్టులతో నాలింగనమువలె నివి సర్వేశ్వరుని కెక్కు-వయిష్టము లయినవిగా నుండును. ప్రాప్యవిరోధి యనఁగా — ఐహిక పారలౌకిక ఐశ్వర్యములను ఫలములనుగాఁగాని, అట్టిఫలముకు సాధనములనుగాఁదలంచి యనుష్ఠించుట. ప్రాపకవిరోధి యనఁగా—భగవత్ప్రాప్తికి ఇవి సాధనంబులనెడి తలంపుతో ననుష్ఠించుట. ఈ రెండు విధములయినట్టి తలంపులున్నులేకుండ వానిని సంతోషింపఁ జేయుటకైయే యొనర్పఁబడినవైనందున "అకలకిల్లేన్ ఇఱైయుమ్" (క్షణకాలమైనను నిన్నువిడిచియుండఁజాలను) అని సాయించినట్లు, పిరాట్టుల యాలింగనమువలెనే వానికి భోగ్యముగా నుండుననుట.

వీటిని దృప్తాధికారి ఉపాయంబులనెడి తలంపుతోననుష్ఠింప కూడదనియు, లోకహితముకై యనుష్ఠింప వలయుననియును శ్రీశాసనముగ గ్రంధములయందుఁ జెప్పియున్నారుకదా! నిశ్శేషముగ త్యజింపవలసినదియని "వేఱుముతల్మాయ్త్తు" అనుతావునఁ జెప్పియున్నట్టి అహంకార, మమకార

కామ, క్రోధ, లోభ, మోహాదులను విడువకుండ తిరుగుచున్నామనుకొని భయపడనివారు అధికారిభేదమునుబట్టి యభిప్రాయభేదమువలన ఉచితంబులయినట్టి కృత్యంబులకు భయపడవలయునా?

— *ఆర్తాధికారులు సర్వధర్మపరిత్యాగము జేయవచ్చుననుట. * —

"కాలాగ్నిమ్ నెంజత్తేయుమ్" అన్నట్లు భగవత్పారవశ్యమువలన ఇంద్రియములు శిథిలములయినవారై ఒక్కదానినిన్ని క్రమముగ ననుష్ఠింపజాలనివారై "ఎన్నానే సెయ్ కేనే" (నేను ఏమి చేయగలను) అనుచు పరవశులయినట్టి యధికారులుమాత్రము సర్వకర్మములనుత్యజింపవలయుననియే సిద్ధాంతము. దృష్టాంతమును, మందుండునట్టిన యధికారిఅగ్నినివలె నన్నింటిని విడనాడినట్లయిన, అనర్థము సంభవించుననుట పూర్వాచార్యులందఱియొక్కయును అభిప్రాయము. ఈ విషయము రహస్యగ్రంథములయందన్నింటియందును చెప్పఁబడినది. అధికారులకుభయులకును వారి వారి యధికారానుగుణముగ ప్రారబ్ధకర్మానుభవమున భేదమున్నట్లు, అనుష్ఠానమునందును భేదము కలదు. అదియెట్లనిన, " ఆర్తస్యసద్యఃస్తాత్ ఏతద్దేహవిమోచనాత్ " అనుతావున, ఆర్తునికి అన్ని కర్మంబులును వెంటనే విడిచిపోయి, ఈదేహావసానముననే మోక్షము కలుగుననియు, "దృప్తానామపిజంతూనాం దేహాంతరనివారిణీ" అనుతావున దృప్తునికి అభ్యుపగప్రారబ్ధకర్మము ననుభవించిన పిమ్మట దేహాంతరమున ఫలముగలుగుననియును చెప్పియున్నది కదా! అట్లు అధికారానుగుణముగ అనుష్ఠానభేదమున్ను కలదని యంగీకరింప వలయును.

—* శ్రీపాదతీర్థము సంగీకరించునట్టి విధము. *—

శ్రీపాదతీర్థముల సంగీకరించునట్టి క్రమం బెట్టి యంటే వేని, తెలిపెదను. ముందు చేర్చుకొనునట్టి యధికారులను అనుసరించి, వారు ప్రత్యేక సంధానమువలన అయినా అనువర్తనములు గలిపినను సేవించుడను అపహరించుడను కాను" అనుచు తప్పించుకొనినను, వారిని అనేక పర్యాయములు ప్రార్థించి, వారిని సదాచార్య దివ్యవిగ్రహమునుగా దలంచి, తాను వారి శ్రీపాదంబు లంగీకరింప, వారు దానిని తమ శ్రీహస్తములతో నీయఁగా "ధన్యుండను కృతార్థుండను" అనుచు స్వీకరింపవలయును.

—* శ్రీపాదతీర్థము ప్రసాదించు క్రమము. *—

శ్రీపాదతీర్థమును ప్రసాదించునట్టి క్రమమెట్టిదంటే వేని తెలిపెదను. విలక్షణుండగు తాను పరమ విలక్షణులగువారి స్వీకరించుటయే తన కృత్యముగాఁ దలంచి, యితరులకు తాన సంకటయమునకు తన చవ్యమునకుఁ దగినట్టిది కాదనియును తలంచి, శ్రీవైష్ణవు లపేక్షించినను, తన బంధువు లపేక్షించినను, నామధారులగువా రపేక్షించినను, తిరు సమాచార్యుల శ్రీపాదతీర్థమునే వారి కొసంగవలయును. ఇంతియేకాని, అడిగినారే యింతే చాలుననుకొని, తాను అధికారియనెడి యహంకారమువలన అడిగినవ్యక్తి వెంటనే పాదములను జూపుటయు, తనపాదములను తానిష్టముగ కడిగియిచ్చుటయును స్వరూపవిరుద్ధములు. అట్టి తీర్థమును స్వీకరించుటచే జ్ఞానమాంద్యము కలుగును. తన తీర్థము నెవ్వరైనను అపేక్షించినచో, స్వాచార్యులవలె తాను తప్పించుకొనుచున్నను, పలుమారు అపేక్షించుచున్నట్టివారైన, అహంకారశూన్యుండై యను

వర్తించినట్లైనయును, స్వాచార్యుని దివ్యమంగళ విగ్రహమును ధ్యానించుకొనుచు, గురుపరంపరానుసంధాన పూర్వకముగ ద్వయమునను సంధించుకొనుచు, వినయముతో ప్రసాదించుట స్వరూపానుగుణమైనది. తక్కినవారికి స్వాచార్యతీర్థము నొసంగుటయే యుచితము

—* శ్రీపాదతీర్థమును పాలించుట యోగ్యులు. *—

ఈ తీర్థమును జాత్యభిమానములేనివారై విలక్షణవంశము నజన్మించినట్టి శ్రీవైష్ణవుల సన్నిధిలో నంగీకరించుటయే యుచితము "తస్మై దేయం తతో గ్రాహ్యం" అనియు, "ఫలవరేల్ పునితమన్నే" అనియును చెప్పియున్నట్లు. అట్టివారి సన్నిధిలో స్వీకరించినట్టి తీర్థమే గ్రాహ్యమును, పవిత్రమును, ఈతని జాత్యాద్యపకర్షతను పోగొట్టినదియునునై యుజ్జీవింపజేయగలదు. తక్కినవారి శ్రీపాదతీర్థము జాత్యుచితంబులగు కర్మముల వలెనే సామాన్యమైనదిగా నుండును.

*తక్కువజాతివారైనను, జ్ఞానాధికులయినట్లయిన, ఆదరణయోగ్యులగుట. *

అయితే గొప్పకులమునఁ బుట్టినవారు జ్ఞానాధికులయి నప్పటికిన్ని, భ్రమహేతువున్ను, భ్రంశసంభావనయున్ను ఉండుటంజేసి, తక్కువజాతి వైష్ణవులనియు, "శ్వపచోపి మహీపాల విష్ణుభక్తో ద్విజాధికః" అనియు "భక్తిరష్టవిధా హ్యేషా యస్మిన్ మ్లేచ్ఛేపి వర్తతే స విప్రేంద్రో మునిః శ్రీమాన్ స యతిస్స చ పండితః" అనియు నీతావుల చండాలురైనను, భగవద్భక్తులయినట్లయిన, బ్రాహ్మణులకంటెను ఎక్కువవారనియు, శ్రీమంతులనియు, యతులనియు, పండితులనియును చెప్పి, వర్ణాశ్రమాచారంబుల నాచరించుచు, అహంకార రహితములగు జన్మవృత్తం

బులు గలవారై భగవద్భక్తులయిన విలక్షణులే పూజ్యులనియు, ఉపదేశాదులనున్ను శ్రీపాద తీర్థాదులనున్ను, కోరినట్లయిన, వారికే ఇయ్యవలసినదనియు, కృపతో వారే ప్రసాదించి నట్లయిన స్వీకరింపవలయుననియు, నీ భగవంతుని యభిప్రాయంబని వ్యాసాదిమహర్షులును "పయిలుం తిరువుడైయార్ మె వరేలు మవర్ కండీర్" అనియు, "తలవరేల్ పునిదం" అనియు సిద్ధాంతుల ఆళ్వారులును అట్టివారి తీర్థప్రసాదంబులే పవిత్రంబులని చెప్పియున్నారు కదా!

తక్కువజాతివారు ఉద్దేశ్యులయినట్లయిన, వారి నడవడికలున్ను ఉద్దేశ్యంబులు కావా? అట్లయిన, శాస్త్రవిరోధమును, స్వరూపవిరోధమును, ఉపాయోపేయాధికార భ్రంశమున్ను ప్రసక్తించునే? దీని యభిప్రాయము దెలుపుడనియడిగిరి. అంతట అప్పగారిట్లు సెలవిచ్చిరి:—అనువర్తింపవలసినవారు నాను చెప్పబడినట్టి యధికారులు. "భక్తిరష్టవిధా హ్యేషా యస్మిన్ మ్లేచ్ఛేపి వర్తతే" అనియు, పయిలుమ్ తిరువుడయారె వరేలుమ్" అనియు సిద్ధాంతులు, తక్కువకులమునందు జన్మించిన వారయినను, "మద్భక్తజనవాత్సల్యం" అని యారంభించి చెప్పబడినట్టి యెనిమిదివిధములగు భక్తులను, భగవదనుభవ సంపత్తిని లభించియున్నట్టివారగు తిరుప్పాణాళ్వారులు, మారనేర్ నంబి, తిరుక్కచ్చినంబి, విళాంజోలైప్పిళ్ళై మొదలగు వారు నడచుకొనునట్లు, లోకయాత్రయున్ను సంసారసంబంధంమున్ను బంధుసంగమమున్ను పరిత్యజించి, స్వరూప విరుద్ధంబులను, సత్త్వగుణ వినాశకములును, రజస్తమోగుణోత్పాదులకములునగు నిషిద్ధాచారములను బొత్తిగ వదలి, ఇంతకుముం

డు పేర్కొనినవారివలెనే వేషమురచి భక్తిపారవశ్యమువలన సంచరించునట్టి యధికారులు "ఏకాంతీవ్యపదేష్టవ్యో నైవ గ్రామకులాదిభిః విష్ణునావ్యపదేష్టవ్యః తస్యసర్వం సఏవహి" అన్నట్లు గ్రామకులాదులనుబట్టి వ్యవహరింపబడక, వర్ణాశ్రమంబుల నన్నింటిని అతిక్రమించినవారై పరమవిలక్షణులై తిరుగుచుందురే కాని, తమకుగా నొక నికృష్టవర్ణమునున్న తదనుగుణమగు నిషిద్ధవ్యాపారమునున్న పెట్టుకొని తిరుగుచుందురా? అట్లు తిరుగుచుండువా రయినట్లయిన, వారు ఉద్దేశ్యు లగుదురా? దాస్యానుగుణముగ అహంకారరహితముగు జన్మమును, దాస్యకృత్యంబులగు నిరహంకార కృత్యంబులనున్న కలిగియుండువారగు పరమవిలక్షణులు గదా ఉద్దేశ్యులని చెప్పియున్నది? ఇట్టి యధికారు లెచ్చటనైన నొక్క రున్నట్లయిన, ఉద్దేశ్యులని చెప్పుదురే కాని, అహంకారార్థకామపరవశులగు మూర్ఖులందఱును, ఖ్యాతిగాను, స్వలాభమునకుగాను, గౌరవమునకుగాను, అనువర్తనమునకుగాను తలగొరిగించుకొని, వైష్ణవుల కుండవలసిన నామరూపములను ధరించుకొని, మామూలు ప్రకారము నిషిద్ధానుష్ఠానపరులై, ఒడ్డసంసారులై తిరుగుచు, అహంకారరహితులైయుండక, మేమే కదా విలక్షణులైన వైష్ణవులమని యహంకారపడి ప్రవర్తించుచు, సామాన్యవిశేషశాస్త్రములను వెంటినిన్ని యతిక్రమించి ప్రవర్తించునట్టి ఉభయభ్రష్టులయినవారిని ఆశ్రయింపవలసినదని యెవ్వరైన చెప్పినారా! వంచనకుగానైనను నామరూపములను ధరించియుందురు గాన, అందుల కనుగుణముగ సత్కరించి వారిని నిందింపక, సత్వగుణసంపన్నులై, పరమవిలక్షణులై, నైచ్యా

నుసంధానపరులై, అహంకారరహితులై, పరమాస్తికులై ((యః పశ్యతి శుభాచారం వైష్ణవం వీతకల్మషం యస్మిన్ కస్మిన్ కులే జాతం ప్రణమేద్దండవద్భువి'' అన్నట్లు సదనుష్ఠానసంపన్నులై కల్మషరహితులగు వైష్ణవులు, కంపటిలో తామరపువ్వు పూసినట్లు, అజ్ఞానభూయిష్ఠమగు ఈ విభూతియందు యెవ్వరయినను ఒక్కరున్నట్లయినను, ((ఆహ్లాదశీతనేత్రాంబుః పులకీకృతగాత్రవాన్ సదా పరగుణావిష్టో ద్రష్టవ్యస్సర్వదేహిభిః'' (భగవదనుభవానందమువలన ఆనందబాష్పంబులను విడుచుచు, పులకాంకురములు గలవారై గుణానుభవనిరతులగు శ్రీవైష్ణవులు అందరి చేతను సేవింపదగినవారు) అన్నట్లు అట్టివారికి, వారి కులముయొక్క హెచ్చుతక్కువలను గమనింపక, సాష్టాంగముగ దండము సమర్పించి, ((విప్రాద్ద్విషడ్గుణయుతాదరవిందనాభ పాదారవిందవిముఖాచ్ఛ్వపచం వరిష్ఠం మన్యే తదర్పితమనో వచనేహితార్థప్రాణం పునాతి సకులం న తు భూరిమానః'' అష్టగుణ గరిష్ఠుండై భగవద్విముఖుండైనట్టి బ్రాహ్మణునికంటెను చండాలుని శ్రేష్ఠునిగాఁ దలంచెదను మనోవాక్కాయములను అర్థప్రాణములను భగవంతునికై వినియోగపరచునట్టివాడు సర్వమును పవిత్రముచేయును కాని, యెక్కువ అహంకారము కలవాఁడు అట్లు చేయజాలఁడు) అన్నట్లు వారు తమ స్పర్శమువలన నదీతీర్థ పవిత్రులనుగాఁ జేయుచున్నారని తలంచి వారిని ఆశ్రయించినట్లయిన, ఒక్క విరోధమున్ను సంభవింపదు. భగవంతుండును సంతోషించును. ఈ చేతనుండును ఉజ్జీవించును.

* ఈవిషయమును మతాంతరులును వొప్పుకొనియున్నారనుట. *

జ్ఞానాధికులు హీనకులమున జన్మించినవారైనను ఆదరింపవలసినవారను విషయమును శ్రీశంకరాచార్యులవారు, భాస్కరాచార్యులవారు, యాదవప్రకాశులు మొదలగు మతాంతరులును అంగీకరించియున్నారు కదా!

అది యెట్లనిన. "జాగ్రత్స్వప్నసుషుప్తిషు స్ఫుటతరా యాసంవిదుజ్జృంభతే యాబ్రహ్మాది పిపీలికాంత తనుషు ప్రోతా జగత్సాక్షిణీ సైవాహంనచదృశ్యవస్త్వితి దృఢప్రజ్ఞాపి యస్యాస్తి చేత్ చండాలో౽స్తు సతుద్విజో౽స్తు గురురిత్యేషా మనీషా మమ" అను తావున తను మతవిషయమును జ్ఞానముకలవారు చండాలురైనను బ్రాహ్మణులైనను గౌరవింపవలసినవారని చెప్పియున్నారు కదా?

కావున భగవంతుని విషయమున జ్ఞానభక్తులు సంపూర్ణముగాఁ గలవారు "పరమాత్మని యోరక్తః విరక్తో౽పరమాత్మని" అన్నట్లు భగవదితరములగు వస్తువులయందు వైరాగ్యముకల యధికారులనే యనువర్తించినట్లయిన, సర్వసమ్మతమై యుండును. "సచపూజ్యోయథాహ్యహం" (నావలెనే అతఁడు పూజనీయుఁడు) అనియు, "శెయ్యతమయుడుమై త్తలైనిన్ఱ కోతిలడియార్క్కు ఎన్నిన్ఱవడియార్ తమ్మడియార్ అడియార్ తంగళ్కెట్ట కుడికళాయ్ చెల్లుమ్ నల్లకోట్పాడుడై వాయ్క్కుతయుమేర్క్కు" (దాస్యములో శ్రేష్ఠులు. నిర్దోషులయినదాసులు. ఎడబాయని దాసులు. వారిదాసులు. వారిదాసులు మాకు స్వాములు. అట్టివారివంశముననే యవతరించి మంచికట్టుబాట్లు కలవారు మాకు మెక్కువయిష్టులు) అనియు "తిడంకొళ్ జ్ఞాన

యశ్చే యదీమే సంబు శేచ్ఛవతు" (దృఢమైన జ్ఞానము కలవారే మాచే ప్రేమింపఁబడుదురు) అనియును సాధించి యున్నారు కదా! శరణాగత్వం డగుటకు పూర్వము "మద్భక్తం శ్వపచం వాపి" అనియు, "చండాలమపి మద్భక్తం" అనియు "అపిచేత్సుదురాచారో భజతేమామనన్యభాక్" అనియు "చండాళచండాలకశ్వాకియుమ్ వలంతాంగు చక్రరత్న మణివణ్ణరాక్కైచ్చు కలందాం" అనియు "ఎక్కత్తవా శ్రీశ్వపి స్పృహయర్ వాగనిర్త్రకత్తమప్పిప్పు" అనియు నీతావుల మెంత హీనజన్మవృత్తములు కలవారయినను, "మద్భక్తజనవాత్సల్యం" అని యారంభించి చెప్పియున్నప్రకారము యెనిమిదివిధములగు భక్తికలవారై, దోషరహితులై, అనన్యప్రయోజనులై, దృఢమైనట్టి జ్ఞానముకలవారిని ఆశ్రయింపవలసినది యనెడి యర్థమును "లబ్ధ్వానాధనమారంభాం" అని యారంభించి గురుపరంపరయందుఁ జెప్పఁబడినట్టి యధికారులందఱును సాధించియున్నారు కదా!

అయితే "పయిలుంతియివ్విడియారివ శేలుం" (శ్రీవైష్ణవసంపత్తికలవారు యేజాతివారయినను) అనియు, "శ్రీరామానుజమ్ముం నల్లోరెక్కట్ట్ వాశిరెతుపిర స్పృదియల్ వాక నిల్" (శ్రీరామానుజులవారిని ప్రాప్యముగా బొందియుండువారు ఏదోషముకలవారైయుందురు) అనియును చెప్పియున్నందున శరణాగతిచేసిన పిమ్మటను నెంతహీనవృత్తిగలవారైనను ఆశ్రయింపఁదగినవారఁజేయుననది యర్థము కాదా!యందు రేని చెప్పెదను. శరణాగతిచేయుటకు పూర్వము హీనజన్మవృత్తములు కలవారని యర్థము చేసికొనినట్లయిన, ప్రథమపర్వ

చరమపర్వ విషయములగు జ్ఞానభ్రష్టులు మొదటికే లేకుండ పోవుదురుగాన అట్లు చెప్పఁదగదు.

అయితే జన్మము అనఁగా పూర్వజన్మమున నని యర్థము చేసికొనవలయునంటివేని, వాస్తవమే, ((అసన్నేన'' అనియు ((అన్ఱునాన్ పిఱన్దిలేన్'' అనియు ((పంచాస్పృశ్యులు'' అనియు సీతావుల సర్వేశ్వరుని యాశ్రయించిన తరువాతి కాలమును వేఱొక్క జన్మమునుగాను కదా ఆళ్వారులు తెలిపియున్నారు

—* కపటవేషధారులకు వైష్ణవులు ఉద్దేశ్యులుకారనుట. *—

ఇవ్విధమున ఈ యర్థమును గ్రహింపక ((మేవియల్ వాకన్నిన్ఱోర్'' (ఏనడవడికగలవారుగానుండిరో) అనుటచే ఆచార్యుని యాశ్రయించిన పిమ్మటనున్న గుర్వపలుగలవారు ఉద్దేశ్యులనిన ట్లైన, సర్వప్రమాణములును విరోధించును. సర్వనిష్ఠములును సమకూడును. శిష్టులందఱును నిందింతురు. శిష్టాచారముతో విరోధించును. స్వోహపము నశించిపోవును. అట్లయిన, అర్థకామములకై భగవన్నామమహోవములను ధరించిన వారై ((ఎంబెరుమానార్ తిరువడిగళేశరణం'' అని పుకిమాత్రము చెప్పుచు, అహంకారాదులమూలమునగ భాగవతాపచారపరులై రూపుమాసి పోవుటకు సిద్ధముగానున్నట్టి కర్మచండాలులను ఉద్దేశ్యులనుగాఁ గొనవలసివచ్చును.

— * శ్రీరామానుజభక్తులయందు నిషిద్ధానుష్ఠానముండదనుట. *—

((మేతియల్'' (ఏనడవడిక) అన్నప్పుడు ఒక్కనిషిద్ధవ్యాపారమున్ను కూడదని చెప్పరాదే! యంటివేని, జితేంద్రియాగ్రేసరులై, శుద్ధసత్త్వసంపన్నులై, సాంసారికదుష్కర్మగంధరహితులై, పరమవిలక్షణులగు శ్రీరామానుజులవారిని ఆశ్రే

యుంచి వారి యభిప్రాయమునెఱింగి, వారి యభిమానము లోనుండి యున్నట్టి చరమపర్వనిష్ఠులు విషయాసక్తచిత్తులు గానుందురా? రజస్తమోగుణ ప్రధానులుగానుందురా ? అహంకారవంతులుగా నుందురా ? దారాపుత్రాదులను విడనాడకుండ బద్ధసంసారులుగా నుందురా ? అర్థార్జనాదితత్పరులై సేవింపకూడనివారి సేవసేయుచుందురా ? అవిలక్షణకృత్యములగు నిషిద్ధానుష్ఠానంబుల నాచరించుచుందురా! ఈ నిషిద్ధకృత్యములలో, చరమపర్వనిష్ఠులకు ఆచార్యుని యాశ్రయించిన పిమ్మట "పతితయల్ వాకసన్నార్" (ఎవ్విధమైన నడవడికగలవారు) అనుటకుఁ దగినట్టి నిషిద్ధానుష్ఠాన మెద్దియో నాకు తెలియను మీరే చెప్పండి యనియడిగిరి.

అంతట వారేమియు జవాబుచెప్పజాలక, స్వామీ ! దేవరవారెంతచెప్పినను,ఇంకను అదే మనస్సుకు వచ్చుచున్నది. కొందరు జ్ఞానాధికులై, వైరాగ్యవంతులైయున్నను, జన్మాభిమాన నివృత్తికి సహకారియని చరమశ్లోకమునఁ జెప్పఁబడిన సర్వధర్మపరిత్యాగమునకు "అహంకారహస్య న్యాయముపాసీత" అను తావునఁ జెప్పఁబడినట్టి యంగములతోఁగూడ శాస్త్రవిహితంబులగు ధర్మములతోఁబాటు, "నశేషంజంభతమేత్" ఇత్యాది నిత్యరూప ధర్మములును త్యాజ్యంబులగుటంజేసి, వాటిని త్యజించుటకుగాను నిషిద్ధానుష్ఠాన మావశ్యకమని చెప్పుచు, "చరేదధర్మం వరః" అన్నట్లు భగవంతునికి ప్రపత్తిచేసినవారు శాస్త్రవశ్యులుకానివారై ప్రవర్తింపవలసినది యని నిషిద్ధానుష్ఠానము నాచరించుటను పిరిగాఁ దెలుపుచున్నారు. అందులకు హేతువెద్దియో తెలుపఁగోరెదమనిరి.

— * జాత్యభిమానము అవిద్యామూలకమనుట * —

అంతట అప్పాగారిట్లు ప్రత్యుత్తర మిచ్చిరి. ఇందులకుఁ గారణము నిరంకుశ స్వతంత్రుండగు సర్వేశ్వరుని యొక్క లీలార్థమగు అవిద్య యని యెఱుంగునది. అది యెట్లనిన, జాత్యభిమానమునున్ను, దాని పరిహారమునున్ను శ్రీ తొండరడిప్పొడియాళ్వారులు "పఱుతిలావొడికలాఱ్ఱు” అను పాశురమునఁ దెలిపియున్నారు. జాత్యభిమానమనఁగా — వంశపరంపరనుబట్టి చూచితే మేము ఉత్కృష్టులముగా నున్నాము, వేదశాస్త్రములఁ జదివియున్నాము, వాటి యర్థముఁ జెప్పఁగలము అని యివిధములగు అభిజన, విద్యా, వృత్తములనుబట్టి గర్వపడుట. పరిహారమేమనఁగా — "ఇఱికులత్తవర్కళేలుమెమ్మడియార్కళాకిల్ తొழுమినీర్ కొడుమిన్ కొళ్మిన్” ఎంత తక్కువ జాతివారయినను, భగవద్భక్తులయినట్లయిన, వారికి దండము పెట్టవలసినది. వారికి యర్థములను తెలుపునది. వారి వద్దనుండి తెలిసికొనునది) అను తాత్పర్య జాత్యభిమానశూన్యులును, విలక్షణజన్మముగల వైష్ణవుల నాశ్రయించునది యని స్పష్టముగాఁ దెలిపినపిమ్మటనున్ను, ఇనుపముక్కకుగాను మణినిర్మితమగు మేడను తగలపెట్టువారివలెనే అహంకారనివృత్తికిగాను స్వరూపవిరుద్ధములగు కృత్యంబుల నాచరించుట. భగవదనుగ్రహమువలన గలుగవలసినట్టి జాత్యభిమాన నివృత్తి యనునది పరదారాపరిగ్రహ, అభక్ష్యభక్షణాది నిషిద్ధానుష్ఠానమువలన సిద్ధించునని భ్రమించి, కైంకర్యముకై ప్రయత్నించుటనుతప్ప, వేఱొక్క స్వప్రయత్నమును దేనినిన్ని సహింపని భగవదత్యంత పారతంత్ర్యస్వరూపముతో నను

కూలింపనివియై ఉపాయోపేయ విరోధులునగు పరహింస, పరదారాపరిగ్రహ, అపేయపాన, అభక్ష్యభక్షణాదుల నొనర్చుటయనుచిత రాక్షసకృత్యమగుటం జేసి, భగవంతుని లీలకుగా నేర్పడినదియగు అవిద్యయొక్క కృత్యమని యెఱుంగునది.

-*"సర్వధర్మాన్ పరిత్యజ్య" అను దానియర్థమును విశదపరచుట.*-

ఇఁక, నివృత్తిరూప ధర్మత్యాగంబునకుఁ గావలసినది యని చెప్పునదానికి పరిహారమును ఇంతకుముందు చెప్పియే యున్నాము. ఐనను మరల చెప్పెదము. యెక్కడనైన నొక్కతావుననైనను, యెవ్వరైన నొక్కరైనను, ధర్మత్యాగమునకుగాను నిషిద్ధధర్మానుష్ఠాన మావశ్యకమని చెప్పియుండలేదే! ప్రపత్త్యనుష్ఠానమును వివరించి చెప్పునట్టి తావుల "ఉపాయాపాయనిర్ముక్తా మధ్యమాంస్థితిమాస్థితా" అనఁగా ఉపాయాపాయ రహితయై మధ్యస్థముగా నుండునదియనియు, "ఉపాయాపాయసంయోగే నిష్ఠయాహీయతేనయా" అనఁగా ఉపాయాపాయంబులు రెండును చేరినట్లయిన, ఇట్టి నిష్ఠ చెడిపోవుననియును, అందులకై ప్రాయశ్చిత్తముఁ జేసికొనవలయుననియును చెప్పియున్నారే కాని, అపాయమగు నిషిద్ధానుష్ఠానము భగవంతుని కిష్టమనియు, అది ప్రపత్తికి కావలసినదియనియు, ప్రపన్నునిచే నవశ్యముగా నాచరింప వలసినదనియును చెప్పియుండలేదు. కావున వారు చెప్పునది సామాన్యవిశేష శాస్త్రములకన్నింటికి విరుద్ధమైనది. శిష్టులచే నిందింపఁబడినది భగవంతుని కయిష్టమైనది. "ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః ఈహన్తే కామభోగార్థమ్ అన్యాయేనార్థసంచయాన్" అనియు, "అనేకచిత్తవిభ్రాన్తాః మోహజాల

సమావృతాః। ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకేఽశుచౌ" అనియును చెప్పియున్నట్లు, కామక్రోధ పరాయణులై, యదియే పరమార్థమని మాయామోహితులైయాచరించునట్టి వారయినట్లయిన, భగవన్నిగ్రహపాత్రులై పోవుదురు. కావున శబ్దశక్తి వాటిఁజూపించినను, వాటికంటెనున్న వేఱయినవియగు ప్రవృత్తిరూప ధర్మములే త్యాజ్యంబులని యంగీకరింప వలసినది. ఒకవేళ శబ్దశక్తి నివృత్తిరూప ధర్మములను చూపించినను, పరిహరింప వలసినదేమున్నది ! బాధకమైనది యెద్దియైన నున్నచో కదా పరిహరింపవలసియుండును! తిరుమంత్రమునందుండు "నార" పదము "బ్రాహ్మ్యమండంతదంతస్థాః లోకాశ్చ సచరాచరాః। ఏవమండాన్యనంతాని తత్సర్వం నారముచ్యతే" (బ్రహ్మాండమును దానిలోకములును వాటిలోనుండు చరాచర పదార్థములును ఇంకను అనంతములగు అండములును ఇవియన్నియును నార మనఁబడుచున్నవి) అన్నట్లు భగవద్వ్యతిరిక్తములగు సమస్త పదార్థములను తెలుపుచున్నను, తత్పురుష సమాసమున ఉపాయోపేయభావములను చెప్పనప్పుడు, అవి యచేతనములకు కావలసినవి కానందున, వాటిని తప్పించి చేతనులను తెలుపునట్టిదానినిగాఁగొనినట్లును, బహువ్రీహిసమాసమున ఆత్మాశ్రయదోషమును అనవస్థయును సంభవించునని గుణంబులనువిడిచి వాటిలోతప్ప తక్కినవాటిలోనే యంతర్యామిత్వమును చెప్పుటకై గుణములనుతప్ప తక్కినవాటిఁ దెలుపునట్టిదానినిగాఁ గొనినట్లును, స్వరూపోపాయవిరోధులగు అనేక దోషంబులు సంభవించుటంజేసి, నివృత్తిరూపధర్మములకంటె

వేఱయినవగు ప్రవృత్తిరూపధర్మములే త్యజింపవలసినవిగాను "సర్వధర్మాన్" అనుటచేఁ జెప్పఁబడినవని యెఱుఁగునది.

అట్లు అర్థము చేసికొనినచో, సాకల్యమునకు సంకోచము వచ్చునే యంటివేని, చెప్పెదను. సాకల్యమునకు సంకోచము రాకుండునట్లు, అన్నింటిని నిశ్శేషముగా విడనాడ బోతిమేని, ధర్మశ్రమము అవతార రహస్యజ్ఞానమును, పురుషోత్తమ విద్యను, దివ్యదేశవాసమును, తిరునామ సంకీర్తనమును, దీపారాధనమును, మాలాకైంకర్యమును ఈ మొదలగు వాటి నన్నింటిని తెలుపుటంజేసి, వీటినన్నింటిని నిశ్శేషముగా త్యజింపవలసివచ్చును కదా! కావున శబ్దశక్తివలన తెలుపఁబడినదే ప్రధానము కాదు.

నివృత్తిరూప ధర్మంబులనున్ను త్యజింపవలయునని చెప్పినట్లయిన, "అనృశంస్యం పరోధర్మః" అని చెప్పియున్నట్లు లోకహితమునకై పాటుపడుటనువిడిచి, శ్రుతిస్మృతి విరుద్ధంబులగు పితృమాతృగురుద్రోహంబులను, సాధుబాధను, ఆత్మహత్య, సురాపాన, స్వర్ణస్తేయ, గుర్వంగనా గమనాదులనున్ను ఒనర్చుచు, పాపిష్ఠులై హిరణ్య, రావణ, కంసాదులవలెనే ప్రపన్నులున్ను నిషిద్ధానుష్ఠానపరులై సంచరింపవలసివచ్చును. ఇట్లు స్వరూపానురూపములగు గుణానుభవ కైంకర్యములను, ఆత్మగుణములగు శమదమాదులను, లోకహితాదులనున్ను విడిచిపెట్టి నిషిద్ధంబులయిన వాటి నాచరించుచున్న యెడల, "సర్వ" "ధర్మ" శబ్దంబులకు సంకోచము తీరను కాబోలు అయితే సంకోచము తీరవలయుననుకొనిన శాస్త్రమునకు అట్లు ప్రవర్తింపఁగూడదు కదా!

ఇఁక, ‘‘చరేదవిధి గోచరః’’ (విష్ణుభక్తుండు విధి నిషేధములకు వశ్యుండు కాకుండ ప్రవర్తించును గదా) అను దాని యభిప్రాయ మేమంటివేని, తెలిపెదను ‘‘జ్ఞానవైరాగ్య సంపన్నో విష్ణుభక్త్యా విశేషతః సలింగానాశ్రమాంస్త్యక్త్వా చరేదవిధి గోచరః’’ అనఁగా జ్ఞానవైరాగ్యసంపన్నుఁడై విశేషముగ పరభక్తి మొదలు పరమభక్తివరకును పరిపూర్ణమైనట్టి భక్తి గల యధికారి భక్తిపారవశ్యమువలన ప్రాప్తాప్రాప్త వివేకశూన్యుండై వర్ణాశ్రమములను గమనించి క్రమముగ అనుష్ఠించుటకు సమర్థుండు కాక, కన్నీరు కార్చుచు నేమి సేయుదునా! అని భగవదేకపరతంత్రుండై భగవంతునిపై భారము వేసి, ఇతర విషయములయెడల స్పృహలేనివాఁడై ‘‘పేర్వలశొల్లి పిత్తి’’ అన్నట్లు భగవంతుని తిరునామంబులను జపించుచు, పిచ్చివాఁడని లోకులు చెప్పఁదగినట్లు, పూఁరు అరణ్యమని లేక అంతటను సంచరించుచు, సంసారులు పరిహసించునట్లు వారివారి స్వరూపమునకుఁ దగినట్లు విధింపఁబడినట్టి వర్ణాశ్రమధర్మంబులనాచరింపక, సంచరించుచుండునని చెప్పియున్నది. ఇంతియె కాని, సామాన్య విశేష శాస్త్రములను రెంటినిన్ని విడనాడినట్టి యుభయభ్రష్టులను పడిమంకిని చేర్చకొని ‘‘తీర్పారైయామిని’’ అను తిరువాయ్మొళియందుఁ జెప్పఁబడినట్టి సోదిచెప్ప మెరుకలవి వలెనే ఇదితే అదితే యని ఏదైనచేసి మందనిచెప్పుచు ఆవేశముచే నాడుటనుచూడ జాల మనుచు శిష్టులు దూషించునట్లు, నిషిద్ధంబుల నాచరించుచు శాస్త్రముకులోబడక తిరుగుచుందురని ఈప్రమాణమునఁ జెప్పియుండలేదు కదా!

మొట్టమొదట «జ్ఞానవైరాగ్య సంపన్నః" అనియు «విష్ణుభక్తో విశేషతః" అనియు సీతాఖ్యుల అధికారిని గుఱించి చెప్పి «అవిధిగోచరః" అనుటచే వర్ణాశ్రమానుగుణములగు ప్రవృత్తిధర్మములను త్యజింపవలయునని చెప్పియున్నది. ఇంతియేకాని, సామాన్యజనులున్ను ముఖ్యముగాఁ ద్యజించునట్టి శ్రుతిస్మృతి విరుద్ధమైన నిషిద్ధానుష్ఠానముఁ జేయువాఁడని చెప్పియుండలేదు కదా!

«శ్రుతిః స్మృతిర్మమైవాజ్ఞా" అన్నట్లు శ్రుతిస్మృత్యాదులు భగవదాజ్ఞారూపంబులని యాచరించునప్పుడు. వర్ణాశ్రమోచితంబులగువిధులనన్నింటిని గ్రహించి నిషిద్ధంబులను త్యజింపవలయును కదా! ప్రవృత్తిధర్మంబులను విడనాడినట్లు యినదోషము రాదా? నిషిద్ధంబులను పరిత్యజించి నంతమాత్రమున శాస్త్రమంతయును జీవించునా? యంటివేని తెలిపెదను. శాస్త్రములయందు ప్రవృత్తిధర్మంబు లనునవి తీగను చుట్టచాదు పందిరికెక్కించునట్లు చేతనుల రుచినిబట్టి శత్రునాశముఁ గోరువారికిని «శ్యేనేనాభిచరన్" అని మారణ హోమాదులనువిధించుటచే, వానికి శాస్త్రమునందు నమ్మకమును గలుగఁజేసి, అది కలిగిన పిమ్మట రజోగుణవంతులను గుఱించి «జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత" అని ఈలోకమునందలి భోగంబులకంటెనున్న విలక్షణంబగు స్వర్గానుభవమునకుగాను జ్యోతిష్టోమాదులను విధించి, అందుమూలము గ అదియనిత్యమైనదని తెలిపి, స్థిరఫలమగు మోక్షముఁ గోరునట్టి గుణవంతునికి «బ్రహ్మవిదాప్నోతి పరం బ్రహ్మ' వేద బ్రహ్మైవ భవతి-ఆత్మా వా అరే ద్రష్టవ్యశ్శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యా

సితవ్యః” అనుతావున భగవంతుని గురించిన యుపాసనము
ను విధించి, అందుమూలముగ ఈ యాత్మ భగవంతునికి
శేషభూతుండని యొప్పించి, అటుపిమ్మట పరమసత్వనిష్ఠుం
డై భగవదితరంబులగు వాటిలో నొక్కదాని విషయమున
నున్న ఆశక్తిలేనట్టివాడగు పరిశుద్ధకాంతిని గురించి “ముముక్షు
ర్వై శరణమహంప్రపద్యే” అనియు, “తస్మాన్న్యాస మే
షాంతపసామతిరిక్తమాహుః” అనుతావుల సకలేతర పరిత్యా
గ పూర్వకముగ భగవంతునిపై భారముంచుటను (శర
ణాగతిని) విధించి, అందుమూలముగ ఆత్మయొక్క పారతం
త్ర్యమును బయలుపఱచి, పైపైగా చెప్పఁబడిన యధి
కారులు ముందుముందు చెప్పిన వారికై విధింపఁబడి
నట్టి వాటిని త్యజింప వలయునని చెప్పియున్నది. ఇట్లు అధి
కారి భేదముంబట్టి బ్రహ్మచర్యాద్యాశ్రమముల యందును
అగ్నిష్టోమాది క్రతు దీక్షలయందును శాస్త్రవిధులు పరస్ప
రము భిన్నములై ఒకప్పుడు నిషేధింపఁడున్నను ఆయా స్థితి
గతుల కనుగుణములుగా నుండును. ఇందులో “ఏకాంతీవ్య
పదేష్టవ్యో నైవగ్రామ కులాదిభిః విష్ణునా వ్యపదేష్టవ్యః
తస్యసర్వం సఏవహి” అన్నట్లు అందఱికంటెను విలక్షణుం
డై ఈ గ్రామమువాఁడు ఈ కులమువాఁడు అని యిట్లు గ్రామ
కులాదులచేఁ జెప్పఁబడక భగవద్భక్తుండని యిట్లు భగ
వంతునితోఁ జేర్చి చెప్పఁబడునట్టి ప్రపన్నునికి “సకించిదపి
కుర్వాణో విష్ణోరాయతనే వసేత్” (దేనినిన్ని చేయక భగవ
త్సన్నిధిని వసించునది) అన్నట్లు భగవద్గుణానుభవ కైంక
ర్యంబులకంటె వేఱయిన ప్రవృత్తులన్నియును త్యాజ్యంబు

లని చరమశ్లోకమునందును, దానియర్థమునే వివరించునట్టి తక్కిన తావులయందున్ను విధించియుండుటంజేసి, ప్రవృత్తి ధర్మంబులను పరిత్యజించుటకు ప్రతిబంధక మెద్దియును లేదు. విధించునట్టి శాస్త్రమే అధికారి భేదమునుబట్టి నిషేధించినట్టయిన, త్యజించుటచే దోషమేమి? అస్మద్విశిష్టస్వరూపములనుబట్టి విధించినట్టి సర్వధర్మములన్నియును "నాహం విప్రో నచ నరపతిర్నాపి వైశ్యో న శూద్రో నో వా వర్ణీ న చ గృహపతిర్నో వనస్థో యతిర్వా కింతు శ్రీమద్భువన భవనస్థిత్యపాయైక హేతోః, ర్లక్ష్మీభర్తుర్నరహరితనోః దాసదాసస్య దాసః" అన్న [illegible] వర్ణాశ్రమంబులతో సంబంధములేకుండ "అద్య ప్రభృతి హే లోకాః యూయం యూయం వయం వయం- అర్థకామ పరా యూయం నారాయణపరా వయం-విష్ణుదాసా వయం యూయం - బ్రాహ్మణా వర్ణధర్మిణః- అస్మాకం దాసవృత్తీనాం-యుష్మాకం నాస్తి సంగతిః - నాస్తి సంగతిరస్మాకం- యుష్మాకంతు పరస్పరం - వయంతు కింకరా విష్ణోః-యూయ మింద్రియకింకరాః." అన్నట్లు అర్థకామపరవశులై శిశ్నోదరపరాయణులగు సంసారులను, ఉపాయాంతరనిష్ఠులైన వర్ణాశ్రమాచారపరులను, ఇంద్రియకింకరులను శబ్దాదివిషయానుభవపరులను నున్నవారందరిని పరిత్యజించి, ప్రత్యేకముగా వేఱొక్కచోట నివాసము చేయువారికి శ్రీవైష్ణవులగు [illegible] భగవన్నిష్ఠులగు పరమైకాంతికులచే త్యజింపవలసినవి యగుటకు సందియము లేదు. "అత్యంతభక్తియుక్తానాం న శాస్త్రం నైవ చక్రమః" అనియు "తాంత్రికం వైదికం త్యక్త్వా పరమం వైదికం బుధః అవలంబ్యానుసందధ్యాత్ విష్ణుశేషత్వమాత్మ

న:" అనియు, "విముక్తాన్యసమారంభో నారాయణపరో భవ" అనియు, "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ" అనియు, "ఇవ్వాళివు పిరందవనిక్కు తై విట్టాల్ కుత్తంవారాదు" (ఇంతవరకు వచ్చినవాడు వీటిని విడిచినట్లాయిన, తప్పులేదు) అనియును చెప్పియున్నట్లు, ఈ యధికారికి శాస్త్రనిహితము లయినవాటిని పరిత్యజించుట సకలశాస్త్రసమ్మతియును, భగవదభిమతమునునై సకల శిష్టపరిగృహీతంబైన దగును. కావున ప్రవృత్తిధర్మములను విడనాడుటలో బాధకము లేదు. అంతయును సరియే.

శాస్త్రములయందు కూడనివని నిషేధింపఁబడినట్టి పరహింసా, పరదారాపరిగ్రహ, అపేయపాన, అభక్ష్యభక్షణాదులను నిశ్శేషముగాఁ బరిత్యజించి, శాస్త్రములచేఁ నంగీకరింపఁబడినవై స్వరూపానుకూలంబులగు సత్కర్మంబులను సాత్త్వికాహారంబులనున్ను అవలంబించి, శాస్త్రవశ్యులై ప్రవర్తింపుచున్నందున భగవదాజ్ఞాపరిపాలనమున్ను సిద్ధించి, "ఆజ్ఞాద్రోహీ మమద్రోహీ" అన్నట్టి భగవతునివిషయమున ద్రోహమున్ను తప్పిపోయి, నిరాటంకముగ మార్గము కలుగును.

"న శాస్త్రం నైవచక్రమః" అన్నట్టి శాస్త్రాతిక్రమణమునకు రెండును సరిపోవుననుకొని, విధించినవాటిని త్యజించువిధమున, నిషేధించినవాటిని యనుష్ఠించుదుమంటివేని, చెప్పెదను. విధించినవాటిని పరిత్యజించుటకు విశేషశాస్త్రాంగీకారము కలదు. భగవదభిమతము కలదు. శిష్టుల యంగీకారము కలదు, కావున విరోధము లేదు. నిషిద్ధంబుల నాచరించుటకన్ననో, సామాన్యశాస్త్రము కాని, విశేషశాస్త్రము

కాని, దర్శనగ్రంథములుకాని అంగీకరించినవనుట కెద్దియును అవకాశము లేదు. ఇంచుకైనను అజ్ఞానములేని జ్ఞానానందమును లభించినట్టివారికు ఆళ్వారులు “పురివతువుమ్ పుకై పూవే” అనియు, “యెణ్ణిలుంవరుం” (భగవంతుండున్నాడని యనుకొనినను లభించును) అనియు, “తొప్పుతుమామలర్ నీర్ శుడర్ తూపం కొండెప్పుతుమెస్తుమినుమిగ్గై” (దండముపెట్టి పుష్పదీపధూపములతో నారాధించినచాలును) అనియు “శిత్రైవేండా శిందిప్పేయమైయుం” (భయపడనలదు. తలంచినచాలును) అనియు సౌతాన్పుల భగవంతుని యాశ్రయించుట సులభమని చెప్పి. భగవంతుని యారాధింపమని చెప్పినారే కాని, ప్రపన్నునికి ప్రతికూలంబులను విడనాడమని చెప్పినట్టి తావుల సకలోపనిషత్సారమగు తిరువాయ్మొళియందు “వీడుమిన్ ముఱ్ఱవుమ్” (విడదగినవస్తువులను అన్నింటిని విడనాడుడని) అనియు “నీరనుదెన్నైవేర్ ముతల్ మాయ్త్తు” (మీరు మీయొక్క అహంకార మమకారములను వేళ్ళతోడ నాశనము చేయుడని) అనియు, “పత్తైలెయాయవర్ ముత్తిలంబుగనే” (ప్రీతితో సర్వేశ్వరుని సర్వకైంకర్యములలోను ప్రవేశింపుడు) అనియు, “ఉళ్ళికెడుత్తిఱైయుళ్ళిలొడుంగు” (ఆలోచించి విషయాంతరములను త్యజించి స్వామిని చేరుడు) అనియు, “పూమిన్ తొండీర్ నెల్ కత్తిడు తొళుమిన్ని” (భాగవతులారా! విషయాంతరములను విడిచి భగవంతు నాశ్రయింపుడు) అనియు, “శతిరిళమడనార్ తాళ్చైమై మదియాతే వేమే తిరుప్పవితుపయర్” (యౌవనస్త్రీలు మీయందు చేయునట్టి ప్రీతిని విశ్వసింపక తిరుమాలిరుంజోలై మల

యందు వేంచేసియుండు స్వామిని స్మరించి యుజ్జీవింపుడు) అనియు ,,పయన్నల్ల శెయ్ తుపయనిల్లై'' (ప్రయోజనము లేని వ్యాపారములను చేయుటచే ప్రయోజనములేదు) అనియు ,,పిరముడైనలత్తార్ తీవినైప్పెరుక్కాతు'' (బలముచేత పాపమును సంపాదింపవలదు) అనియు, ,,కిరియెననినమిన్ కీళ్మైశెయ్యాతు'' (విషయాంతరములకై యాశపడక మంచి యుపాయమగు భగవంతుని తలంచుడీ) అనియు,,,నలమెననినైమిన్ నరగ్గుంతాతే'' (సంసారమనెడి నరకమున పడకుండ, సర్వేశ్వరుని ధ్యానించుడీ) అనియు, ,,పఴక్కెననినమిన్ వల్వినై మూళ్గారే'' (క్రియే న్యాయమని తలంచి పాపములలో ప్రవేశింపకుడు) అనియు,,,పొరుళ్ కళ్ వృళిన్ ... శెయ్యాతే'' (ధనార్జనమునకు సాధనముకొని దొంగిలింపవద్దు జూదమాడవద్దు) అనియు, ,,మన్నామనిశర్ పాడిప్పాడి ప్పై...క్కుమ్ పెరుంపొరుళెన్నావు'' (భూమియందు అనిత్యులగు మనుష్యులను స్తోత్రముచేసి పొందునట్టి ఫల మేమి యుపయోగము) అనియు, ,,ఒరునాయకమా యోడవులకుడనాండవర్ యిల్ల...యిలె పిచ్చైతాంకొళ్వర్'' (ఏకాధిపత్యము చేసిన మహారాజులును ఒకకాలమున బిచ్చమెత్తుదురు) ,,అడప్పిఱప్పావిర్క్కమత్తైత్తైయ్ వంనాడుదిరే'' (కారణభూతుడగు సర్వేశ్వరుండుండగా మరి యే దైవమును వెతకుచున్నారు) ,,కొండపెండీర్ మక్కళ్ ఉత్తార్ తుణైయుం శాత్తుంవాకవార్ పోల్ ఇరణంకొండ తెప్పార్ అవర్'' (సహాయభూతులును రక్షకులును నవారివలె నుండునట్టి బంధువులనుకొని (భార్యయును, బిడ్డలును, జ్ఞాతులును తక్కిన బంధువులును అప్పుయిచ్చి తీసి

క్రొనువారివలెనే తుచ్ఛులగుదురు) అనియు, ॥ఇత్తైక్కండీరింబ మందో శిత్త వేండా శిందిప్పియ్యప్పైయుమ్" (ఇచ్చట సుఖము లేదు. దుఃఖపడవద్దు ధ్యానించినట్లయిన చాలును) అనియు ॥కండీర్కళ్ళందో వార్తతల్కండీర్గుణమిక్కందో"(చూడండిఈ సుఖము నిత్యముకాదు) అనియు॥కణ్ణనల్లాలిల్లై కండేశరణ్" (భగవంతుంతప్ప వేఱొక్క రక్షకుండు లేదు) అనియు ॥శార్న్ద వినైకళ్ళం శరుతుమాయుప్ప శరుత్తు తీర్ందు తణ్పాల్ మనంవైక్కత్తిరుత్తి వీడు తిరుత్తువా ॥" (ఈతనితో జేరియుండు క్రూరములయిన పాపములను పోఁగొట్టి అజ్ఞానమును మూలచ్ఛేదముచేసి తనను ధ్యానించునట్లు దిద్దుపాటు చేసి యాత్మ యునికిపట్టును పరిశుద్ధముగాఁ జేయును) అని యిట్లు అదియు ననుమధ్యాసు తొట్టొడనున్న ఒక్కమాట చెప్పినట్లు పదియాఱులు చెప్పాము, తగులపడిపోవునట్టి యింటిలోఁ జిక్కుకొనిన వారిని (బయటికిరమ్మని) పిలుచునట్టివారివలెనే, యితరులు కష్టపడుచుండఁగాఁ జూడజాలనివారై దేవతాంతర, సాధనాంతర, విషయాంతరములును, అహంకార మమకార కామక్రోధాదులును, దారాపుత్రాది బంధుసంగమమును, పరద్రవ్య పరదారా పరిగ్రహాద్యకృత్యకరణములును, ఇక తక్కిన దుశ్చర్యాదులును, ఇవ్విధముగ విరోధులని ప్రసిద్ధములైన వాటినన్నింటిని నిశ్శేషముగ విడనాడి, సర్వేశ్వరుండే పరదేవతయనియు, ఉపాయోపేయంబులనియు ననుకొని యాశ్రయించినట్లయిన, తిలలలో తైలమున్నట్లు ఈ చేతనునితోఁ జేరియున్నట్టి పుణ్యపాపంబులను నశింపఁజేసి, అవిద్యాసంబంధమును పోఁగొట్టి, యనన్యప్రయోజనుండై

గనపై మనస్సుగలవాఁ డగునట్లుచేసి, ఇఁక యీతండు మనకు చేఁజిక్కినాడని సంతోషించి, తన శరీరము నలంకరింపఁజేయునని యెల్లరకును తెలియునట్లు ఉద్ఘోషించుచున్నను, వీటి నన్నింటిని క్రోతిచేతిలోఁ జిక్కిన పుష్పమాలిక గటకేఁ గొనివచ్చి, వీటికి విపరీతార్థములఁ జెప్పను, అకృత్యకరణము ఉపాదేయోపకారి కవశ్యముగా నుండవలయుననియు, భగవంతుని కది యిష్టమనియు, ఇది ధర్మసూక్ష్మమనియు, శాస్త్రమునఁ జెప్పియుండకపోయినను, అహంకారరాహిత్యమునకు హేతువగుటం జేసి, ఇదియే శాస్త్రతాత్పర్యమనియు, ఇది ఆర్యసిద్ధాంతమనియు నిట్లు దీనిని ప్రవర్తింపఁజేయుదు, నెవ్వరయినను మీరీలాగున చేయవచ్చునా? యని యడిగితే, నేనా యిట్లు చేయుదును? అనుచు వారిని గొట్టి తిట్టి భయపెట్టుటచే ఖండింపుదురు. ఇట్లు ప్రమాణపరతంత్రులు డయినవారు ప్రవర్తింపకూడదు కదా!

* తన నిషిద్ధానుష్ఠానమును గురించి యితరులడిగినప్పుడు తాను ప్రవర్తింపవలసిన విధము. *

ఒకవేళ యిట్లు నిషిద్ధానుష్ఠానపరులై తిరుగుచున్నను; యెవ్వరయినను తము నడిగినప్పుడు అహంకారపడక, (పాపాత్ములలో నేను మొదటివాడను) అని నేనువిన్నవించునదియు సత్యమనుకొని పెసమాళ్ళు మనస్సున నొప్పించుకొనకుండునట్లు, నేను విన్నవించునది సత్యమని మీరు సాక్ష్యమిచ్చినారు. మీరు కదా! మహోపకారకులు! అనుచు వారివిషయమున సహానమున్ను సంతోషమున్ను, ఉపకారస్మృతియును ఉన్నట్లయిన, కాలాంతరమున గాని, జన్మాంతరమున గాని, పశ్చాత్తాపము

గలిగి భగవంతుని యనుగ్రహమునకు పాత్రులు కాగలరు. ఈ దర్శనమును దూషించునట్టి వారికి గతియును లేదు కదా?

—* దిక్కైన ప్రమాణంబు లన్నింటికంటెను తిరుమంత్రమే ప్రధానమైన ప్రమాణమనునట *—

కావుననే మన పూర్వాచార్యులందఱును ఇంద్రియ గోచరములుకాని వాటి విషయమున ఐతిహ్య, సంభవ, అర్థాపత్తి, అభావ, ఉపమాన, అనుమాన, ప్రత్యక్షంబులను ప్రమాణములనుగాఁ గొనక, సకలవేదాంత సంగ్రహమగు తిరుమంత్రమునే ప్రమాణముగాఁగొని, దానిలోఁ జెప్పియున్నట్లు, స్వస్వాతంత్ర్య, అన్యశేషత్వ, దేహాత్మాభిమానములను త్యజించి, స్వరక్షణ విషయమున స్వప్రయత్నమును విడిచి, స్వపారతంత్ర్యము ననుసంధించుకొనుచు, అవిద్యాకర్మ, వాసనా, రుచి, ప్రకృతిసంబంధ మూలకమగు అకృత్యకరణాది నిషిద్ధానుష్ఠానము తొలగిపోవలయునని ప్రార్థించి, సర్వేశ్వరుఁడే యుపాయమని నిశ్చయించుకొని, భాగవతశేషత్వమున నెక్కువ యభినివేశము గలవారై నామములని చెప్పంబడు చేతనాచేతనంబులయెడల శత్రుమిత్ర విభాగము లేకుండునట్లు రాగద్వేషరహితులై, దారాపుత్రాదిబంధు సంబంధమును విడనాడి, అన్నియును సర్వేశ్వరుండేయని తలంచుకొని, తాను శేషియనిగాని, భోక్తయనిగాని తలంపక, సర్వవిధకైంకర్యనిరతులై ప్రవర్తింపనట్లు, ప్రవర్తించునే తప్పు అధికారులయినట్టివారు అప్రామాణికకృత్యములయందుఁ బ్రవర్తింపరు కదా!

"మీరిట్లు అనేకవిధములుగా దూషించితిరి. అయితే అజ్ఞానమునకు విషయము ఆచార్యదోషమనియు, భగవద్భాగవత విషయమున దోషమున్నప్పటికిన్ని అది గుణము వలెనే యుపాదేయంబనియు, ఈ పై మూఁడు విషయముల యందును దోషమున్నప్పటికిన్ని నిందింపఁగూడదు, అదియు పాదేయమే కాఁగలదనియు, "ప్రాదుర్భావైస్సురనరసమో దేవదేవ స్త్వదీయైః జాత్యావృత్తైరపిచగుణతః తాదృశోనాత్ర గర్హా" అను ప్రమాణమున్ను అట్లే తెలుపుచున్నదే యనియు నడిగెదవా? చెప్పెదను. అందులకిని నారములనెడి సంబంధముబట్టి సంసారులయందున్నట్టిదిగాఁ దెలియవచ్చునట్టి దోషమును తనదిగాఁ దలంపవలయునని చెప్పునట్టినేను దూషింపవలెనా? మూర్ఖుండవగునీవు అశాస్త్రీయప్రవర్తనము సత్సంప్రదాయమని కొందఱు చెప్పినారని భ్రమింపఁగా, అట్టి భ్రమను పోఁగొట్టుటకై "యేపర్ మూర్ఖరావార్" (అట్టివారు మూర్ఖులు) అని చెప్పినాను. ఇంతియె కాని, నిందించుటయా నాపని? అది యట్లుండనిమ్ము. "అజ్ఞానమునకు విషయము ఆచార్యదోషము" అనఁగా—సదాచార్యుండైన వాఁడు తన నాశ్రయించినట్టి యాచేతనుండు పూర్వపు వాసనవలన బద్ధసంసారియై, దుర్విషయప్రవణుఁడై, అరంగమాళి వలెనే తిరుగుచున్నట్లయిన, వానియొక్క వినాశము తనదని భావించుకొని హితబుద్ధితో కోపించుకొని, దండించి శిక్షించినట్లయిన, ఆతండు దుర్బుద్ధిగలవాఁడగుటంజేసి, ఆచార్యుండయినట్టివాఁడు అన్నింటిని సహించి "యస్సాపరాధాన్ స్వపదప్రపన్నాన్ స్వకీయకారుణ్యగుణేనపాతి" అ

న్నట్లు తనయొక్క కారుణ్యాగుణమువలన రక్షింపవలదా? ఇట్లు అహంకారపడినట్లయిన ఆచార్యత్వము నిలుచునా అని తలంచుకొనునేమో యనుకొని, అట్లు తలంచుకొనకుండుటకు గాను, వారట్లు కోపించుకొనినదియును హితముగఁ దలంచియే కాన, నది యుపాదేయంబని తెలిపినారు. ఇంతియేకాని, వేఱు కాదు.

—* దోషంబులన్నియును ఉపాదేయంబు లయినట్లయిన రాబోవు అనర్థములు. *—

దోషంబులన్నియును ఉపాదేయంబులే యని చెప్పినట్లయిన, అకృత్యకరణాద్యసహ్యాపచారముల వరకును చెప్పఁబడిన ప్రకృతిగుణములవలన సంభవించునట్టి నిషిద్ధానుష్ఠానంబులన్నియును ఉపాదేయంబులు కావలసివచ్చునే? అట్లగునేని, ఆచార్యస్వభావమును తెలుపునట్టి శ్రుతిస్మృత్యాదులును, శ్రీవచనభూషణాది విశేషశాస్త్రములును వ్యర్థంబులగును. కావున నట్లు చెప్పకూడదు.

శ్రుత్యాదులయందుఁ జెప్పియుండుట మాత్రమే కాకుండ. తాను ఆచార్యుండనియు, శిష్యుండు తనకు శిష్యుండనియు, తన యుపదేశమువలన కలుగునవి దృష్టఫలాదులనియును తలంచినట్లయిన, అట్టివాని కాచార్యత్వపూర్తి లేదు. అట్టివానితోఁగల సంబంధము వినాశహేతువని తెలుపునట్టి శ్రీవచనభూషణమునందే కదా! అజ్ఞానమునకు విషయము ఆచార్యదోషమని చెప్పియున్నది. అయితే దాని కర్థమేమని యడిగెదవా? చెప్పెదను. మనవలెనే ఆచార్యుండును నిద్రాహారపరవశుండై, మలమూత్రోత్సర్గనాదుల నొనర్చును, తిరు

గున్నట్టి యొకమనుష్యుండు కాఁడా! అనుచు నిట్లు శరీరధర్మ
ములంబట్టి మనుష్యమాత్రునిగాఁ దలంపకూడదు. జ్ఞానాను
ష్ఠానసంపత్తినే చూచి, “గురురేవపరంబ్రహ్మ” (గురువేపర
బ్రహ్మము) అనెడి నిశ్చయము నుండవలయు నని చెప్పినారు.
ఇంతియే.

—* భగవద్భాగవత దోషంబు లుపాదేయంబులగుటకు హేతువు. *—

ఇఁక, భగవద్భాగవత దోషంబు లుపాదేయంబులని
చెప్పినది యెందులకనఁగా — భగవంతునియందు దాక్ష్యదోష
మున్నవాస్తవముకుఉండదు. అయినను తనకు శేషభూతులై
పరతంత్రులయినట్టి యాత్మలను గర్భసంఘములైనను చూడక
నిర్దయుఁడై అపరాధానుగుణముగ దండించునని యీశనికి
దుష్కృతివలనఁ గోచునట్టి దోషముకదా! వానియందుండు
నది. ఇష్టమొచ్చినట్లు వినియోగపఱచుకొనుట కీచేతనుండు
అచేతనమువలెనే జ్ఞానశూన్యమైన వస్తువుకాదుకదా! “అనా
దీశ్వరదత్తమైవపురుషః స్వాతంత్ర్యశక్త్యస్వయంత స్తత్ జ్ఞాన
చికీర్షా ప్రయతనాద్యుత్పాదయస్వ ర్తతే” అన్నట్లు సర్వేశ్వ
రుండే చేతనులకు దేహేంద్రియాదులనొసంగి, జ్ఞానశక్తి ప్రవ
త్తినివృత్తి శక్తులనున్ను యిచ్చి, హేయోపాదేయంబులను
వివేచనతోఁ దెలిసికొనుటకై వేదశాస్త్రాదులనొసంగి, రామ
కృష్ణాద్యవతారములద్వారా తెలియవలసిన వాటినన్నింటిని
తేటతెల్లముగఁ దెలిపినను, సంసారబద్ధులై శబ్దాదివిషయ
ప్రవణులై ప్రవర్తించినట్లయిన, మన్నుతినమరిగిన బిడ్డను నో
ట్లో కొరివిపెడతానని భయపెట్టునట్టి తల్లివలెనే, హితబుద్ధి
తోఁ జేసిన దయయందున నది యొక దోషము కాదు.

* కృష్ణావతారమున జారచోరత్వములను నివర్తింపఁజేయుట. *

ఇఁక కృష్ణావతారమున జారత్వమును, చౌర్యమును న్నుచేసినాడనెడి ప్రసిద్ధికలదు. సర్వేశ్వరుండు ఆశ్రితుల నను గ్రహించుటకై చేసినదైనందునను, వాఁడు సర్వశరీరియైనందున, తన శరీరమును తానే యాలింగనము చేసికొనుటవంటి దయినందునను, "గోప్యః కామాత్" అన్నట్లు కామము వలన గోపికలను ముక్తలనుగాఁ జేయవలయునని తలంచి చేసినదైనందునను, "యదిమే బ్రహ్మచర్యంస్యాత్" అన్నట్లు తాను అస్ఖలితబ్రహ్మచారియై యట్టిభోగముతో నెట్టి సంబంధము లేనివాఁ డగుటం జేసియును, వాఁడు చేయునవి యన్నియును ఆశ్రితులను రక్షించుటకొఱకయినవైనందున అది యెన్నఁడు దోషముకాదు. నిందయును లేదు. అట్టి యుపాదేయము కాఁగలదు.

—* భాగవతులవిషయముఁ దోచునట్టి దోషములను నివర్తింపఁజేయుట *—

ఈవఁని చెప్పినవిధమున భగవంతునియందు దోషం బెట్టిగును లేనట్లు, వానిభక్తులును స్వరూపానురూప జ్ఞానానుష్ఠానపరిపూర్ణులై స్వరూపవిరుద్ధంబులగు ప్రాతికూల్యము నెక్కుడటియు లేనివారైయున్నను, తనదోషమువలన వారి యందు దోషమున్నట్లు తోచినట్లయిన, వారిని నిందింపకూడదు. వాటిలోను దేహపరవశతవలనఁగాని, వర్ణ గోకకున్నట్లు యొనర్చినవి గాని కాకుండ, స్వప్రయోజనము నపేక్షింపక ఆశ్రితులను రక్షించుటకై చేసినవియైనట్లయిన, నవి యుపాదేయంబులు కాఁగలవు. "నాత్రగర్హా" అనిచెప్పి "కింతు శ్రీ

మద్భవనభవనత్రాణాత్ః'' అనుటచే ఆశ్రితులకై యొనర్చిన
వైనందున, నది యొకదోషముకాదని చెప్పియున్నదికదా?

ఇవ్విధమున గ్రహింపక, నామరూపములనుధరించినట్టి భాగవతులైనవారు యెవ్విధమునప్రవర్తించినను అది యుపాదేయమే యంటివేని, "వోర్వనెంజే మున్నవరుం పిన్నవరుం మూర్ఖరెనవిట్టు నడుచ్చొన్నవక్కై నాళుంతుడక్''అను తావున నాస్తికులను ఆస్తికనాస్తికులనున్న మూర్ఖులని విడిచి, ఆస్తికుల నాశ్రయింపుమని చెప్పనక్కఱలేదు కదా? "మ్లేచ్ఛుండయినను, భగవద్భక్తుండయినటయిన, వాని తీర్థప్రసాదంబులు పావనంబులు'' అనుటచే పరమవిలక్షణుల సంబంధము స్వీకరింపవలసినదని జగత్ప్రసిద్ధము. భగవంతుండు ఆజ్ఞాపించినాడని నిర్ణయముగ గ్రంథములయందు విధించియున్నట్టి మన పూర్వాచార్యులెవ్వరయినను, ఒక్కరహస్యమునందయినను, భగవంతునికి ప్రపత్తిచేసినవాండు అహంకారనివృత్తికిగాను, స్వధర్మపరిత్యాగమునకుగానును ఉచ్ఛిష్టమొదలగువాటిని భుజింపవలయునని చెప్పియుండలేదుకదా!

ఒకవేళ గ్రంథములయందుం జెప్పియుండకపోయినను, నిషేధించియుండనట్టయిన, గ్రంథములయందుం జెప్పియున్నట్టి యహంకార నివృత్తికిగాను ఉపయుక్తంబులయిన వాటిం జేయవచ్చునుకదా? యంటివేని, ఉద్గ్రంథములగు శ్రీవచనభూషణాది దివ్యశాస్త్రములయందు అనేకవిధములుగ నిషేధింపంబడినట్టి అకృత్యంబుల నాచరించుట భగవన్మాయాప్రభావంబని తలంపవలయునే తప్ప, అది శిష్టాచారముగ చెప్పకూడదు కదా!

గ్రంధములయందుఁ జెప్పినట్లయిన, అనధికారులు తిరస్కరించి నశించి పోదురు. కావున, ఇతిహాసములయందుఁ జెప్పియున్నందున సాంప్రదాయికమని ప్రవర్తించుదు రంటివేని పూర్వాచార్యుల శ్రీసూక్తులతోను, అనుష్ఠానంబులతోనును విరోధము లేకుండ యుండినటయిన, అట్లయినను కావచ్చునని గ్రహింపఁదగునే కాని, లౌకిక, పరమవైదిక విరోధము లనేకములుండుటం జేసి, అట్లు గ్రహింపఁదగదు. శాస్త్రమునందెద్దియయిన నొక పరమార్థము చెప్పియున్నట్లయిన, దానికిఁ గావలసిన యంగోపాంగములను ఇతిహాసములనుండియు, సంప్రదాయమునుండియును గ్రహింపనగునని యని చెప్పియున్నది ఇంతియె కాని, సకలశాస్త్రదూషితంబులై శిష్టగర్హితంబులగు వస్తుంబులను ఉపదేశపరంపరా ప్రాప్తంబులని గ్రహింపఁగూడదు కదా! వీటినన్నింటిని శాస్త్రమును బట్టియే తెలిసికొనవలయునా? రజస్తమోగుణములను వృద్ధిపొందించునవియై "ఆహారదోషము జ్ఞానవిరోధి" అన్నట్లు అర్థపంచకజ్ఞానోత్పత్తికి విరుద్ధంబులై జాతిదుష్టములై, ప్రాకృత జనస్పర్శదూషితములై, అత్యంత హేయములై, సామాన్యజనులును త్యజించునవియును నింద్యములు నగు నిషిద్ధపదార్థములు వేళాకోళవిధమున సరియయినవియేయన్ని రాక్షసస్వభావముగలవారికి తోచునే తప్ప, విశేషశాస్త్రవశ్యులగు శిష్టులకుఁ దోచదు కదా! అనధికారులు నిందింతురనెడి భయములేకుండ, విలక్షణ జన్మముగలవాఁడగు వైష్ణవుని యనువర్తించుటయు వాని తీర్థప్రసాదంబులను స్వీకరించుటయును పవిత్రంబని విధించునట్టి యధికారులే దీనిని చెప్పినట్లయిన, అధికారి

భేదమునుబట్టి యిదియును తగునని తోచునుగదా! అన్నైద్రికతనుబట్టి చూచితే దానికంటెనున్న యిది యెక్కువ విరుద్ధము కాదా? ఇఁకను దీనిని గురించి భాష్యమతస్థులకు ఆగమంబులయినను కలవు

భగవత్ప్రియత్వ విరోధియగు స్వప్రయత్న నివృత్తిని విధించుటచే నది స్వతస్సిద్ధముగానే తెలియవచ్చునది కాకూడదా? యంటివేని, అట్లయిన, శాస్త్రపరిగ్రహముగాని, భగవద్వచనముగాని, శిష్టాచారముగాని యెక్కటియును లేకుండ యుండఁగా, బద్ధమతస్థులవలెనే ఆభాసవచనంబులఁగొన్ని విపరీతార్థములఁ జెప్పుచు భగవన్మాయాకల్పితంబులగు కొన్ని ప్రత్యక్షములఁ జూపించి, భ్రమింపఁజేసి, తిరుగుమంతునట్టి అప్రామాణికులగు కొందఱివచనంబులనుగాని అనుష్ఠానంబులనుగాని ఉజ్జీవింపవలయుననెడి యిచ్ఛగలవారు ప్రమాణములనుగాఁ గొనకూడదు.

అదియేమి? వారు స్వతంత్రముగ ఒక్కయనుష్ఠానమును కల్పించుచుండలేదే?" "ధర్మజ్ఞసమయః ప్రమాణం" అనియు "యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనాః" అన్నట్లు శిష్టాచారమునే ప్రమాణముగా నంగీకరించి, "ఆచార్యస్య ప్రసాదేన మమ సర్వమభీప్సితం ప్రాప్నుయామితి విశ్వాసో యస్యాస్తి స సుఖీ భవేత్" అన్నట్లు స్వాచార్యునియెడలఁగల విశ్వాసమువలన వాని యాజ్ఞప్రకారము ప్రవర్తించినట్లయిన. అనర్థము కలుగునా? యంటివేని చెప్పెదను. స్వాచార్యాజ్ఞయననది యంగీకరింపఁదగినది యెప్పుడనఁగా, వారు యథార్థాచార్యలక్షణములు కలవారై శాస్త్రపాణులై ప్రబలప్రమాణపర

తంత్రులై, శ్రీవచనభూషణాది దివ్యశాస్త్రమునఁ జెప్పియున్నట్లు ఈతనిని శిక్షించినప్పుడు గదా? అట్లు శిక్షింపక, తమ మనస్సునకుఁ దోచినట్లుచెప్పి యిది శుద్ధమైనట్టి యుపదేశమని కొన్ని విపరీతార్థములను కల్పించి "ఞానాంగుక్కురుమనుంతెట్టాం గోరాదుఎక్కళ్లాం పరాయ్" (ఆవేశముచే అపహాపస్మారమున్నదని యచట ఆడుచు కళ్లావారాయీలను తెచ్చి) ఇట్టి నిషిద్ధానుష్ఠానమే సిద్ధోపాయమని శిష్యులకుఁ దెలియరాకుండనట్లు, ఒక్కరినొక్కరు *సంకేతశబ్దములచేఁ దెలుపుకొనుచు, ఒక్క గ్రుడ్డివాఁడుపోయిన దారిని పోయి అనేక గ్రుడ్డివాండ్రు బావిలో పడునట్లు, అప్రామాణికుల నాశ్రయించి, వారి యిష్టప్రకారము నడుచుకొనినట్లయిన, ఓటివోడమీఁద ప్రయాణము చేయువారివలెనే గురుశిష్యు లిద్దఱును అనర్థపడుదురు గాన, అట్టి వారితో సహవాసము నెన్నటికిని చేయఁ గూడదు.

* అన్నింటిలోఁ సారతమమైనది తిరుమంత్రమనుట. *

ఆచార్యుఁడెట్లనఁగా — అహంకారార్థ కామపరుండు కానివాఁడై లోకహితముఁ గోరువాఁడై సాక్షాన్నా

* సంకేతశబ్దములు:— ఎవ్వరికైనను తెలియని సమారాధనము జరిగితే "భగవత్ప్రియామా? భాగవతప్రియమా? అని యడుగుదురు. భగవత్ప్రియమనఁగా మద్యమాంసములు లేనిదనుట. భాగవతప్రియమనఁగా మద్యమాంసములు కలిగియున్నదట. చేపలను జలపుష్పములందురు. కోడిని [illegible] [illegible]. ఉల్లిగడ్డలను సాలగ్రామములందురు. కోడిగుడ్లను తిరుమణి పుండ్రములందురు. [illegible] కన్నమెడ గోవిందరాజులందురు. కాల [illegible] సాలగ్రామములుంచిన జలపుష్పములపుళి ఇత్యాదులు.

రాయణో దేవః కృత్వా మూర్తిమయీం తనూం మగ్నానుద్ధరతే లోకాన్ కారుణ్యాత్ శాస్త్రపాణినా" అన్నట్లు శాస్త్రముఁగొని రక్షించునట్టివాఁడు కదా! అట్టి శాస్త్రమన్ననో, గుణానుగుణముగ అనేకవిధములుగా నుండుటం జేసి, "అసారమల్పసారంచ సారం సారతరంత్యజేత్ భజేత్సారతమం శాస్త్రం రత్నాకర ఇవామృతం" అన్నట్లు అసారమగు వేదబాహ్యశాస్త్రమును, అల్పసారమగు పూర్వభాగమును (కర్మకాండమును), సారమగు ఉత్తరభాగమును (వేదాంతమును), వీటి నన్నింటిని విడిచిపెట్టి సారతరమగు విష్ణుగాయత్రింటనున్న సారతమమైనట్టిదిగాను మొట్టమొదట చెప్పఁబడినదియు, సంసారనివర్తకమునగు తిరుమంత్రమును ఉపదేశించి, అందుల కనుగుణంబులగు అనుష్ఠానంబులను విధించి, ఆళ్వారులును ఆచార్యులును గ్రంథములయందుఁ దెలిపియుంచియు, తాము స్వయముగా నాచరించియుండిన విధమున తప్పకుండ తామున్ను ఆచరించి, తనను ఆశ్రయించినట్టి యీ చేతనుని చేతనున్ను ఆచరింపఁజేసినట్లయిన, ఉభయులును ఉజ్జీవింపఁగలరు. "నీచస్పర్శముగల గురు, మంత్ర, దేవతలు పరిత్యాజ్యంబులు" అని ఆచ్చాంబిళ్లగారు సాయించియున్నారు కదా!

వాస్తవస్థితి యిట్లుండఁగా, సంసారనివర్తకమగు తిరుమంత్రమును ఉపదేశించినవాఁడే యాచార్యుండని స్తుతిమాత్రము చెప్పుచు, "తృష్ణాతోయే మదనపవనోద్ధూతమోహోర్మిమాలే దారావర్తే తనయసహజగ్రాహసంఘాకులేచ" అని చెప్పియున్నట్లు సంసారసముద్రములో మునిగిపోయి, తామున్ను దరిచేరఁజాలక, తమను ఆశ్రయించినట్టి వారినిన్ని

బద్ధసంసారులనుగాఁ జేసి, "పాపేకృతేయదిభవంతి భయానుతాపలజ్జాఃపునః" అన్నట్లు పూర్వపువాసనవలన పాపకృత్యంబుల నాచరించియున్నను, భయపడుచు, పశ్చాత్తాపపడుచు, సిగ్గుపడుచును కృపాపాత్రులు కాకుండ, మన కాచార్యసంబంధము కలదు కదా! మనకింక భయమేమనుకొని. "కాదుశెయ్ వార్ కూట్టుశెయ్ దు కైమ్మైయుడైవార్ క్షేమముకైయుంపోమ్" (అవిని వేదనగాఁ జేసికొనిముందున్న సౌందర్యమును పోగొట్టుకొని, అల్పమైనదగు మునుపటిసంపత్తునున్న పోగొట్టుకొందురు) అన్నట్లు, దానిని పోగొట్టుకొందురు. వారిమాటలు వేశ్యచెప్పిన పతివ్రతాధర్మంబులవలెఁ బరిహాసాస్పదంబులైనిష్ప్రయోజనంబులగును

వారియందు వసతీపోయినను, "విశ్వాసః ఫలదాయకః" అన్నట్లు ఈతనియొక్క దృఢాధ్యవసాయమువలన, ఫలప్రదము కాదా! యంటివేని, చెప్పెదను.

ఇట్టి విశ్వాసము వేదబాహ్యులకు సయితము కలదు కదా! "గురూపదిష్టమార్గేణ జ్ఞానకర్మసముచ్చయాత్ మోక్షోలంభనవికృత్స్నజాయతే భువి కస్యచిత్" అన్నట్లు వేదబాహ్యులైనన్ని గురువుయందు విశ్వాసమున్న, గురువు ఉపదేశించినప్రకారముగ్రనుష్ఠించుటయును, ఆమువలన మోక్షము తప్పక కలుగుననెడి దృఢాధ్యవసాయమును ఇవి మిక్కుటముగాఁ గలవు కదా! ప్రమాణపరతంత్రుఁడయినవానికి "ఆచార్యుఁడు శాస్త్రజ్ఞుండుగా నుండవలయును. జ్ఞానానుష్ఠాన సంపన్నుండుగా నుండవలయును. సాంప్రదాయసిద్ధుండుగా నుండవలయును" అనునవి యన్నియును కావలయుచుండును. బాహ్యమతస్థులకు ప్రమాణాపేక్ష యెక్కుడు లేకపోవుటంజేసి,

ఆచార్యనిష్ఠ యిక్కాలి పరిపూర్ణముగా నుండగలదు. అదియున్నంతమాత్రమున పరమపురుషార్థమును, విలక్షణమును నగు మోక్షము లభించునని చెప్పజాలము కదా? గురు మంత్ర, దేవతా, భేషజముల (ఔషధముల)యందు దివ్యశక్తి యున్నప్పటికిన్ని, విశ్వాసము లేకున్నట్లాయెన, ఉపయోగపడదని తలంచి విశ్వాసము ఆవశ్యకమని చెప్పఁబడినది. ఇంతియె కాని, ముత్యపుచిప్పను వెండియని నమ్మినదో, నది సత్యముగ వెండి యగునా! కాదు కదా!

ఆచార్యుండు జ్ఞానాధికుండై శిష్యునియెడల యెక్కువ ప్రీతిగలవాఁడుగా నున్నట్లాయెన. ఈతనియందు కొన్ని దోషంబులున్నను, ఆచార్యునియం దీతనికి ప్రీతియున్నట్లాయెన. చాలును కదా! ఇట్లుండ, సర్వేశ్వరుండు దండించుటకై తలంచినప్పుడు, ఆచార్యుం డీతనిని తనవెనకనుంచుకొని రక్షింపఁగలఁడా' యంటివేని, "స్థాలిత్యే శాసితారం" అన్నట్లు అట్టి దోషములు రాకుండునట్లు యీతనిని దిద్దుపాటుచేసి, భోగయోగ్యునిగాఁ జేసి రక్షించుటయే యాచార్యునిపని కాని, తనను ఆశ్రయించి తనను ప్రేమించినట్లాయెన, శిష్యుండు దుర్నడవడిక కలవాఁడయ్యెనను, ఆచార్యుండు రక్షింపఁగలఁడని తలంపకూడదు. ఆచార్యుండనఁగా పడవమీఁద చుక్కానిత్రిప్పువంటివాఁడు. ఆచార్యుండనెడి చుక్కాని త్రిప్పువాఁడు విష్ణువనెడి పడవమీఁద స్థిరముగా నున్నట్లాయెన, ఆ తీరకుండగుటకు సందియము లేదు. ఈ చేతనుండు రెండుచేతులనువదలి యుండునప్పుడు నిశ్చింతుండై యెక్కుపనినిన్ని చేయకుండియుండక, అగాధమైనట్టి సంసారసాగరమున మునింగి, తో

టుపాటుపడుచున్నట్లయిన, సర్వశక్తుండగు సర్వేశ్వరునికే యీతని నుజ్జీవింపఁజేయుట యశక్యమని "కూవికూవి నోడువిన్నై తూన్పుల్ నిన్ను పావియేన్ పలకాలంపత్తిగ్గత్త లముఁగక్కినేన్ మీవియన్ట్రానిలకాత్తవనలకమెల్లాం తావియవ న్నాన్నైయెంగిని త్తలైప్పెవనే" అనుతావున "సర్వశక్తుండగు నీవు రామకృష్ణాదిరూపములతో నీదివ్యమంగళవిగ్రహసేవను అందఱికిన్ని చెంపుతో నొసంగి గీతాశాస్త్రాదుల మూలము గ హితోపదేశముఁజేసి, చేయిచ్చి పైకి తీయుట కిచ్ఛగించి నను, అట్లు పైకితీయుట (ఉజ్జీవింపఁజేయుట) యశక్యమగు నట్లు, పాపరూపమగు పాదలోనుండి పలుమాఱుప్రార్థించు చు, పాపిష్ఠుండనగు నేను దానితప్పి అట్లాడు చున్నాడను. అందఱికిని సర్వసాధారణముగా నొసంగినప్పుడే లక్షింపబట్టి దౌర్భాగ్యుండను నేను.ఇఁకనిన్నుఁబొందుట యెన్నటికో!" అని శ్రీ నమ్మాళ్వారులు సాంచియున్నందున, ఆచార్యుండు రక్షిం చుట యశక్యము కదా!

అట్లు సర్వేశ్వరుడు రామకృష్ణాది రూపముగా నవ తరించి, విస్తృతముగ హితోపదేశముఁజేసినప్పటికిన్ని, అధి కారులు గాని వారిని లభింపనందున విజాతీయుఁడగు తనవ లన నిది కాఁజాలదని తలఁచి, సజాతీయులగుటవలన వీరిని నియమించి.భోగయోగ్యులనుగాఁ జేసి, బాగుగ దిద్దుపాటు చేయవలయునని కదా! నమ్మాళ్వారులు మొదలగువారినిఅవ తరింపఁజేసెను.వారున్ను అట్లయితరులను బాగుగ దిద్దుపాటుచేసి కైంకర్యపరులనుగాఁ జేసిరి కదా!వారివలెనే ఆచార్యుండైనవాఁడు దిద్దుపాటుచేయ సమర్థుండైనట్లయిన, ఈతండు ముక్తుండు కాఁ

గలఁడు. వాస్తవస్థితి యిట్లుండ, దుర్నడవడికలవారినిన్ని ఆచార్యుండు రక్షింపసమర్థుండని చెప్పఁజాలము. శ్రీరామానుజులవారే అరంగమాళిగై ముదలానారనువారిని పశురానిపొట్లఁడి దిద్దుబాటుచేసినారు కదా? కావున, బాల, మూక, జడ, అంధాదులనున్ను తిర్యగ్జంతువులనున్ను, స్థావరపదార్థములనున్ను ముక్తులనుగాఁ జేసినవారగు శ్రీ రామానుజులవారు మొదలగువారికిన్ని ప్రతికూలంబులుగల చేతనుల నుజ్జీవింపఁ జేయుట దుర్లభమగుటంజేసి, తక్కిన యాచార్యులు అట్టివారిని రక్షించుటయనునది ఏనుగబొమ్మల పోరాటమువలెనే నామకార్థము మాత్రమేయని యెఱుంగునది.

సర్వేశ్వరుఁడయినవాఁడు సర్వస్వతంత్రుండై, సర్వశక్తియుక్తుండై, లీలారసలోలుండై పరమదయాళువయినట్టివాఁడగుటంజేసి, జగత్తుయొక్క యుత్పత్తి స్థితి, సంహారాదులకు తానే సమర్థుండై సర్వనిర్వాహకుండైయుండియును, "ఘటరొరుమూర్త్తి త్రమురుద్యామరిప్పు అనయనెన వుంకలత్రిత్రగ్త్రుళనే" అన్నట్లు, గ్రద్ధుణ మితరులకు అశక్యమగుటంజేసి, దానిని తనపైఁబెట్టుకొని, సృష్టిసంహారంబులకుగాను "నర్సైత్ర్యప్పనర్పణ్ణినాన్ముకనై ప్పడ్డ్" అన్నట్లు ఒక మట్టిబొమ్మను చేసినట్లు, చతుర్ముఖ బ్రహ్మను సృజించి, "సృష్టిం తతః కరిష్యామి త్వామావిశ్య ప్రజాపతే" అన్నట్లు వానిలోనంతరాత్మగానుండి జగత్తును సృజించి, దేవతలకు జ్ఞానముఁ గలుగఁజేసి చతుర్ముఖబ్రహ్మమే సృజించినాఁడని ప్రసిద్ధపఱచునట్లును, ముందుగ వానిఁగొని రుద్రుని సృజించి వానిలోనంతరాత్మయై సంహారమొనర్చుచు, త్రిపురదహనమును వాఁడే

చేసినాడని ప్రసిద్ధమగుచున్నను, దుఃఖాకులులగు చేతనులం జూచి వీరిని సంసారమునుండి తొలగించుటకుగాను ఆచార్యుం డనెడి కొయ్యబొమ్మను నిర్మించి (పిళ్లలు) కాకిబంగారములతో నలంకరించునట్లు, జ్ఞానానుష్ఠానంబులనెడి వైష్ణవాలంకార ములను గలుగఁజేసి, వానిలో నంతర్యామియై వానిమూల ముగ చేతనులను వశపఱచుకొనుచు రక్షించువాఁడని చెప్పి యున్నందున ప్రత్యేకముగా నాచార్యుండనువాఁడు వేఱొ క్కరుండు లేఁడు కదా! పయికిచూచినట్లయిన, సృష్టిసంహారంబు లను వీరే చేసినారని తెలియవచ్చును. ఇంతియెకాని, వీటి మాహాత్మ్యాతిశయమునుగుఱించి సూచించితిమేని, "విష్ణురాత్మా భగవతో భవస్యామితతేజసః" అన్నట్లు అంతులేనికారణభూ తుండు సర్వశక్తుండని కదా యేర్పడును. ఈయర్థమును, "ఈ శ్వరస్సర్వభూతానాం హృద్దేశేర్జునతిష్ఠతి భ్రామయన్ సర్వ భూతాని యంత్రారూఢాని మాయయా" అనుతావున లీలకు విషయభూతులగు వారందఱును అచేతనపదార్థములవలెనే ప రతంత్రులనియు, తానే సర్వస్వతంత్రుఁడనియు చెప్పుటచే సర్వే శ్వరుండు తానే స్వయముగ తెలిపియున్నాఁడు కదా! అట్లే "వి ష్ణోశ్శేషీ తదీయశ్శుభగుణనిలయో విగ్రహశ్శ్రీశఠారిః శ్రీ మాన్ రామానుజార్యః పదకమలయుగం భాతి రమ్యం తదీ యం" అన్నట్లు సర్వేశ్వరునంతుఁడె భోగమున వినియోగపఱచుకొ నునప్పుడును తానె యంతరాత్మగానుండి శేషియై, ఆధేయ త్వ విధేయత్వ శేషత్వలక్షణంబులుగల శ్రీనమ్మాళ్వారు లను శరీరముగానున్ను, మహాగుణంబుల కాశ్రయంబయినట్టి శ్రీరామానుజులవారిని శ్రీపాదంబులనుగానునుగొని ఆచా

ర్యంబుగా నవతరించుటం జేసి, అతండే యన్నింటిని నిర్వహించుకొని పోవువాడు. వానికెట్టి యిష్టమైనదో అదియే అందఱికిన్ని ఇష్టమైనది. తక్కినవారందఱున్ను వానికి నిత్యపరతంత్రులు. స్వతంత్రముగా నొక్కనికిన్ని ఒక్క ప్రవృత్తియు నుండజాలదు. "ఏతత్తైవం వాలాగ్ర ముత్పాద్యాశేషస్థితియుమ్ అపోత్తోత్థియుమున్ గప్ప'! అన్నట్లు వానిసంకల్పము లేనట్లయిన గడ్డిపోచనైనను కదలింప సమర్థుండెవ్వండును లేడు. ఈయాచార్యుండు హితము నుపదేశించి దిద్దుపాటుచేయుటకై ప్రయత్నించుటయునది కోటలు సిద్ధముచేసిన వంటకములో అత్తగారు చెయ్యిపెట్టినట్లు యెఱుంగునది.

*చేతనుండు దిద్దుపాటుగుటలో నుపకరించునటివన్నియును
సర్వేశ్వరుని యసాధారణ కృత్యములనుట. *

ఈ జీవులు అచేతనప్రాయులై పడియున్నప్పుడు దేహేంద్రియంబులనొసంగి, ఒక్కదానిం జేయుటకుగాని వినుచుటకుగాని కావలసిన శక్తులనొసంగి, వాటింగొని చెడదారిని పోకుండ వేదశాస్త్రము నొసంగి, రామకృష్ణాద్యవతారములుగా వచ్చి యనుసరించి హితము నుపదేశించినను, దుర్వాసనామూలముగా నొక్కరును శాస్త్రమర్యాదను లోబడిరానప్పుడు, కృపపొంగిపోయి, తానే స్వయముగ ప్రయత్నించి రక్షింపవలయునను కొని, ఈ విభూతియందు తానులీలారసము నేర్పఱచిన నియమంబుల నతిక్రమించి రక్షించుట తనకే యశక్యమగుటం జేసి మధ్యాహ్నపు నెరవపంటియువకాశమునకై నిరీక్షించియుండి, విశేషముగ కటాక్షించి, అద్వేష, ఆభిముఖ్య, సత్సంగములనున్ను సాత్వికగుణాములనున్ను గలుగంజేసి, మోక్షాపేక్షను గలు

గాఁ జేసి, ఆచార్యుండనువాని నొక్కని నలంకరించి, వాని నాశ్రయించుటకుఁ గావలసినట్టి శమదమాదిగుణంబుల నీతనికిఁ గలుగఁజేసి, వానితోఁజేర్చినపిమ్మట కదా అతం డీతనికి హితము నుపదేశింపగలఁడు. అట్లు హితము నుపదేశించినపిమ్మటనున్ను, "ఉపదేశోపసర్గకః" అన్నట్లు దురభ్యాసము పైఁబడకుండ "తం దేవమాత్మబుద్ధిప్రసాదం" అనియు, "ఏషఏవ సాధుకర్మకారయతి" అనియు, "సర్వస్యచాహం హృదిసన్నివిష్టో మత్తస్స్మృతిర్జ్ఞానమపోహనంచ" అనియును చెప్పియున్నట్లు హృదయమునం దున్నవాఁడై ఆత్మగుణములను గలుగఁజేసి, పరమాత్మేతరములగు వాటివిషయమున వైరాగ్యమును గలుగఁజేసి, తనవిషయమున ప్రీతిని సంపూర్ణముగాఁ గలుగఁజేసి, పరమాస్తికుండగునట్లు చేసి, ప్రాప్తిప్రతిబంధకంబులగుసమస్తపాపములును తొలఁగిపోవునట్లు అనుగ్రహించి, ప్రారబ్ధకర్మవిమోచనము మొదలుకొని సత్యసంకల్పప్రాప్తి (పరమపదప్రాప్తి)వరకును లభింపవలసిన ఫలంబులనన్నింటిని వరుసగా లభించునట్లు చేయుట యనునది సర్వేశ్వరునియొక్క యసాధారణకృత్యము కదా!

—* ఆచార్యుఁడే యుపకారకుండని యీచేతనుండు మొట్టమొదట తెలసికొనవలెను. *—

వాస్తవస్థితి యిట్లున్నను, అనాదికాలముగ సంసారములోఁబడియుండునట్టి యీచేతనియుజ్జీవనమును గురించి మొట్టమొదట యీతనికి ఉపకారస్మృతి గలుగుటయనునది "ఆత్మనోహ్యతినీచస్య యోగిధ్యేయపదార్హతాం కృపయైవోపకర్తారమాచార్యంసంస్మరేత్సదా" అన్నట్లు అనాదిగ సర్వేశ్వరుం డుండియు

న్నను, పిరాట్టియుండియుండియున్నను, ఆళ్వారులును తక్కినయాచార్యులును అందఱున్ను ఈ యాత్మనుజ్జీవింపఁజేయుటకై యవతరించియున్నను, ఈ జన్మమున తనకీలాభమును ఆచార్యసంబంధముద్వారా కలుగఁజేయుటంజేసి, యది స్వాచార్యునివిషయమున నుండగలదు. ఈ యుపకారమునకు ముఖ్యకారణ మెద్దియని పరిశీలించి చూచితిమేని సర్వకారణుండగు సర్వేశ్వరుండేయని యేర్పడుటంజేసి, యది వానియందే పర్యవసింపక పోలు లేదు. కావుననే ''ఉపకారస్మృతికి మొదటికారణము ఆచార్యునివిషయమునఁగల కృతజ్ఞత. తుట్టతుదికారణము ఈశ్వరునివిషయమునఁగల కృతజ్ఞత'' యని శ్రీవచనభూషణమున సాయించియున్నారు.

-*ఆచార్యుండును సర్వేశ్వరుని యవతారములలో నొక్కటియనుట.*-

ఈ యాచార్యరూపమగు అవతారమున్ను వానిదేయైనందున ''ఆచార్యదేవోభవ'' అనియు, ''గురురేవ పరంబ్రహ్మ'' అనియు, ''న త్సూన్నారాయణో దేవః'' అనియు, ''ఐహికాముష్మికం సర్వం'' అనియు, 'మాతా పితా యువతయః' అనియునిట్లు పూర్వాధికారియైనట్టి వానివిషయమున ననుసంధించుకొనవచ్చును. కావుననే కదా విపరీతానుష్ఠానంబులకవకాశము గలుగకుండునట్లు ''రామానుజార్యే గురురితి చ పదం భాతి'' అనుతావున ఇతరులయందుండరాని యుపాయాత్మకమగు ఆచార్యత్వమును శ్రీరామానుజులవారియందున్నట్టి దానినిగాను పూర్వాచార్యులందఱును అనుసంధించుకొనియు, ఉపదేశించియును పోయియుండిరి.

ఇందుల కభిప్రాయ మేమనఁగా — నానాటికి అజ్ఞానము ప్రబలమై తమతమ ఆచార్యులు చెప్పినట్టి విపరీతార్థములను విని అజ్ఞులయినవారల్లు అనుష్ఠించుకొని పోకుండునన్న, శ్రీరామానుజులవారి శ్రీసూక్తులును వారి యనుష్ఠానంబులునే ఉద్దేశ్యములని యందఱును యెఱిఁగి యుజ్జీవింపనన్ని నిర్ణయించినవారయిరి. కావుననే తామేదో యొక దాని నాచరించి అది శ్రీరామానుజులవారు సాధించినట్టి యనుష్ఠానంబని చెప్పినట్టివారి మాటలను నమ్మక, గురుపరంపరా ప్రభావము మొదలగు గ్రంథములయందు సాధించినట్టి యర్థంబులతో పూర్వాచార్యుల వచనానుష్ఠానంబులతో పరీక్షము రాకుండునట్లు, బాగుగాఁ బరిశీలించి, నిర్ణయింపఁగల పరమవైదికులకు అధికారుల వచనానుష్ఠానంబులే యుద్దేశ్యంబులని గ్రహింపవలయును. ఇంచుకేనియు ప్రమాదములేనట్టి జ్ఞానానందమును లభించినవారలకు శ్రీనమ్మాళ్వారులు "ఉపదేశించెదర్ మీకు శురిదియుళ్" అని యారంభించి, పలుతావుల వేదప్రమాణ్యము నంగీకరించి, "సర్వం ఖల్విదం బ్రహ్మ నేహనానాస్తి కించన" అనియు "ఏకోహ వై నారాయణ ఆసీన్న బ్రహ్మా నేశానః" అనియు నిర్ధారించి చెప్పినట్టి వేదాంతవాక్యములను ద్రావిడభాషలో వివరించి, ముముక్షువులచేఁ దెలిసికొనవలసినయర్థంబులనన్నింటిని తమ ప్రబంధములద్వారా బయలుపఱచిన వైదికాగ్రేసరులగుటం జేసియే కదా ప్రపన్నజనకూటస్థులై సకల శిష్టాగ్రగణ్యులచేతను నున్న శిరసావహింపఁదగినట్టి వారుగా నుండిరి. కావుననే యెంతజ్ఞానవంతులైనను, వేదవేదాంత విరుద్ధముగ చెప్పెడివారిని పోయినట్లయిన, భగవంతుని లీలకు

విషయమగుదురే కాని, వాని కృపకు విషయభూతులు కాఁజాలరు.

—* మంచి జ్ఞానానుష్ఠానపరులైనను, నిషిద్ధానుష్ఠానముగలవారుగా నుండుట సర్వేశ్వరుని లీలార్థము *—

జ్ఞానవంతులు మాత్రమే కాకుండ, యెక్కువ వైరాగ్యముగలవారై యెక్కువ భక్తియున్ను కలవారై యుండియును, దురనుష్ఠానంబులతో సంబంధముగలవారయినట్లయిన, వారిని యెవ్విధమున తలంపవలయునంటివేని, చెప్పెదను. సర్వేశ్వరుండు తన లీలకు సహకారులనుగానుంచినట్టి వారినిగాఁదలంచి, వారివద్దకు తాను పోకుండ దూరముగానుండునది. సర్వేశ్వరుండు నిరంకుశస్వాతంత్ర్యుండై, పరమకృపావంతుఁడై భోగార్థమును లీలార్థమును యేర్పడియుండు నిత్యవిభూతి లీలావిభూతులకు నాయకుండగుటంజేసి, లీలయును భోగమును వానికి యిష్టంబులై, యొకప్పుడు లీలాలోలుఁడై కొందఱి నందులకు సహకారులనుగాఁగొని వారి మూలముగ కొందఱిని లీలలో నుపయోగపఱచుకొనుటయును, వేఱొకప్పుడు దయాపరవశుండై కొందఱిని తానే ముక్తులనుగాఁజేసి, భోగమునందుపయోగపఱచుకొనుటయును, కొందఱికి విలక్షణసంబంధమును గలుగఁజేసి యందుమూలముగా నుజ్జీవింపఁజేయుటయును వానికి స్వభావమగుటంజేసి, "శ్రుతిర్నష్టా స్మృతిర్నష్టా ప్రాయేణ పతితా ద్విజాః అంగానిచ విశీర్ణాని హా వృద్ధో వర్ధతే కలిః" అన్నట్లు పాపము ప్రబలమై వేదవైదికమర్యాదల నతిక్రమించి యందఱును నాస్తికులై నశించిపోవలసి వచ్చినప్పుడు, దయాపరవశుండై పరాంకుశ, పరకాల, యతివరాదులను

నియమించి వారిమూలముగ బిద్దుపాటుచేయుటకై ప్రయత్నింప
చుండగా, "నసుమక్కళ్ళం నీయాత్తోన్రుమి త్తై కలియుంకెడుమ్ కం
డుకొళ్ళిన్" అన్నట్లు కలిదోషమంతయును నశించిపోయి,
"పెరియకిత్తయుగంపత్తే పేరిన్ బవెళ్ళ పిటుక కలియుగ కిల్ వణ్ణ
నెమ్మాళ్ కడల్ వణ్ణన్ భూతంగళ్ మణ్ మేలిరితుప్పుకుంది ఇశై
పాడి యాడుగుమిడం కొండనవే" (పెద్దకృతయుగమువచ్చి ఆనం
దము పెంపొంది నీలమేఘశ్యామునిని సముద్రమువంటి వర్ణ
ముగల నాస్వామి భూమిపై జీవనాసులగ గలుగజేసి పాట
పాడుచు వాటిలో నంగట నంతరాన్నగా నున్నాడు) అని
పాయించినట్లు ఇట్టి కలిలకు విషయ భూతులయినట్టివారొక్క
రును లేరని చెప్పదగినట్లు, చూచింత్తాపులనంత్రటను వైష్ణవులేమై
గొప్ప యభిమానమువలన అనధికారులు సయితము ముక్తు
లగుటంగని "మొళ్లిరుంపిదు పెత్త్రాల కిన్తె" (అందఱును శ్రీవై
కుంఠముకుబోయిన దో కులోకమే లేకపోవును) అన్నట్లు ముక్తి
కిగావలసిన అధికారసంపత్తి ఇంచుకైనను లేకున్నను, ప్రా
తికూల్యములు లేనంతమాత్రమున గొప్ప యభిమానము
గలవారై బాల, మూక, జడ, అంధ, పంగు, బధిరాదులున్ను
ముక్తులయినట్లయిన, శాస్త్రమర్యాద తప్పిపోవుననియు, లీ
లావిభూతియున్ను తగ్గిపోవుననియును తలంచి, నిషిద్ధానుష్ఠా
నమున్ననే కాని, లీలలో నుండ యోగిపడుచుకొనుటకు ఏలు
లేనందున, పూర్వకాలమున అసురులును రాక్షసులును
"అగ్నిహోత్రాశ్చ వేదాశ్చ" అన్నట్లు వేదవైదిక శ్రద్ధగల
వారైనను, దేవతలను ద్వేషించునట్టివారై, సాధువులను బాధిం
చునట్టివారుగానుండుటచే, వైదికశ్రద్ధను పోగొట్టి విపరీతా

నుష్ఠానపరులనుగాఁ జేసిననే తప్ప వారిని నశింప జాలమను కొని "తిణ్కళ్ కాలశురర్కు తింగిళైక్కుమ్ తిరుమాలై" అన్నట్లు పిరాట్టియును, తానును ఒక యుపాయమును గస్పెట్టి "కళ్ళవేడత్తై క్కొండుపోయ్ పురంపుక్క వాఱుంకలంద శురరైయుళ్ళ పేసం శెయ్దిట్టు యుయుండవుపాయంగళుమ్" అనిసాయించినట్లు తానే బుద్ధవేషమును ధరించుకొని వారితోఁగలిసి వారిబుద్ధిని చెడిపి వైదికశ్రద్ధనుపోగొట్టి విపరీతానుష్ఠానపరులనుగాఁ జేసియును, "బృహస్పతేః శ్రుతిస్మృతిషు సర్వేషాను తిశయితజ్ఞానానాం నిదర్శనేన సంకీర్తనాత్" అన్నట్లు జ్ఞానాధి కులందఱిని నిదర్శన భూతుఁడగు బృహస్పతిని తన్మతస్థాపకునిగాఁ జేసి, అందుమూలముగ కొందఱిని విపరీతార్థప్రవర్తకులనుగాఁ జేసియును, ఇంకను "పలశమయ మతికొడుత్తాయ్" (అనేక మతములనేర్పఱచినావు) అనియు, "శమయంగళ్కెల్లాంపొతువాకినిన్నాయ్" (అన్ని మతములకును సమానముగాన్నావు) అనియును పాయించినట్లు తననైపునకు మనస్సు పోకుండునట్లు, అనేక వేదబాహ్యమతములనున్ను కుదృష్టులనున్ను కల్పించి ఆయాగుణములుగల పురుషుల మూలముగ ఆయామతములను ప్రవర్తింపఁజేసి, వాటిమూలముగ రాక్షసస్వభావముగల వారిని బద్ధసంసారులనుగాఁ జేసి, వాటిని యభివృద్ధిలోకిఁగొని వచ్చినచందంబున, ఈసిద్ధాంతమునందును ఖ్యాతిని, లాభమును, గౌరవమునున్ను సంపాదింపవలయునను కొని, నామరూపములను ధరించుకొనియుండి, స్వరూపానురూపములగు అనుష్ఠానములలో నొక్కటినిన్ని అనుష్ఠింపక, స్వరూపవిరుద్ధములైనవాటిలో నొక్కదానిన్ని త్యజింపక,

దేహాభిమానులై సంసారులై, శ్రీకృష్ణుని చిహ్నములను ధరించియుండగను, కాశీవాసితో నెదిరించినట్టి పౌండ్రకవాసుదేవుని వలెను, అమృతమునకై యాశించు దేవతల గోష్ఠిలో చేరినట్టి రాహుకేతువుల వలెను, స్వకార్యధురంధరులై నానావేషంబులను వేసికొని ప్రచ్ఛన్న శుకసారణుల వలె సన్న్యాసి ప్రవర్తకులట్లు నటించిన, హరిదాసాదిగృహ పరద్రవ్యాపహారులు సత్పురుషులలో రాక్షసస్వభావముగలవారు వచ్చి చేరినట్టియును, వారిని మోహింపజేసి తనయందు వశముచేయుటకై సహాయభూతులనుగా నుండ కొంటెజేసి యొప్పుజాచి, వారిని సిద్ధభూతులనుగా భావించు, యందుముఖ్యముగ నిషిద్ధానుష్ఠానములునుగా జేసి, అందులో వినియోగమును కావున ప్రమాణాచార్యులైనవారు "అపృష్టోపిహితం వక్తవ్యం" (అడగకపోయినను హితము చెప్పవలెను) అన్నట్టి దృష్టానుసారయనుగలవారైయుండి సర్వేశ్వరుండైనను శ్రీరామానుజులవారియైనను నోరుతెరచి చెప్పవలసినట్టి, స్వప్నములో గనబడి నిరూపించినట్టివన్ను, ఇంద్రవేషధారియై అంబరీషుప్రభునిం పరీక్షించినట్టి మాయయు మావారలు సర్వేశ్వరుని మాయయే యని తెలిసి, శ్రీపరమైకాంత్యులును శిష్టాచారమని తలంచి వాటినాచరింపకూడదని యట్టి వారిని దూషించుట యున్న కూడదు. తాను దూరమునుండి ఇదొక మాయం నుండీ దిగ్వంచించితో "మునిమనీ" (వాసిమాయలగని భయపడి దూరముగా తొలుగవలెను) అని శ్రీ నమ్మాళ్వారులవారు సాయించినట్లు పరిగ్రహింపవలసినది. సర్వేశ్వరుడు తనలీలకై చేయునట్టి ప్రయత్నమును దూషించినట్లయిన, అదియును లీలా

లోలుండుటను సర్వేశ్వరుని కటాక్షమునను కావున ఇది కూడ దని చెప్పినటులైన, వారికి కైవల్యమును కలుగఁజేసినట్లగును కావున అట్టివారికి కోడలు భయమునట్లు భయపడుచు వారి సన్నిధియందు నిలువక ... సంప్రయుక్తులై పర్యవసించుచున్న యధికా రులలో ఈ యర్థమును చెప్పకొనుచు దూరముగా నుండునది.

—* శ్రీరామానుజమతస్థులలో కొందరికి నిర్ధారణాస్త్రనములు
సంభవించక పోవుట. *—

ఇట్టి పూర్వోక్తమైన ప్రపత్తియందు గూర్చి యొక సందేహ ము కలదు. అదియెట్లనగా, శ్రీరామానుజులవారు తమ సిద్ధాం తమును నిర్ణయించుకొనుచున్నప్పుడు, బౌద్ధజైన పాషండులు స్వ వైభవమునంతయు వినియును, చూచియును నెట్టి మాటవలనను, భగవద్ద్వేషవలనను నున్న వారినాశ్రయించి శ్రీవైష్ణవ సిద్ధాంతము నఁ బ్రవేశించుటంగని, వాని మత్రమునను శిష్యులున్న సహిం పఁజాలక, ఈ సిద్ధాంతమునందు వారు తప్పు గాదని పోవునట్లు దూషింపవలయునని తలంచి, మన పూర్వాచార్యులు "భక్తిర ష్టవిధా హ్యేషా యస్మిన్ మ్లేచ్ఛేపి వర్తతే స విప్రేంద్రో మునిః శ్రీమాన్" అన్నట్లు భగవద్భక్తివలన వివాహసంబంధ స్వీకా రము సంగ్రహింపఁగా, దానికి వారేప్పుడు, సర్వవర్ణసాంక ర్యముఁ గలుగఁజేసి, చరమశ్లోకమున సర్వధర్మపరిత్యాగము ను విధించినదానిఁగాని విధి నిషేధములను రెంటిని త్యజిం పవలయునని బోధించి, నిషిద్ధానుష్ఠానమునఁ బ్రవేశపెట్టి, ఇదియే చరమధర్మమని కొన్ని గ్రంథములను కల్పించి, అకాలమునందుండు రాక్షసస్వభావము గలవారిని కొందఱిని మోహిం పఁజేయఁగా, అరకామపరవశులు కొందఱు తమకు అనుకూలము

దగుటంచేసి, దావాగ్నివలెనే వ్యాపించుకొనిరాఁగా, ఆకాలమున శ్రీరామానుజులవారు కొందఱిని పట్టుకొని, శిక్షించి, గ్రంథములఁగొని చింపివేసి, కాల్చి మాయమాసిపోవునట్లుచేసినను, కలికాలదోషమువలన తిరిగిన్ని నానాటికివృద్ధిఁబొంది, శిష్టులుమాత్రే నిందించుచుండినఁగొని బయలుపెట్టుచుక, తమతో ననుకూలించువారికే ఇది శిష్టాచారమని బోధించుచు, ఈ సిద్ధాంతమున కనర్థమును గలుగఁజేయువారై తిరుగుచుండిరి.

—* శ్రీవచనభూషణగ్రంథము ప్రవర్తించుటకు హేతువు *—

శ్రీపిళ్లైలోకాచార్యులవారి కాలమునను మీరడిగినట్లు కొందఱు విపరీతప్రశ్నల నడుగఁగా, నంపిళ్లవారు భగవదాజ్ఞవలన శ్రీవచనభూషణమను దివ్యశాస్త్రమును రచియించిరని కొందఱు జ్ఞానాధికులు చెప్పుదురు. పూర్వులు తమ ప్రబంధములయందు ముఖ్యముగా నధికారి కుండవలసిన లక్షణంబులనే తెలుపుచు వచ్చినట్లయిన, ఒక్కరును చేరరని తలంచి, శరణ్యుండగు సర్వేశ్వరుని ప్రభావమునే యెక్కువగాఁ దెలుపుచువచ్చి, దానివిషయమున నెక్కువ విశ్వాసమును గలుగఁజేసిరి అధికారి కుండవలసిన లక్షణంబులను కదాచిత్తుగా వచ్చుట్లనను నొక తావున సూచింపఁజేయుచు పోయినందున, అందులను గుఱించిన నాస్వస్థితి బాగుగాఁ దెలియక, శరణ్యుండగు సర్వేశ్వరుని ప్రభావమునందే మనస్సునుంచి స్వరూపము చెడిపోవునట్లు సంసారబద్ధులై దారాపుత్రాసక్తమనస్కులై, మఱివిషయములయందెక్కువ ప్రీతిగలవారై నామరూపములుతప్ప, సంసారులకున్ను తమకున్ను తారతమ్యము లేకుండ. ఈ విపరీతానుష్ఠానంబుల నన్నింటిని బో

ధించుచు సంచరించుచుండుటం జేసి, ఇట్టి ప్రవర్తనము నివారిం చుటకుగానే శ్రీవచనభూషణ దివ్యశాస్త్రమును నాయించి నందున "ఉయ్యవినవుడయాసంగళుక్కు చప్పిన్నిగిన్నే" అనఁ గా ఉజ్జీవింపవలయుననెడి కోరికగలవారికి శ్రీవచనభూషణాదు లయందు, జెప్పఁబడినట్టి నిష్ఠ యవశ్యముగా నుండవలయునని మాయూచార్యులవారును శ్రీమణవాళమహామునులు సాధించి యున్నారు.

* "మద్భక్తజనవాత్సల్యం" ఇత్యాది శ్లోకార్థము వివరించుట. *

భగవంతుని యాశ్రయించి యుండువారైనను, సహవా సాదులకు యోగ్యులని చెప్పుచుంటిరి. అయితే "మద్భక్తజనవాత్స ల్యం" అను శ్లోకమున (నన్నాశ్రయించియుండువారియందుండు దోషమును భోగ్యముగాఁదలంచి ప్రవర్తింపవలయును' అని సర్వేశ్వరుండు తానే స్వయముగ చెప్పియున్నాఁడే యంటివేని చెప్పెదను. దాని యభిప్రాయము అకృత్యకరణ, కృత్యాకరణ, భగవదపచార, భాగవతాపచారంబులను భోగ్యములని వాటినిగాఁ దలంపవలయునని కాదు. అచ్చటనే "నాత్ర గర్హా" అనియు "నిందాం కుర్వన్తి యే నరాః" అనియు సితావులఁ జెప్పియున్నట్లు, అట్టివారిని నిందింపగూడదనియు, నిందించి నట్లయిన నిగ్రహపాత్రుండగుననియును తెలుపుటయె వివక్షి తము. భోగ్యములుగా గ్రహించుటయనఁగా—తన పాలను త్రాగి జీవించునట్టి దూడ కాలితో తన్నినను, తలతో పొడిచిన ను, పళ్ళతో కరచినను, ఆవు సహించి సుఖముగాఁ గొనునట్లు భాగవతులు తనను పరిభవించినను, కఠినముగా మాట్లాడినను, దానిని సహించుకొనియుండవలయుననియు ఇంతియె కాక. వి

షయప్రవణుండు ప్రక్కమీఁద పడుకొనియున్నప్పుడు తన శిష్యు
రాలగు స్త్రీ భోగసమయమున కాలితో తన్నినను, గోళ్ళతో గిల్లి
నను, నోటితో కరచినను, పరుషముగా మాట్లాడినను, ఇంక అ
నేకవిధములుగా తిరస్కరించినను, ఒక్కరితోను నోరు తెరచి
చెప్పక, వాటినన్నింటిని భోగ్యముగాఁ గొనునట్లు, భాగవతులై
నట్టియు, వారు తానొక్కయపరాధమునున్ను చేసియుండకపో
యినను, తనపై ఇతరులు చాడీలు చెప్పఁగా విని తనను తిట్టి కొట్టి భ
యపెట్టి ఇవ్విధమున శిక్షించినను, అందువలన తనకు హితము
చేసినారనుకొని, దానిని భోగ్యముగాఁ గొని, సర్వేష్ఠులకు భగ
వద్భాగవతసన్నిధియందు విన్నవింపక, వారిపవిత్రనివాసమునుండ
జాలనని చెప్పకొనుచు, „మత్పాపమేవాత్ర నిమిత్తమాసీత్”
అనియు „శంకిష్యే విద్యయే” అనియును చెప్పియున్నట్లు వా
రిమనస్సు నొప్పింపఁబడినందులకు చింతించి, అందులకు హే
తువు తనయొక్క సంచితకర్మమనుకొని, తననే నిందించుకొని
వారెట్లు సంతోషపడుదురో అట్లు వారియెడల ప్రవర్తించుచు,
గోష్ఠిలో తమను నిష్కారణముగ పరిభవించిన కందాడై తోడ
ప్పర్ అనువారిని వినయముతో ననునయించినట్లు సంబిళ్ళగారి
వలెనే నడచుకొనవలయును నిష్కారణముగా నన్నేల ఇట్లు
పరిభవింపవలయుననుకొని యందులకుగాను ప్రత్యుపకారముచే
యకుండుట మాత్రమే కాకుండ, దానిని భోగ్యముగాఁ గొనుట
యనునది తనభక్తుని కుండవలసిన లక్షణమని భగవానుండు
చెప్పియున్నాఁడే కాని, అకృత్యముల నాచరించువారై వేశ్యాగృ
హంబులయందు సంచరించుచు అర్థకామములే ముఖ్యముగ పరి
భవించువారై తిరుగుచున్నను „మాకెట్లప్రవర్తించినను అది

షే మాకు ఎక్కువ ప్రియము'' అని తమ ప్రియంబులఁ జెప్పుచు, ఒక దమ్మిడియైనను నీయక, ప్రీతితో నొక కైంకర్యమునను ఉపయోగించక, శ్రీపాదతీర్థము ను ప్రసాదింపవలయునని కోరి దానిని స్వీకరించి, వారికి సంతోషముగలుగునట్లు ప్రవర్తింపవలసినదని చెప్పియుండలేదుకదా' ముందెటున్నను జ్ఞానము గలిగినపిమ్మట యనన్యప్రయోజనుఁడై యున్నట్టియున అట్టివాఁడు ఆదరణీయుడని భగవద్గీతాది గ్రంథములయందుఁ జెప్పియున్నందున నివ్విధముననే యీ శ్లోకమున కర్థమని యెఱుంగునది. అట్లుగాకున్న, భగవదభిప్రాయము నెఱింగియున్నట్టి పూర్వాచార్యులు నాస్తికులనున్న ఆస్తికనాస్తికులనున్న మూర్ఖులని వదలి మధ్యను పేర్కొనిన శ్రీ వచనభూషణాది శాస్త్రవశ్యులగు ఆస్తికుల నాదరింపవలసినదియని చెప్పియుండరు కదా! కావున నామరూపములను ధరించినవారైనను, వారి నడవడికలను నిందింపఁబోక, తనకు వారొకకష్టముఁ గలుగఁజేసినట్టియున దానిని భోగ్యముగాఁ గొనవలయుననుటయే భగవంతుని యభిప్రాయము.

అట్లుగాకున్న, వారాచరించునట్టి యకృత్యంబులను భోగ్యముగాఁగొని అదియే తమకురక్షకమని యనుసంధించుకొనవలయునని చెప్పినట్లయిన, స్వస్వరూప పరస్వరూపములను బాగుగా నెఱింగియుండువారగు శ్రీ నమ్మాళ్వారులే పలుతావుల "కొళ్ళుమిన్ తొండీర్ కళ్ కళ్త్తిత్తుత్తొడిమిన్'' అనియు "శతిరళ మడనార్ తాట్చియై మదియాతు మెళ్ళువతుపయనే'' ప్రయావ్వన స్త్రీలు మీయందు చూపునట్టి ప్రీతిని విశ్వసింపక తిరుమాలిరుంజోలమలయందు వేంచేసియుండుస్వామిని యాశ్రయింపు

ము) అనియు "శీరియ దైవత్తాల్ తీవినై ప్పెరుక్కాతు" (బలము చేత పాపములను పెంపొందింపవలదు) అనియు "శిరియ ననిన మిల్ శీర్ మై శెయ్యాతే" (విషయాంతరములకై యాశపడక మంచి యుపాయమగు భగవంతుని యాశ్రయింపండి) అనియు "వఞ్జక్కనినమిల్ వల్ వినై మూర్ఖ్ గాదే" (అవిహితమే న్యాయమని పాపములను జేయకుము) అనియు "సూదెన్ఱు కళవుమ్ శూదుం శెయ్యాతే" (ధనార్జనమునకు సాధనమని దొంగిలింపవద్దు జూదమాడవద్దు) అనియు నీ తావుల అకృత్యంబుల నాచరించి నరకమునఁబడకుండ, వీటినన్నింటిని వేళ్ళతోఁగూడ ఛేదించివేసి, "పత్తరాయాయవన్ ముత్తిలడంగ్" (ప్రీతితో సర్వేశ్వరుని కైంకర్యములలో ప్రవేశింపుడు) అని నోరు నొచ్చుకొని, "ఇత్తైకండీర్ ఇంబమండో" అనఁగా సంసారమున సుఖములేదు సుమీ! ఆళ్వార్లు నేను ఈవిషయమును ఉపదేశింపవలసివచ్చెనే యని పరితపింపవలె అట్లేకుండ, చేస్తే చెయ్యని మంచిదేయనుకొని తాము వాటిని భోగ్యములనుగా నంగీకరింపవచ్చునే?

వారు ఇట్లు ఉపదేశించినది సంసారులకేకాదా? వైష్ణవులకుగాను ఇట్లు ఉపదేశించియున్నారా! యంటివేని చెప్పెదను. "కళ్ళమనమ్ తవిర్" అను తావున భగవంతుని పొందవలయు ననేటి కోరికగల మీరు అకృత్యకరణాదులనువిడువండి, విడనాడి యాశ్రయించండి. వానిని ఆశ్రయించుచుండ, అవిక్రమముగ శమంతా తామే పోవునని తలంపవద్దు అవశ్యముగ వాటినన్నింటిని విడిచిపెట్టిన పిమ్మటనే యాశ్రయింపవలసినది.

,,విషవంటి విడిచిపెట్టిన పిమ్మటనే ఆశ్రయింపుడి" అనుటచే ఇతరవిషయవిరక్తియే యుద్దేశింపఁబడినది.

ఇవ్విధమున వాటినన్నింటిని విడనాడి భగవంతుని యాశ్రయించినట్లయిన, మధ్యనుండి భగవత్ప్రాప్తిని అడ్డగించునట్టి ప్రబలకర్మంబులను పోగొట్టినపిమ్మట కదా పునరావృత్తిరహితమగు మోక్షమునిచ్చునని తెలుపఁబడినది. ఇట్లుండ, వారు ఉపదేశించినది భాగవతులై మోక్షాపేక్షగలయధికారులకా? కేవలసంసారులకా? నీవే యోచించిచెప్పుమని యప్పాగారడిగిరి.

,,శెయ్ తారేల్ నన్ఱు శెయ్ తార్" అను దాని యర్థమును వివరించుట.*

అంతట నవ్వములు అది యట్లుండనియ్యండి. ,,శెయ్ తారేల్ నన్ఱు శెయ్ తార్" అనుతావున నాభక్తులు అకృత్యంబుల నాచరించినను మంచిదే అని భగవంతుండే చెప్పియున్నాఁడే? అది యెట్లో తెలుపండని. అంతట అప్పాగారిట్లు సమాధానముచెప్పిరి. పిరాట్టి సాఁడీలుచెప్పినదే కదా! యకృత్యములను వారాచరింపరని చెప్పినది. ,,సాఁడీయుచెప్పినట్లయిన" ,,చేసినట్లయిన" అన్నంతమాత్రముననే పురుషకారభూతురాలగు పిరాట్టి యీచేతనునియందు దోషంబులను నిరూపింపదనియు, ఆమెను పురుషకారముగాఁగొనినట్టి యధికారి యకృత్యంబుల నాచరింపడనియును తోచదా? ఇట్లు ఘటింపనివన్నియును ఘటించినను, సర్వేశ్వరుఁడు తనను శరణుజొచ్చినట్టి యీచేతనుని విడనాడడని శరణ్యుండగు సర్వేశ్వరుని ప్రభావము చెప్పఁబడినది. ఇంతియె ,,ఎన్నడియారదు శెయ్యార్" (నాదాసులు అట్టి యకృత్యముఁ జేయరు) అనుతావున నాదాసులే యయినట్లయిన, అకృత్యంబుల నాచరింతురా?

అని వారి స్వరూపమును నిర్ణయించి, అటుతర్వాత "శెయ్ తారేల్ నన్ఱు శెయ్ తార్" (అకృత్యముల నాచరించియున్నట్లయినను వారు చేసినది మంచిదే) అను దానివలన తన స్వరూపము ను తెలిసియున్నందున అకృత్యములఁ జేయకుండుటయే వారి స్వరూపమనియు, ఒకవేళ చేసియున్నను, వారిని విడనాడకుండు టే తన స్వరూపమనియు ఈ యర్థము ఆ దానివలన విశదీకరింపఁబడి నది. (వారు చేసినది మంచిదే) అనఁగా నితరులు వారి దోషము లు చెప్పుట కవకాశము లేకుండ వారి యెడల తనకుఁగల పక్ష పాతమును తెలిపినవారయిరి ఇందు. కావున, "శిక్షయాప్యాన ఘుయన్ క్రోడీకరోతి ప్రభుః" అన్నట్లు దోషమున్నట్లయిన రాజపుత్రునియందు దోషమున్నట్లయిన రాజే శిక్షింపవలసి నట్లు, తానే శిక్షింపవలయునే కాని, ఇతరులు నోరెత్తి మాట్లా డకూడదని తెలుపుటకై యిట్లు చెప్పఁబడినది.

ఇవ్విధమున అర్థముచేసికొనక, అకృత్యములనొనర్చుట సర్వేశ్వరుని కిష్టమే యంటివేని, తిరుమంత్రమునందును, సర్వేశ్వరుండు స్వయముగాఁ జెప్పినట్టి తావులను, *ఆళ్వారులు మొదలగు వారి గ్రంథములయందును దేవతాంతర, సాధనాంతర, విషయాంతరములను బాగుగ పరిత్యజించియే భగవంతుని యాశ్రయింపవలయునని నియమించుటకుఁ గారణము లేదు కదా!

— * శ్రీనమ్మాళ్వారులను ఆప్తులను గాను, వారి శ్రీసూక్తులను ప్రమాణములుగాను కొనుటకు హేతువు. *—

అంతట స్వాములు "ఏమి స్వామీ! వేఱొక్కదానిఁ జెప్పక, శ్రీనమ్మాళ్వారులనే ఆప్తులనుగాను, వారు రచియించిన

...న్ మొழ్ నే ప్రమాణమును గాను పదేపదే చెప్ప
ను. ఇందుల కభిప్రాయంబెద్ది? యని యడిగిరి.

“విస్ఫార్వి శేషాధిష్ఠానమయః పిండాగ్నివన్మతం” అన్న
దివ్యాచిద్రూపమగు శరీరముకంటెను వీరియందు విశేష
గానిలిచియుండి, యిట్టిగ కాలిన యినుముగుండు వలెనే స్వ
సు యొక్కువగా ప్రకాశించి పరమానందమునందు వలెనే
లక్ష్మీపా పారతంత్ర్యములు కలిసియుండక, “కారుణ్యా
త్ప్రాణినా” అన్నట్లు కేవల కారుణ్యమువలన శాస్త్ర
ణేన్ని “పోయ్గలవాగే మాయ్కలందాయ్” అన్నట్లు
తమోగుణవంతులయినవారిని మోహింపఁజేయుటకై అసత్య
ప్రతిపాదకమగు శాస్త్రమును దెలిపియున్నట్టి యవతారము
వలెఁగాక, అసత్యమెంతమాత్రముచేరకుండునట్లు వీరితోఁజేరి
“మగ్నా నుద్ధరతే” అన్నట్లు సంసారసాగరమున మునిగి
పోవుచున్నవారిని దరిచేర్చుటనే ప్రయోజనముగ చేతనుల
హితమునకుఁ గావలసిన యర్థంబులనన్నింటిని “ఇక్కవి పాడుం
పరమకవి కళాల్ పక్కవి తన్నైపాడు వియాదేనక్కు
నందెన్నుడ నాక్కుమన్నాల్ తన్నైవక్క విపాడుం” అన్నట్లు
వ్యాసపరాశరాదులును, ముదలాళ్వారులును మొదలగు
వారుండన్నప్పటికిన్ని వారిచేపాడింపక సకలోపనిషత్తులతో
సమానమైన తిరువాయ్మొழியనఁబడు ప్రబంధరత్న
ములమూలముగ బయలుపఱచుటంజేసియు, ఈ నమ్మాళ్వా
రులును తక్కిన యాళ్వారులవలెనే ప్రాకృత పదార్థములే
ధారక, పోషక భోగ్యములని తలంచియుండక, అన్నీదకాము

లన్నియును సర్వేశ్వరుండేయని బాల్యమునుండియు స్తన్యములను సయితమపేక్షింపక, భగవదనుభవైకరసులై యుంటంజేసి ప్రకృతి సంబంధమువలనఁ గలుగునట్టి భ్రమ, విప్రలంభ, ప్రమాద, అశక్తిదోషంబులు లేనివారగుటంజేసి యుక్తయాళ్వారులందఱును వీరి కవయవంబులగుటంజేసియు నొక్క శ్రీసూక్తులను అనుష్ఠానంబులనున్న ప్రమాణముగ నంగీకరించియుండుటంజేసియును అట్లు చెప్పియుంటిమి. యభిప్రాయము.

—* పరవ్యూహాదుల కంటెనున్న ఆచార్యుండు విలక్షణమైన యవతారమనుట. *—

ఇఁక, ఆచార్య స్వరూపము "ఆచార్యదేవోభవ" అనియు "సాక్షాన్నారాయణో దేవః" అనియు, "ఆచార్య స్సహరిస్సాక్షాత్" "గురురేవ పరంబ్రహ్మ" అనియు నీవిధములు తావుల సాక్షాన్నారాయణుండని చెప్పియున్నది.

మనవారందఱు "సర్వేశ్వరు నాశ్రయించుట" యెట్లనిన్నైననొక్కనిని వానిచేతులు పట్టుకొని పనిచేయించుకొనునట్లనియు, ఆచార్యునియాశ్రయించుట యనునది వానికాళ్లు పట్టుకొని పనిచేయించుకొనుటవంటిది" అనుటచే నీతావున సర్వేశ్వరుండన్నను ఆచార్యుండన్నను ఒక్కటె వస్తువుగాఁ దెలిపియున్నారు. "ఆచార్యుండు ఈచేతనునికిన్ని సర్వేశ్వరునికిన్ని ఉభయులకున్ను ఉపకారకుండు" అను తావున భిన్నవస్తువులనుగాఁ దెలిపియున్నారు. దీనియొక్క వాస్తవస్థితిఁ దెలుపుండని యడిగిరి. అందుకు అప్పాగారిట్లు ప్రత్యుత్తరమిచ్చిరి:— ఆచార్యుండు కేవలము భగవత్స్వరూపమనియును చెప్పఁదగ

కేవలము పరిశుద్ధాత్మ స్వరూపమున్ను సింహస్వరూపమున్ను రెండున్ను కలిసియుండునట్టి నరసింహావతారము వలెనే యిదియునొక యత్యద్భుతమైనట్టిది. అదియెట్లనిన, ఆచార్యుండు — కేవల భగవత్స్వరూపమంటిమేని, గురుపరంపరను చెప్పువారందఱును ఒక్కరేయైన స్వరూపైక్యదోషము సంభవించును. ఆచార్యుండును ఒకయాత్మయేయంటిమేని, ప్రమాణంబు లనేకంబులు విరోధించును. కావున "బలభద్రస్త్వతీయస్తు" అన్నట్లు బలరాముండు శేషావతారమైయున్నను, కొంచము భగవదంశమున్ను కలిసియుండుటచే నిదియును ఒక్క భగవదవతారమై దశావతారంబులలో నొక్కటియైన దగునట్లు, ఆధేయత్వ, విధేయత్వ, శేషత్వ లక్షణములుగల ముఖ్యమైన శరీరమైనవారై, పరమైకాంతికులగు విలక్షణాత్ముల సధిష్ఠించి, మెఱుగకాలిన యినుపగుండు వలెనే బయటికి కనబడునదై, అత్యంతము ప్రకాశించునదియై, యుండునట్టి వైలక్షణ్యముతోఁగూడియుండునట్టి భగవత్స్వరూపమునుగా నెఱుంగునదియని శ్రీజనన్యాచార్యులవారు సాయించుదురు. కావున పర, వ్యూహ, విభవాంతర్యామ్యర్చావతారంబుల కంటెనిది విలక్షణమైనట్టి యవతారముగా నుండును. "విశేషణభేదా ద్విశిష్టభేదః" అన్నట్లు నిష్కృష్టమగు భగవత్స్వరూపంబునకున్ను ఆచార్యస్వరూపంబునకున్ను విశేషణవిశేష్య భేదముండుటంజేసి, విశిష్టవస్తువునందు భేదముండినదై విశేషణమునుబట్టి

భేదమును విశేష్యమునుబట్టి యభేదమును రెండును కలవ చెప్పఁదగి యుండును.

ఇట్టి యాచార్యత్వ మనునది ఇతరుల యందుండ శ్రీనమ్మాళ్వారులవారియందు మాత్రముండునది యగుటం వారి శ్రీపాదస్థానీయులగు శ్రీరామానుజులవారే సర్వోలగు ఆచార్యులనెడి విషయము పూర్వాచార్యులందఱుః ష్ఠులనినదియే. మరియు వీరు మనపాదస్థానీయులై మన దేశించిన (జగదుజ్జీవనరూపమగు) కార్యమునకు నిర్వాహకుల గా నుండగలరని శ్రీనమ్మాళ్వారులే స్వయముగ తెలిపియు న్నందున, శ్రీరామానుజులవారి విషయమున తనయొక్క య నన్యార్హశేషత్వముల ననుసంధించుకొనుచు "జగదాచార్య గచితే— శ్రీమద్వచనభూషణే—తత్వజ్ఞానంచతన్నిష్ఠాం—దే హినామథయతీంద్రమే" అని ప్రార్థించుచు, అనుకూలంబులయి నవాటి ననుష్ఠించుటకు శక్తిలేకపోయినట్లయిన "ఇడుక్కిలేనోట్ట క్కిల్" అని సాయించిన విధమున యనుతాపపడి, ప్రతి కూలంబులయినవాటి నన్నింటిని నిశ్శేషముగాఁ బరిత్యజించి, "ఎంబెరుమానార్ తిరువడిగళే శరణం" అని నమ్మి యుండునట్టి యధికారులై, పరమవిలక్షణులగు వైరాగ్య నంతులతోఁగూడి శ్రీవచనభూషణాది రహస్యముల యర్థం బుల ననుసంధించుకొనుటచే కాలము గడపుచు, "ఇదంతేనా తపస్కాయ" ఇత్యాది జితేంద్రియులు కానట్టి యనధికారుల

ఁపరమార్థమును తెలుపక, భక్తులయినట్టివారికే తెలుపుచు "రామానుజం ప్రపన్నా యే రక్షాదీక్షా కృపానిధిం । కరం వక్షసి నిక్షిప్య నిద్రాం కుర్వన్తి నిర్భయాః" (భక్తులను రక్షించుటయే దీక్షగాఁగల కృపాళువగు శ్రీరామానుజులవారిని శరణుజొచ్చినవారు నిశ్చింతగా రొమ్ముమీద చెయ్యివేసికొని నిద్రపోవుదురు) అన్నట్లు భయపడక సుఖముగా నుండుడు అని వ్రాయించినవారయిరి.

పెరియజియ్యర్ తిరువడిగళే శరణమ్.

గద్య॥ ఇది, శ్రీకృష్ణపాదపద్మారాధక వాపీనీతీరస్థ బన్ధవిరమ క్షేత్రాపరనామక శ్రీకాంచీపురవాస్తవ్య, శ్రీమదలర్మేల్మంగా సమేత శ్రీవేంకటేశ్వర సన్నిధ్యధ్యాపక కైంకర్య ధురంధర, శ్రీమద్వాధూలదేశిక కోయిల్ కందాడై అప్పన్ శ్రీనివాసాత్తి హరాచార్య కృపాపాత్ర, శ్రీ తిరుమలై రామానుజయతీశ్వర పాదమాన గ్రహాసమధిగత సకల విశిష్టాద్వైత సిద్ధాంత సంప్రదాయ గ్రంథ తత్త్వార్థ, వాధూల కులతిలక వేంకటాచార్య రంగమాంబాతనూజ కావ్యరత్న, వేదాన్తరత్న, వేదాన్తతీర్థ, వేదాన్తవాచస్పతి త్యాద్యనేక బిరుదాలంకృత, గీర్వాణాంగ్ల ద్రవిడాంధ్ర శుద్ధమాగధ్యశాస్త్రాది ద్వాదశ భాషావిశారద శ్రీమదాంధ్ర శ్రీభాష్య శ్రీవచనభూషణాచార్యహృదయాది గ్రంథకర్త కందాడై, శేషాచార్యులవారిచే నాంధ్రీకరింపఁబడిన, విలక్షణ మోక్షాధికారి నిర్ణయము.